(ఇ) అయినచో, సదరు విలీనంవల్ల ప్రభుత్వమునకు ఆర్థిక భారం తప్పుతుందా?

(ఈ) తెలుగు అకాడమీ ప్రొఫెసర్లు యు.జి.సి. వారికి వర్తించే ప్రయోజనాలకు అర్హులవుతారా.

(ఉ) అయినచో, ఈ విషయంలో ఎప్పటికి ఒక నిర్ణయాన్ని తీసుకుంటారు?

ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ జి యం.సి. బాలయోగి) :- (అ) తెలుగు అకాడమీలోని ఉద్యోగుల జీతాల నిమిత్తం ప్రభుత్వం రూ. 8 లక్షల మొత్తాన్ని ఇచ్చింది.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు

(ఈ) తెలుగు అకాడమీలో ప్రొఫెసర్లు ఎవ్వరూ లేనందున ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

10.30 ఉ॥ శ్రీ యన్ వి. చినఅప్పలనాయుడు :- అధ్యక్షా, తెలుగు అకాడమీని తెలుగు విశ్వవిద్యాలయంలో విలీనం చేయడంలో జాప్యానికి కారణం ఏమిటి? ఇందుకొరకు కమిటీని ఏర్పాటు చేశారా? కమిటీ రిపోర్టు వచ్చిందా? విలీనం చేయడంలో ప్రభుత్వానికి ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నాయా? తెలుపవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి.యం.సి. బాలయోగి :- అధ్యక్షా, తెలుగు అకాడమీకి సఫిషియెంట్‌గా ఫండ్స్ ఉన్నాయి. మెర్జర్ విషయంలో ఆ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

స్వల్ప వ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానములు.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 4719-(డి) సర్వశ్రీ టి.ఎన్.ఎల్ నాయకర్, పి. ఇంద్రారెడ్డి, జి ముద్దు కృష్ణమ నాయుడు, వి. సుబ్బారావు, కె.వి. రామకృష్ణ :- భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) తూర్పు గోదావరి జిల్లాలోని పిఠాపురం బ్రాంచి కాలువకు చెందిన 15 ఉప కాలువలకు అవసరమైన భూమిని సేకరించనందున, సదరు కాలువలను త్రవ్వలేదన్న మాట నిజమేనా;

(ఆ) ఈ కారణంగా రెండవ పంటకోసం మొత్తం ఆయకట్టుకు నీటిని సరఫరా చేయడం లేదన్నమాట నిజమేనా,

(ఇ) భూమిని సేకరించి, సదరు 15 ఉప కాలువలను త్రవ్వేందుకు నిధులను మంజూరు చేయవలసి ఉన్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగిందా;

(ఈ) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్ని చర్యలేమిటి? సదరు 15 ఉప కాలువల త్రవ్వకం పనులు ఎప్పటికి పూర్తవుతాయి?

భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు) :- (అ) రెండు ఉప కాలువల మొత్తం పనులను పూర్తి చేయడమయింది పదకొండు ఉప కాలువల పనులు పాక్షికంగా పూర్తయ్యాయి మిగతా రెండు కాలువల విషయంలో అవసరమయిన భూములను సేకరించనందున, 1991 నుండి వీటి త్రవ్వకాన్ని చేపట్టడానికి వీలుపడలేదు

(ఆ) లేదండీ పిఠాపురం బ్రాంచి కాలువ మొత్తం ఆయకట్టు రెండవ పంటకోసం నీటిని విడుదల చేయడమన్నది, గోదావరి తూర్పు ప్రధాన కాలువ/సామర్లకోట కాలువలో నీటి లభ్యతను బట్టి వుంటుంది పంపిణీ వ్యవస్థ లేనప్పటికీ, కొంత నీరు వృధా కావడం ద్వారా ప్రస్తుతమున్న ఏలేరు సాగునీటి కాలువ వ్యవస్థను ఉపయోగించుతూ రెండవ పంటకు నీటిని సరఫరా చేయడానికి వీలవుతుంది

(ఇ) అవునండి బడ్జెటులో కేటాయింపులను చేయడమయింది

(ఈ) 1997-98లో పంపిణీ వ్యవస్థకు సంబంధించిన మిగతా పనులను పూర్తి చేసేందుకు చర్యలను తీసుకోవడమవుతుంది

శ్రీ జి ముద్దు కృష్ణమ నాయుడు :- అధ్యక్షా, బడ్జెటులో ఎంత కేటాయించారు? ఎప్పటిలోగా ఈ పనులను చేపడతారు? రెండవ పంటకు ఏలేరు కాల్వ ద్వారా నీరు ఇవ్వడానికి వీలవుతుందని అన్నారు లీగల్‌గా నీరు ఇవ్వడానికి ఏర్పాటు చేస్తారా? బడ్జెటులో ఎంత కేటాయించారు? ల్యాండ్ ఎక్విజిషన్ కొరకు ప్రభుత్వం డబ్బు కేటాయించిందా, లేదా? 11వ బ్రాంచ్ కెనాల్స్‌ను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా, ఈ సంవత్సరం రు 50 లక్షలు కేటాయించడం జరిగింది ల్యాండ్ ఎక్విజిషన్‌కు సంబంధించి, మిగతా పనులకు సంబంధించి ఈ డబ్బు కేటాయించడం జరిగింది ఈ సంవత్సరం రెండవ పంటకు నీరు వదలడం వల్ల కొన్ని పనులు చేయలేదు. ఫేజ్డ్ మ్యానర్‌లో, ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకొని చేయడం జరుగుతుంది రు 7 కోట్ల 18 లక్షలతో భూసేకరణ, పనులకు సంబంధించిన కార్యక్రమాలను రూపొందించాము ఈ సంవత్సరం ప్రారంభిస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- అధ్యక్షా, మొత్తం 13 పన్నులు పాక్షికంగా చేసినట్లు, రెండు పనులు చేపట్టనట్లు తెలిపారు రు 50 లక్షలు కేటాయించినట్లు చెప్పారు ల్యాండ్ ఎక్విజిషన్‌కు ఎంత డబ్బు కావాలి? కాల్వలను త్రవ్వడానికి ఎంత డబ్బు కావాలి? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- కాల్వల పనులకు సంబంధించి రు. 2 కోట్ల 53 లక్షలు కావలసి ఉంటుంది భూసేకరణకు సంబంధించి రు 435 లక్షలు కావలసి ఉంటుంది తప్పకుండా రాబోయే మూడు సం॥ల్లో ఈ పథకాలను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది

అల్లాడుపల్లి ప్రాథమిక రైతు సేవా సహకార సంస్థలో భీమా మొత్తాలను కాజేయుట

226-

*4718 (జెడ్) సర్వశ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు), డి.ఎల్. రవీంద్రా రెడ్డి, వై.ఎస్. వివేకానంద రెడ్డి (పులివెందుల) :- సహకార శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కడపజిల్లా, చాపాడు మండలంలోని అల్లాడుపల్లి ప్రాథమిక రైతు సేవా సహకార సంస్థ అధ్యక్షుడు శ్రీ లింగారెడ్డి మరియు ఆ సంఘపు సిబ్బంది రైతుల పంట నష్టాలకు చెల్లించవలసియున్న భీమా సొమ్ము నుమారు 10 లక్షల రూపాయలను రైతులకు చెల్లించకుండా ఆ మొత్తాన్ని కాజేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ సంఘపు ఉద్యోగులు బినామి పేర్లతో రుణాలను తీసుకొన్ని విషయం, బినామీ వ్యక్తులకు మాత్రమే నష్టపరిహారం వర్తించునట్లు చేసిన విషయం కూడా వాస్తవమేనా?

సహకార శాఖ మంత్రి (డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు) :- (అ) అల్లాడుపల్లెలోని రైతు సేవా సహకార సంస్థ కార్యకలాపాల గురించి సహకార శాఖ నిఘా విభాగం నిర్వహించిన ప్రాథమిక విచారణలో, కొంతమంది రైతుల విషయంలో, రుణాలకు సంబంధించిన భీమా క్లెయింలతోపాటు అట్టి రుణాలను తీసుకోడానికి నిరాకరించినట్లు వెల్లడియింది.

(ఆ) సదరు సొసైటీలోని ఇద్దరు ఉద్యోగులు అంటే అకౌంటెంటు శ్రీ ఓ. మస్తాన్ రెడ్డి, ఫీల్డు సూపర్‌వైజర్లు, శ్రీ బి. చంద్రశేఖర రెడ్డి, మోసపూరితంగా బినామీ పేర్లపై రుణాలను పొందినట్లు, పంట భీమాను క్లెయిం చేసినట్లు కూడా విచారణలో వెల్లడయింది. వారిని సస్పెన్షనులో ఉంచడం జరిగింది. సహకార కమిషనరు సహకార సంఘాల రిజిస్ట్రారు, 10.1.1997 తేదీన ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం 59(1)వ విభాగం క్రింద చట్టబద్ధమయిన విచారణకు ఉత్తరువు చేశారు.

శ్రీ యస్. వరదరాజులు రెడ్డి :- అధ్యక్షా, విచారణ జరుపుతాము అని చెప్పి ఆరు, ఏడు నెలలైనది. ఇప్పటివరకు సమగ్ర విచారణ జరపలేదు. ఎప్పటిలోపల విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకుంటారు? సొసైటీ అధ్యక్షుడుగా ఉన్న లింగారెడ్డి బోగస్ పేర్లతో డబ్బు తినడానికి ఎంకరేజ్ చేశాడు. ఆయనపైన ఏమి చర్యలు తీసుకుంటారు? టైమ్ లిమిట్ పెట్టి ఎంక్వయిరీ పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. ఎప్పటిలోపల ఎంక్వయిరీ పూర్తి చేస్తారు? అవినీతికి పాల్పడిన అధికారులపైన ఏమి చర్యలు తీసుకుంటారు? వీరి నుండి వసూలు చేసి ఇన్యూరెన్సు డబ్బు రైతులకు ఇప్పిస్తారా, లేదా;

డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు :- అధ్యక్షా, 51(ఎ) క్రింద మే నెలాఖరుకల్లా

ఎంక్వయిరీ పూర్తి చేయిస్తామని గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను ఈ సొసైటీలో మొత్తం 600 మంది సభ్యులు ఉన్నారు. వారిలో 380 మంది ఇన్సూరెన్సు పొందే అర్హత కలిగివున్నారు. ఎంతమంది బినామీ పేర్లతో తీసుకున్నదీ, ఎంత డబ్బు ఈ రకంగా వృధా అయిందీ, ఎంతమంది నష్టపోయిందీ 51 ఎంక్వయిరీ పూర్తి అయితే కానీ తేలదు. 51 ఎంక్వయిరీ ప్రకారం ఎవరయినా దోషులు అని తేలితే తప్పకుండా శిక్షించడం జరుగుతుంది. దోషులు ఎవరు అనేది ఎంక్వయిరీ పూర్తి అయితే కానీ తేలదు. మే నెలాఖరుకల్లా ఎంక్వయిరీ పూర్తిచేసి, బాధ్యులైన వారి మీద చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డాక్టర్ డి.యల్. రవీంద్రా రెడ్డి :- అధ్యక్షా, 1994-95 సం॥లో లోన్స్ తీసుకున్నారు. బినామీ లోన్స్ తీసుకొన్న విషయం మంత్రిగారి సమాధానంలోనే ఉంది. 1996లో ఇన్సూరెన్సు క్లెయిం చేశారు. బినామీ లోన్స్ తీసుకున్నవారు కూడా, వరదల వల్ల పంట నష్టపోయినందుకు ఇన్సూరెన్సు క్లెయిమ్ చేశారు. సంవత్సరం క్రింద వరదరాజులు రెడ్డిగారు మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి ఉత్తరాలు వ్రాశారు. ఇందులో రు. 14 లక్షలు దుర్వినియోగం అయినందు వల్ల తప్పక చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మంత్రిగారు తమ సమాధానంలో The Commissioner, Cooperation and the Registrar of Co-operative Societies have already ordered Statutory enquiry under Sec. 51 and Sec. 59-A of Andhra Pradesh Cooperation Societies Act అని చెప్పారు. అంటే మేము ప్రశ్న వేసిన తరువాత ఎంక్వయిరీ ఆర్డర్ వేశారు. ప్రొద్దుటూరు తెలుగుదేశం శాఖ అధ్యక్షుడు ఇందులో ఇన్వాల్వ్ అయినాడు. మంత్రిగారు సమాధానంలో ఎస్ సర్ అని చెప్పలేదు. ఇక్కడ ఎంబెజిల్‌మెంట్ అయిందని ఒప్పుకుంటూ, వారి పార్టీ వారిని ప్రొటెక్ట్ చేయడం కోసం తప్పుడు సమాధానం చెబుతున్నారు. ఇది రైతులకు సంబంధించిన సహకార సంఘం. పార్టీపరంగా చూడకూడదని కోరుతున్నాను. రు. 14 లక్షల దుర్వినియోగానికి సంబంధించి ప్రభుత్వం స్పందించకుండా మేము క్వశ్చన్ వేసిన తరువాత స్టాట్యుటరీ ఎంక్వయిరీ వేస్తే ఎలా? తప్పకుండా వే నెలాఖరులోగా 51 ఎంక్వయిరీ పూర్తిచేసి, దోషులు ఏ పార్టీ వారు అయినప్పటికీ ఖచ్చితమై చర్యలు తీసుకుంటారా;

10.40 ఉ॥ **డాక్టర్ మెట్ల సత్యనారాయణ.:-** అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ సభ్యులకు ముం తెలియచేశాను. చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటే 51 ఎంక్వయిరీ కంప్లీ కావాలి. దానిని మే నెలాఖరు కల్లా పూర్తి చేయించి, ఎవరు, ఏమిటి, ఏ పార్టీకి చెందినవా అనేది చూడకుండా, ఎవరయినా సరే వారి మీద తప్పకుండా చర్యలు తీసుకోబడతాయ తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి :- 51 ఎంక్వయిరీ జరిపి, రిపోర్టు వచ్చిన తరువా చట్టబద్ధమైన చర్యలు తీసుకొంటామని మంత్రిగారు చెపుతున్నారు. సంతోషమే. కాని అధ్య ఆ రైతులకు తిరిగి రావలసిన ఇన్‌స్యూరెన్స్ డబ్బు చెల్లిస్తారా లేదా మంత్రిగారు క్లియర చెప్పలేదు. రైతుల కోసం ఇచ్చిన డబ్బును ఇవ్వలేదు. రైతుల భూములు చూపించి, పాలా చూపించి, ఇన్‌స్యూరెన్స్ లోన్ తీసుకోబడడం జరిగింది. ఆ డబ్బును తిరిగి రైతులకు ఇవ్వాలి క అది చెప్పమనండి.

డాక్టర్ మెట్ట సత్యనారాయణ :- అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేసేదేమిటంటే, ఇన్స్యూరెన్స్ క్లెయిమ్‌లో కూడ కొన్ని అవకతవకలు జరిగిన మాట వాస్తవమేనని మొట్టమొదటే ఒప్పుకొన్నాం. వాంట్లో ఎంక్వయిరీ కండక్టు చేస్తున్నాం. మొత్తం 380 మంది రైతులకు ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ చేయడానికి అవకాశం. ఉంది. మొట్టమొదట ఎంక్వయిరీ వేసినపుడు కొంతమంది అవునని, కొంతమంది కాదని చెప్పారు కాబట్టి 51 ఎంక్వయిరీని పూర్తి చేసిన తరువాత దోషులను శిక్షించడమే కాకుండా ఎవరయితే రైతులు నష్టపోయారో వారి విషయంలో కూడ ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

(నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు)

(అనుబంధం)

ప్రకటనలు

Mr. Deputy Speaker :– I am to announce to the House that Sri K.R. Suresh Reddy, MLA was arrested at 2.45 p m. on 22.3.1997 at Marthadu while observing Rasta Roko Programme demanding proper current supply to ryots and he was released on the same day on personal bail.

I am to announce to the House that Sri Gali Muddukrishnama Naidu, MLA. was arrested at 1.30 p.m. on 22.3.1997 at Srikalahasti, Chittoor, while observing Kalahasti Bandh. He was released at 3.00 p.m. on the same day on personal bail.

I am to announce to the House that the cultural programme of legislators will be held from 6.00 p.m. at Ravindra Bharathi on Wednesday, the 26th March, 1997 followed by distribution of prizes. Therefore, all the Members are requested to participate in the function and make it a grand success.

I am to announce to the House that for the convenience of the Hon. Members in the lobbeys at 1.30 p.m. All the Members are requested to participate in the same.

సభా కార్యక్రమం

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- జీరో అవర్.....

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు :- అధ్యక్షా, నాకు స్పెషల్ మెన్షన్ క్రింద ఇస్తామన్నారు.

శ్రీ పి. జనార్దన రెడ్డి :- అధ్యక్షా, మేము అర్జర్నమెంట్ మోషన్ ఇస్తే, జీరో అవర్‌కు ముందు అవకాశం ఇస్తామన్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- కొంచెం ఉండండి. మొట్టమొదటి క్వశ్చన్ 3869 ఇందాక తీసుకోలేదు. అప్పుడు మినిస్టర్‌గారు లేరు. ఇప్పుడు వచ్చారు

క్వశ్చన్ నెంబర్ 3869 :-

శ్రీ ఎస్. సత్యనారాయణ రావు :- అధ్యక్షా, ఎ ప్రశ్నకు సమాధానం.. ..

శ్రీ పి. జనార్దన రెడ్డి :- అధ్యక్షా, సభ్యుడు ప్రతాపరెడ్డి లేడు. సభ్యుడు ఉన్నప్పుడు మంత్రిగారు లేరు.

శ్రీ ఎస్. సత్యనారాయణ రావు :- Sir, I was held up.

శ్రీ పి. జనార్దన రెడ్డి :- ఇప్పుడు సభ్యుడు "వాల్క్ అప్" అయ్యాడు రేపు చెప్పమనండి.

శ్రీ ఎస్. సత్యనారాయణ రావు :- సరే మీ ఇష్టం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- జీరో అవర్.....

జీరో అవర్

శ్రీ పి. జనార్దన రెడ్డి :- సార్. జీరో అవర్ కన్నా ముందే మున్సిపల్ చైర్‌పర్సన్స్ నిరాహారదీక్షగురించి మాట్లాడేందుకు అవకాశం ఇస్తామన్నారు. స్పెషల్ మెన్షన్ క్రింద ఇస్తామన్నారు.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- జీరో అవర్ కన్నా ముందు ఇస్తామన్నారండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- సరే ఇస్తాను.

శ్రీ పి. జనార్దన రెడ్డి :- అధ్యక్షా, 1995 నంలో మున్సిపల్ ఎలక్షన్స్ జరిగాయి. అందులో 30 శాతం రిజర్వేషన్ క్రింద కొంతమంది మహిళలు కూడా చైర్ పర్సన్స్‌గా ఎలక్ట్ కావడం జరిగింది. వారి సమస్యల పరిష్కారం కోసం అవం వివేకానంద రెడ్డిగారు మరియు నెల్లూరు మున్సిపల్ చైర్ పర్సన్స్ ఎ. విజయలక్ష్మి, విర్మల్ చైర్‌పర్సన్ శ్రీమతి భూలక్ష్మి, కొరుట్ల చైర్ పర్సన్ మాధవి, జగ్గయ్యపేట, భైంసా చైర్‌మెన్, చైర్ పర్సన్స్ 17.3.1997 నుండి నిరాహార దీక్ష చేస్తున్నారు. వారి యొక్క న్యాయమైన కోర్కెల గురించి విన్నవిస్తూ, ఇంతకు ముందే ముఖ్యమంత్రిగారికి ఒక మెమోరాండం ఇవ్వడం జరిగింది. 4.9.96న ముఖ్యమంత్రి స్వయంగా వారితో మీటింగ్ పెట్టినపుడు వారి సమస్యలను పరిష్కరిస్తానని వారితో చెప్పడం జరిగింది. అయినా కూడ, సుమారు 9, 10 నెలలు కావస్తున్నా, వారి సమస్యలు, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న మాదిరిగా ఉన్నాయి. దానితో వారంతా బషీర్‌బాగ్‌లోని ఛాంబర్ ఆఫ్ మున్సిపల్ దగ్గర నిరాహార దీక్షకు కూర్చోవడం జరిగింది. ఇప్పటికి 9 రోజులయింది. అవం వివేకానంద రెడ్డి ఇప్పుడు సీరియస్‌గా ఉన్నారు. ఇంతకు ముందు కూడ పోలీసు వాళ్లు వచ్చి కొంత మంది ఆరోగ్యం క్షీణించడంతో కొంతమంది చైర్ పర్సన్స్‌ను తీసుకొని వెళ్లడం జరిగింది. నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, అవం వివేకానందరెడ్డిని, విజయలక్ష్మిని రాత్రి విన్ చేయాలని పోలీసు

వాళ్లు ప్రయత్నిస్తే, కొంతమంది అడ్డుకోవడం జరిగింది. వివేకానందరెడ్డిగారు ఆత్మహత్యకు కూడా పాల్పడడానికి ప్రయత్నం చేశారు. నేను మీద్వారా మనవి చేసేదేమిటంటే, ఈ రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాలు అయితే చేస్తున్నది కాని ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు ఆ వాగ్దానాల మీద నిలబడటం లేదు. ప్రభుత్వం నుండి ఎట్టి పట్టిలేదు. మొట్టమొదటిసారిగా ఈ విషయమై, మా పార్టీ వాళ్లు, తరువాత అన్ని పార్టీ వాళ్లు రెయిజ్ చేయడం జరిగింది. 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం అన్ని మున్సిపాల్టీలకు దాదాపు 150 కోట్ల రూ॥లు కేటాయించవలసి ఉన్నప్పటికీ, ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేదు. వారి హక్కుల్ని వారికి ఇవ్వకుండా, మొత్తం హక్కులన్నింటిని కమీషనర్ వద్దనే ఉండటం వల్ల, మున్సిపాల్టీల సమస్యలను పరిష్కరించే పరిస్థితుల్లో మున్సిపల్ ఛైర్‌మెన్/ఛైర్ పర్సన్స్ లేరు. స్ట్రీట్‌లైట్ పోయినా, బల్బు కాలిపోయినా, ఆర్డర్ వేసి, వేయించే పరిస్థితులు లేవు. దానిదిక్కెల్లి, వారంతా నిరాహార దీక్ష చేస్తున్నారు. ఇక్కడ ముఖ్యమంత్రిగారు లేరు.... ఆయన టి వి.లో చూస్తూ ఉండవచ్చు. కాబట్టి నేను మీద్వారా మనవి చేసేదేమిటంటే, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలి. వారి యొక్క న్యాయమైన కోర్కెలను ఆమోదించి, వారి చేత నిరాహార దీక్ష విరమింపచేయాలి అని కోరుతున్నాను. నేను మీద్వారా మనవి చేసేదేమిటంటే, వారంతో ఇప్పుడో, అప్పుడో చనిపోయేటట్లు ఉన్నారు. వారి ప్రాణాలను రక్షించే బాధ్యత మీపైన ఉంది. కాబట్టి దయచేసి మీరు ముఖ్యమంత్రికి, గవర్నమెంట్‌కు డైరక్షన్ ఇచ్చి, వారి చేత నిరాహారదీక్ష విరమింపచేయాలి. వారి హక్కుల్ని కాలరాచి ఏ విధంగా ప్రభుత్వం ఉండగలదు.

శ్రీ పి.హెచ్. రాజేశ్వర రావు (సిరిసిల్ల) :- అధ్యక్షా, మన రాష్ట్రంలోని పురపాలక సంఘాల అధ్యక్షులు, ఛైర్‌పర్సన్స్ అంతా నిరాహారదీక్షలో 9 రోజుల నుండి కూర్చొంటున్నారు బలవంతాన వారి నిరాహారదీక్షను విరమింపచేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయడం, వారు మరింత పట్టుదలతో ఉండటం ఈ పరిస్థితి చాలా నిజంగా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాన్ని కల్గించే పరిణామమని తెలియచేస్తున్నాను. ఒక్క మాటలో చెప్పాలంటే, ఏ రాజకీయ పార్టీకి చెందినప్పటికీ, వారు కోరిన కోర్కెలు, అర అటు ఇటు తేడా ఉన్నప్పటికీ, సమంజసమైనవే. 40, 50 సం॥ల స్వాతంత్ర్యానంతరం మన దేశంలోని పట్టణాలలో, గ్రామాలలో పరిపాలనను ఇంకా వికేంద్రీకృతం చేసి, ప్రజల చేతికే అధికారం ఇచ్చి, ప్రజల ద్వారా, ప్రజల కొరకు పరిపాలనను జరిపించాలనే ఆలోచనతో రాజ్యాంగపు 73, 74 సవరణల ద్వారా పార్లమెంట్‌లో సుదీర్ఘంగా చర్చించి, ఈ దేశం యొక్క సత్వరాభివృద్ధి కొరకు, వికేంద్రీకృత ప్రజాస్వామ్యం కొరకు చేసిన చక్కని మంచి ప్రయత్నం అది. దానిని సార్థకం చేయడానికి ఈరోజు వాళ్లంతా నిరాహారదీక్షలో ఉన్నారు. వెనుకటికి ఏమి జరిగిందో అందరికీ తెలుసు. ప్రతి చిన్న విషయానికి పురపాలక, పంచాయితీ సమితి, మండలం అధ్యక్షులు మంత్రుల దగ్గరకు, ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లి వేడుకొంటే తప్ప నిధులు మంజూరు అయ్యేవి కావు. నిధులు కూడ ఒక క్రమం, ఒక పద్ధతి లేకుండా విడుదల చేయడం, దాని వల్ల అసమానమైన అభివృద్ధి జరగడం, కొంతమంది పట్ల పక్షపాతం చూపించడం, మరి కొంతమంది పట్ల ఆశ్రిత పక్షపాతం చూపించడం జరిగేవి. వీటన్నింటిని చక్కదిద్దడానికే, ప్రజాస్వామ్యంలో ప్రజలే తమ సమస్యల్ని పరిష్కరించుకొనే విధంగా రాజ్యాంగాన్ని సవరించడం జరిగింది. అందులో భాగంగానే ఫైనాన్స్ కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దానిని ప్రారంభించి రెండు సం॥లు అవుతున్నది. అది ఇంతవరకురిపోర్టును ఇవ్వలేదు. ఎందుకంటే

10.50 ఉ॥ ప్రభుత్వం సహకరించలేదు. పురపాలక సంఘాల నుంచి కమీషనర్లు రిపోర్టు పంపించలేదు. అవసరాలు చెప్పడం లేదు. సమాచారం, భోగట్టా ఇవ్వడం లేదు. అందుకొరకు రాజ్యాంగ సవరణ జరిగేక మన సమస్యల పరిష్కారానికి ఎంత చక్కని అవకాశం వచ్చినా దానిని సద్వినియోగం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ప్రభుత్వం ఆ ప్రయత్నం చేయాలి. ప్రభుత్వం తన ప్రయత్నంలో విఫలమైతే పురపాలక సంఘాల నాయకులు, అధ్యక్షులు ఎన్ని మెమోరాండాలు ఇచ్చినా సకాలంలో స్పందించి, చర్చించి, తేదీలు, ఎజెండా ఏర్పాటు చేసుకొని, చర్చించవచ్చు. అది జరగలేదు నిజంగా ఈ రాష్ట్రంలో ప్రభుత్వం వారు స్పష్టంగా ప్రజల వద్దకు పరిపాలన తెస్తామని, ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తామని, సత్వరంగా చేస్తామనే సంకల్పంతో ఉన్నందున, ఈ విషయంలో తాత్సరం చేయడం ఏమాత్రం న్యాయం కాదు. రాజకీయంగా ఆలోచించే విషయం కానేకాదు. దానిలో కాంగ్రెసు పార్టీ వారుండవచ్చు, తెలుగుదేశం పార్టీవారు ఉండవచ్చు. మరొకపార్టీ ఉండవచ్చు. కాని రాజకీయాలకు అతీతంగా వికేంద్రీకరణ సార్థకం చేయడానికి ఎవరి నిధులు వారు సంపాదించుకోడానికి, ప్రోత్సహించడానికి ప్రభుత్వం చొరవతో స్నేహభావంతో, వారిని కూర్చోబెట్టి, సమయ నిర్ణయం చేసి, చర్చించి పరిష్కారం చేయాలని కోరుతున్నాను. ఫలానా షరతు తీరిస్తేనే దీక్ష విరమిస్తామని వారు నిబంధనలు పెట్టడం లేదు. ప్రభుత్వం ముందుకు వచ్చి సమస్య అర్థం చేసుకొని, మీ నాయకులతో ఇలా చర్చించబోతున్నామని చెప్పి సమయం పెట్టండి. నిరాహారదీక్షలో స్త్రీలు ముఖ్యంగా సాహసోపేతంగా రావడం ఆశ్చర్యకరం. అలాంటప్పుడు ప్రభుత్వం ఏమాత్రం రాజకీయంగా గాని, పట్టుదలకు గాని పోకుండా సోదరభావంతో వారి వద్దకు వెళ్లి, లేదా ఎవర్నైనా పంపించి వారి సమస్యలను సాకల్యంగా పరిశీలించమని, నిరాహార దీక్షను విరమింపజేయమని, రాష్ట్రంలో మంచి వాతావరణం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- అధ్యక్షా, నాకు ముందు మాట్లాడిన ఇద్దరు మిత్రులూ అక్కడ పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో చెప్పారు. అధికార వికేంద్రీకరణ అనేది కాగితాల మీదనే కాదు, ఆచరణలో కూడా ఉండాలి. పార్లమెంటులో 73, 74 రాజ్యాంగ సవరణ బిల్లు చేసి, స్థానిక సంస్థలకు కొన్ని అధికారాలు ఇస్తూ వారు నిధులు సమకూర్చుకొనే అవకాశం కల్పించింది. అది పూర్తి కానందున, ఎన్నోసార్లు రాయబారాలు నడిపి, ఇచ్చిన హామీలు నెరవేర్చనందున గత్యంతరం లేని స్థితిలో నిరాహారదీక్షకు పూనుకున్నారు. వారిని బలవంతంగా తీసుకువెడుతున్నారు. మునిసిపల్ మంత్రిగారు, ముఖ్యమంత్రి గారు పేపర్లలో చూస్తున్నారు. పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. కనీసం వాళ్లతో మాట్లాడటానికేమయింది? పలుకే బంగారమయిందా? ఆ రకంగా సమస్యను సామరస్యంగా పరిష్కరించడానికి ఎందుకు పూనుకోరు? పరిస్థితి మరింత ముదరక ముందే ఎందుకు పూనుకోరు? స్త్రీలు కూడా ఆందోళన చేస్తున్న పరిస్థితి ఉంది. మంత్రిగారు చొరవ తీసుకొని మాట్లాడి, సమ్మె విరమింపచేయడానికి ప్రయత్నం చేయాలి. వాళ్లు కోరేది న్యాయమైన హక్కులు. బలవంతంగా అరెస్టు చేస్తే చేయవచ్చును గానీ అది సరైన పరిష్కారం కాదు. మీద్వారా నేను విజ్ఞప్తి చేసేది, వారితో వెంటనే సంభాషణలు ప్రారంభించాలి.

శ్రీ పి.హెచ్. విద్యాసాగర్ రావు :- అధ్యక్షా, రాష్ట్రంలో ఓట్లతో ఎన్నిక కాబడిన మైనర్ పర్సన్లు ఈనాడు సంబంధిత పట్టణాలకు మొదటి పౌరుడుగా వారిని పేర్కొన్నప్పటికీ కూడా ఈనాడు

ers of various municipalities wherever they are from the non-ruling party. Their works are being stopped. This is not good. Let the Government call them, discuss their problems. Their problems are genuine. They should be solved. They are the representatives of the people. Their problems should be solved immediately. I request the Government to call them, listen their genuine grievances and solve their problems.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- స్పీకర్ సార్. గత 9 రోజుల నుంచి మునిసిపల్ ఛైర్‌పర్సన్స్ అంతా నిరాహారదీక్ష చేస్తూ ఉంటే, ప్రభుత్వం స్పందించకపోవడంతో మరి ప్రభుత్వం యొక్క విధానం ఏమిటో అర్థం కావడం లేదు. ప్రజాస్వామ్య విరుద్ధంగా కాదు, వారు ప్రజాస్వామ్య బద్ధంగానే వారు ఎన్నికైవచ్చారు. లక్షలాది మంది ఓట్లు ఇచ్చి వారి కనీసావసరాలు తీర్చడం కోసం ఎన్నుకొంటే వారి హక్కులను కాలరాచి ప్రభుత్వం వారిపట్ల తీవ్ర వ్యతిరేక విధానం అవలంబించడం చాలా దురదృష్టకరమైన పరిస్థితి. 9 రోజులుగా ఆ ఛైర్ పర్సన్స్ కనీసం మంచినీరు కూడా ముట్టకుండా ఈ వేసవి కాలంలో వారు ఈ హైదరాబాద్‌కు వచ్చి అనేక బాధలు పడుతుంటే ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోకపోవడం విచారకరం. ఆదిలక్ష్మి అనే నిర్మల్‌కు చెందిన ఛైర్ పర్సన్‌ను హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. ఆమె పరిస్థితి బాగాలేదు. ఈ పరిస్థితిలో ప్రభుత్వం బాధ్యత తీసుకొని వారిని పిలిచి చర్చించడం గానీ వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వకపోవడం చూస్తే ప్రభుత్వానికి వారి సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదని అర్థం అవుతోంది. వారు ఈ అవమానకర పరిస్థితిని ఎదుర్కొంటుంటే ప్రతిపక్ష నాయకులు ఆందోళన చేస్తున్నారు. 9 రోజులుగా సాగుతున్న వారి నిరాహారదీక్ష ప్రభుత్వ నిరంకుశ విధానానికి నిదర్శనంగా ఉంది. ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన ఆ ఛైర్ పర్సన్స్ రేపు ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితిని కళ్లనీళ్లతో చెప్పారు. వారు తాము ప్రస్తుతం పడుతున్న బాధలకు ఆవేదన చెందుతూ, ప్రభుత్వాన్ని మేము అదనంగా నిధులు అడగడం లేదు. మాకున్న నిధులు కేటాయించమని, మాకున్న డిమాండ్లు అడిగితే పట్టించుకోకపోవడం చాలా అవమానకరమైన విధానం. ప్రభుత్వం ఇమీడియెట్‌గా స్పందించి వారి కనీస కోర్కెలు హక్కులు పరిరక్షించాలి. ఇంతవరకు ముఖ్యమంత్రిగారు దీనిపై యాక్షన్ తీసుకోలేగు. వారు ఏ కోర్కెలు కోరారో అవి అంగీకరించి మునిసిపల్ ఛైర్ పర్సన్స్ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

11.00 ఉ॥

శ్రీ పి. చంద్రశేఖర్ :- అధ్యక్షా, మహబూబ్‌నగర్ పట్టణ మునిసిపాటీలో దాదాపు 50 వేల మంది జనాభా ఉన్నారు. గతవారం రోజులుగా పైప్‌లైన్‌లలో మురుగునారు కలిసి కలరా వస్తోంది. దాని కొరకు మెడిసిన్స్ తీసుకొంటున్నారు. ఆ పైప్‌లైన్లకు రిపేర్లు చేయాలంటే మునిసిపాలిటీ వద్ద నిధులు లేవు. కాబట్టి వెంటనే నిధులు విడుదల చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- ఛైర్ పర్సన్స్ నిరాహారదీక్షకు కూర్చున్నారు. వారు సీరియస్‌గా ఉన్నారు.

శ్రీ పి. పురుషోత్తమ రావు :- అధ్యక్ష,! ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికయిన ఛైర్మన్లు

ఛైర్‌పర్సన్స్ గత 8, 9 రోజుల నుండి మునిసిపల్ సమస్యలు, ఆర్థిక సమస్యల మీద వారు నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ నిరాహారదీక్ష చేస్తున్నవారిలో అధికార పార్టీకి సంబంధం లేని వారు ఎక్కువ ఉన్నారనే ఉద్దేశ్యంతో, ఇది ఇంత పెద్ద సమస్యగా మారినా, మంత్రివర్యులు గానీ, ముఖ్యమంత్రిగారు గానీ చిన్న చిన్న విషయాలలో హెలికాప్టర్‌లలో వెళ్లే ముఖ్యమంత్రిగారు ఇంత పెద్ద ఇస్యూ రాష్ట్రాన్ని కుదిపివేస్తున్న ఇస్యూ. ఇది వారి స్వంత విషయం కాదు. వారి సమస్యల పరిష్కారం కోసం నిధుల విడుదల కోసం, ప్రభుత్వం బకాయి పడిన 150 కోట్ల రూపాయల కోసం వారు ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు. ఈ విషయంలో ఇది పార్టీరీత్యా ఆలోచించకుండా వారు ఎలక్టెడ్ ప్రజా ప్రతినిధులు కాబట్టి వారు ప్రజల కోసం ఆందోళన చేస్తున్నారు కాబట్టి తప్పకుండా వారి న్యాయమయిన డిమాండ్లు తీర్చడానికి రేపు ఈ సమావేశాలు ముగిసేలోగా వారి డిమాండ్లు ఆమోదించి వారి నిరాహారదీక్ష విరమింపజేయాలని కోరుతున్నాను

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- మా ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉంది కాబట్టే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే మునిసిపల్ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. మునిసిపాలిటీలు, స్థానిక సంస్థల మీద నమ్మకం ఉంది కాబట్టే ఛైర్ పర్సన్స్, ఛైర్మన్లు గతంలో అడిగిన కొన్ని డిమాండ్లను అంగీకరిస్తూ ఉత్తరువులు ఇచ్చాము. ఏ ఉత్తరువులు ఇచ్చామో ఆ జి.ఓ. నెంబర్లు కూడా సభలో చెప్పాము. రెండవది వారు స్ట్రైక్ చేస్తుంటే ప్రభుత్వం కనీసం చర్చించడం లేదనేది అవాస్తవం. నేను ఛైర్ పర్సన్స్‌తో ఈ నెల 15వ తేదీన మా అధికారుల సమక్షంలో, అర్ధరాత్రి 12 గంటల వరకు చర్చించాను. పత్రికా విలేఖరులను కూడా కూర్చోబెట్టి వారి సమక్షంలోనే ప్రతి ఒక్క డిమాండు డిస్కస్ చేసి కొన్ని సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చాను. ఒకవైపు శాసనసభ సమావేశాలలో బిజీగా ఉండి కూడా వారితో చర్చించి వారికి హామీ ఇచ్చినా కూడా, రాజకీయం చేసి ప్రభుత్వం మీద బురద జల్లాలనే ఉద్దేశ్యంతో వారు ప్రభుత్వానికి చెప్పకుండా నిరాహారదీక్షలో కూర్చున్నారు. ఛూర్ పర్సన్స్ ఇక్కడకు వస్తే, ముఖ్యమంత్రిగారు శాసనసభ సమావేశాలతో బిజీగా ఉన్నా కూడా ముఖ్యమంత్రిగారితో వారిని కలిపి మాట్లాడితే వారు కొన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి హామీ ఇవ్వడం కూడా జరిగింది. ముఖ్యమంత్రిగారు చర్చించిన తరువాత, నేను చర్చించిన తరువాత కేవలం రాజకీయం చేయాలని తెలుగుదేశం పార్టీపై బురద చల్లాలనే ఉద్దేశ్యంతో వారు ఈ విధంగా చేయడం మంచిది కాదు. అనేకసార్లు ఛైర్ పర్సన్స్ వస్తే చెప్పాను. నేను చర్చలకు సిద్ధంగా ఉన్నాను చర్చించి సమస్యలు పరిష్కారం చేయాల్సి ఉంటే తప్పకుండా చేస్తామనే మాట చెప్పాను. నేను హామీ ఇచ్చినా కూడా ఈరోజు....

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- రెండు సంవత్సరాలు అయింది. రెండు సంవత్సరాల నుండి ముఖ్యమంత్రి దగ్గర, మంత్రుల దగ్గర చర్చలు జరుగుతున్నా ఫలితం లేదు. మంత్రిగారు సభకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- కాంగ్రెస్‌వారే మునిసిపాలిటీల అధికారాలను కోసివేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా ఇది జరగలేదు. 1985లో నర్సిరెడ్డిగారు మునిసిపల్ మంత్రిగా ఉండి ఈ మునిసిపాలిటీల అధికారాలను తీసివేశారు. జనార్ధన రెడ్డిగారు అది మర్చిపోతున్నారు. ఇది మేము రాజకీయం చేయలేదు. మేము వారి సమస్యల పట్ల

సానుభూతితో ఉన్నాము. ముఖ్యమంత్రిగారు సానుభూతితో ఉన్నారు. వారిని చర్చలకు రమ్మనండి. మేము సిద్ధంగా ఉన్నాము. ప్రభుత్వపరంగా మేము కూడా ముందుకు వస్తాము. ఫైనాన్షియల్‌గా వారికి జూన్‌లో ఇవ్వడం జరుగుతుందనీ, ఎడ్మినిస్ట్రేషన్ డిమాండ్స్ కూడా ఒప్పుకుంటామని ఈ అసెంబ్లీ ఫ్లోర్‌లో మాట ఇచ్చాము. ఆ ఛైర్ పర్సన్స్ వస్తే వారిని కూర్చోబెట్టి తప్పకుండా సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- వారు నిరాహారదీక్షలో కూర్చున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- ఒక సజెషన్ ఇస్తాను సార్.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- కూర్చోండి, ప్లీజ్...

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- సమస్య పరిష్కారానికి మార్గం సార్.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- ఇది ఇంపార్టెంట్ ఇస్యూ సార్. వారు ఆందోళన చేస్తున్నారు. ఒక్క నిముషం సార్.....

(అంతరాయం)

సార్, వారు 9 రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. నేను మనవి చేసేది....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మంత్రిగారు వారిని చర్చలకు పిలుస్తామని అంటున్నారు కదా., రేపో, ఎల్లుండో కూర్చొని మాట్లాడతానని అంటున్నారు కదా?

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- సర్, మినిస్టర్‌గారు ఏదైతే స్టేట్‌మెంట్ చేశారో..... మునిసిపల్ ర్మన్లు ప్రజల చేత ఎన్నుకోబడ్డారు. ఇది వారిని అగౌరవ పరచినట్లుంటుందని మీ దృష్టికి నుకువస్తున్నాను. వారు నిరాహార దీక్ష చేస్తున్నారు. 9 రోజులైంది. చర్చలకు ఇక్కడకు రమ్మని పడం న్యాయం కాదు. మంత్రిగారి దగ్గర, ముఖ్యమంత్రిగారి దగ్గర 2 సం॥ల నుంచి చర్చ రుగుతోంది. ఈ గవర్నమెంటు అసలు ఆ విషయాలు పట్టించుకోవడం లేదు. మంత్రిగారు ని, ముఖ్యమంత్రిగారు కాని నిరాహార దీక్షలో ఉన్నవారి చేత నిరాహార దీక్షను విరమింపజేసి, రిని చర్చలకు ఆహ్వానించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలి. మహిళలు ఇబ్బందులకు రవుతున్నారు. వారు 9 రోజుల నుంచి ఇన్‌డెఫినిట్ నిరాహార దీక్షచేస్తున్నారు. పోలీసులు వారిని బ్బందులకు గురి చేస్తున్నారు. అట్రాసిటీస్ చేస్తున్నారు. వారిని వేధిస్తున్నారు. వారిని స్పిటల్స్‌కు తీసుకుపోయి ఇబ్బందులు పెడుతున్నారు. ఈ మొండివైఖరి ప్రభుత్వానికి ంచిది కాదు.... సర్, మైకు ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- జనార్ధన రెడ్డిగారూ, మినిస్టర్‌గారు చర్చిస్తామని అంటున్నారు. ు కాదని అనడం లేదు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- ఈరోజే వారి దగ్గరకు వెళ్లమనండి. వారితో మాట్లాడమనండి. సమస్యలను పరిష్కరించమనండి.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- వారిని హామీ ఇవ్వమనండి సర్ .....

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- అధ్యక్షా, ఈ సమస్యను పరిష్కారం చేయడానికి మంత్రిగారు సుముఖత వ్యక్తం చేస్తున్నారు. వారు బలహీనంగా, చాలా నీరసంగా వున్నారు. ప్రధాన పట్టణాలకు చెందిన ఛెయిర్ పర్సన్స్, ముఖ్యంగా మహిళలు అందులో వున్నారు. వారిని రమ్మనండి, వస్తే చర్చలు చెస్తాము అనడం సరియైన పద్ధతి కాదు. వారు ప్రజాస్వామ్య బద్ధంగా సత్యాగ్రహాలు చేస్తున్నారు మంత్రిగారు చుట్టూ తిప్పుకోవడం మంచిది కాదు. మీరు ఒక కమిటీ వేయండి. వారికీ, మంత్రిగారికి మధ్యన అనుసంధానంగా వుండే విధంగా ఒక కమిటి వేసి నిర్ణయం చేసి శాసనసభ సమావేశాలు ముగిసే లోపల - 2 రోజులలో వారితో చర్చిస్తామని చెబితే బాగుంటుంది. మంత్రిగారు వారి శిబిరాన్ని సందర్శించి వారికి ఒక హామీ ఇస్తే బాగుంటుందని మంత్రిగారికి మీ ద్వారా మనవిచేస్తున్నాను. ఇది ఎప్పటిలాగానే వారిని రమ్మనండి, మాట్లాడతాను అనడం సమంజసం కాదు. ఒక పయామీడియా సొల్యూషన్ ఆలోచించాలి.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- సర్, విద్యాసాగరరావుగారు చెప్పినట్లు వారిని రమ్మని అనడంలేదు. అది కరెక్ట్ కాదు. వారు అసెంబ్లీకి వచ్చారు, వారికి పాసులు ప్రాయించాము. ఆమరణ నిరాహారదీక్షలో కూర్చున్ననారు కాకుండా అదనంగా వున్న 30 మంది చెయిర్ పర్సన్స్ ఇక్కడకు వచ్చారు. సి.ఎం.గారి దగ్గరకు తీసుకువెళ్లాము. వారి టెంట్‌లో కూర్చుంటే ప్రభుత్వం ఏమి డిస్కస్ చేస్తుంది? ఇక్కడకు వచ్చినట్లయితే మేము చర్చిస్తాము.

(తీవ్ర అంతరాయం)

శ్రీ సిహెచ్ రాజేశ్వర రావు :- అధ్యక్షా, తమరి సమక్షంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులూ కలసి, వారి నిరసన దీక్షను విరమింపజేయడం మంచిది. ఆరోగ్యరీత్యా, సబ్జెక్టురీత్యా చాలా అవసరం అని మీకు అపీల్ చేశాము. మంత్రిగారు తమకు ఎలాంటి రెండవ అభిప్రాయం లేదని, ఇమ్మీడియట్‌గా వారి సమస్యలను గురించి ఆలోచించి పరిష్కారం చేస్తామని చెప్పారు. దయచేసి ఇప్పుడే, ఈ శాసనసభ వేదిక మీద చర్చ పచ్చిన సందర్భంలో మంత్రిగారు వారిని ఆహ్వానించే ప్రకటన చేసి, ఇక్కడ కూర్చోబెట్టి మాట్లాడండి. తరువాత మీరు తేదీ పెట్టుకోండి. తరువాత మీరు పద్ధతులూ, మోడాలిటీస్‌ను ఏర్పాటు చేసుకోండి. శాసన సభలో ఈ చర్చ వచ్చిన ఫలితంగా నేను వారిని చర్చలకు ఆహ్వానిస్తున్నానని మంత్రిగారిని ప్రకటించమనండి. ఆ ప్రకటన తరువాత వారు చర్చలకు వస్తారు. సగౌరవంగా చర్చించమనండి.

శ్రీ ఎం.ఎ. గఫూర్ :- 9 రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్షలో ఉన్నారు. వారు కూడా ఉద్యోగస్తులో, ఇంకెవరో కాదు. వారు ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్ ఆఫ్ ద పీపుల్. మనలాగే వారూ ఎన్నుకోబడిన వారు. వారి ఇబ్బందులు వారికున్నాయి. మాకు చట్టరూపంలో ఉంటే

అధికారాలను మాకు ఇవ్వడం లేదు. నిధులను ఇవ్వడం లేదు. మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని వారు నిరాహారదీక్షలో కూర్చున్నారు. నేను అడిగేది ప్రజాస్వామ్యంలో ఈ రకమైన ధోరణితో ప్రభుత్వం పోవడం ఎట్లా సమంజసం? వారు నిరాహారదీక్ష చేస్తుంటే, తోటి ప్రజా ప్రతినిధులుగా మనం కూర్చొని ఆహ్వానించి చర్చలు జరిపి, సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలి తప్ప, వారిని రమ్మనండి, మాట్లాడతాము అని దాటవేయడం పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. ఇక్కడ ప్రతిష్టలు లేవు. కాంగ్రెసు వారు చేస్తున్నారు. తెలుగుదేశానికి సంబంధం లేదని కాదు. గుడ్‌జెస్చర్‌గా మునిసిపల్ అడ్మినిస్ట్రేషను మంత్రిగారిని పొమ్మనండి. విషయం కాకపోయినా, వారిని పలకరించమనండి. సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నం చేయాలి కాని, అది ఇట్లా కొనసాగడానికి మాత్రం వీలులేదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వానికి కూడా అప్రతిష్ట వస్తుంది కాబట్టి దయచేసి దీనిని గమనించి సీరియస్ మేటర్‌గా తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- స్పీకర్ సర్. ఇంతమంది గౌరవ సభ్యులు సమస్యలోని తీవ్రతను గురించి ఆందోళనను తెలియజేస్తే, ప్రభుత్వ సమాధానం ఎంత నిర్లక్ష్యంగా, నిరంకుశంగా ఉందుంటే, బ్రతికి ఉంటే వారిని రమ్మనండి, ప్రాణాలు పోతే డెడ్ బాడీస్‌ను తీసుకురమ్మనండి అన్నట్లుగా ఉంది తప్ప, సరియైన సమాధానం ప్రభుత్వం నుండి రావడం లేదు. పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. 9 రోజుల నుండి నిరాహారదీక్షలు చేసి అనుపత్రిపాలైన ఈ పరిస్థితులలో చర్చలకు రమ్మనడం భావ్యమా? మంత్రిగారు ముందే చెప్పారు. 15వ తారీఖున చర్చలకు పిలిచామని, మాట్లాడామని. అంటే, వారి డిమాండ్లు ఏమిటో ప్రభుత్వానికి తెలుసు. మీరు చర్చించారు. కనీసం డిమాండ్లను మీరు అంగీకరిస్తున్నట్లుగా ఎందుకు చెప్పలేకపోతున్నారు మళ్లీ అసలు చర్చలేమిటి సర్.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- అధ్యక్షా, ఇప్పుడు గౌరవ సభ్యులు రాజేశ్వర రావుగారూ, గఫూర్‌గారూ చెప్పిన దాంతో నేను సెంట్ పర్సెంట్ అంగీకరిస్తున్నాను. సాయంత్రం 3 గంటలకు వారిని చర్చలకు ఆహ్వానిస్తాను. నేను అఫిషియల్స్‌ను కూడా పంపిస్తున్నాను. ఇక్కడ నా ఛాంబరులో కూర్చొని వారితో చర్చిస్తాను.

(అంతరాయం)

Sri K. Bapi Raju :- I thank you very much because you have already agreed earlier and again you will be reconsidering it. I have requested the Hon'ble Chief Minister to see the condition of the lady chairpersons for going on for hunger strike there.

అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు సమాధానం చప్పిన దాని మీదట I just want one thing. దానిని రియాక్ట్ అయి వారి దృష్టికి తీసుకువచ్చినపుడు ఇక్కడ మన ఫ్లోర్ లీడర్స్ అందరితో మీటింగు పెట్టుకొని, ఆ మీటింగులో వారి చీఫ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ కూడా పార్టిసిపేట్ చేసేటట్లు, మునిసిపల్ మినిస్టరుగారూ, వారి సెక్రటరీగారూ కూడా కలసి ఉండేటట్లు మన మంత్రిగారిని పంపి వారి దీక్షను గౌరవప్రదంగా విరమింపజేసేటట్లు చేస్తే బాగుంటుంది కాబట్టి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లినపుడు కొంత సమయం తీసుకున్నప్పటికీ కూడా అంగీకరించడం జరిగింది. అది మినిస్టర్ గారి దృష్టికి కూడా తీసుకెళుతున్నాను. మంత్రిగారు ఇక్కడ నుంచే ఫ్లోర్‌లోంచి వారిని ఆహ్వానించేకంటే దయ ఉంచి ఒకసారి వారు అక్కడకు వెళ్లి ఆహ్వానించినట్లయితే

ప్రజాస్వామ్యంలో గౌరవించబడతాము తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. మంత్రిగారికి మరీ మరీ చెప్పేది ఏమిటంటే, బై ఎలక్షనుకు 15 మంది మంత్రులతో వెళ్లి గడప గడపా తిరుగుతున్నాము. అందరూ మనకు ఓట్లు వేయడం లేదు. ఇది పెద్ద విషయం. మనకు మనం గౌరవించుకున్నట్లు ఉంటుంది. మంత్రిగారు రియాక్ట్ అయి స్వయంగా వెళ్లినట్లయితే మనకు గౌరవప్రదంగా ఉంటుంది.

11.20 ఉ॥ శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- చర్చలకు ఆహ్వానిస్తాను. గౌరవ సభ్యులకు, మిగతా సభ్యులందరికీ అప్పీల్ చేస్తున్నాను. ఛైర్ పర్సన్స్ ఎవరయితే హంగర్ స్ట్రైక్‌కి దిగారో వారు విరమించుకోవలసిందిగా చెబుతున్నాను. సభ్యులు కూడా వారికి చెప్పవలసిందిగా.....

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- జీరో అవర్....

(అంతరాయం)

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- అధ్యక్షా, మేము అర్జన్స్‌మెంట్ మోషన్ ఇచ్చాము ...

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు అందరూ తమ స్థానాల వద్ద నిలబడ్డారు)

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి :- మంత్రిగారు అక్కడకు వెళ్లాలి. 9 రోజుల నుండి వారంతా నిరాహారదీక్ష చేస్తున్నారు. మంత్రిగారు పోకుండా ఉంటే ఎలా? ప్రజాస్వామ్య పద్ధతిలో ఇది ఏమిటి? మేము కూడా వస్తాము.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- అధ్యక్షా, అధ్యక్షా,

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- అధ్యక్షా.....

(కాంగ్రెస్ పార్టీ గౌరవ సభ్యులు శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి, శ్రీ డి. నాగేందర్, శ్రీ డి.ఎన్. రెడ్యానాయక్, శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి పోడియం వద్దకు చేరుకున్నారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మీరు మీ సీట్లలో కూర్చోండి....

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి :- మంత్రిగారిని వెళ్లమనండి. మీరే ఆలోచించండి. వారి కోర్కెలు....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- వారివి న్యాయమైన కోర్కెలు ఉన్నాయి. మంత్రిగారు పరిశీలిస్తామంటున్నారు. చర్చలకు ఆహ్వానిస్తామంటున్నారు. మీరు మీ స్థానాలలో వెళ్లి కూర్చోండి. ప్రతి విషయానికి పోడియం వద్దకు వస్తే ఎలా;

(పోడియం వద్దనున్న కాంగ్రెస్ పార్టీ గౌరవ సభ్యులు తమ తమ స్థానాలకు చేరుకున్నారు)

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు :- స్పీకర్ సార్. విత్ యువర్ పర్మిషన్. అసలు సమస్యను పరిష్కరించడానికి తరువాత చర్చ. ఇప్పుడు సుఖాంతం కావలసింది వారు తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్ష విరమింపచేయడం. అందుకుగాను ప్రతిపక్ష నాయకులంతా వెళ్లడానికి తయారుగా

ఉన్నాము. మాతో సహకరించి మంత్రిగారు కూడా రావలసిందిగా వారికి తమ ద్వారా అప్పీల్ చేస్తున్నాము. వారు, మేము కలసి అక్కడ వారు చేస్తున్న నిరసన దీక్షను విరమింపచేద్దాము.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- మేము సానుభూతితో పరిశీలిస్తాము. తరువాత చర్చకు కూర్చుంటాము. మాతో గౌరవ మంత్రిగారు వస్తే వారి నిరాహారదీక్ష విరమింపచేసి, టైమ్ పెట్టి చర్చ జరుపుదాము. అప్పుడు బాగుంటుంది. దయచేసి మంత్రిగారు దీనికి అంగీకరించాలి. మేము కూడా వస్తాము. నిరాహారదీక్ష విరమింపచేసి టైమ్ పెట్టి మాట్లాడుకుందాము. మేము వారికి తమద్వారా అప్పీలు చేస్తున్నాము. మాతో మంత్రిగారిని రమ్మనండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- వారి డిమాండ్లకి సంబంధించి మంత్రిగారు చర్చిస్తున్నారు. వారు నిరాహారదీక్ష ఉపసంహరించుకునేటట్లు చేయాలి కాబట్టి మంత్రిగారిని మిగతా మంత్రుల మాట వినకుండా మేము చెప్పే మాటలు వినమనండి. అందరమూ కలిసి చర్చిద్దామన్నారు. ఇప్పుడు ఆ శిబిరం వద్దకు వెళ్లి మంత్రిగారు వారికి నిమ్మరసం ఇచ్చి వారి నిరాహారదీక్షను ఉపసంహరించుకొనే విధంగా చేస్తే, అప్పుడు గౌరవప్రదంగా చర్చలు జరిపే అవకాశం ఉంటుంది. ఇది కనీస ప్రజాస్వామ్య పద్ధతి. మంత్రిగారు ఈ విషయానికి ఒప్పుకోకపోతే బాగుండదు. మేమంతా మంత్రిగారిని కోరుతున్నాము. వారితో మేము కూడావెళతాము. ఆ నిరాహారదీక్షను విరమింపచేసిన తరువాత, వారి ఛాంబర్స్‌లో చర్చ చేద్దాము. ముఖ్యమంత్రి దాదాపు ఒప్పుకున్నారు. మంత్రిగారు అంగీకరించాలి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- ఇప్పుడు వారు తమ డిమాండ్ల కోసం నిరాహారదీక్ష చేస్తున్నారు. అందుకుగాను సమాధానం చెప్పే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఇటువంటి పరిస్థితిలో మంత్రిగారు మాట్లాడుతూ, ఫ్లోర్ లీడర్స్‌ని పంపిస్తాను. మీరు వెళ్లండి. మేము ఇక్కడే కూర్చుంటాము అని చెబితే ఏమయినా సమంజసంగా ఉందా? బాధ్యత కలిగిన మంత్రిగా, మీతో నేనూ వస్తాను. వారి హక్కులు ఏమిటో తెలుసుకుంటాము, వారి నిరాహారదీక్షను విరమింపచేద్దామని మాట్లాడితే బాగుంటుంది. అందుచేత ఫ్లోర్‌లీడర్స్‌తోబాటు మినిస్టర్‌గారు కూడా వచ్చి నిరాహారదీక్షను విరమింపచేసి, చర్చలు జరిపితే బాగుంటుంది.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- గౌరవ సభ్యులు రాజేశ్వర రావుగారు సూచన చేశారు. ఫ్లోర్ లీడర్స్‌తో మంత్రిగారు వచ్చి నిరాహారదీక్షను విరమింపచేయాలని చెప్పడం జరిగింది. 9 రోజుల నుండి వారు నిరాహార దీక్షకు కూర్చున్నారు. సమస్యలు ఉన్నాయి. నిరాహారదీక్షను విరమింపచేయమనండి. మూడు గంటలకు చర్చలు జరుపుతామన్నారు. వారిని పిలిచి వారి సమస్యలు పరిష్కరించమనండి. వారివి న్యాయమయిన కోర్కెలు ఉన్నాయి. ఛైర్ పర్సన్స్, మహిళలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాబట్టి మంత్రిగారు వారి నిరాహారద దీక్షను విరమింపచేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. దేవేందర్ గౌడ్ :- జనార్ధన రెడ్డిగారు, కాంగ్రెస్ సభ్యులు అంతా స్థానిక సంస్థలపైన చాలా ప్రేమతో మాట్లాడుతున్నారు. మాకూ వారి మీద గౌరవం ఉంది. మంత్రిగారు చెబుతున్నారు. వారికి జ్ఞాపకం చేస్తున్నాము. మేము జిల్లా పరిషత్తు ఛైర్మన్లుగా ఉన్నప్పుడు ఆ సమయంలో.....

శ్రీ డి. నాగేందర్ :- రాజకీయం చేయవద్దు...

శ్రీ బి. దేవేందర్ గౌడ్ :- ఆ సమయంలో మొత్తం డైరెక్ట్ ఎలక్టెడ్ ఛైర్మన్స్. అనాడు

మాకు ఒక్క అధికారం కూడా లేకుండా అన్ని అధికారాలను తీసివేశారు. ఆ మహానుభావులు అధికారంలో ఉన్నప్పుడు మేమంతా మెమోరాండం ఇచ్చేందుకు శాసనసభ సమావేశాలు అవుతుండగా ఇక్కడకు వస్తూ ఉంటే, అప్పుడు మామీద లాఠీఛార్జీ జరిపించి మమ్మలను
11.30 | జైళ్లలో తీసుకువెళ్లారు. మీరు స్థానిక సంస్థలపైన ఇంత ప్రేమగా మాట్లాడుతూ ఉంటే
ఉ॥ | నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇదెలా ఉందంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉంది. ఆ విధంగా వీరు వేదాలు వల్లిస్తుంటే మాకు ఆశ్చర్యం వేస్తోంది.

(అంతరాయం)

శ్రీ పి. జనార్దన రెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు వీరే దయ్యాలు. వీరే వేదాలు వల్లిస్తున్నారు. రైతుల పైన లాఠీ ఛార్జీలు చేయిస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- అధ్యక్షా, మీకు ప్రజాస్వామ్యం పైన నమ్మకం ఉంది. నమ్మకం ఉండబట్టే ఎన్నికలు జరిపించాము. కాని కాంగ్రెస్ వారు ఆరు సం॥లు స్పెషల్ ఆఫీసర్ని పెట్టి పరిపాలన కొనసాగించారు. సభ్యురాలు శ్రీమతి లక్ష్మీపార్వతి గారు మాట్లాడుతూ నేను ఏదో ఫ్లోర్ లీడర్స్‌ని వెళ్లి రమ్మన్నట్లుగా చెప్పారు. నేను అలా అనలేదు. వీరు (ఫ్లోర్ లీడర్లు) వారి (మునిసిపల్ ఛైర్మన్లు) దీక్ష విరమింపజేయడం కోసం, శాంతియుత వాతావరణం ఏర్పాటు చేయడం కోసం అప్పీల్ చేశాను. విద్యాసాగర్ రావు, జనార్దన రెడ్డి, బోడేపూడి వెంకటేశ్వర రావు, తదితర ఫ్లోర్ లీడర్లు వస్తామన్నారు. ఈ తెలుగుదేశం ప్రభుత్వానికి ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గార్కి ప్రజాస్వామ్యం పైన నమ్మకం ఉంది. కాబట్టే, ఛెయిర్ పెర్సన్/ఛైర్మన్‌లను పిలిపించి వారి డిమాండ్స్ పైన అరగంటసేపే అసెంబ్లీలో చర్చించారు. ఆ సమావేశానికి శ్రీ ఎం. కోదండరెడ్డిగారు కూడా వచ్చారు. మాకు ప్రజాస్వామ్యం పైన నమ్మకం ఉండబట్టే ఈరోజు కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక నిధులు తీసుకువచ్చి మునిసిపాలిటీలకు సంక్రమింపజేస్తున్నాము ప్రతిపక్ష నాయకుల నాయకత్వంలో మేము కూడా వెళ్లి....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మీ నాయకత్వంలోనే....

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- మునిసిపల్ ఛైర్మన్‌ల దగ్గరకి మనం ఫ్లోర్ లీడర్స్‌తో కలిసి వెళ్లి వారి దీక్ష విరమింపజేయడానికి ప్రయత్నం చేద్దామని మీద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- జీరో అవర్. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ....

(అంతరాయం)

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- అధ్యక్షా, మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినప్పుడు, స్పీకర్‌గారు ఇప్పుడు మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. మీరు స్పెషల్ మెన్షన్‌కి అనుమతించకపోతే ఎట్లా;

(అంతరాయం)

(గౌరవ సభ్యులు శ్రీ పి. రామయ్య, శ్రీ ఎన్. వెంకట వీరయ్య, ఎన్. నర్సింహా రెడ్డి, శ్రీ ముద్దు కృష్ణమ నాయుడు గౌరవ సభాపతి స్థానం వద్దకు వెళ్లారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- నాకు స్పీకర్‌గారు ఏమీ చెప్పలేదు స్పెషల్ మెన్షన్ లేదు ప్రతిదానికి స్పెషల్ మెన్షన్ అంటే ఎట్లా? 304కి సంబంధించిన అంశాలు 10 రోజుల నుంచి పోస్ట్‌పోన్ అవుతున్నాయి.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- స్పీకర్‌గారు మాకు అనుమతి ఇచ్చారు

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- స్పీకర్‌గారు చెప్పి ఉంటే తప్పకుండా ఇస్తాను. మీరు మీమీ స్థానాలలో కూర్చోండి.

(అంతరాయం)

(సభ్యులు తమ స్థానాలలో తిరిగి వెళ్లారు)

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- వెస్ట్ గోదావరి జిల్లాలోని జీలుగుమల్లి, బుట్టాయగూడెం మండలాలలో 144 జారీ చేసిన క్రితం 144వ సెక్షన్‌ని పెట్టి ఇంతకుముందు ప్రభుత్వం, అధికారులు కుదురుగా ఉంటున్న ఆదివాసీ గిరిజనులపై ఈ నిర్బంధకాండకు వ్యతిరేకంగా అరెస్టులు చేశారు దీని విషయమై మా పార్టీ వారు వెళ్లి చూసి వచ్చారు. మీరు స్పెషల్ మెన్షన్ చేయడానికి అవకాశం ఇస్తున్నామని అన్నారు. మా తరపున శ్రీ వెంకయ్యగారు ఆ విషయాలను చెపుతారు

శ్రీ జక్కా వెంకయ్య (అల్లూరు) :- అధ్యక్షా! పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏజెన్సీ ఏరియాలోని గిరిజన భూములను గిరిజనేతరులు, భూస్వాములు స్వాధీనం చేసుకొన్నారు. సుమారు 12 వేల ఎకరాల గిరిజన భూములు ధారాదత్తం చేయబడి అన్యాక్రాంతమైనవి. తమ భూములు తమకు దక్కాలని అక్కడి గిరిజనులు పోరాటం చేస్తున్నారు దీనికి వ్యతిరేకంగా మన ప్రభుత్వం అక్కడ 144 సెక్షన్ అమలు జరిపి నిర్దాక్షిణ్యంగా గిరిజన ప్రజలపై దౌర్జన్యంగా అక్రమాలు సాగిస్తున్నారు. గూడెంలపై పడి 150 మంది పోలీసులు ఆడవారిని కొడుతూ, ఇళ్ల తాళాలు పగులగొట్టి జడిగింజ, కుంకుడు కాయలు, చింతపండు మిర్చి తదితర వస్తువులను, డబ్బుని డెకాయిటీ చేసి తీసుకువెళుతున్నారు. అక్కడి గిరిజనులను భయభ్రాంతులను చేస్తున్నారు. మహిళలను కొట్టి, లాగి ట్రాక్టర్లలో వేసి, అరెస్ట్ చేసి శిక్షిస్తున్నారు. గిరిజనుల భూమిని గిరిజనేతరులు స్వాధీనం చేసుకొంటే ఆ భూముల గురించి గిరిజనులు అడిగితే వారిని ఆ భూములలోకి పోనీయకుండా, చితకకొడుతూ అణగకొట్టి, దౌర్జన్యం చేసి చిత్రహింసలకు గురి చేస్తున్నారు. నిన్న ఈ మండలాలలో నేను, కుంజబొబ్బి, రాజగోపాల్ గారు వెళ్లి చూసి వచ్చాము. అక్కడి గిరిజనులు ప్రాణాలను అరిచేతుల్లో పెట్టుకొని ఉంటున్నారు. పోలీసులను చూస్తేనే భయపడుతున్నారు. అక్కడ ఉన్న డి.ఎస్.పి. శ్రీ బ్రహ్మారెడ్డి గారు ఖచ్చితంగా, గిరిజనులకు వ్యతిరేకంగా, అక్కడ ఉన్న గిరిజనేతరులైన భూస్వాములు ఆక్రమించుకొన్న భూములను రక్షించడానికి గిరిజనులను బెదరకొడుతున్నారు. సర్వే చేసి పట్టాలు ఇచ్చిన భూములలోకి కూడా వెళ్లనీయకుండా బెదరకొడుతున్నారు. ఆయనే ఇళ్లను దోపిడీ చేయించి వస్తువులను పోలీసులు తీసుకువెళ్లేట్లు ప్రోత్సహిస్తున్నారు. స్త్రీలను కొడుతున్నారు. వీటిని ఆపు చేయించాలని రెవిన్యూ మంత్రిగార్ని, హోంశాఖ మంత్రిగార్ని కోరుతున్నాను. వీరు ఈ విషయమై స్పందించి సమాధానం వెంటనే చెప్పాలని కోరుతున్నాను. అక్కడ ఉన్న డి.ఎస్.పి.ని వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయించాలి.ద 144వ సెక్షన్‌ని వెంటనే విత్‌డ్రా చేయించాలి. నిజాయితీకల వారిచేత సర్వే చేయించి గిరిజనుల భూములను గిరిజనులకు ఇప్పించడానికి ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రాం

పెట్టుకొని వారికి స్వాధీనం చేయాలి విశ్వాసం కోల్పోయి భయభ్రాంతులైన గిరిజనులను ఓదార్చి వారికి ఆత్మవిశ్వాసం కలిగేలా చర్యలు తీసుకోవాలి ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నాను

11 40 ఉ॥ శ్రీ ఎ మాధవ రెడ్డి :- అధ్యక్షా! గౌరవ సభ్యులు లేవనెత్తిన విషయం అందరికీ తెలుసు. గతంలో ఎన్నోసార్లు, ఎన్నో సందర్భాలలో ఈ సభలో దానిని గూర్చిన చర్చ చేయడం జరిగింది ముఖ్యమంత్రిగారి దగ్గర, రెవిన్యూ మంత్రిగారి దగ్గర కూడా సమావేశాలు జరిగాయి. ఏది ఏమైనప్పటికీ ఆ తరువాత కొన్ని నిర్ణయాలు తీసుకొని ల్యాండు సర్వే చేయించాలనుకున్నాం అలాగే గిరిజన, గిరిజనేతర ల్యాండ్స్‌ను గుర్తించడం జరిగింది అలాగే గిరిజనులకు, గిరిజనేతరులకు ఎలాంటి తగాదాలూ రాకుండా ఉండాలని గిరిజనులకు రక్షణ కల్పించాలని ఈ 144వ సెక్షను పెట్టడం జరిగింది. వారిపై దాడి జరుగుతూ ఉంటూ చూస్తూ ఊరుకోలేదు అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు చర్యలు తీసుకునేందుకే ప్రభుత్వపరంగా పోలీసులను పంపడం జరిగింది. జక్కా వెంకయ్యగారు చెప్పినట్లుగా అక్కడ వాళ్లకు ఎటువంటి అన్యాయం జరగలేదు మీకు అంతగా వారికి అన్యాయం జరిగిందని అనుమానం ఉంటే మీ ఫ్లోర్ లీడర్స్ అందరూ వెళ్లి చూడండి. మీకు పరిస్థితులు తెలుస్తాయి మీరు చూసి నిర్ణయించిన తరువాతనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది

శ్రీ జక్కా వెంకయ్య :- అధ్యక్షా, మీరు సర్వే చేయండి. అక్కడ పోలీసులు దౌర్జన్యాలు జరుపుతున్నారు.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- అధ్యక్షా! నేను తమ ద్వారా మనవి చేసేది ఏమంట, జిల్లా మంత్రిగారు విద్యాధర రావుగారు ఉన్నారు జిల్లా కలెక్టరుగారు పోలీసు అధికారులు అందరి సమక్షంలోనే భూములను సర్వే చేస్తాము అని, అంతవరకూ అక్కడ ఎవరినీ ఎంటర్ కానీయమనీ అన్నారు. అయితే ఇప్పుడు అక్కడ దానికి విరుద్ధంగా జరుగుతూ ఉంటే కలెక్టరుగారు గమనించి, అక్కడ ఉన్న ఇద్దరు ఎం ఆర్.ఓలను ట్రాన్స్‌ఫర్ చేశారు. అక్కడ ఉన్న డి.ఎస్.పి. భూస్వాములకు కొమ్ముగాచాడు మేము చేసే ప్రతి ఆరోపణనూ రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. అక్కడ 144వ సెక్షను దుర్వినియోగం కాలేదని మీరంటున్నారు ఆడవాళ్లను కొట్టారు, కుంకుడు కాయలను, జిడిపిక్కలను ఎత్తుకుపోయారు. మేము రుజువు చేస్తాము అక్కడ భూస్వాములు, డి.ఎస్ పి. కలసి గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయంటే, పోలీసులు చేసే పరిస్థితి పిచ్చివాడి చేతికి రాయి ఇచ్చినట్లు ఉన్నాయి. కనుక మీరు విచారించవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- అక్కడ 144వ సెక్షను ఏమాత్రం దుర్వినియోగం జరగడం లేదు. గతంలో కొన్ని సంఘటనలు జరిగాయి. గిరిజనులు, గిరిజనేతరులు, అధికారుల మీద కూడా కొన్ని సంఘటనలు జరిగాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ 144వ సెక్షనును పెట్టడం జరిగింది. ఎక్కడైనా దుర్వినియోగం జరిగినట్లు ఉంటే ప్రభుత్వపరంగా చర్య తీసుకోవడం జరుగుతుంది. మీకు అనుమానాలు ఉంటే ఫ్లోర్ లీడర్స్ అందరూ వెళ్లి అక్కడి పరిస్థితులను పరిశీలించి మాకు చెప్పండి. నలహాలు మాకు ఇచ్చినట్లయితే దాని ప్రకారం ప్రభుత్వం తగు విధంగా చర్యలు తీసుకుంటుంది.

శ్రీ సిహెచ్. విరభద్ర రెడ్డి :- ఒక ఉన్నతాధికారిని, నిజాయితీగల అధికారిని అక్కడికి వెంటనే పంపించి విచారణ జరిపించి, మీరు వారు ఇచ్చిన నివేదికను శాసనసభకు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- శ్రీ విఠల్ రెడ్డిగారిని, శ్రీ బి. వెంకటేశ్వర రావుగారిని ఇద్దరినీ అక్కడికి వెళ్లి చూడమనండి. వారు చూసి ఏమి నిర్ణయం చెపితే ఆ నిర్ణయం తీసుకోవచ్చు. అక్కడ 144 సెక్షను ద్వర్వినియోగం జరిగిందా? పోలీసులు ఎక్సెస్ చేశారన్నది పరిశీలించండి. హైదరాబాదు నుండి ఆఫీసరు అవసరం లేదు. మీరు ఇద్దరు వెళ్లండి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు :- అక్కడ 144 సెక్షను దుర్వినియోగం జరిగిందని వాళ్లు చెపుతూ ఉంటే మళ్లీ వాళ్లను చూడమనడం ఏమిటండీ .

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- మాకు ఫ్లోర్ లీడర్స్‌పై బాగా గౌరవం, నమ్మకం ఉన్నాయి. కావాలంటే విద్యాసాగర రావుగారిని కూడా వాళ్లకు తోడుగా వెళ్లమనండి.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు :- అధ్యక్షా, చిత్తూరుజిల్లా కాళహస్తి నియోజకవర్గం, కె.వి. పురం మండలం, ఎగువ పుత్తూరు గ్రామంలో గోవింద శెట్టి అనే వ్యక్తి బ్యాంకు నుండి లోను తీసుకొనే నిమిత్తం వెళ్లి అక్కడ జరిగిన అవినీతి మూలంగా ఆత్మహత్య చేసుకోవలసిన పరిస్థితి వచ్చింది. ఆత్మహత్య చేసుకున్నాడు. లోన్స్ ఇవ్వడంలో పెయిడ్ సెక్రటరీ సుందరాచారి, సూపర్‌వైజర్ నారాయణ స్వామి గోవిందప్పను డబ్బు కట్టమని చెప్పారని, అతను డబ్బు కట్టలేకపోయాడనీ, 14వ తేదీన అతను సంతకం పెట్టమని బ్యాంకు అధికారులను అడగ్గా వారు డబ్బు కట్టమని వేధించడం జరిగిందనీ, అతను అప్పుడు బ్యాంకు అధికారులతో వారు లోన్ ఇవ్వకపోయినట్లయితే తాను ఆత్మహత్య చేసుకోవలసి ఉంటుందనీ, చేసుకుంటాననీ తెలిపాడట. అలా చెప్పిన తరువాత అతను పెస్టిసైడు త్రాగి 14వ తేదీన ఆత్మహత్య చేసుకున్నాడు. తరువాత అతడు 16వ తేదీన చనిపోవడం జరిగింది. ఈ విషయంపై వెంటనే స్పందించిన కలెక్టరుగారు అక్కడి బ్యాంకు పేయిడ్ సెక్రటరీని ట్రాన్స్‌ఫర్ చేశారు. అలాగే గోవింద శెట్టి అప్లికేషనులో ఇంగ్లీషులో సంతకం పెడితే, ఉన్న పరిస్థితి ఎక్కడికి దారితీస్తుందో అనే భయంతో అతను రాసిన లోను అప్లికేషనులో తెలుగులో సంతకం పెట్టినట్లుగానూ, అతను తనకు లోను వద్దని రాసినట్లు చిత్రీకరించారు. ఈ విషయంలో అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగింది. కోపరేషను మినిస్టరుగారు స్పెషలాఫీసరును అక్కడికి పంపించి రిపోర్టు తెప్పిస్తాము అన్నారు. సభకు నివేదిస్తాము అన్నారు. కరెంటు కోత మూలంగా చనిపోయిన దుర్గయ్యకు 2 లక్షల రూ॥లు, నర్సయ్యకు లక్ష రూ॥లు ఇచ్చారు. మరి బ్యాంకు వారు ఇతనికి మాత్రం 55 వేల రూ॥లు ఇచ్చారు. ఆర్.డి.ఓ. 10 వేల రూ॥లు ఇచ్చారు. అదే విధంగా టి.డి.పి. వారు 10 వేల రూ॥లు ఇచ్చారు. మొత్తం 75 వేల రూ॥లు ఇచ్చారు. బ్యాంకు వారు ఒప్పుకుంటేనే కదా? 55 వేల రూ॥లు ఇచ్చింది. మరి 6, 4, 2 సం॥ల వయస్సు కలిగిన ముగ్గురు పిల్లలు ఆ వ్యక్తికి వున్నారు. నిరాహార దీక్ష చేస్తున్న గోవిందపెట్టి భార్యను విరమింపజేయడానికే బ్యాంకువారు 55 వేల రూ॥లు ఇచ్చారు. ఇది గోపాల కృష్ణారెడ్డి గారి నియోజకవర్గం. అక్కడి ప్రజలంతా అతని ముగ్గురు పిల్లలకు 3 లక్షల రూపాయలను ఇవ్వవలసిందిగా డిమాండు చేస్తున్నారు. ఆ పేద కుటుంబాన్ని ఆదుకోండి. బండ్‌లు, రాస్తారోకోలు నిర్వహించిన వారిపై కేసులు పెట్టారు. ప్రజాస్వామ్యంలో బండ్‌లు చేసుకొనే హక్కు ఉంది. అక్కడి సి.ఐ. బాలనర్సింహ ఎక్సెస్‌గా బిహేవ్ చేశారు.

శ్రీ పి. అశోక గజపతి రాజు :- అధ్యక్షా, కొద్ది రోజుల క్రిందట ఈ విషయం ఇక్కడ సి.పి.ఐ. లేవనెత్తింది. జీరో అవర్‌లో స్పెషల్ మెంక్షన్ చేశారు. దాని తరువాత మిసెస్ రావుగారు కూడా ఈ విషయమై లేవనెత్తారు. ఈరోజు ముద్దు కృష్ణమ నాయుడుగారు లేవనెత్తారు.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు :- అధ్యక్షా, మినిస్టరు సమాధానం చెప్పాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మినిస్టరు గారు లేరు. వారు మీటింగులో ఉన్నారు. వారిని పిలిపిస్తాము మీరు కూర్చోండి.

Sri P. Ashok Gajapathi Raju :– Sir, this has been already an swered. We have nothing to add to this.

Smt. N. Laxmi Parvathi :– Sir, is this way to answer?

11.50 ఉ॥ శ్రీ కె. లక్ష్మీ నారాయణ :- ఇప్పుడు నేను మాట్లాడేటువంటి విషయం మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌కు సంబంధించినది. మేజర్ ఇస్యూ ఇది. మూడు లక్షల ఎకరాలకు సంబంధించిన సమస్య.

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju :– Sir, I want to submit through you to this august House that this matter was raised in the past by three members, starting with CPM Party Member. It was answered by the Minister for Co-operation in detail. Sir, then Mrs. Rao had raised the issue once more in this august House and the Minister had answered to that. This is the third time that this issue has been raised. Sir, my appeal is that this august House cannot be confined to one issue on three different occasions.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- అబ్‌జక్షన్ సర్. వారు మిసెస్ రావుగారు అన్నప్పుడల్లా మెంబర్స్ నవ్వుతున్నారు. దయచేసి మీరు మిసెస్ ఎన్టీరామారావుగారు అనండి.

శ్రీ కె. లక్ష్మీనారాయణ :- ఇది మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారికి సంబంధించిన సమస్య తెలుగుగంగ ప్రాజెక్ట్ క్రింద కండలేరు, కుండి రిజర్వాయర్‌కు సంబంధించి నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు కలిపి 3 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చే సమస్య ఇది. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ మెమో నెం. 14793/డి.జి.పి.1/90, డేటెడ్ 8.8.95న కెనాల్స్‌కు బెడ్ లెవల్ నుండి స్లూయిన్ ఫిక్స్ చేసుకోటానికి గవర్నమెంట్ ఆర్డర్ ఇచ్చింది. కాని ఇది మోస్ట్ అన్‌ఫార్చ్యునేట్ థింగ్. గవర్నమెంట్ మెమో నెం. 14793/డి.జి.పి. 1/90,12, డేటెడ్ 10.4.96న స్లూయిన్ ఫుల్ సప్లై లెవెల్ నుండి కె.పి. కెనాల్ మీద విధించాలని మరలా ఆ ఆర్డర్‌ను, 1995లో ఇచ్చిన ఆర్డర్‌ను రద్దుచేస్తూ ఏప్రిల్ 1996లో ఒక క్రొత్త ఆర్డర్‌ను ప్రభుత్వం పంపింది. దీని వలన తమిళనాడుకు వచ్చే క్వశ్చనబుల్ రైట్‌కన్నా మన ఆంధ్రప్రదేశ్‌లో లెజిటిమేట్ రైట్‌ను కోల్పోయే పరిస్థితి ఉంది. 1996లో మనం చూశాము. రెండు జిల్లాలకు కలిసి వచ్చే వాటర్‌ను నేను టేబుల్ ద్వారా ఇచ్చాము. మీద్వారా దానిని పంపుతున్నాను. ఆంధ్రరాష్ట్రంలో ఉన్నటువంటి రెండు జిల్లాలలో ఉన్న 3 లక్షల ఎకరాలు, రైతుల ఇంటరెస్ట్‌ను కాపాడాలంటే 1996లో ఇచ్చినటువంటి ఆర్డర్‌ను రద్దుచేసి 1995లో ఇచ్చిన ఆర్డర్‌ను, స్లూయిన్‌బెడ్ లెవల్‌లో ఉపయోగించుకొనే విధంగా, అదే ఆర్డర్‌ను కంటిన్యూ చేస్తే తప్ప రెండు జిల్లాలో ఉన్నటువంటి 3 లక్షల ఎకరాల ఆయకట్టు దెబ్బతినే పరిస్థితి తొలగదు. మేజర్ ఇస్యూ, 3 లక్షల ఎకరాలకు సంబంధించిన ఇస్యూ కాబట్టి మీరు కొంత టైమ్ ఇవ్వాలి. ఈ ప్రభుత్వమునకు తమిళనాడు ప్రజల మీద ఉన్న అభిమానాన్ని ఒప్పుకోవచ్చుగాని, మన ప్రజల ఇంట్రెస్ట్ కూడా కాపాడాలి.

శ్రీ పిహెచ్ విద్యాసాగర రావు :- అధ్యక్ష, వారు చేసినటువంటి జెశ్చర్స్ వల్ల గాని, ఉపయోగించిన పదజాలం వల్లగాని శాసన సభ్యురాలు బాధపడి ఏడుస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ప్రతిసారీ నవ్వటం, ప్రతిసారీ ఎకిలి చేయటం మంచి పద్ధతి కాదు. వాటీజ్ దిస్

నాన్‌సెన్స్. చాలా ఇరెస్పాన్స్‌గా బిహేవ్ చేస్తున్నారు. దానివల్ల వారు ఏడుస్తున్నారు సర్. ఇటీజ్ వెరీ బ్యాడ్. మీరందరూ వారిని ప్రతి ఎన్నికల సభలో ఖచ్చితంగా ఆహ్వానించారు. ఇప్పుడు అసభ్యకరంగా మాట్లాడటంగాని, జెశ్చర్స్ చేయటంగాని మంచి పద్ధతి కాదు. వారికి ఎటెన్షన్ లేదు సర్. ఇప్పటికీ చూడండి ఎట్లా నవ్వుతున్నారో. వారికి ఎటన్షన్ ఉందా అసలు? మీరు హౌస్‌ను ఒక అరగంట పాటు ఎర్డజర్న్ చేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- వారు అసభ్యకరంగా ఏమీ మాట్లాడటం లేదు.

(అంతరాయం)

Sri K. Vidyadhara Rao :- Sir, what I would like to know from the Hon'ble Member through you is, whether addressing a Hon'ble Member by his/her surname is not correct? What is wrong with the Hon'ble Legislative Affairs Minister, if he says "Mrs. Rao". Of course he has not said Mrs. Laxmi Parvathi, but with all respect he said "Mrs. Rao". I do not understand as to why Sri Ch. Vidyasagara Rao is making this as a big issue? Sir, the Member also used the word "nonsense'. Through you, I request the Member to withdraw the word. Mrs. Rao is not an unparliamentary word. But the word used by him is unparliamentary. With all respect, dignity and humbleness, the Legislative Affairs Minister had used the word "Mrs. Rao". There is nothing wrong in that.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- మిసెస్ రావ్ అనే పదాన్ని నేను తప్పని అనటం లేదు. మిసెస్ రావ్ అనే పదాన్ని అబ్జెక్ట్ చేయటం లేదు. మిసెస్ రావ్ అనే పదాన్ని ఉపయోగించుకొని మీరు చేసే జెశ్చర్స్‌గాని, నవ్వులుగాని మంచిది కాదని అబ్జెక్ట్ చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. లక్ష్మీనారాయణ :- మిసెస్ రావ్ అనేది అన్‌పార్లమెంటరీ మాట కాదేమోగాని, మిసెస్ రావ్ అన్నప్పుడల్లా ప్రక్కనవారు అంతా నవ్వుతున్నారు. తప్పు కదా? అధ్యక్షా, ఒకప్పుడు లక్ష్మీపార్వతి పేరు ఎత్తితే వీరంతా లేచి మా మీద పడేవారు. ఇప్పుడు ఆమె లెగిస్తే వారు అంతా నవ్వుతున్నారు. ఎగతాళి చేస్తున్నారు.

శ్రీ కె. విద్యాధర రావు :- అనంతపురంలో లక్ష్మీ నారాయణగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఏమిటో, ఇప్పుడు వారు ఏమి మాట్లాడుతున్నారో గుర్తుచేసుకోమనండి.

(అంతరాయం)

శ్రీ కె. లక్ష్మీ నారాయణ :- అధ్యక్షా, నిజంగా ఆంధ్ర రాష్ట్ర రైతుల ప్రయోజనాల మీద ప్రభుత్వమునకు చిత్తశుద్ధి ఉంటే 3 లక్షల ఎకరాలకు కె.పి. కెనాల్ క్రింద నెల్లూరు, చిత్తూరు జిల్లాలో ఉన్నటువంటి రైతులకు, ఆయకట్టుదారులకు నీరందించాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వమునకు ఉంటే 1996లో ఇచ్చిన ఆర్డర్‌ను కేన్సిల్ చేసికొని, ఏ ఆర్డర్‌లో అయితే పుల్ సప్లై లెవల్‌ను కె.పి. కెనాల్స్‌తో స్లూయిన్ బిగిస్తామని చెప్పారో దానిని రద్దుచేసి, ఏ ఆర్డర్‌లో అయితే, 1995లో బెడ్ లెవల్ స్లూయిన్ బిగించుకోవటానికి ఆర్డర్‌ను ఇచ్చారో దానిని ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను. దాని మీద ఈ కాగితాలు మొత్తం, టోటల్‌గా ఎప్పటికప్పుడు ఏఏ వెలలో ఎంతెంత కెనాల్‌లో నీరు నప్తై అయినదీ మంత్రిగారికి పంపిస్తున్నాను.

ప్రభుత్వమునకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నప్పటికీ 1996లో ఇచ్చిన ఆర్డర్‌ను రద్దు చేసుకోవలసిన బాధ్యత ఉన్నది. మంత్రిగారు దీని మీద రియాక్ట్ అవ్వాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు లక్ష్మీనారాయణ గారు చెప్పినటువంటి విషయంపై తప్పకుండా రెండు జిల్లాల రైతుల ప్రయోజనాలు కాపాడే విధంగా తగు చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. లక్ష్మీనారాయణ :- తగు చర్యలు కాదు అధ్యక్షా, టు సేఫ్‌గార్డ్ ఎ.....

(అంతరాయం)

నేను చెబుతున్నది ఎవరి మీద ఎలిగేషన్ కాదు. మన రాష్ట్రంలో ఉన్నటువంటి నెల్లూరు, చిత్తూరు జిల్లాలోని 3 లక్షల ఎకరాలకు సక్రమంగా నీరందాలంటే బెడ్ లెవల్‌లోనే స్లూయిన్‌లను బిగిస్తే తప్ప రైతులకు నీరందని పరిస్థితి ఉంది. పుల్ సప్లై లెవెల్లో స్లూయిన్‌లను బిగిస్తే మనకు పుల్ సప్లై అనేది కెనాల్స్‌లోనే ఎప్పుడూ ఉండిపోతుంది. మోరదేన్ 100 కిలోమీటర్స్ ఉందక్కడ. ఎక్కడైనా మనం చూశామా? ఇటీజ్ ఇంపాజిబుల్. మన ఫార్మర్ ఇంట్రెస్ట్‌లను కాపాడాలంటే మంత్రిగారు దీనికి పాజిటివ్‌గా రియాక్ట్ అవ్వాలి. పాజిటివ్‌గా రియాక్ట్ అయి 1996లో ఇచ్చిన ఆర్డర్‌ను రద్దుచేస్తే ఫార్మర్స్ ఇంట్రెస్ట్‌ను కాపాడినట్లవుతుంది.

12.00 ఉ॥ శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా, చిత్తశుద్ధితో ఉండబట్టే చేస్తామని చెప్పాము. రైతుల ప్రయోజనాలు ఏరకంగా కాపాడబడతాయో ఆ రకంగా గతంలో ఇచ్చిన జి.ఒ.ను కాన్సిల్ చేసి మన రైతుల ప్రయోజనాలనుకాపాడేట్లు నిర్ణయం తీసుకోబడుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు :- అధ్యక్షా, రాష్ట్రంలో నకిలీ పాఠ్యపుస్తకాలకు సంబంధించిన అంశాన్ని ప్రస్తావిస్తున్నాను. రాష్ట్రంలోని విద్యార్థుల ప్రయోజనం కొరకు రాష్ట్ర ప్రభుత్వం హైస్కూల్ స్థాయి వరకు పాఠ్య పుస్తకాలను ప్రచురించడం జరుగుతున్నది. కాని పాఠ్య పుస్తకాలను సకాలంలో పంపిణీ చేయని కారణంగా నకిలీ పాఠ్యపుస్తకాలు ప్రవేశించి బహిరంగంగా విద్యార్థులను, ప్రజలను దోపిడీ చేస్తున్నాయి. పాఠ్యపుస్తకాలను విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ముద్రించని కారణంగా కాపీరైట్స్ లేకున్నా ప్రైవేట్ వ్యక్తులు వీటిని ముద్రించి కోట్ల రూపాయలను సంపాదిస్తున్నారు. విజయవాడ నగరంలో కావచ్చు, ఇతర పట్టణాల్లో కావచ్చు ఇటువంటి కేంద్రాలున్నాయి. ఎనిమిదవ తరగతి తెలుగు వాచకానికి సంబంధించి మీకు ఒక ఉదాహరణ తెలియజేస్తాను. ఈ ప్రభుత్వ పాఠ్యపుస్తకానికి, ప్రైవేట్ పాఠ్య పుస్తకానికి ఒక్క అక్షరం కూడా తేడా లేదు. ప్రభుత్వ పాఠ్యపుస్తకం ధర ఎనిమిది రూపాయలు కాగా ప్రైవేట్ పాఠ్యపుస్తకం ధర 16 రూ॥లు. ప్రభుత్వ పాఠ్య పుస్తకానికి ఎక్కువ పేజీలుండి, నాణ్యత గల పేపరు వాడబడగా, ప్రైవేటు పాఠ్యపుస్తకానికి తక్కువ పేజీలుండి నాణ్యత తక్కువగా ఉంటుంది. అయినప్పటికి రెట్టింపు ధర పెట్టి మోసం చేస్తున్నారు. అలాగే ఇంగ్లీషు పుస్తకాలు 8 లక్షలు అవసరముండగా, కేవలం రెండు లక్షలకే ప్లైకింగ్ ఆర్డర్స్ ఇచ్చారు. ప్రభుత్వ అధికారులు ఇందులో కుమ్మక్కై ఈ రకమైన అక్రమాలకు పాల్పడుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- త్వరగా పూర్తి చేయండి.

శ్రీ కె. సుబ్బరాజు :- అధ్యక్షా, ఒక నిమిషం అధ్యక్షా, ఈరోజు ఈ ప్రైవేట్ వ్యక్తులు కాపీరైట్స్ లేకుండా పుస్తకాలను అమ్ముతూ, బహిరంగంగా దోపిడీ చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని అడుగుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు సుబ్బరాజు గారు చెప్పిన నకిలీ పాఠ్యపుస్తకాలకు సంబంధించిన విషయాన్ని నేను నోట్ చేసుకోవడం జరిగింది. దానిని గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్య తీసుకోమని చెప్పడం జరుగుతుంది.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సంబంధిత మంత్రిగారు లేరండీ. ప్లీజ్..... సుబ్బరాజుగారు కంప్లీట్ చేశారు కదా.

శ్రీ కె. సుబ్బరాజు :- ప్రభుత్వాన్ని ఈ రకంగా బహిరంగంగా దోపిడీ చేస్తుంటే ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం చాలా దారుణమైన విషయం. ఇటువంటివి అనేకం ఉన్నాయి. తమ పరిశీలన కోసం రెండు పుస్తకాలను పంపిస్తున్నాను. దాని మీద ఖచ్చితమైన చర్య తీసుకొని విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలి. ఇటువంటి నకిలీ పాఠ్య పుస్తకాలను అరికట్టి విద్యార్థులకు, ప్రజలకు న్యాయం చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్ :- అధ్యక్షా, నేను నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియజేసి తగిన చర్య తీసుకోమని కోరతాను.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- అధ్యక్షా, 1996వ సం॥లో వరుసగా మూడుసార్లు సంభవించిన తుఫానులో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలో చాలా పెద్దయెత్తున కొబ్బరిచెట్లు నష్టపోవడం జరిగింది.

(అంతరాయం)

కేంద్ర ప్రభుత్వం కూడా పరిశీలించింది. ఎన్ని లక్షల చెట్లు పోయాయో లెక్కలు కూడా వేశారు.

(అంతరాయం)

అధ్యక్షా, తమరు మా రెస్క్యూకు రావాలి. హౌస్ నిశ్శబ్దంగా ఉండొద్దా? ఇదేం న్యాయమండీ? గుంపులు గుంపులుగా మాట్లాడుకోవడం ఏం పద్ధతండీ? అధ్యక్షా, ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం, మన రాష్ట్ర ప్రభుత్వం కొంత కొంత కొబ్బరి చెట్లు నష్టపోయిన రైతులకు సహాయంగా ఇస్తున్నారు. ప్రధానంగా పల్లెటూళ్లలో ప్రతి పేదవాడింటి ముందు రెండో, మూడో, నాలుగో కొబ్బరి చెట్లుంటాయి. వాటి ద్వారా వచ్చే ఆదాయం వారికి కరువు రోజుల్లో వేష్ణీళ్లకు చన్నీళ్లలాగా తోడ్పడుతుంది. ఈ కొబ్బరి చెట్ల నష్టపరిహారాన్ని రైతులకు తప్ప ఇతరులకు ఇవ్వమని చెప్పడం న్యాయం కాదు. దళితులు, బలహీన వర్గాలవారు, నన్నకారు, చిన్నకారు రైతుల పట్ల మీకున్న ప్రేమకు ఇది నిదర్శనమా? ఇది ఏరకమైన న్యాయమని అడుగుతున్నాను. వ్యవసాయ శాఖామాత్యులు నిన్న ఒక పెద్ద ప్రకటన చేశారు. అది సమంజసం కాదు. పేదవాళ్లకు వేష్ణీళ్లకు చన్నీళ్లలాగా తోడ్పడే విధంగా వారికి చెట్లు పెంచుకోడానికి సహాయం చేయాలని కోరుతున్నాను. దళితులు, బలహీన వర్గాల వారి మీద నవతి తల్లి ప్రేమను చూపకుండా దీని మీద మంత్రిగారు స్పష్టంగా ప్రకటన చేయాలి.

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ విషయాన్ని లేవనెత్తుతూ ప్రభుత్వానికి బడుగు, బలహీన వర్గాల పట్ల ప్రేమ లేదా అని అంటున్నారు. నేను వారిని ఒకటే అడుగుతున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వారికి రాయితీలుగా ఇస్తున్నప్పుడు వారి మీద ప్రేమ లేదని ఈ ప్రభుత్వం మీద ఆరోపణ చేయడం ఎంతవరకు సమంజసమో దయచేసి ఒక్కసారి ఆలోచించవలసిందిగా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ. ప్రకారం డబ్బు పంపిణీ చేయడం జరుగుతుంది. వారు చెప్పిన విషయాన్ని పరిశీలిస్తామని ఈ సందర్భంగా చెప్పగలుగుతానే కాని అంచనా లేకుండా కమిట్‌మెంట్ చేయడం సాధ్యమయ్యే పని కాదని, తప్పనిసరిగా వారు చెప్పిన విషయాన్ని పరిశీలిస్తాననని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- అధ్యక్షా, వ్యవసాయ శాఖామాత్యులు నిన్న చేసిన ప్రకటనను బట్టి నేనంటున్నాను. దానిని పరిశీలన చేయమనండి. తప్పనిసరిగా వారికి కూడా ఇవ్వాలి. బలహీన వర్గాలవారి ఇళ్లలో ఉన్న కొబ్బరిచెట్లకు కూడా తప్పనిసరిగా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు :- అధ్యక్షా, మన రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకు సహాయంతో అర్బన్ పావర్టీ ఎరాడికేషన్ ప్రోగ్రాం పేరిట 34 మునిసిపాలిటీలలో లోకాస్ట్ సానిటేషన్ ప్రోగ్రాంను అమలు చేస్తున్నారు. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం 654 కోట్ల రూపాయలయ్యే ఈ ప్రోగ్రాం క్రింద ఐ.ఎన్.సి.ఎస్. 2వ స్టేజి కొరకు మెసర్స్ సులభ్ ఇంటర్నేషనల్, ఢిల్లీ వారికి నామినేషన్ మీద అప్పజెప్పారు. మొదటి విడత 55 కోట్ల రూపాయల పనిని అప్పగించడం జరిగింది. ఇక్కడ ఆ పని చేసేవారు ఎవరూ లేనట్లుగా సులభ్ ఇంటర్నేషనల్, ఢిల్లీ వారికి ఇవ్వడం జరిగింది. వారు నాణ్యత లోపించిన పని చేస్తున్నారు. మునిసిపల్ కౌన్సిల్స్, ఇతర స్వచ్ఛంద సంస్థలు ఎన్నో ఉన్నాయి

(అంతరాయం)

అధ్యక్షా, హౌస్ అటెన్షన్‌లోకి రావడం లేదు. మద్యపాన నిషేధ నడలింపు బిల్లును తీసుకువస్తున్నామని అధికార పక్ష సభ్యులు ఎంత ప్రయత్నం చేస్తున్నా అటెన్షన్‌లోకి రావడం

12.10 | లేదు. అధ్యక్షా! మద్యపానం బిల్లు గురించి అధికార సభ్యులలో ఏమి నంచలనం
మ॥ | వచ్చిందో, ఎంత ప్రయత్నించినా హౌస్ అటెన్షన్‌కు రావడం లేదు సర్. ప్రభుత్వానికి సంబంధించినటువంటి ఒక పనిని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వాళ్లు ఈ అర్బన్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి, అధికార్లు ఈ నామినేషన్ మీద ఇవ్వడం జరిగింది. ఇన్ని కోట్ల రూపాయలకు సంబంధించిన పనిని కేవలం నామినేషన్ మీద ఇవ్వడం, ఈనాడు 34 మున్సిపాలిటీల నుంచి వచ్చిన వార్తలు ఏమిటంటే, లేవటరీ నిర్మాణంలో నాణ్యత లోతపించిందని, ఈ విషయంలో అధికార్లు కోట్లాది రూపాయలకు అవినీతికి పాల్పడ్డారు. సంబంధిత మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టమెంట్ కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడిందన్న విషయం చాలా స్పష్టంగా ఉంది. ఇంకా రు. 654 కోట్ల వర్క్-అయ్యేది ఉంది. ఇక్కడ ఎవ్వరూ లేనట్లు ఆ విధంగా ఢిల్లీలో ఉన్న సులభ్ ఇంటర్నేషనల్ వారికి నామినేట్ చేయడం చాలా పొరపాటు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన

మున్సిపాలిటీలు కానివ్వండి, స్వచ్ఛంద సంస్థలు ఇంకా ఎన్నో ఉన్నాయి. వాళ్లను ఉపయోగించుకొని ఈ పావర్టీ ఎరాడికేషన్ ప్రోగ్రామును చేపట్టవచ్చు. ఢిల్లీలో ఉన్న వారిని ఎంపిక చేయడం అంటే, అక్కడ జరుగుతున్న తప్పులను ఎవరు చూడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దానికి సంబంధించిన కోట్లాది రూపాయల సమాచారాన్ని ఈ సభ ముందు ఉంచాలని మంత్రిగారిని కోరుతున్నాను. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ వాళ్లు జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం. 76, తేది. 20.2.96 ద్వారా ఈ పనిని ఢిల్లీలో ఉంటున్న సులభ్ ఇంటర్నేషనల్ వాళ్లకు ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించిన సమాచారాన్ని సభ ముందు పెట్టాలని కోరుతూ, ఇన్‌స్పెక్షన్ చేయించి సంబంధిత అధికార్ల మీద చర్య తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు విద్యాసాగర్‌గారు ఏదయితే ప్రైమ్ మినిష్టర్ అర్బన్ ఎరాడికేషన్ ప్రోగ్రాము గురించి చెప్పారో, ఆ పనిని నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్‌కు ఇవ్వడం జరుగుతోంది. ఈ సులభ్ ఇంటర్నేషనల్ వారికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచే నామినేషన్ వచ్చింది. ఏది ఏమయినా చాలామంది ఫైర్ పర్సన్స్ కూడా ఆ వర్క్ మీద కొన్ని డౌట్స్‌ను ఎక్స్‌ప్రెస్ చేశారు. తప్పనిసరిగా ఈ విషయాన్ని నా దృష్టిలో పెట్టుకొని, అధికార్లతో చర్చించి అవసరమయిన చర్యలు తీసుకుంటానని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Sri Asaduddin Owaisi :- Speaker Sir,, this issue also pertain to the Hon'ble Minister for Municipal Administration. In Rajendra Nagar municipality the places like Hasan Nagar, Vadi-e-Mahmood, Mohmmed Nagar are suffering due to lack of drinking water facility. Despite my numerous representations made to the Rajendra Nagar Municipality and Hyderabad Metro Water Works not a single water tanker is going there.

Sir, this area has a population of forty thousand people. The Government has clearly sanctioned and laid down pipes for water supply to surrounding nine municipalities but deliberately the scheme was not covered to Attapur, Hasan Nagar, Vadi-e-Mahmood under Rajender Nagar Municipality. As a result of this the people residing in those areas are suffering shortage of drinking water supply. As we are in the mid-summer, through you I request that immediately the Government should sanction permission to supply water through tankers. The Rajender Nagar Municipality is stating that they do not have funds to take up this water supply scheme.

I would also like to bring to your notice that the Hon'ble Chief Minister had also visited these places. The pipelines have been sanctioned but not a single line has been taken up so far. I once again request the Government to immediately sanction atleast four water tankers for supplying drinking

water to these areas.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- అధ్యక్షా, సరౌండింగ్ 9 మున్సిపాలిటీలను కూడా వాటర్ వర్క్స్‌లో చేర్చాం. పనులు కూడా జరుగుతున్నాయి. అయితే నీటి సమస్య ఎక్కడయితే ఉందో, ఏ ప్రాంతంలో అయితే ఇంకా పైప్‌లైన్ లేదో, ఆ ప్రాంతాలలో ట్యాంకర్స్ ద్వారా నీటిని సప్లై చేయడం జరుగుతుంది సార్. తప్పనిసరిగా 4 ప్రాంతాలకు కూడా ట్యాంకర్స్ ద్వారా త్రాగునీటిని సప్లై చేయడానికి కృషి చేస్తామని తెలియజేస్తున్నాను.

Sri Asaduddin Owaisi :- The Rajender Nagar Municipality has claimed that they do not have funds to take up Water Tankers Scheme.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- రాజేంద్రనగర్ మున్సిపాలిటీకి కూడా నీరు అందేలా చర్యలు తీసుకుంటాం సర్.

శ్రీమతి ఎన్. లక్ష్మీ పార్వతి :- అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో మహిళల మీద జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు మామూలువి కావు. దాన్ని గురించి స్పందన కూడా లేదు. మహిళలను ఉద్ధరిస్తామని చెప్పుకున్న ప్రభుత్వం ఇపుడు మహిళలకు జరుగుతున్న అవమానాలను ఎదుర్కోలేకపోతున్నది. ఎందుకంటే కంచె చేను మేస్తే, కాపు ఏమి చేస్తాడు అన్నట్లుంది. మహిళలు అవమానాలకు, అక్రమాలకు గురి అవుతున్నారు. ఈరోజు కృష్ణా జిల్లాలోని గంపలగూడెం గ్రామంలో మహిళలకు జరిగిన అవమానం ప్రాధాన్యమయిన విషయం కాదు. అది చాలా తీవ్రమైన విషయం. గంపలగూడెం ఒక ప్రశాంతి నిలయం. అది సహజీవనానికి ఒక నిలయం. అక్కడ ఉన్నటువంటి కమ్మ, అదేవిధంగా రెడ్డి, మిగతా బి.సి., ఎస్.సి.లు అన్ని కులాల వారు ఏవిధమైన రాజకీయ పారపాచ్చాలు లేకుండా రాజకీయాలకు అతీతంగా వారు సహజీవనాన్ని గడుపుతున్నారు. అటువంటి గ్రామంలో పోయిన నెల 25వ తేదీన ఒక దుర్ఘటన జరిగింది. అక్కడ చాలా గౌరవంగా కాపురాలు చేసుకుంటున్న మహిళల మీద, బయటకు రాకుండా భర్తలతో కాపురాలు చేసుకుంటున్న వాళ్లమీద, అన్ని వర్గాలకు సంబంధించిన వాళ్ల మీద ఒక భయంకరమైన, అసభ్యకరమైన పదజాలంతో ఆరోపణలు చేస్తూ, ఒక కరపత్రం విడుదల చేయడం జరిగింది. అందులో నీచాతినీచంగా, ఈ సభ్య సమాజం సిగ్గుపడేలా, తలెత్తుకోలేని విధంగా మహిళలకు అనేక అక్రమ సంబంధాలను అంటకడుతూ విడుదల చేసిన పోస్టర్స్ మీద అక్కడ ధర్నాలు, ఉద్యమాలు, రాస్తారోకోలు, బంద్‌లు చేయడం జరుగుతోంది. మూడు రోజులు కృష్ణా జిల్లా మొత్తం స్థంభించిపోయింది. అక్కడ ఉన్న ఎస్.పి.గారు, కలెక్టర్‌గారు అనుమానం ఉన్న వ్యక్తి. ఈ కరపత్రాలకు కారకుడు అయిన వ్యక్తి మద్దినేని వెంకటేశ్వర రావు అని నిర్ధారించారు. ఈ మద్దినేని వెంకటేశ్వర రావుగారు హైలీ ఎడ్యుకేటెడ్. హి ఈజ్ డాక్టర్ బట్, ఆయన ప్రవర్తన మాత్రం హీనాతి హీనంగా, అసభ్యంగా, మహిళల పట్ల ఆయన స్పందించిన తీరు చాలా నీచాతినీచంగా ఉంది. అతను చేసినటువంటి తప్పులను కప్పిపుచ్చుకోడానికి ఆ విధంగా మహిళల మీద కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. అక్కడ జరిగినటువంటి వివరణలో అతను పూర్తిగా దోషి అని నిర్ధారణ అయింది. అరెస్ట్ చేసి ఒకరోజు అతన్ని జైలులో కూడా పెట్టారు. అయితే వెంటనే రిలీజ్ అయి మళ్లీ గ్రామంలో ఆ మహిళల గురించి నీచాతినీచంగా మాట్లాడుతున్నాడు. అతను చేసిన తప్పుకు శిక్ష విధించాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్.పి.కి, కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసి అతని మీద నాన్ బెయిలబుల్ కేసును బుక్ చేయాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి మహిళలను కాపాడాలి.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పినట్లు, ఆ గ్రామంలో డాక్టర్ అయితే ఏమి, మిగతా వాళ్లయినా అసభ్యకరమైన పదజాలంతో కొందరు మహిళల మీద కరపత్రాలను విడుదల చేసిన విషయం వాస్తవం. నేను కృష్ణా జిల్లాకు వెళ్లిన సందర్భంలో ఈ విషయం నా దృష్టికి వచ్చింది. అనుమానితులు ఎవరైతే ఉన్నారో వాళ్లను అరెస్ట్ చేశాం. రిమాండ్ చేశాం. పోలీసులు తగు చర్యలు తీసుకోవడం కూడా జరిగింది.

శ్రీమతి ఎన్. లక్ష్మీ పార్వతి :- మంత్రిగారు దయచేసి స్పందించాలి సర్. ఒక్కరోజులో అతను బయటకు వచ్చారు సర్.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- అది జరగంగానే ప్రభుత్వం వెంటనే స్పందించి చర్య తీసుకున్నామని చెబుతున్నాను కదా సర్. పోలీసుల బాధ్యత ఏమంటే, కేసును బుక్ చేస్తాం. రిమాండ్ చేస్తాం. తర్వాత బెయిల్ ఇచ్చేది కోర్టులు కదా సర్. అయితే మళ్లీ గ్రామంలో బెదిరిస్తున్నాడని అంటున్నారు కాబట్టి, ఏదయినా పిటిషన్ ఇచ్చినట్లయితే వెంటనే తగు చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ :- అధ్యక్షా, మహనబూబ్‌నగర్ మున్సిపాలిటీలో గతవారం రోజుల క్రితం కలరా వచ్చి దాదాపు 700 మంది హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. అక్కడ డ్రింకింగ్ వాటర్ సప్లై చేస్తున్నటువంటి పైపులైన్‌లలో కంటామినేషన్ ఏర్పడింది కనుక మున్సిపాలిటీ వాళ్లు పైపులైన్ల ద్వారా నీటిని సరఫరా చేయడం బంద్ చేసి ఇపుడు ట్రాన్స్‌పోర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అయితే ట్రాన్స్‌పోర్ట్ చేయడానికి నిధులు లేవు. కాబట్టి అందుకు నిధులు ఇచ్చి పట్టణంలోని ప్రజలకు నీరు అందించాలని మునిసిపల్ మినిస్టరుగారిని కోరుతున్నాను.

12.20 మ॥

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- అధ్యక్షా, తక్షణం సి.ఇ గారిని పంపించి టాంకర్స్ ద్వారా వాటర్ సప్లయి చేయిస్తాము.

శ్రీ ఎమ్. కాశిరెడ్డి (కనిగిరి) :- అధ్యక్షా! 27.2.97న ప్రకాశం జిల్లా చంద్రశేఖర పురం మండల హెడ్ క్వార్టర్స్‌లో డీజిల్ ఆయిల్ పీపాకు వెల్డింగ్ చేస్తుంటే మంటల వల్ల 5 మంది వ్యక్తులు తీవ్రగాయాలతో ప్రమాదకరమైన పరిస్థితిలో ఉంటే వారిని మద్రాసులోని అపోలో హాస్పిటల్‌లో చేర్పించడం జరిగింది. వారు దేవండ్ల రాంబాబు, ఓరుగంటి వెంకట నారాయణ, బొడ్డు కూసిరెడ్డి, ఊసా వెంకటేశ్వర్లు, వేరం కృష్ణారెడ్డి అనే ఈ వ్యక్తులలో కృష్ణారెడ్డి తప్ప మిగతా వ్యక్తులంతా మరణించగా ఆయన తీవ్రమైన గాయాలతో చికిత్స పొందుతున్నారు. వీరంతా రెక్కాడితేగాని డొక్కాడని పేద కుటుంబాలకు చెందిన వారు. అందువల్ల చనిపోయిన వారి కుటుంబాల వారికి, అదేవిధంగా అపోలో హాస్పిటల్‌లో చికిత్సపొందుతున్న వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయ విధి నుంచి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ మాధవ రెడ్డి :- యాక్సిడెంట్‌లో చనిపోయారా? వివరాలు ఇవ్వండి.

శ్రీ ఎమ్ కాశిరెడ్డి :- ఆ 5 కుటుంబాలు చాలా పేద కుటుంబాలు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- తరువాత పర్టిక్యులర్స్ ఇవ్వండి అంటున్నారు...

శ్రీ ఎ. బాబూరావు (ఉయ్యూరు) :- అధ్యక్షా, ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీ జోన్‌లోని రైతాంగం తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ఎందువల్లనంటే ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీ

కార్మికులు, యాజమాన్యం మధ్య ఉన్న డిస్‌ప్యూట్స్ వల్ల రేపటినుంచి సమ్మె చేస్తామని కార్మికులు నోటీసు ఇచ్చారు. ఇప్పటికే అక్కడ 1 లక్షా, 25 వేల టన్నుల మేరకు గానుగాడవలసిన చెరకు అలాగే ఉండిపోయింది. రేపు 31వ తేదీ వరకు చెరకు గానుగాడకపోతే ఎండిపోతుంది. ఇప్పటికే రైతులు ఇబ్బందిపడుతున్నారు. ఫ్యాక్టరీ ఆగిపోతే లక్షా 25 వేల టన్నుల చెరకు ఈ సంవత్సరం గానుగాడే అవకాశాలు తగ్గిపోతాయి. అందువల్ల రైతాంగం ఆందోళన పడుతున్నారు. ప్రభుత్వపరంగా ఈ రోజున యాజమాన్యం, కార్మికులకూ మధ్య చర్చలు జరుగుతున్నాయి కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వపరంగా తీసుకోవలసిన చర్యలు తీసుకొని సమ్మెను నివారించాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక గజపతి రాజు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె గురించి ప్రస్థావించారు. సమ్మె వల్ల ఇబ్బంది కలగడమేకాక రికవరీ కూడా తగ్గిపోతుందన్నారు. ఈ విషయాన్ని సంబంధిత మినిస్ట్రీ దృష్టికి తీసుకువెళ్లి చర్య తీసుకోవాలని కోరడం జరుగుతుంది.

شری محمد امان اللہ خان :۔ آپ کے ذریعہ ریونیو منسٹر صاحب کی توجہ مبذول کرانا چاہتا ہوں کہ کل رات چارمینار حلقہ کے اندر فتح دروازہ، مین پورہ میں ایک فیکٹری کی دیوار گرنے کی وجہ سے وہاں سے ایک آدمی گذر رہا تھا وہ مرگیا ہے۔ کلکٹر سے بات کرنیکی کوشش کرتا رہا لیکن بات نہیں ہوسکی۔ وہ آدمی بہت ہی غریب تھا۔ دوسرا آدمی بہت ہی شدید زخمی ہوگیا ہے۔ آپ کلکٹر کو ہدایت دیں کہ اس آدمی کو ایکس گریشیا دیں۔

شری ٹی۔ دیویندر گوڑ :۔ حیدرآباد کلکٹر سے رپورٹ منگوالے کر کچھ نہ کچھ مدد کرنیکی کوشش کرونگا۔

مسٹر ڈپٹی اسپیکر :۔ کلکٹر صاحب سے رپورٹ منگوانے کے بعد کارروائی کرونگا کہہ کر منسٹر بول رہے ہیں۔ اب آپ بیٹھ جائیے۔

شری محمد امان اللہ خان :۔ کلکٹر سے رپورٹ منگوانے کے بعد منسٹر صاحب جواب دینا چاہتے ہیں لیکن جو آدمی مرگیا ہے گورنمنٹ کی پالیسی ہے کہ مرنے والے کو ایکس گریشیا دینا۔ آپ اعلان کیجیے۔

شری ٹی ۔ دیویندر گوڑ :۔ میں پہلے ہی کہدیا ہوں کہ کلکٹر سے رپورٹ منگوالیتا ہوں ۔ اگر وہ نیچرل کلامائیٹ سے مرگیا ہے تو ضرور کچھ نہ کچھ مدد کرینگے ۔

شری اسدالدین اویسی :۔ میں رات میں وہیں پر تھا اس سے پہلے بھی فیکٹری کی دیوار ٹوٹ گئی تھی بلدیہ کو اس کی اطلاع کردیئے تھے کہ اس دیوار کو توڑ دیا جائے ۔ لیکن بلدیہ نے کچھ نہیں کیا ۔

శ్రీ వై. కృష్ణారెడ్డి (కల్వకుర్తి) :- అధ్యక్షా, నా నియోజకవర్గంలో జరిగిన విచి సంఘటన ఇది. మొన్న ఆదివారం రాత్రి 11.00 గం॥లకు మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రా పంచాయతీకి చెందిన పల్లెగొండ వాసి గిరిజనుడైన యం. బాపిగారు దావఖ్‌పల్లెలో బస్సుది తన తాండాకు కాలినడకన పోతున్నప్పుడు పిడుగుపడి చనిపోవడం జరిగింది. అతని వయస దాదాపు 22 సం॥లు. అతను పేద కుటుంబానికి చెందిన వ్యక్తి. అతని తల్లిదండ్రుల ముపలివారు. గతంలో మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపడి మరణించిన సందర్భంలో కూ ఆ కుటుంబాల వారికి లక్ష రూ॥ల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవడం జరిగింది. కాబ మానవతా దృక్పథంతో ఈ గిరిజన కుటుంబానికి కూడా లక్ష రూ॥లు ఎక్స్‌గ్రేషియా ఇ ఆదుకోవాలని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ బి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, అతను ఏవిధంగా చనిపోయారన్నది కలక్టరుగా నుంచి రిపోర్టు తెప్పించుకొని వాస్తవంగా పిడుగుపాటు వల్ల చనిపోయి ఉంటే తప్పనిసరి ఆర్థిక సహాయం చేస్తాం.

సభా సమక్షములో ఉంచిన పత్రములు

Mr. Deputy Speaker :– All the papers are deemed to have bee laid.

1. A copy of the Annual Accounts for 1995-96 or A.P. State Electrici Board, duly certified by the Accountant General, Andhra Pradesh, Hyderab under Sec. 69(5) or Electricity (Supply) Act, 1948.

2. A copy of the Annual Administration Report of the A.P. Sta Electricity Board for the year 1995-96 as required under Sec. 75(1) of t Electricity (Supply) Act, 1948.

3. A copy of the Notification issued in G.O.Ms.No. 160 Law dat 27.8.96 to the A.P. Advocate's, Welfare Fund Rules, 1989 as required und Sec. 26(1) of the A.P. Advocates' Welfare Fund Act, 1987.

4. A copy of the Notification issued in G.O.Ms.No. 241 Law dat 29.11.96 to the A.P. Advocates' Clerks' Welfare Fund Rules, 1992 required under Sec. 24(1) of the A.P. Advocates' Clerks' Welfare Fund A 1992.

కమిటీల నివేదికల సమర్పణ

1) విశేషాధికారాల కమిటీ నివేదిక.

2) అనుసూచిత జాతుల సంక్షేమ సమితి నివేదిక

3) ప్రభుత్వ హామీలకమిటీ యొక్క రెండవ నివేదిక

Mr. Deputy Speaker :– Copies of all the Reports of the Committees are deemed to have been presented.

(i) Third Report of the Committee of Privileges (1995-96 & 1996-97) on the case relating to breach or Privilege against Sri M.A. Rafath, the then Special Officer, A.P. State Wakf Board, Hyderabad on the Privilege motion given by Sri E. Dayakar Rao, MLA.

(ii) Report on the basic minimum facilities to Konda Reddies residing in Hill areas of Boddugudem, Chintur and Kunavaram Mandals of Khammam District, in pursuance of L.A.Q. No. 3801 answered on 27.2.97.

(iii) Second Report of the Committee on Government Assurances.

సభాకార్యక్రమం

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :- అధ్యక్షా, ఇది గౌరవ హోం మంత్రిగారికి సంబంధించిన అంశం. యం. వెంకట రమణ, బి.ఎస్సి (అగ్రికల్చర్) సెకండ్ ఇయర్. ఇతను మహానంది ఎగ్రికల్చర్ కాలేజీకి చెందిన గిరిజన విద్యార్థి. ఇతను ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. సుభధారాణి, పురుషోత్తమరావు, రమణారెడ్డి అనే ముగ్గురు ప్రొఫెసర్స్ హెరాస్‌మెంట్‌వల్ల 12.30 మ॥ అతను ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఆత్మహత్య చేసుకొనే ముందు, నేను ఆత్మహత్య చేసుకుంటున్నాని జిల్లా కలెక్టరుగారికి ఒక లెటర్ వ్రాయడం జరిగింది. దాని కాపీ నా దగ్గర ఉంది. అందులోచెప్పిన విషయం ఏమిటంటే, ఎక్స్‌టెన్షన్ ప్రొఫెసర్ శ్రీమతి సుధారాణిగారికి నేను అటెండెన్సు షార్టేజ వచ్చిందని రెక్వెస్టు చేశాను. వేరే స్టూడెంట్స్‌కు షార్టేజి ఇస్తున్నారు. నాకు కూడా ఇవ్వాలని అడిగాను. నీకు బుద్ధిలేదు. ఎస్.సి., ఎస్.టి. వారు మూర్ఖులు, చదువు రాదు, చదువుకోవడం అనవసరం అని చెప్పడం జరిగింది. ఆ తరువాత పురుషోత్తమరావు, అసిస్టెంటు ప్రొఫెసరును చెప్పుకోవడం జరిగింది. ఆ స్టూడెంటును దూషించి ఎరుకలోడ నీకు చదువు రాదు, నీ బ్రతుకు దండగ అని హెరాస్‌మెంటు చేయడం జరిగింది. చాలా అవమానపరచడం జరిగింది. రమణారెడ్డి ప్రొఫెసర్, అదే మాదిరిగా అనగా, మనస్సు గాయమై, ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఆ విషయం మీద కలెక్టరుగారు ఆ లెటరును దృష్టిలో పెట్టుకొని 18.7.96న ప్రొఫెసర్స్ మీద ఐ.పి.సి. మరియు ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీస్ యాక్టు క్రింద 306, 310 సెక్షన్స్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది. వారిని జూలై 1996 మార్చినుంచి ఈ రోజు వరకు వారిని అరెస్టు చేయడం జరగలేదు. అరెస్టు చేయకపోవడమే కాకుండా, ఎగ్రికల్చరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గారు వీరికి ఎస్.సి., ఎస్.టి. వారికి ప్రొటెక్షన్ ఇచ్చేది పోయి ఆ ప్రొఫెసర్స్‌కు ఒక్కొక్కరికి రు. 15,000 చొప్పున లీగల్ ఏడ్ కామన్ ఫండు

నుంచిర డబ్బు మంజూరు చేయడం జరిగింది. ఇది చాలా అన్యాయం. వెంటనే చనిపోయిన పిల్లవాడికి గతంలో ఎగ్రికల్చరు యూనివర్సిటీలో ఆత్మహత్య చేసుకుంటే, రు. 5 లక్షలు ఇచ్చారు. అదేమాదిరిగా ఈయనకు కూడా ఇవ్వాలని హోంమినిస్టరుగారిని కోరుతున్నాను. అలాగే, ప్రొఫెసర్సును వెంటనే అరెస్టు చేసి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి. 15 వేలు లీగల్ ఏడ్‌గా ఇచ్చినవి వెంటనే ఉపసంహరించుకోవాలి. ఈ చర్యలు తీసుకున్నందుకు వి.సి. గారి మీద కూడా తగిన చర్య తీసుకోవాలి. గిరిజనుల మీద చట్టాలు ఉన్నా హెరాస్‌మెంటు, అత్యాచారాలు జరుగుతున్నాయి. ఇది చాలా అన్యాయం. ప్రభుత్వం స్పందించి ఎక్స్‌గ్రేషియా సభలో డిక్లేర్ చేయాలి. ప్రొఫెసర్సును అరెస్టు చేసి చర్య తీసుకోవాలి?

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- సభ్యులు చాలా వివరంగా చెప్పారు. నాకు పంపించండి. సి.బి.సి.ఐ.డి. ద్వారా ఎంక్వయిరీ జరిపించి న్యాయం జరగడానికి ప్రయత్నం చేస్తాను.

(అంతరాయం)

(శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్, శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి, శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి ఎక్స్‌గ్రేషియా డిక్లేర్ చేయాలని డిమాండు చేశారు)

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- గౌరవ సభ్యులు చెప్పిన దానికి న్యాయం చేయడానికి సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ జరిపించడానికి సిద్ధంగా ఉన్నాను. ఎక్స్‌గ్రేషియా విషయంలో ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళతాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :- ఆత్మహత్య చేసుకోడానికి ఈ ముగ్గురు కారణమని చెప్పారు. ఒక బ్రైబల్...

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- ఎంక్వయిరీ చేయించి ఏక్షన్ తీసుకుంటాను. సి.బి.సి.ఐ.డి.కి పంపిస్తాను. ఎక్స్‌గ్రేషియా విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళతాను. వెంటనే తగిన చర్య తీసుకుంటాను.

(శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్, శ్రీ కె.ఆర్ సురేష్ రెడ్డి, శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డిగారు

ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని తిరిగి డిమాండు చేశారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- వాస్తవమే. మీకన్నా నాకు ఎక్కువ ఇంట్రెస్టు ఉంది. దాని వల్ల కాలేజీ మూత పడింది. ఐ నో బెటర్.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :- ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ఇవ్వాలి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- నా కాన్‌స్టిట్యూయెన్సి కదా, నేను మాట్లాడతాను.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- నేను క్లియర్‌గా చెప్పాను. ఎస్.పి.గారితో మాట్లాడతాను. బాధ్యులైనవారిపై తగిన చర్య తీసుకుంటాను. ఎక్స్‌గ్రేషియా విషయంలో ముఖ్యమంత్రిగారితో మాట్లాడతాను.

అర్జీల సమర్పణ

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :- కరీంనగర్ జిల్లాలో వ్యాయామ ఉపాధ్యాయులు శిక్షణ పొందినవారు 550 మంది ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారుతున్నారు వయో పరిమితి దాటిపోతున్నది. వారిపై ఆశలు పెట్టుకొన్న తల్లిదండ్రులు నిర్జీవం అయిపోతున్నారు. వారికి ఉద్యోగాలు కల్పించాలని పిటిషన్ పెట్టుకున్నారు తమరికి పంపిస్తున్నాను. పరిశీలన చేసి తగిన న్యాయం చేయాలని కోరుతున్నాను

(పిటిషన్ మిస్టర్ డిప్యూటీ స్పీకరుగారికి పంపారు)

శ్రీ ఎం. ఆంజనేయులు :- రెండు దశాబ్దాల క్రితం స్టీల్‌ప్లాంటుకు సంబంధించి అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యులు. ఫ్యాక్టరీ యజమానులు కూడా అనేక హామీలు ఇచ్చారు. 14 వేల కుటుంబాలు అప్పుడు డిస్‌ప్లేస్ అయ్యాయి. 14 వేల కుటుంబాలలో 6 వేల మందికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చారు. మిగతా 8 వేల మందికి ఉద్యోగాలు గాని, ఎలాంటి ఉపాధి లేదు. స్టీలు ప్లాంటు వచ్చినందువల్ల కొన్ని పునరావాస కేంద్రాలు 5 గ్రామాల్లో ఏర్పడ్డాయి. ఈ 5 గ్రామాలలో కనీసావసరాలు ఏర్పాటు చేసే బాధ్యత స్టీలు ప్లాంటు యాజమాన్యం మీద ఉంది. అందుకని వెయ్యిమంది సంతకాలు పెట్టి పంపించిన పత్రాన్ని మీద్వారా పిటిషన్ కమిటీకి పంపిస్తున్నాను

శ్రీ జులకంటి రంగారెడ్డి :- మా నియోజకవర్గంలో, మిర్యాలగూడ మండలం, నందిపాడు అనే గ్రామంలో ఈ నెల 20వ తేదీన ఉదయం 7 30 గం॥లకు సుతారి పని చేసుకొనే అంజయ్య ఒక కార్మికునికి మూఢ విశ్వాసాలతో, మూఢ నమ్మకాలతో కొంతమంది కొడ్డళ్లు, కత్తులు తీసుకొని దారుణంగా హత్య చేయడం జరిగింది. ఆన్ ది స్పాట్ చనిపోయాడు. ముగ్గురు, నలుగురు చిన్న పిల్లలు ఉన్నారు. బీదవాడు, కార్మికుడు, అతన్ని చంపిన వారిని ఇంతవరకు అరెస్టు చేయలేదు. వారి మీద చర్య తీసుకోవాలి. కాబట్టి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం మన ప్రభుత్వం యొక్క బాధ్యత. హోం మినిస్టరుగారు ఉన్నారు. చాలా దారుణంగా చంపారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఆ పిటిషన్‌ను ఇవ్వండి..

శ్రీ జులకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ) :- ఇంతవరకు వారిని అరెస్టు చేయలేదు. ఎక్స్‌గ్రేషియా అడుగుతున్నాను.

(పిటిషన్‌ను మిస్టర్ స్పీకరుగారికి పంపారు)

12.40 మ॥ శ్రీ ఎన్. నర్సింహా రెడ్డి :- అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో నిత్యావసర సరుకుల గోడవున్‌కి సంబంధించినది. అన్నాసాగర్ వద్ద నవాబుపేటలో ఉన్న స్టాక్ పాయింట్స్ ఎత్తివేశారు. అక్కడ పనిచేసే అమ్మాయిలకు పని లేకుండా పోయింది. అక్కడి కార్మికులు పిటిషన్ ఇచ్చారు. మీకు పంపుతున్నాను.

(గౌరవ ఉప సభాపతికి పిటిషన్ పంపారు)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- జీవిత ఖైదీలకు సంబంధించినది. ప్రభుత్వం 7 సం॥ల శిక్షలకు రెమిషన్ ఇస్తూ, వంద మందిలో 30 మంది ప్రయోజనం పొందుతారని అంటున్నారు. 30 మంది

తమకు రావలసిన అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. 60 సం॥లకు పైబడిన వారికి 5 సం॥లు తగ్గించే అవసరం ఉంది. ఆ రకంగా జీవిత ఖైదీలకు 5 సం॥లు తగ్గించాలని కోరుతున్నాను. 3 సం॥ల శిక్ష పూర్తి చేస్తే సరిపోతుందని వారి ఉద్దేశం. కుష్ఠు, క్షయ, గుండె జబ్బులకు గురి అయిన వారికి సడలించడానికిగాను ముఖ్యమంత్రిగారికి పిటిషన్ ఇస్తున్నా. ఈ సంవత్సరం ఉగాది మరియు స్వర్ణోత్సవాలు ఉన్న సందర్భంగా గతంలో హోం మంత్రిగారు చెప్పారు. విడుదల చేస్తామని. మళ్లీ కోరుతున్నాను. విడుదల చేస్తారా?

(గౌరవ ఉప సభాపతికి పిటిషన్ పంపారు)

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (వాయలపాడు) :- అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో కొన్ని వేల మంది రైతులకు సంబంధించినది. రైతుల టమోటో పంట వేశారు ఏమాత్రం గిట్టుబాటు ధర లభించడం లేదు. వాయల్పాడులో టమాటో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పుతారా అని అడుగుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఇది పిటిషన్ కమిటీకి ఇస్తే ఎట్లా? రూల్స్ తెలుసుకోవాలి.

(పిటిషన్‌ను గౌరవ ఉప సభాపతికి పంపారు)

రూల్ - 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయాలు :

1. నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయుట గురించి.

శ్రీ పి. రామయ్య :- అధ్యక్షా, ధరలు బాగా పెరిగాయి. పేదలు, మధ్య తరగతి వారు, ఉద్యోగులు, వ్యవసాయ కార్మికులు, చేతి వృత్తుల వారు, చిన్న, మధ్య తరగతి రైతాంగం నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలను అంటడం వల్ల చాలా బాధపడుతున్నారు. ఆందోళన చెందుతున్నారు. సామాన్య ప్రజల ఆదాయం రోజు రోజుకూ కుంచించుకుపోతున్నది. ధరలు పెరుగుతున్నాయి. తెల్ల కార్డు మీద బియ్యం రు 3.50 కిలో ప్రకారం ఇస్తున్నారు. కానీ వారు ఇచ్చేది కుటుంబానికి చాలడం లేదు. బహిరంగ మార్కెట్‌లో కొనుక్కొనే పరిస్థితి ఉంది. కిలో రు. 10 నుంచి రు. 12 వరకూ రేటు ఉంది. పప్పు దినుసులు, టీపొడి, మసాలా దినుసులు, బెల్లం వంటి వాటి ధరలు బాగా పెరిగాయి. 30 నిత్యావసర వస్తువుల ధరలు చూస్తే, జనవరి మధ్యన 12.4 శాతం పెరిగాయి. క్రమేణా ఫిబ్రవరి వచ్చేసరికి గోధుమ 12.8 శాతం, పండ్లు, కూరగాయల ధరలు 37.9 శాతం, మసాలా దినుసులు 11.4 శాతం, టీ పొడి 11 శాతం, ఆఖరికి ఉప్పు కొన్ని ప్రాంతాలలో 17.2 శాతం, మైదా వంటివి 39.3 శాతం, జొన్నలు 15.2 శాతం, పప్పు దినుసులు 48.8 శాతం, కొబ్బరి 19.6 శాతం, బెల్లం 4.7 శాతం, సాఫ్ట్ కోక్ 32.8 శాతం పెరిగింది కేంద్రప్రభుత్వం చక్కెర ఇష్యూ ప్రైస్ రు. 9.05 పైసలుంటే రు. 10.50 పైసలు పెంచింది గోధుమలకు 15.7 శాతం ఇష్యూ ప్రైస్ పెరిగింది. పిండి ధర పెరిగింది. బెండకాయలు టమోటో, కాలిఫ్లవర్, క్యాబేజి తదితర కూరగాయల ధరలు ఒకరోజు ఉన్న ధర మరునటి రోజు ఉండడం లేదు. ఏ రోజు ధర ఎంత అవుతుందో తెలియని విధంగా సంసారాలు గడుపుతున్నారు. ఈ ధరల పెరుగుదల వల్ల పేదవారు కష్టాలు పడుతున్నారు. చివరకు మంచినూనె, తలనూనె, సబ్బులు, కిరోసిన్, అగ్గిపెట్టెలు వంటి నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటాయి.

అయినా మన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుంది. ఇది సరైనది కాదు. ధరల పెరుగుదల అరికట్టడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలను తీసుకోవడం లేదు. చర్యలు తీసుకోకపోతే, ధరలను అదుపులో పెట్టకపోతే కష్టజీవులు, పేదలు, మధ్య తరగతి ప్రజలలో పెద్ద అందోళన వస్తుంది. ఈ ధరల పెరుగుదల బారి నుంచి ఎట్లా బయటపడాలో తెలియడం లేదు. అశాంతి పెరుగుతోంది. ప్రభుత్వం ఇప్పటికయినా గమనించి, అదుపు చెయ్యడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటుందో తెలియచేసే అవసరం ఉంది. వెంటనే చెప్పకపోతే ప్రజలలో ఉద్యమం రావడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ధరలు అదుపు చెయ్యడానికి ఏం చర్యలు తీసుకుంటారో తెలియచెయ్యాలి.

(శ్రీమతి కె. ప్రతిభా భారతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఎన్. నర్సింహ రెడ్డి :- అధ్యక్షా, ముందు మాట్లాడిన రామయ్యగారు వివరంగా చెప్పారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల సామాన్య మానవులు ముఖ్యంగా వ్యవసాయ కార్మికులు, గ్రామీణ ప్రాంతాలలో సరైన కూలి రాక అవస్థలు పడుతున్నారు. కేంద్రం 14 నిత్యావసర వస్తువుల విషయంలో నిత్యావసర వస్తువుల పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చెయ్యాలని మేము కోరడం జరిగింది. మన వద్ద బియ్యం, కిరోసిన్, సుగర్ మాత్రం కంట్రోల్ ధరలకు ఇస్తున్నారు. మిగతావి మార్కెట్‌లో ధరలు బాగా పెరిగి ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం దీనిలో జోరబడి, నిత్యావసర వస్తువుల ధరలు క్రమంగా ఉండే విధంగా చేస్తే తప్ప సామాన్య మానవుడు బ్రతికే పరిస్థితి లేదు. ప్రభుత్వం వెంటనే స్పందించాలి. రిపోర్టులో చెప్పారు. ధరలు ఎంత తగ్గాయో చెప్పారు. వాస్తవంగా చూస్తే మంచి నూనె ధర కిలోకి రు. 40 ఉంది. ఈ విధంగా పెరుగుతూ ఉంటే, సామాన్య మానవుడు బ్రతకడానికి కష్టంగా ఉంది. ప్రభుత్వం చొరవ తీసుకొని సరసమైన ధరలు, నిలకడగా ధరలు ఉండడానికి చర్యలు తీసుకోవాలి.

శ్రీ చైర్ పర్సన్ :- కన్నా లక్ష్మీ నారాయణగారూ! మాట్లాడండి.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ :- గాదె వెంకటరెడ్డిగారు మాట్లాడతారు.

శ్రీ చైర్ పర్సన్ :- వారు సిగ్నిటరీ కాదు. గఫూర్‌గారూ మాట్లాడండి.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ :- సిగ్నిటరీ కాకపోయినా, మా పార్టీ తరపున మాట్లాడవచ్చు. ప్రిసిడెంట్స్ ఉన్నాయి. అక్కడ చైర్‌లో ఉన్నప్పుడయినా పార్టీని మరచిపోతే బాగుంటుంది.

శ్రీ ఎం.ఎ. గఫూర్ :- ప్రజలందరినీ వేధిస్తున్న సమస్య. అందరికీ అవకాశం ఇస్తే మంచిది. పెరుగుతున్న ధరల సమస్య మీద రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని, సరసమైన ధరలకు అన్ని వస్తువులను ప్రజలకు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలి. నిత్యావసర వస్తువుల పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ గురించి చెప్పారు. ధనవంతులు, సంపన్నులు మాత్రమే సోనామసూరి బియ్యాన్ని వాడుతున్నారని అన్నారు కానీ గ్రామీణ ప్రజలు, మధ్య తరగతి ప్రజలు, క్రింది స్థాయి వారు కూడా వాడుతున్న పరిస్థితి ఉంది. ఆ సోనామసూరి ధర

12 50 మ॥

విపరీతంగా పెరిగింది బియ్యం ధర చౌక దుకాణాల ద్వారా కిలో రు 3 50కి ఇస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోంది అది తప్ప, మిగతా బియ్యం రేటు కిలో రు 10, రు 12కి తక్కువ మార్కెట్‌లో దొరకడం లేదు బియ్యం ఒక్కటే కాకుండా మంచినూనె, చింతపండు ఇతర నిత్యావసర వస్తువులన్నీ విపరీతమైన ధరలకు బయట అమ్ముతున్నారు. ఈ ధరలు ఎలా పెరుగుతున్నాయి పెరుగుతున్న ధరలను ఎలా అదుపు చేయాలనే ఆలోచన ప్రభుత్వంవైపు నుంచి లేదు ఎంతసేపు చౌక డిపాల వరకే తమ బాధ్యత అని ప్రభుత్వం అనుకుంటున్నది చౌక డిపోల ద్వారా ఇస్తున్న సరుకులు అందరికి సరఫరా అయ్యేటట్లు ప్రభుత్వం చర్య తీసుకోవాలి పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్‌ను మెరుగుపరచాలి ఆ మేరకు జరిగితే మేము హర్షిస్తాము పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం బయట ఉండే ప్రజానీకానికి సంబంధించి వారి ఆదాయాలలో పెరుగుదల లేదు ఆదాయాలలో పెరుగుదల లేనప్పుడు, విపరీతంగా ధరలు పెరుగుతున్నప్పుడు దానిని ఎలా చెక్ చేయాలనేది వర్క్‌అవుట్ చేయకుండా గవర్నమెంట్ ఉండడం మాత్రం క్షంతవ్యం కాదు ఈరోజు విపరీతమైన ధరలతో కూరగాయలు ఉన్నాయి అలాగే ప్రజలు వాడే ప్రతి సరుకు ధర విపరీతంగా పెరిగిపోతున్నప్పుడు దానికి నేను ఏమీ చేయలేననే నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉండడం మంచిది కాదు ఈరోజు మనం చౌక డిపాల ద్వారా బియ్యం, గోధుమలు, కిరసనాయిలు, చక్కెర ఈ నాలుగు వస్తువులు మాత్రమే ఇస్తున్నాం. అదే కేరళలో ప్రజానీకానికి నిత్యావసరానికి ఉపయోగపడే 14 రకాల సరుకులు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం ద్వారా ఇస్తున్నారు ఇవన్నీ ప్రభుత్వం స్టడీ చేయాలి. ఎందుకు అలాంటి సిస్టాన్ని ప్రభుత్వం అడాప్ట్ చేసుకోకూడదని మేము అడుగుతున్నాము. ఆ రకంగా సాధారణ ప్రజలకు, మధ్య తరగతి ప్రజానీకానికి సరసమైన ధరలకు నిత్యావసర వస్తువులను అందించడం కోసం ఇతర రాష్ట్రాలలో జయప్రదమైన ఆ సిస్టాన్ని ఎందుకు అడాప్ట్ చేయకూడదని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను. చౌక డిపోలకు సంబంధించినంతవరకు చాలా పెద్ద మొత్తంలో ఖర్చు పెడుతున్నాం అంటున్నారు వాస్తవమే మేము కాదనడం లేదు. చౌక డిపోల దగ్గరకు వచ్చేసరికి 20 కేజీల బియ్యం ఇస్తామన్నారు. అది ఇప్పుడు 20 కేజీల నుంచి 15 కేజీలకు వచ్చింది. ఈ 15 కేజీలు ఏ రకంగా సరిపోతాయి? ఒకవైపు సబ్సిడీ బియ్యం ఇస్తున్నామని చెబుతున్నాము. రెండవవైపు విపరీతంగా బయట ధరలు పెంచడం వలన, మరి ఈ సబ్సిడీ బియ్యం 15 కేజీలతో ఆ కుటుంబాలు గడవాలంటే ఎంత కష్టమో ఒకసారి ఆలోచించాలి. కిలో బియ్యం రు. 12లకో, రు. 15లకో కొనే పరిస్థితిలో ఆ ప్రజానీకం ఉండదు. చౌక డిపోల ద్వారా ఇస్తున్న బియ్యం కోటాలో ఇంకొక 5 కేజీలు పెంచండి. పేద వాళ్లకు ఇవ్వండి. 14 రకాల సరుకులను కేరళలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో ఇస్తున్నారు. అది అబ్జర్వ్ చేయండి. ఆ సిస్టాన్ని ఇక్కడ కూడా ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నం చేయండి. అలాగే కిరసనాయిల్‌కు సంబంధించి మేము చాలా కాలంగా అడుగుతున్నాము. నగరాలలో కిరసనాయిల్ విషయంలో చాలా కాలంగా కల్లోలం ఉన్నది. 7 లీటర్లు, 6 లీటర్లు అనే పద్ధతిలో కాకుండా ఇప్పుడు మరల క్రొత్తగా 5 లీటర్లు అంటున్నారు. 5 లీటర్ల కిరసనాయిల్ ఎవరికి ఇస్తారు? ఏమి సరిపోతుంది? కరెంట్ కోత ఒకవైపు. అలాంటి పరిస్థితులలో కనీసం లాంతరు వెలిగించుకోడానికి కూడా

ప్రభుత్వం కిరసనాయిల్ ఇవ్వడం లేదు. ఈ కిరసనాయిల్ విషయంలో చాలా అన్యాయంగా ఉన్నది మూడు లీటర్లు ఇస్తామని చెబుతున్నారు కానీ అది కూడా ఇవ్వడం లేదు మొత్తం బ్లాక్‌లో అమ్ముతున్నారు బ్లాకులో అమ్ముతున్న కిరసనాయిల్ మీద ప్రభుత్వం చర్య తీసుకోవాలి బ్లాక్ మార్కెట్‌లో రంగు మేము కలిపినామని చెబుతున్నారు కిరసనాయిల్ విషయంలో గౌరవ మంత్రిగారికి నేను మనవి చేస్తున్నాను. ఎక్కడయితే డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ఉన్నదో, ఎక్కడి నుంచి అయితే కిరసనాయిల్‌ను గవర్నమెంట్ తీసుకుంటుందో ఆ పాయింట్ మీదనే డబ్బులు తీసుకొని రంగు కలపకుండా కిరసనాయిల్ బ్లాకులో ఇస్తున్నారు దయచేసి చెక్ చేయండి అలాగే కిరసనాయిల్ డిపోలు ప్రభుత్వం ఎవరికి అయితే ఇచ్చిందో పెట్రోల్ బంక్స్ వాళ్లకే ఉన్నాయి కాబట్టి కిరసనాయిల్‌లో డీజల్ కలుపుతున్నారు పెట్రోల్ బంక్స్ ఉన్న వాళ్లకు కిరసనాయిల్ డీలర్‌షిప్ ఇవ్వవద్దు ఆ రకంగా కొన్ని చర్యలు తీసుకోవాలని మేము అడుగుతున్నాము. కావున కిరసనాయిల్ డీలర్స్‌ను వేరు చేయండి కిరోసిన్ డీలర్‌షిప్ మీద అదుపు చేయండి. అలాగే మన రాష్ట్రానికి కిరోసిన్ కోటా తక్కువగా ఉన్నది. ఈ కోటా మీద ప్రభుత్వం ప్రత్యేకమైన ఎఫర్ట్ పెట్టి అయినా సరే మన రాష్ట్రానికి కోటా ఇవ్వండి. ఆ రకంగా కిరోసిన్ నగరాలలో కనీసం 20 లీటర్లు అయినా ఒకకార్డు మీద ఇచ్చే పద్ధతిలో చూడండి. అలాగే హాకర్స్ కోటా కట్ చేసినారు దానితో కూడా చాలా బాధపడుతున్నారు. వాళ్ల బ్రతుకుతెరువు పోయింది నిత్యావసరానికి ఉపయోగపడే 14 రకాల సరుకులు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం ద్వారా కేరళలో ఇస్తున్న విధానాన్ని ఇక్కడ నుంచి వారు స్పెషల్ ఆఫీసర్‌ను పంపించి స్టడీ చేయండి. ఈ రాష్ట్ర ప్రజానీకాన్ని ఆదుకోండి. బయట ధరలు విపరీతంగా మండిపోతున్నాయి ఒక మెకానిజం వర్క్ అవుట్ చేసి ఈ ధరలను కంట్రోల్ చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి (పర్చూరు) :- అధ్యక్షా, నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగిపోయాయి అనే విషయం పెద్దలందరూ మాట్లాడారు. 1996వ సం॥లో ధరల పెరుగుదల 4.5 శాతం ఉన్నది. ఒక సంవత్సరమున్నరలోనే కాంగ్రెస్‌గవర్నమెంట్‌లో ఆనాడు ఆర్థిక శాఖామంత్రిగా ఉన్న మన్‌మోహన్ సింగ్ ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వలన ఆనాడు ధరల పెరుగుదల 4.5 శాతం ఉన్నది. అదే ఈనాడు ధరల పెరుగుదల 7.5 శాతానికి వచ్చింది. మీ కేంద్ర ఆర్థిక మంత్రి చిదంబరంగారు ఇంకా పెరగవచ్చు అన్నారు. కంట్రోల్ చేస్తున్నాము. లెజిస్లేషన్ చేస్తున్నామని చెప్పడం తప్పితే ఈ ధరల పెరుగుదల గురించి చర్యలు ఏవీ తీసుకోలేదు ఇది రాష్ట్ర ప్రభుత్వం చేతిలోనో, కేంద్ర ప్రభుత్వం చేతిలోనో ఉన్నదని మేము అనుకోవడం లేదు. అందుకొరకు సమాజంలో కొంత మార్పులు తీసుకురావాలని మనవి చేస్తున్నాము సమాజంలో ఏనాడయితే ఈ లెజి ఫెయిరీ ఎకానమీ ఉన్నదో అందరు ఒక యూనియన్‌గా ఫార్మ్ అయిపోయి రేట్స్ ఫిక్సేషన్ జరుగుతుందనే మాట ఇదివరలో చెప్పాను. ఇప్పుడు చెబుతున్నాను. ఏవిధంగా దీనిని కంట్రోల్ చేయగలుగుతారనేది మనం ఆలోచించినప్పుడు answer that is given by the Government is the Public Distribution System is only the way.పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం అంటే ఏమి ఇస్తున్నారు?

బియ్యం ఇస్తున్నారు. లేకపోతే గోధుమలు ఇస్తున్నారు. కిరోసిన్ ఇస్తున్నారు. చక్కెర ఇస్తున్నారు ఈ నాలుగు తప్పితే పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో ఏ కమోడిటీస్ కూడా డిస్ట్రిబ్యూట్ కావడం లేదు. కంట్రోల్ లేదనే పద్ధతి మనవి చేస్తున్నాను. ఈ నాలుగు డిస్ట్రిబ్యూట్ చేసినంత మాత్రాన సామాన్య ప్రజలు బాగుపడతారని నేను అనుకోవడం లేదు. కూరగాయల ధరలు అన్నీ కూడా ఈనాడు విపరీతంగా పెరిగిపోయాయనే విషయం రామయ్యగారు కూడా వివరంగా చెప్పారు. గవూర్‌గారు కూడా చెప్పారు. దానిని నేను రిపీట్ చేయదలచుకోలేదు. కేంద్ర ప్రభుత్వంలో షుగర్ కంట్రోల్ కమిటీ షుగర్ రేటు కేజీ రు. 10.50 పైసలు చేసింది. అది మార్కెట్‌లోకి వచ్చేసరికి రు. 13లు అని అంటున్నారు. కానీ రు. 15లు, రు. 16లు కూడాఅమ్ముతున్నారనే విషయం కూడా మనం దృష్టిలో పెట్టుకోవాలి. అలాగే పామోలివ్ ఆయిల్ అయితే పట్టణాలలో సప్లయ్ చేస్తున్నారు. గ్రామాలకు సంబంధించినంతవరకు సప్లయ్ చేయడం లేదు. దీని విషయం కూడా ఆలోచించవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇంకొక విషయం రెండు రూపాయలకు కేజీ బియ్యం పథకం పేరుతోటి ఈనాడు రు. 3.50 పైసలు చేశారు. ఈ రు. 3.50 పైసలు కేజీ బియ్యం ఎలా ఇస్తున్నారంటే అయిదుగురు ఉన్న కుటుంబానికి మనిషికి 5 కేజీల చొప్పున 25 కేజీలు ఇస్తున్నారు. ఒక కుటుంబంలో ఇద్దరు ఉంటే 10 కేజీలు ఇస్తారు. ఇప్పుడు ఒక కుటుంబంలో 5 మంది ఉంటే ఒక్కొక్కరికి 5 కేజీల చొప్పున ఇచ్చేది ఇప్పుడు ఒక్కొక్కరికి 4 కేజీల చొప్పున అంటే 5 మంది ఉంటే 20 కేజీలు ఇస్తున్నారు. అదొక్కటే సమస్యను పరిష్కరిస్తే ఈ దారిద్ర్య నిర్మూలన తొలగిపోతోంది. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో రు. 3.50 పైసలకు కిలో బియ్యం ఇస్తే దారిద్ర రేఖ నుంచి బయటకు వస్తారనే ఆలోచనా విధానం మంచిది కాదు. మొట్ట మొదట 1992-93వ సం॥లో వైట్ కార్డ్ ఉన్నాయి. అవి ఈనాడు 1 కోటి 12 లక్షలకు పెరిగింది. కానీ చాలా మంది మొన్న ఎన్యూమరేట్ చేయించారు. పోయిన సంవత్సరం ఈ కార్డ్ ఎవరికి లేవో వారికి కావాలి అన్నారు. ఎన్యూమరేట్ చేయించారు. ఎన్యూమరేట్ చేయించి ఎలిజబుల్‌కు లిస్ట్ తయారు చేయించారు. దానిలో 50 శాతం తప్పితే తక్కిన 50 శాతం కార్డ్ ఇవ్వలేదు. దానికి సంబంధించి ఇచ్చామని చెబుతున్నారు. కానీ 50 శాతం ఇచ్చినారు. కార్డ్ లేవనే ఉద్దేశ్యంతో ఇంకా కార్డ్ ఇవ్వలేదు. వాళ్లకు కూడా కార్డ్ ఇవ్వవలసిన బాధ్యత ఉన్నది. ఎలా కంట్రోల్ చేయగలుగుతున్నారు. గవర్నమెంట్ ఏమి చెబుతున్నదంటే we are controlling the prices of all essential commodities in the market. But, I would like to know from the Government under what Section, under what Rule and under what Act you are doing all this? అని చెప్పకుండా మేము కంట్రోల్ చేస్తున్నాము. విజిలెన్స్ పెడుతున్నాము. కూరగాయల ధరలు తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము. చక్కెర ధరలు తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము లేక ఈ రేటు తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నామనే మాట అంటున్నారు. ఇంకొకటి కూడా అంటున్నారు. 12 రూపాయలకు, 15 రూపాయలకు బియ్యం అమ్ముతున్నారు. అవి పంపన్నులే తినగలుగుతున్నారు కానీ వారు చెప్పినట్లు సామాన్య మానవుడు తింటున్న పరిస్థితి వాస్తవం కాదు. పాత బియ్యం, క్రొత్త బియ్యం, కల్తీ అయితే వారు చెప్పిన ప్రకారం రు. 3లకు దొరుకుతున్నాయి. మంచి బియ్యం అయితే రు. 12లు, రు. 15లకు తక్కువ లేదనే మాట మనవి చేస్తున్నాను. దీనిని ఆధారం చేసుకొని సోషల్ కంట్రోల్ కోసం ఏదయినా ఒక చట్టం

తీసుకువచ్చి కంట్రోల్ చేయకపోతే ధరలు ఇలా పెరుగుతూనే ఉంటాయి. ఆల్‌రెడీ స్టేట్‌మెంట్ సర్కులేట్ చేశారు కాబట్టి నేను అందులోకి ఎక్కువగా పోకుండా ఇంకొకటి మనవి చేస్తున్నాను. The Statement has already been circulated to the Members. There is a need to have strict vigilance over the stock limits of all kinds of essential commodities, otherwise it is not possible to control them. స్ట్రిక్ట్ కమాడిటీస్ అంటే ప్రభుత్వం చేతిలో ఉన్నవి చక్కెర, గోధుమలు, కిరోసిన్ మరియు బియ్యం తప్పితే ఎసెన్షియల్ కమాడిటీస్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో లేవు. రక రకాల పిండివంటలు చేసుకోవాలని, రక రకాల కూరలు చేసుకోవాలని అందరికీ ఉంటుంది కానీ, ధరలు మాత్రం అందుబాటులో ఉండడం లేదు.

1.00 మ॥ ప్రస్తుతం ధరలు ఇష్టం వచ్చినట్లు పెరుగుతున్నాయి. కూరగాయల ధరలు మార్కెట్‌లోనే కిలో 10, 12 రూ॥లకు అమ్ముతున్న విషయం మనవి చేస్తున్నాను. ఏప్రిల్, మే, జూన్ నాటికి ధరలు ఆకాశాన్ని అంటే పరిస్థితి ఉంది. అందువల్ల వ్యాపారస్థులతో మీటింగ్ కన్వీన్స్ చేసి, ప్రజలకు సౌకర్యం కలిగించే విధంగా చర్యలు తీసుకొని, ధరలను అదుపు చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :- అధ్యక్షా, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడానికి కారణాలు ఏమిటనేది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఎందుకంటే మన రాష్ట్రంలో ఉత్పత్తులు బాగానే ఉన్నాయి. కానీ వస్తువులను దాచివేస్తున్నారు. అందువల్ల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ధరలను అదుపు చేసే విధానం రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో ఉన్నప్పటికీ, కేంద్రంతో కూడా కొంత సంబంధం ఉంది. బియ్యం ధర ఎందుకు పెరుగుతోంది? మన రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి విపరీతంగా ఉంది. అందులో ఏమాత్రం సందేహం లేదు. ఈనాడు బ్లాక్ మార్కెటర్లు బియ్యం, నిత్యావసర వస్తువులను దాచివేసి ధరలను పెంచుతున్నారు. వీరిపై కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఈనాడు బియ్యం ధర పెరుగుతోంది. ఆయిల్, చక్కెర ధరలు పెరుగుతున్నాయి. కూరగాయల ధరలు పెరుగుతున్నాయి. ఏ వస్తువు ధర కూడా తక్కువగా లేదు. నిత్యావసర వస్తువులను దాచి కృత్రిమ కొరత సృష్టిస్తున్నటువంటి బ్లాక్ మార్కెటీర్లను అదుపు చేయాలి. అందుకోసం తగు చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. మన రాష్ట్రంలో బియ్యం పుష్కలంగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలు ఉన్నాయి. ధరలను పెంచి విక్రయిస్తే, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకొనే అవకాశం కల్పిస్తూ చట్టాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించవలసిన అవసరం ఉంది. ఎక్కడయినా అక్రమ నిల్వలు ఉన్నట్లయితే వాటిని సీజ్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా ఆదుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తమ ద్వారా మనవి చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అధ్యక్షా, నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకూ పెరుగుతున్న విషయం మనందరికీ తెలుసు. ఈనాడు ఈ యొక్క ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురియగుచున్నారు. ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం, గోధుమలు, చక్కెర, కిరోసిన్, మంచినూనె మాత్రమే ఇస్తోంది. రోజు కూలీలు, సామాన్య ప్రజలు. రేషన్ కార్డులు లేనివారు బయట కొనాలంటే ధరలు తట్టుకోలేకపోతున్నారు. వారికి

రోజువారీ ఆదాయం రు. 30 నుండి రు. 40 వరకు ఉంటుంది. కానీ మార్కెట్లలో ప్రతి వస్తువు కిలో రు. 10, కిలో రు. 12 అలా ఉంది. భార్యాభర్తలు రోజు కూలీలుగా పనిచేసినప్పటికీ బ్రతకలేని పరిస్థితికి దిగజారిపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టిక ప్రకారం బయట మార్కెట్‌లో రు. 7.50, రు. 8.00కి బియ్యం అమ్ముతున్నట్లుగా ఉంది. కానీ బయట దొడ్డు బియ్యం రు. 10కి తక్కువకు అమ్మడం లేదు. పప్పు ధాన్యాల ధర కిలో రు. 30కి తక్కువ లేదు. పామోలిన్ రు. 22 నుంచి రు. 30 అని చెబుతున్నారు. బయట రు. 40కి కిలో అమ్ముతున్నారు. ఏ కూరగాయ ధర కూడా కిలో రు. 10కి తక్కువ లేదు. కిలో రు. 15, రు. 20కి అమ్ముతున్నారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను ఈ ప్రభుత్వం అదుపు చేయలేకపోతోంది. విజిలెన్స్ అంటే ఏవేవో చెబుతున్నారు. రైస్ మిల్స్‌కు సంబంధించి డిస్ట్రిక్ట్ ఫ్రీ జోన్ నిస్తం లేదు. ఏ జిల్లాలోని ధాన్యం ఆ జిల్లాలోనే అమ్ముకోవాలనే విధానం మంచిది కాదు. స్టేట్ మొత్తం మీద ఫ్రీగా అమ్మే అవకాశం ఇస్తే బియ్యం ధర రు 8.00కి తగ్గే పరిస్థితి వస్తుంది. సివిల్ సప్లయ్స్‌వారు కేంద్ర ప్రభుత్వం నియమించిన విధానంలో కాకుండా, మన రాష్ట్రంలో ఫ్రీ జోన్ విధానం ప్రవేశపెడితే, కిలో రు. 8.00కి సామాన్య ప్రజలకు మార్కెట్లో బియ్యం దొరుకుతుంది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీ జోన్ విధానాన్ని డిక్లేర్ చేసి రైతులు రాష్ట్రంలోని . జిల్లాలో యధేచ్ఛగా అమ్ముకొనే అవకాశం కల్పించాలి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇటువంటి వాటికి అవకాశం కల్పిస్తుందనే విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. కిరోసిన్ బ్లాక్ మార్కెట్లో లీటర్ పది రూపాయలకు అమ్ముతున్నారు. చక్కెర రు. 20కి అమ్ముతున్నారు బ్లాక్ మార్కెట్‌లో. బ్లాక్ మార్కెట్లో రెండింతలు, మూడింతలు ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. 1975లో ఎమర్జెన్సీ కాలంలో కిలో చక్కెర రు. 10 ఉండేది. 1977లో జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కిలో పంచదార ధర రు. 2.15 అయింది. మొరార్జీ దేశాయ్ ధరల పెరుగుదలను సమర్థవంతంగా అరికట్టగలిగారు. రెండు సంవత్సరాల పరిపాలనలో ధరలు ఒక్కపైసా కూడా పెంచలేదు. సామాన్య ప్రజలకు నిత్యావసర వస్తువులను తక్కువ ధరలకు అందించగలిగారు. ఆనాడు మంచినూనె రు. 30కి అమ్ముతూ ఉండగా, మొరార్జీదేశాయ్ గారి పరిపాలనలో రు. 6కి అమ్మించగలిగారు. కిలో మంచినూనె ఆరు రూపాయలకు ఆనాడు అమ్మించగలిగారు. వినియోగదార్లను, వ్యాపారస్థులను పిలిపించి ధరల అదుపుకు వారి సలహాలను తీసుకోవలసిందిగా కోరుతున్నాను. రైతులకు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదు. మధ్య దళారీలు దోచుకుంటున్నారు. రైతులకు, వినియోగదార్లకు లాభం చేకూరడం లేదు. మధ్య దళారీలు దోచుకుంటూ ఉంటే ఊరుకోవడం జరుగుతోంది. మధ్య దళారీలను అరికట్టినట్లయితే, నిత్యావసర వస్తువులు సామాన్యులకు చౌకధరలకు అందుబాటులో ఉండేందుకు ఆస్కారం ఉంటుంది. రైతులకు గిట్టుబాటు ధరలు రావడానికి, నిత్యావసర వస్తువుల ధరల అదుపుకు చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

1.10 ము|| **శ్రీమతి పి. భారతి :-** (సత్తెనపల్లి) మేడమ్ స్పీకర్‌గారు, నిత్యావసర వస్తువుల ధరలు ఏవిధంగా పెరిగిపోతున్నాయో ఇప్పుడే గౌరవ సభ్యులు రామయ్యగారు తదితరులు తమరి దృష్టికి తీసుకొని వచ్చారు. పప్పు, ఉప్పు, ఉల్లిపాయ వంటి నిత్య జీవితావసర వస్తువులు

సామాన్య మానవుడికి కనీస అవసరాలు. అటువంటి వాటి ధరలు అందుబాటులో లేవు. అవే కాకుండా, మనిషి బ్రతకడానికి మందులు ఎంతో అవసరం. వాటి రేట్లు కూడా ఈనాడు విపరీతంగా పెరిగిపోయాయండి. తలనొప్పి వస్తే టాబ్లెట్ కొనుక్కోడానికి పేదవాడు ఈవేళ రెండు, మూడు రూపాయలు పెట్టి కొనవలసి వస్తున్నది. అట్లాగే ఒళ్లు కప్పుకోడానికి కావలసిన బట్టను కూడ కొనుక్కోలేని వారు నూటికి 60 శాతం వరకు ఈనాటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. సామాన్య మానవుడు షాపుకు వెళ్లి ఒళ్లు కప్పుకోడానికి కావలసిన బట్టను కూడా కొనుక్కోలేని పరిస్థితి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో సామాన్య ప్రజలు, పేదవాళ్లు సెకండరీ బట్టలు కొనుక్కొని ఒళ్లు కప్పుకొంటున్నారు. బాగా సంపన్న కుటుంబాల వారు ఒకటి, రెండు సం॥లు వాడిన తరువాత, వాళ్లకు అక్కర్లేదనుకొన్నప్పుడు స్టీల్ సామాను వాళ్లకు ఆ బట్టల్ని వేస్తే, ఆ స్టీల్ సామాను వాళ్లు ఆ బట్టల్ని తిరిగి గ్రామాల్లోకి తీసుకొని వెళ్లి అమ్ముతూ ఉంటారు. వాళ్ల దగ్గర నుండి పేద ప్రజానీకం కొనుక్కోవలసి వస్తున్నది. బట్టల మీద కూడా ప్రభుత్వానికి కంట్రోల్ లేని పరిస్థితి ఉంది. దీనికంతటికీ కారణం, నూతన ఆర్థిక విధానాలే. ఈ సరళీకృత ఆర్థిక విధానాలు ప్రజల యొక్క జీవనాడుల్ని పీల్చివేస్తున్నాయి. దిగుమతులపై సుంకాల్ని తగ్గించివేయడం వల్ల నూటికి ఎనభై మంది బ్రతకడానికి కావలసిన వస్తువుల్ని కూడా దిగుమతి చేసుకొంటున్నందు వల్ల దిగుమతులపై విపరీతంగా భారం పడిపోయింది. కాబట్టి దిగుమతులపై భారం తగ్గించినట్లయితే, సరుకుల మీద కంట్రోల్ చేయడానికి అవకాశం ఉంటుంది.

ప్రజా పంపిణీ వ్యవస్థ విషయానికి వస్తే, దీని ద్వారా నాలుగు సరుకులను ఇస్తున్నట్లు చెప్పారు. చాలాచోట్ల సరుకుల్ని తీసుకొని రావడం లేదు. ఎందుకు తీసుకొని రావడం లేదని చెప్పేసి అడిగితే, మేము పెట్టుబడి పెట్టలేకపోతున్నాం. రైస్‌ను గాని, పంచదారను గాని అమ్మి, వచ్చిన డబ్బుతో తిరిగి సరుకులను కొనలేకపోతున్నాం అని డీలర్స్ చెపుతున్నారు. మీరు మనిషికి 5 కేజీల చొప్పున ఇస్తామన్నారు. కిలో రెండు రూ.లకు బియ్యం ఇస్తామన్నారు. అది పోయింది. పోనీ రూ.3.50ల చొప్పున 25 కేజీలివ్వమని మీ మిత్రులుగా చెప్పాం. కాని అది కూడా చేయలేదు. 15 కేజీల బియ్యంతో ఒక కుటుంబం నెల రోజులు బ్రతకడం సాధ్యమవుతుందా? ఈవేళ ముతక బియ్యం కొనుక్కోవాలన్నా, 12 రూ.లకు అయినా రావడం లేదు. 12 రూ॥లు పెట్టి కొన్న ఆ బియ్యం కూడా ఏమిటంటే, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇస్తున్న బియ్యాన్నే బ్లాక్ మార్కెట్‌లో కొనుక్కోవలసిన పరిస్థితి ఉంది.

ఇక పంచదార విషయానికి వస్తే, గ్రామాల్లో కార్డుకి ఒక కిలో పంచదార మాత్రమే ఇస్తామన్నారు. తలనొప్పి వచ్చి కాఫీ త్రాగుదామన్నా, పనిబిడ్డలు త్రాగే పాలలో పంచదార కలుపుదామన్నా కిలో 20 రూ॥లు పెట్టి బ్లాక్ మార్కెట్‌లో కొనుక్కోవలసి వస్తున్నది తరువాత 15 కేజీల బియ్యం ఇస్తామని అంటూ పంచదార ఇవ్వమని చెప్పారు. ఇది ఏమైనా న్యాయమైన ప్రజా పంపిణీ వ్యవస్థేనా అని తమరి ద్వారా ప్రశ్నిస్తున్నాను.

ఇకపోతే కిరోసిన్ గురించి ఇపుడు మా గౌరవ సభ్యులు చెప్పారు. గ్రామాల్లోకి అసలు కిరోసిన్ షాకర్స్ వెళ్లడం లేదు. ఎందుకు వెళ్లడంలేదని చెప్పేసి అడిగితే, రోడ్లు బాగా లేవని, రవాణా సౌకర్యం సరిగా లేదని, అందుకని మా బళ్లు తీసుకొని వెళ్లలేకపోతున్నామని చెప్పారు.

రెండవ కారణం ఏమిటంటే మాకు సరిపోను కోటా ఇవ్వడం లేదు అంటున్నారు. అసలే కరెంట్ కోత వల్ల గ్రామాలన్నీ అందకారంలో ఉంటే, కనీసం కిరోసిన్ దీపాలు అయినా వెలిగించుకొందామంటే కిరోసిన్ ఇవ్వడం లేదు. క్యాండిల్స్ పెట్టుకొని ఎంతసేపు పనిచేసుకొంటారండీ? రాత్రి 8 గంటలు అయిన తరువాత వాళ్లంతా ఇళ్లకు చేరుకొంటారు. 8 గంటలకు గూటికి చేరిన తరువాత, అన్నం వండుకోవాలన్నా, వంట చేసుకోవాలన్నా, చీకట్లో తడుముకొంటూ చేయవలసి వస్తున్నది. ఈ సమస్యలను ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్నారు. అందుకని ఈ సమస్యల మీద తీసుకోవలసిన చర్యల గురించి మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అవి వాస్తవాలు. ఇందాకే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ప్రజా పంపిణీ వ్యవస్థ గ్రామాల్లో సరిగా అమలు జరగడం లేదు. కేరళ రాష్ట్రంలో బాగా అమలు జరుగుతుండగా, ఇక్కడ ఎందుకు అమలు జరగడం లేదో పరిశీలించి, ఏ విధమైన పద్ధతుల్లో అయితే అమలు జరపడానికి అవకాశం ఉంటుందో ఆ విధంగా చేయండి. ఎంతసేపు ఇస్తున్న వాటిలో ఎట్లా కోత పెడదామా అని ఆలోచించడమే తప్ప, ఇంతకంటే మెరుగైన సదుపాయాలు అందించేందుకు ఏవిధంగానూ ప్రయత్నం చేయడం లేదని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 నిత్యావసర వస్తువులను సరఫరా చేయడమే కాకుండా, అత్యవసరమైనటువంటి మందుల ధరలపై కూడా కంట్రోల్ చేసేందుకు ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ, మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ ఎన్. జనార్దన రెడ్డి :- అధ్యక్షా, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం అనేది దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సంబంధించిన విషయం. ఇది ఏ ఒక్కరాష్ట్రంలోనో నియంత్రిస్తే అందుబాటులో ఉండేది కాదు. మన రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు ఏవిధంగా ఉన్నాయి అనే విషయంపై ముఖ్యమంత్రిగారు ప్రతి జిల్లాకు వెళ్లి, ధరలు ఏవిధంగా ఉన్నాయని చెప్పి నివేదికలు తెప్పించుకొని, లాస్ట్ ఇయర్ ఆ జిల్లాలో ఆ దినాన ఎంత రేటు ఉంది, ఈనాడు ఎంత రేటు ఉంది అని కంపేర్ చేస్తూ ప్రతిరోజూ సమీక్షించడం జరుగుతున్నదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటున్నదని చెప్పి మీ ద్వారా గౌరవ సభకు తెలియచేస్తున్నాను. దాని కోసం బ్రేడర్స్‌పై స్ట్రిక్ట్ విజిలెన్స్ పెట్టి, బ్రేడర్స్ బ్లాక్ మార్కెటింగ్ చేయకుండా, మేము స్టాక్‌ను ఎప్పటికప్పుడు వెరిపై చేస్తున్నాం. రెగ్యులర్‌గా వారి మీద వాచ్ పెడుతూ, ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటున్నది.

మీరు చెప్పినట్లుగా నిత్యావసర వస్తువులు పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బియ్యం, కిరోసిన్, గోధుమలు, షుగర్ వంటి వస్తువులను పి.డి.ఎస్. ద్వారా రెగ్యులర్‌గా సప్లయ్ చేస్తున్నాం. పి.డి.ఎస్. చాలా సమర్థవంతంగా పనిచేస్తున్నది. అదేవిధంగా ప్రతి 15 రోజులకు ఒకసారి క్యాబినెట్‌లో ధరలను సమీక్షించడం జరుగుతున్నది. వేరే రాష్ట్రాలతో కంపేర్ చేసుకొన్నప్పుడు మన రాష్ట్రంలోనే ధరలు తక్కువగా ఉన్నాయి. ఈరోజు రైస్ ధర 7.50రూ.ల నుండి 8.50 వరకు సామాన్య మానవుడు యూజ్ చేసే రైస్ ధర ఉంది. అదేవిధంగా

మద్రాస్, బొంబాయిల్లో అయితే 10 రూ॥లకు మించి ధర ఉంది. అదేవిధంగా బెంగాల్ గ్రామ్ గర మన రాష్ట్రంలో హైదరాబాద్‌లో రూ. 16.50 ఉంటే, మద్రాస్‌లో 17, బొంబాయిలో 20, బెంగాల్‌లో 16 రూ॥లు ఉంది. వీటన్నింటిని ప్రతి రోజు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపే నివేదికల ఆధారంగా చెపుతున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్ :- రేట్ల తగ్గింపు గురించి చెప్పమనండి.

డాక్టర్ ఎన్. జనార్దన రెడ్డి :- రెడ్ గ్రామ్ ధర మన రాష్ట్రంలో 20 రూ॥లు ఉంటే, మద్రాస్‌లో 20 రూ॥లు, బొంబాయిలో 34 రూ॥లు, బెంగాల్‌లో 24 రూ॥లు, తిరువనంతపురంలో 34 రూ॥లు ఉంది. అదే విధంగా గ్రౌండ్‌నట్ ఆయిల్ విషయానికి వస్తే, మన దగ్గర 37 రూ॥లుంటే మద్రాస్‌లో 37 రూ॥లు, బొంబాయిలో 42 రూ॥లు ఉందని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. రామయ్యగారు మాట్లాడుతూ బియ్యం, పప్పుల ధరలు అన్నీ పెరిగిపోయాయయని చెప్పారు. ధరల యొక్క ప్రభావం దేశం మొత్తంగా ఉంటుంది. అయితే మన రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు మిగతా రాష్ట్రాల కన్నా తక్కువ అని మనవి చేసుకొంటున్నాను. నర్సింహారెడ్డిగారు మాట్లాడుతూ, ధరల అదుపుకు చర్యలు తీసుకోవాలన్నారు. దాని కోసమే మన దగ్గర విజిలెన్స్ సెల్ చాలా ఏకర్భంగా పనిచేస్తున్నది. 1996లో సరుకుల్ని హోర్డింగ్ చేస్తున్న వారిపై 346 కేసులు పెట్టడం జరిగింది. కోట్లాది రూపాయల విలువ చేసే ఎడిబుల్ ఆయిల్ సరుకును సీజ్ చేయడం జరిగింది. అదేవిధంగా గఫూర్‌గారు మాట్లాడుతూ, కేరళలో పి.డి.ఎస్. ద్వారా 14 రకాల సరుకులిస్తున్నట్లు చెప్పారు. తప్పకుండా దానిని స్టడీ చేసి, పరిశీలించి, దానిని మన రాష్ట్రంలో కూడ అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తాం.

అదేవిధంగా పి.డి.ఎస్ ను మెరుగుపరచాలని సలహా ఇచ్చారు. దానిని రెగ్యులర్‌గా మానిటర్ చేస్తున్నాం. ఎక్కడ కూడ అవకతవకలు లేకుండా పి.డి.ఎస్. సిస్టమ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్నీ చర్యలు తీసుకొంటున్నాం. మీరు ఇచ్చిన సూచనలన్నింటిని పరిగణనలోకి తీసుకొని, తప్పకుండా మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని తెలియచేసుకొంటున్నాను. కూరగాయల ధరల గురించి కూడా చెప్పారు. ధరలు విపరీతంగా పెరిగిపోయాయని చెప్పారు. ఎండాకాలంలో కొన్ని ప్రాంతాల్లో కాయగూరల ధరల్లో హెచ్చుతగ్గులుంటాయి. ఒక్కొక్కసారి కిలో టమోటా 50 పైసలకే అమ్మితే, మరో రోజు 5 రూ॥లకు అమ్ముతూ ఉంటారు. పంటను బట్టి కాయగూరల ధరల్లో హెచ్చుతగ్గులుంటాయి. వీటిని స్టాక్ చేయలేరు, బ్లాక్ మార్కెట్ చేయలేరు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- పండించిన పంటకు కూడ గిట్టుబాటు ధరలు లభించడం లేదు.

1.20 మ॥ డా. ఎన్. జనార్దన రెడ్డి :- తరువాత వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ ఇన్‌ఫ్లేషన్స్ గూర్చి చిస్పారు. ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కలసి దానిని తగ్గించేందుకు ప్రయత్నించవలసి ఉన్నది. అందుకు మేము ప్రయత్నం చేస్తామని తెలుపుతున్నాను.

మరో వ్యయం సమాజంలో మార్పులు తీసుకు రావలసిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే ఈ ఇన్‌ఫ్లేషన్ అన్నది కంట్రోల్ అయ్యే అవకాశం ఉందని కూడా నేను భావిస్తున్నాను. తరువాత పి డి ఎస్ ద్వారా బియ్యం, నూనె, గోధుమలు, చక్కెర ఇవ్వడం జరుగుతోంది అయితే ఈ సిస్టంలో షుగర్ 10 50 రూ॥లకు అమ్మడం జరుగుతోంది. అదే బయట మార్కెట్‌లో 13 రూ॥ల నుంచి రూ. 14 దాకా ఉంది. ఇంక పామాయిల్ అన్నది పట్టణాలలోనే సరఫరా చేయబడుతున్నది. గ్రామీణ ప్రాంతాలలో సరఫరా చేయడంలేదని వారు అంటున్నారు. ఆ విషయం తప్పకుండా పరిశీలిస్తామని, తగు చర్యలు తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను. ఇక కార్డుల విషయంలో కూడా తగు విధంగా పరిశీలించి, చర్యలు తీసుకోవడం జరుగుతుంది. విరల్ రెడ్డిగారు మాట్లాడుతూ బ్లాక్ మార్కెట్ గూర్చి చెప్పారు. ఆ విషయంలో ఎవరినైనా సరే ఖచ్చితంగా శిక్షించడం జరుగుతుంది ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కు పోయేది లేదు విజిలెన్స్ డిపార్టుమెంటు వారు నిత్యం రైడ్ చేయడం, అరెస్టులు చేయడం, నిందితులను కఠినంగా శిక్షించడం వంటి చర్యలు తీసుకుంటున్నారని, తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ సామాన్యుడు ధరలు పెరగడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నదని, ప్రతి వస్తువుకూ ధరలు పెరగడం ద్వారా ఈ రోజుల్లో భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తేనేగానీ బ్రతుకలేని పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ఈరోజు కామన్ మాన్ కోసం మన రాష్ట్రంలో బియ్యం రూ. 3.50కి ఇవ్వడం జరుగుతోంది. మీరు చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలుపుతున్నాను. ఇక రైస్ మిల్లర్స్‌కు సంబంధించిన నిబంధన ఒకటి ఉంది. 50 టన్నుల రైస్‌ను అతను ప్రభుత్వానికి ఇస్తే 50 టన్నులు ఫ్రీగా ఇతర ప్రాంతాలలో అమ్ముకునేందుకు వీలు ఉంది. ఒకవేళ 100 టన్నులు ఇస్తే, 100 టన్నులు అమ్ముకునేందుకు వీలు ఉంటుందని వారికి తెలియజేస్తున్నాను. అందులో ఎటువంటి ఇబ్బంది లేదని తెలుపుతున్నాను.

శ్రీమతి భారతిగారు మాట్లాడుతూ, అన్ని వస్తువుల ధరలూ పెరిగాయనీ, దాంట్లో 20 మంది వాడే వస్తువుల మీద ధరలు తగ్గించారనీ, 80 మంది వాడే వస్తువుల మీద ధరలు పెంచారనీ అన్నారు. ఈ పి.డి.ఎస్. వ్యవస్థ అస్థవ్యస్థంగా మారిందని అన్నారు. ఆ వ్యవస్థ సక్రమంగా నడుస్తున్నదని నేను తెలియజేస్తున్నాను. ఒకవేళ ఎక్కడైన అవకతవకలు జరిగినట్లు సమాచారం ఉంటే, మాకు తెలిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. అలాగే 15 కిలోల బియ్యం నెలరోజులకు ఎవరికి ఎలా సరిపోతాయని వారు అడుగుతున్నారు. నిజానికి ఈ ప్రభుత్వానికి పేద ప్రజలకు సహాయం చేసేందుకే ఉంది. కనీసం వారు ఒక పూటైనా భోజనం చేసి, బ్రతుకును కొనసాగించాలన్నదే మా ప్రభుత్వ దృఢ నిశ్చయం.

ఇక పేద ప్రజలకు పంచదార ఇవ్వడం లేదని వారంటున్నారు. అది అవాస్తవం. ఇక కేరళలోని విధానాన్ని అమలు చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా వారు సూచించారు. తప్పకుండా స్టడీ చేసి ఏలైతే ఇక్కడ ఈ రాష్ట్రంలో అమలు పరచడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి. భారతి :- స్పీకరుగారూ! ఇప్పుడు మంత్రిగారు చెప్పేదెలా ఉందంటే "గుమ్మడికాయంత బంగారం లేని ఇల్లు లేవన్నట్లు"గా ఉంది. మేము జనాలలోకి వెళ్లి

తెలుసుకొని వాస్తవాలను తెలుపుతున్నాను మంత్రిగారంటే మాకు చాలా గౌరవం ఉంది వారు చెప్పేవన్నీ వాస్తవాలు కావు అన్నీ అవాస్తవాలు ఇక పంచదార ఇవ్వడం అన్నది అందరికీ జరుగుతోంది అంటున్నారు అలా కాదు కొన్నిచోట్ల అసలు ఇవ్వడం లేదు అలాగే నేను నూటికి 20 మంది వాడే వస్తువుల మీదనే దిగుమతి సుంకాలను వేశారనీ, అవి కాస్మటిక్స్ విలాస వస్తువులు, ఫ్రిజ్‌లు వంటి వస్తువుల మీద మాత్రమేననీ నేను చెప్పాను అలాగే పేదవారికి అవసరమైన కూరగాయలు అవీ ధరలు పెరిగిపోయాయి చివరకు ఊరికే దొరికె చేపల వంటి పౌష్టికాహారం తినే అవకాశమే పేదలకు లేదని, ఈ విధంగా అన్ని వస్తువుల మీదా పన్నులు వేస్తూ, ఎగుమతులు చేస్తూ ఉంటే మిగిలిన చెత్తా చెదారాన్ని తినేదానిమీద కూడా రేట్లు పెంచి, పచ్చి కూరగాయల మీద రేట్లు పెంచి పేదల బ్రతుకులను ఇబ్బందుల పాలు చెస్తున్నారని వారి తరపున మీ దృష్టికి తెస్తున్నాను మీరు కంట్రోలు చేస్తాము, ప్రయత్నం చేస్తామని అంటున్నారు అసలు ఇప్పటిదాకా మీరు ఏమి చేశారు? బొంబాయిలో బియ్యం ధర 18 రూపాయలన్నారు ఆ రేటు మీకు ఎలా తెలిసింది? ప్రక్క రాష్ట్రంలో 14 వస్తువుల ధరలు తగ్గించారన్నారు అది ఎలా తెలియలేదు అందువల్ల పోటీలు పడి ఒకరికన్నా ఒకరు చేయడం కాదు జనానికి అందుబాటులో ఉండే విధంగా మీరు పరిపాలన చేసేందుకు ఏమి ప్రయత్నించారు? అసలు ఆలోచన చేశారా? ఎప్పుడు ఆలోచిస్తారు? ప్రాణాలు పోయిన తరువాతనా అని నేను అడుగుతున్నాను కనుక ధరలు తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఏవిధంగా దానిని కంట్రోలు చేయగలరు అన్నది ఆలోచించి చేయవలసిందిగా కోరుతున్నాను ఒక స్పష్టమైన విధానం చెప్పాలని కోరుతున్నాను

శ్రీ ఎం ఎ గఫూర్ : - మంత్రిగారికి కేరళ సిస్టంను అమలు చేసేందుకు ప్రయత్నిస్తాము, స్టడీ చేస్తాము అన్నందుకు నా ధన్యవాదాలు తెలుపుతున్నాను అయితేవారు చెప్పిన రేట్ వివరాలన్నీ హోల్‌సేల్‌కు సంబంధించినవి రిటైల్ ధరలకు హోల్‌సేల్ ధరలకు చాలా తేడా ఉంటుంది కనుక మీరు ఈ విషయంలో మరొకసారి స్టడీ చేయండి ఇప్పటికిప్పుడు స్టడీ చేసి, ఏదో ధరలు తగ్గిస్తారనీ, ధరలు తగ్గుతాయని మేము భ్రమపడడం లేదు ప్రజలు ధరల విషయంలో చాలా ఆందోళన చెందుతున్నారు చౌక డిపోలలో బియ్యం 15 కేజీలు రూ 3 50 పైసలకు ఇస్తున్నారు అవి ఒకకుటుంబానికి ఎలా సరిపోతాయి? పంచదార విషయం కూడా మీరు ఏమి చేస్తారో చెప్పండి లేకపోతే ప్రజలకు కనీసం రూ 7కు పి డి ఎస్ ద్వారా అందరికీ బియ్యం ఓపెన్ చెయ్యండి అందుకు మీరు ప్రయత్నం చేస్తారా? మీరు ఏదో ఒకటో రెండో రోజులు బియ్యం సరఫరా చేయడం ఫోటోలు దిగడం, పేపర్లలో వేయించుకోవడం కనపడుతోంది తప్ప నిజానికి అమలు కొనసాగడం లేదు కనుక మీరు పాలసీ డెసిషన్ తీసుకొని మధ్యతరగతి వారికి, ఉద్యోగస్తులకు, కిలో 7 రూ॥లకు బియ్యం సరఫరా చేస్తారా అని అడుగుతున్నాను ఆ విధంగా వర్కౌట్ చేయండి

ఇక కిరోసిన్‌కు సంబంధించి రాష్ట్రంలో చాలా అన్యాయం జరుగుతున్నది కీర్తిశేషులు శ్రీ గొట్టిపాటి హనుమంతరావుగారు ఈ విషయంలో ప్రయత్నం చేస్తామన్నారు ఇన్‌ఛార్జి మినిస్టరుగా మీరు చర్యలు తీసుకోండి 20, 25 లీటర్ల హైదరాబాదులో ఇస్తున్నారు కొన్నిచోట్ల 5, 6 లీటర్స్ ఇస్తున్నారు కనుక స్టేట్‌వైడ్‌గా ఒక సిస్టంను ఏర్పాటు చేసేందుకు మీరు చర్యలు చేపడతారా? తెలుపవలసిందిగా కోరుతున్నాను

ఇక విజిలెన్స్ విషయానికి వచ్చినట్లయితే సిస్టం చాలా హారిబుల్‌గా ఉంది. ఈ విషయంలో కొంచెం ఆలోచించండి.

డా. ఎన్. జనార్దన రెడ్డి :- అధ్యక్షా, భారతిగారు మాట్లాడుతూ షుగర్ ఇవ్వడంలేదు అన్నారు. అది వాస్తవం కాదు. వైట్ కార్డు మీద ప్రజలు డిమాండు చేసి చక్కెరను పొందే అవకాశం ఉంది. ఇక కేంద్ర ప్రభుత్వంతో ధరల నియంత్రణ గురించి మాట్లాడమన్నారు. మన ముఖ్యమంత్రిగారు ప్రతిసారీ క్యాబినెట్ మీట్‌లో ఈ విషయాలను క్షుణ్ణంగా చర్చించడం జరుగుతోంది. తగు చర్యలు చేపడతారని తమ ద్వారా తెలియజేస్తున్నాను. గవర్నర్‌గారు మాట్లాడుతూ హోల్‌సేల్ రేట్స్‌కు, కన్స్యూమర్ రేట్స్‌కు చాలా తేడా ఉందంటున్నారు. నిజానికి తప్పకుండా ఈ రెండు రేట్లలోనూ తేడా ఉండటం సహజం. అందువల్ల అది మరీ అదనపికంగా కాకుండా ఉండే విధంగా చర్యలు చేపడతామని తెలియజేస్తున్నాను. అలాగే బియ్యాన్ని ఓపెన్ మార్కెటులో 7 50రూ॥లకు, 8.50 రూ॥లు ఇవ్వవలసిందిగా అడుగుతున్నారు. ఇప్పుడు పింక్ కార్డు ద్వారా 5గురు ఉన్న కుటుంబానికి 20 కేజీల చొప్పున బియ్యం ఇవ్వడం జరుగుతోంది దీనిని పట్టణాలలో ఉన్నవారంతా ఉపయోగించుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- క్లారిఫికేషన్ అడగనివ్వండి. రు. 7 లకు అమ్ముతున్నామని మంత్రిగారు చెబుతున్నారు. హైదరాబాద్ సిటీలోని రైస్ మిల్లర్లకు ఫ్రీ జోన్ అవకాశం కలిగించండి. ఆ విధంగా చేస్తే వారు కిలో బియ్యం రు. 8లకే అమ్ముతామని అంటున్నారు. కిలో రు. 10, 12 పెట్టి సామాన్యులు, కూలీ చేసుకొనేవారు కొనలేరు. తెల్లకార్డులు 1 కోటి 20 లక్షలు అంటున్నారు. గులాబి కార్డులు 50 లక్షలు అంటున్నారు. ఇందులో 20 శాతం బోగస్ కార్డులు ఉండడానికి అవకాశం ఉందని అంటున్నారు. ఇది కాక 10, 15 శాతం వరకు సామాన్య ప్రజలకు రేషన్ కార్డులు లేవు. బియ్యం, చక్కెర, కిరోసిన్ బ్లాక్ మార్కెట్‌లో కొనవలసి వస్తోంది. లేనివారికి రేషన్ కార్డులు ఇస్తారా? రైస్ మిల్లర్స్‌తో మాట్లాడి ఫ్రీజోన్‌లో అమ్ముకొనేట్లు చేస్తారా?

డా. ఎన్. జనార్దన రెడ్డి :- పరిశీలిస్తాము.

2. బోగస్ స్వాతంత్ర్య సమరయోధులకు పెన్షన్ గురించి :

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- మేడం స్పీకర్! మన దేశానికి స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది శాంతియుతంగా, త్యాగంతో పోరాటం చేసి స్వాతంత్ర్యం ఇప్పించారు. అందువలన ప్రభుత్వం ఆ స్వాతంత్ర్య సమర యోధులను గుర్తించి వారికి కొన్ని రాయితీలు ఇవ్వడం జరిగింది. నిజమైన స్వాతంత్ర్య సమరయోధులను మేము శంకించడం లేదు. ప్రభుత్వం కూడా శంకించవద్దని కోరుతున్నాను. కొంతమంది 1947 సంవత్సరం తరువాత పుట్టిన వారు స్వాతంత్ర్య సమర యోధులమని దొంగ సర్టిఫికెట్లు పెట్టి వారి రాయితీలు, పెన్షన్లు పొందుతున్నారు. అటువంటి వారి విషయం మీ దృష్టికి తెచ్చాము. ఇది ఇప్పుడు కొత్తగా వచ్చింది కాదు. దశాబ్దాల నుండీ మా పెద్దలు విద్యాసాగర రావుగారు అసెంబ్లీలో లేవనెత్తడం జరుగుతోంది. మొన్న ఫిబ్రవరి 28, 1997న కూడా ఈ విషయం చర్చకు తెచ్చారు. దానిని అనుసరించి ఈరోజు 304గా ఈ

విషయానికి అనుమతించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ప్రభుత్వం ఇంతవరకు బోగస్ లిస్ట్ తయారు చేసి ఇవ్వకపోవడం దురదృష్టకరం బ్రెజరీల ద్వారా, కలెక్టర్ల ద్వారా ఈ బోగస్ లిస్ట్ తయారు చేస్తామని రెవిన్యూ శాఖామంత్రి చెబుతున్నారు నెలరోజుల సమయం ఇచ్చినా కూడా బోగస్ స్వాతంత్ర్య సమరయోధుల లిస్ట్ ఇవ్వనందుకు ఈ విషయంలో ప్రభుత్వ చిత్తశుద్ధి పట్ల అనుమానం కలుగుతోంది ఈ విషయాన్ని మరల మీద్వారా ప్రభుత్వానికి, రెవిన్యూ శాఖా నుంత్రిగారి దృష్టికి తెస్తున్నాను నిజమైన స్వాతంత్ర్య సమర యోధులు ఇబ్బంది పడకుండా 1947 తరువాత పుట్టి బోగస్ సర్టిఫికెట్ల ద్వాఉరా ఎవరయితే స్వాతంత్ర్య సమర యోధులుగా చెలామణి అవుతున్నారో అటువంటి వారిని ఏరివేయాల్సిన అవసరం ఉంది లేనిపక్షంలో నిజమైన స్వాతంత్ర్య సమర యోధులకు అన్యాయం చేసినట్లు అవుతుంది జిల్లాలవారీగా ఎప్పటిలోగా ఈ సమాచారాన్ని తెలియజేస్తారో రెవిన్యూ శాఖా మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది. కొంతమంది నిజమైన స్వాతంత్ర్య సమర యోధులు దరఖాస్తులు చేసుకొన్నవారు, అవి స్టేట్ లేకపోతే సెంట్రల్ గవర్నమెంట్ పరిశీలించక పోవడం వలన పెండింగ్‌లో ఉన్నాయి. సర్టిఫికెట్ ఇస్తే వారికి రాయితీ వస్తుంది ఇవ్వని వారికి ఇప్పించడానికి ప్రయత్నం చేస్తున్నారా? వారు చనిపోయిన పరిస్థితి ఉంటే వారి కుటుంబానికి ఆ హక్కులు పొందే అవకాశం ఉంది కాబట్టి ఆ విధంగా అవకాశం కల్పించాలని కోరుతున్నాను. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 సం॥లు పూర్తయి స్వర్ణోత్సవాలు జరుపుకొంటున్న సందర్భంగా అలాంటి త్యాగనిరతి, దేశభక్తి కలవారిని ఇప్పటివరకు మనం గుర్తించలేదు అంటే ఇది చాలా బాధాకరం మనం వారికి అన్యాయం చేసినట్టే అవుతుంది. కాబట్టి జిల్లా కలెక్టర్ల ద్వారా ఆ లిస్ట్ వెంటనే తయారు చేయించాలనీ, బోగస్ సర్టిఫికెట్లతో ఉన్న స్వాతంత్ర్య సమర యోధులను ఏరివేయాలని కోరుతూ, నాకిచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇది కేవలం కలెక్టర్ల ద్వారానే సాధ్యం కాదు కనుక ఎంక్వయిరీ కమిటీ వేసి ఈ కార్యక్రమం చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు :- మేడం స్పీకర్! గౌరవనీయులైన బాల్‌రెడ్డి గారికి ధన్యవాదాలు చెబుతున్నాను. వారు స్వాతంత్ర్య సమర యోధుల పట్ల మేము భయపడే విధంగా కాకుండా స్వాతంత్ర్య సమర యోధులకు సంపూర్ణ న్యాయం జరగాలనీ, బోగస్ వారిని ఏరివేయాలని ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా గత కొన్ని మాసాల నుండి కూడా ఏదన్నా అవకాశం చూసుకొని స్వాతంత్ర్య సమర యోధుల సమస్యల ఉరించి స్పష్టీకరించాలనే అభిప్రాయంతో ఉన్నాను. నేను స్వయంగా స్వాతంత్ర్య సమర యోధుడిని కేంద్ర ప్రభుత్వంచే నిర్ణయించబడిన స్వాతంత్ర్య సమర యోధులకు పెన్షన్లు శాంక్షన్ చేసే స్క్రీనింగ్ కమిటీ సభ్యుడిని. ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య సమర యోధుల సంస్థకు కార్యనిర్వాహక అధ్యక్షుడిని. నాచేత కొన్ని వందల మందికి సర్టిఫికెట్లు నిర్ణయించి, వారి సంక్షేమం చూచే మహాభాగ్యం నాకు కలిగింది. ఈ సభాముఖంగా స్వాతంత్ర్య సమర యోధుల పట్ల దురభిమానంతో ఉన్న అఖిల భారతంగా వినివున్నాను కాబట్టి అటువంటి దురభిమానం తొలగింపజేసి వారిపట్ల సంపూర్ణమైన గౌరవ ప్రతిపత్తులు వారి సహనం; త్యాగాలను గౌరవించే లక్ష్యంతో శాసనసభ

ద్వారా మరొకసారి దేశానికి తెలియజేయాలనే ప్రత్యేకించి కోరుతున్నాను. ఇది రెండు మూడుసార్లు చర్చకు వచ్చింది బిజెపి సభ్యులు లేవదీసి బోగస్ ఫ్రీడం ఫైటర్స్ ఉన్నారనీ, వారిని ఏరిపారవేయకపోతే నష్టం జరుగుతుందని నొక్కి చెప్పారు మాకేమీ అభ్యంతరం లేదు. అపార్థం కాకుండా, బోగస్ సభ్యులు ఉంటే మా తరపున ప్రయత్నం చేస్తున్నాము. పెన్షన్ శాంక్షన్ చేసిన తరువాత కూడా ఎరివేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ప్రభుత్వం తరపున ఆంధ్ర రాష్ట్రంలో, బోగస్ సర్టిఫికెట్లు ఇవ్వబడిన దానికి బయటకు తీస్తే, వాటిని కాన్సిల్ చేయించడానికి మేము అఖిల భారత సంస్థ తరపున సిద్ధంగా ఉన్నాము వీరి సంఖ్య ప్రతి సంవత్సరం తగ్గిపోతోంది. స్వాతంత్ర్య సమర యోధుడుగా గుర్తించడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయం ప్రకారం కనీసం 1947 నాటికి 16 సం॥లయినా ఉండాలి అంటే వారు ఇప్పటికి 65 సం॥ల వారు అయి ఉండాలి. మాబోటి వాళ్లకు 75 వస్తోంది ఇక 80 దాటితే ఇక వృద్ధాప్యపు సౌకర్యాలు, వారి కుటుంబాలకు అవసరమైన రాయితీలు ప్రభుత్వం ఇవ్వాలి గౌరవరెవిన్యూ శాఖ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రంలో స్వాతంత్ర్య సమర యోధులకు ఇవ్వాల్సిన గృహ వసతి గురించి ఇటీవలే జి.వో. జారీ చేశారు అది ఇంప్లిమెంట్ చేయబోతున్నారు. ఇంకా కొన్ని సౌకర్యాల గురించి అడగబోతున్నాను. ఈ 50 సం॥ల వార్షికోత్సవం సందర్భంగా వారిపట్ల సంపూర్ణంగా పాజిటివ్‌గా వారిని మరింత గౌరవించే విధంగా ఉండాలనీ, అంతకుమించి వారిపట్ల దురభిప్రాయం వచ్చే పద్ధతిగా చర్చ జరుగవద్దని ప్రత్యేకించి మనవి చేయడానికే నేను నిలబడ్డాను. అపార్థం చేసుకోవద్దు. బోగస్ స్వాతంత్ర్య సమర యోధులు ఎక్కడున్నా ఏరిపారవేయండి. మాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వం ముందు స్వాతంత్ర్య సమర యోధుల సమస్యలు కొన్ని అపరిష్కృతంగా ఉన్నాయి. వాటిని పరిష్కారం చేయాలి. ఇంత్ల స్థలాలు ఈ సంవత్సరాంతానికయినా ఇప్పించే ఏర్పాటు చేయాలి రీజనల్ వైజ్‌గా జిల్లా కలెక్టర్ల ద్వారా ఏ జిల్లాలో ఎంతమంది ఉన్నారనే సమాచారం తెప్పించుకొని వారికి ఇవ్వాల్సిన సౌకర్యాలు కలుగజేయాలని కోరుకుంటూ, తమరు సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

1.40 మ॥ శ్రీ ఇ. పెద్దిరెడ్డి (హుజూరాబాద్) :- అధ్యక్షా, గౌరవ పెద్దలు రాజేశ్వర రావుగారు... ఈనాడు వారు సభ్యులుగా ఉండి వారి అభిప్రాయాలు చెప్పారు. ఇక్కడ ఈ ప్రశ్న వేసిన సభ్యులు ఎవరూ కూడా - ఈ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారిని ఈ దేశం నుండి పారద్రోలడం కోసం, స్వతంత్ర భారతీయుల ప్రాణాలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ప్రసాదించడం కోసం ఎవరైతే పోరాటం చేశారో వారి పోరాటాలను మనం ఎప్పుడూ కూడా కొనియాడవలసిన అవసరం ఉంది. వారు నిజమైన దేశభక్తులుగా, పూజ్యనీయులుగా వారి పట్ల గౌరవ మర్యాదలను తెలపడం కోసం, అన్ని విధాలుగా వారిని ఆదుకొని సమాజంలో ఆదర్శప్రాయులుగా ప్రతిబింబింపచేసే విధంగా అన్ని చర్యలూ ప్రభుత్వం చేపట్టడం సమర్థనీయం.

అయితే మీ ద్వారా ఒక్క విషయం చర్చించుకుంటే తప్పు లేదని అభిప్రాయపడుతున్నాను. ఈనాడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న ప్రతిఫలాలు దేశంలోనే అత్యున్నతమైన కీర్తి ప్రతిష్ఠలు కలిగిన, దేశ స్వాతంత్ర్యానికి పోరాటం చేసిన, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ తర్పణం చేసిన, జైళ్ళకు వెళ్లిన, కఠినమైన నిబంధనలకు గురైన వారికి దక్కవలసిన ప్రతిఫలం వారికి చెందవలసిన గౌరవం వారికే చెందుతున్నంతవరకూ ఎవరికీ ఎటువంటి అభ్యంతరమూ లేదు, ఉండవలసిన అవసరం లేదు, ఉండకూడదని మనవి చేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చి 50

సం॥లు అయిన సందర్భంగా స్వాతంత్ర్యం కంటే ముందు అతను కనీసం పోరాటం చేయాలన్నా సమాజంలో ఉద్యమాలు చేయాలన్నా, జెయిల్స్‌కు వెళ్లాలన్నా, అప్పటికి కనీసం అతనికి 15, 20 సం॥ల వయసు ఉండి ఉండాలి. ఆ విధంగా ఆలోచించుకున్నపుడు ఈనాడు స్వాతంత్ర్య సమర యోధులుగా క్లెయిమ్స్ పెట్టుకున్నవారి సర్టిఫికెట్స్‌తో ముందుకు వచ్చే వారి వయస్సులను పరిశీలన చేయాలని గౌరవ కమిటీ సభ్యులకు మీద్వారా మనవి చేస్తున్నాను

మనకు అక్కడక్కడ వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల కనిపిస్తున్నాయి ప్రత్యేకంగా తెలంగాణా జిల్లాలో కొన్నిచోట్ల చూసినట్లయితే, క్యాంపులలో ఎవరు ఉన్నట్లుగా సర్టిఫికెట్లు ఇవ్వబడ్డాయో. ఆ రకంగా వారు పెన్షన్లు తీసుకుంటున్నారు. 45 నుండి 50 సం॥ల లోపు వయసు వున్న వారు కూడా అందులో ఉండడం చాలా బాధాకరం.

ఆ విధంగా చేయడం వల్ల ఈనాడు ప్రభుత్వ ఉద్దేశ్యంలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారికి దక్కవలసిన గౌరవాన్ని అవమానపరచినట్లుగా, ప్రభుత్వాన్ని చీట్ చేసే విధంగా అపధర్మంగా పొందాలనుకునేవారికి ఆపాదించినట్లు అవుతుందని తెలియజేస్తున్నాను అందుకని గౌరవ సభ్యులు ప్రభుత్వపరంగా కాని, లేక కమిటీ సభ్యులు కాని ఏజ్‌ను క్రైటీరియాగా తీసుకుంటే బాగుంటుందని సూచిస్తున్నాను. కనీసం 60, 70 సం॥ల వయస్సు ఉండే ఆయనకు అర్హత ఉంటుందని చెప్పడానికి సమంజసంగా ఉంటుంది. స్వాతంత్ర్యానికి ముందు వయస్సు పరిమితులు, అంచనాలు తీసుకోకుంటే, అటువంటి వాటిని ఏరివేస్తూ కఠిన చర్యలు తీసుకోండి. నిజంగా పోరాటం చేసిన స్వాతంత్ర్య సమర యోధులను తప్పకుండా కొనియాడాలి. వారికి అన్ని విధాల సౌకర్యాలనూ చేకూర్చి ఆదుకోవాలని కోరుతున్నాను.

(మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, గతంలో ఈ స్వాతంత్ర్య సమర యోధుల యొక్క సమస్యలపైన చర్చ వచ్చిన సందర్భంలో కొంతమంది గౌరవ పెద్దలు ఈ బోగస్ అప్లికెంట్స్ పైన ప్రభుత్వం ఎంక్వైరీ చేయించాలనీ, సమగ్రంగా వాటికి సంబంధించిన సమాచారాన్ని అందజేయాలనీ గౌరవ సభ్యులు కోరారు. మీరు కూడా ఈనాడు 304లో దీనిని డిస్కషన్‌కు అలా చేశారు. పెద్దలు రాజేశ్వర రావుగారు చెప్పినట్లుగా ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన పెద్దలు, పూజ్యుల పట్ల ఈ ప్రభుత్వానికి అపారమైన గౌరవం ఉన్న సంగతి నేను మరొకసారి స్పష్టంగా మీద్వారా వారికి తెలియజేసుకుంటున్నాను. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాలు పంచుకొని ఆనాడు జైలు పాలై నానా రకాలుగా ఇబ్బంది పడినవారు కనీసం ఈ వయసులోనైనా ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశ్యంతో - ప్రభుత్వం పెద్ద ఎత్తున చేయడం లేదు - కనీసావసరాలను తీర్చుకునేందుకుగాను కొద్దిపాటి సదుపాయాలను మాత్రం ప్రభుత్వం కలుగజేసింది. అయితే దురదృష్టవశాత్తు కొంతమంది వుంటారు.... వీరంతా సమాజంలో అంతర్భాగమైన సమస్యలలో ఈనాడు వీళ్లలో కూడా కొంతమంది మేము స్వాతంత్ర్య సమర యోధులము, మాకూ ఇవ్వండని చెప్పి రకరకాలైన సర్టిఫికెట్లతో క్లెయిమ్ చేస్తున్నారు. నిజమైన స్వాతంత్ర్య సమర యోధులకు ఇబ్బందికరంగా ఉండకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం లిబరల్‌గా ఉన్నదానిని అవకాశంగా తీసుకొని కొంతమంది బోగస్ అప్లికేషన్లు పెట్టుకున్నారు. ఆ బోగస్ అప్లికేషన్లు పెట్టుకొన్న విషయంలో మేము పరిశీలించి - వాటికి సంబంధించిన కేసులు చాలా ఉన్నాయి. వాటిని

కూడా రిజక్ట్ చేయడం జరిగిందని మీద్వారా తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో 3,636 మంది రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెన్షన్లను పొందడం జరుగుతోంది. అదేవిధంగా 7,841 మంది సెంట్రల్ పెన్షన్లు తీసుకుంటున్నారు. అదే విధంగా 2, 297 కేసులు పెండింగులో ఉన్నాయి. 232 కేసుల విషయంలో బోగస్ అని తెలియగానే వారికి పెన్షన్లు స్టాప్ చేయడం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకువెళ్లడం జరిగింది అదేవిధంగా ఎంక్వైరీ చేయడానికి కమిటీస్ వేయాలని బాలొరెడ్డిగారు సజెషన్ ఇచ్చారు వీటికోసం కమిటీ వేయవలసిన అవసరం ఉంటుందని నేను అనుకోవడం లేదు. కలెక్టర్లందరికీ స్పష్టంగా ఆదేశాలు ఇచ్చాము జెన్యువినిటీ మీరు పరిశీలించండని చెప్పాము. అదేవిధంగా న్యాయంగా క్లెయిమ్ చేసేవారికి ఇబ్బంది ఉండని పద్ధతులలో సరిగా వెరిపై చేయమని చెప్పాము. 80 ఏళ్ల, 90 ఏళ్ల పైబడిన వయసులో ఉన్నవారు చాలామంది ఉన్నారు. వారిని అనవసరంగా ఇబ్బంది పెట్టవద్దని చెప్పడం జరిగింది. వారికి ఉన్న కొన్ని సమస్యల గురించి కూడా పెద్దలు రాజేశ్వరరావుగారు మా దృష్టికి తీసుకొచ్చారు. వారికి కావలసిన హౌజ్ సౌట్ పట్టాల గురించి మొదటి నుండీ అడుగుతున్నారు. అది కూడా మొన్న ప్రభుత్వం అప్రూవ్ చేసింది. ప్రాంతాల వారీగా ఏ ప్రాంతంలో ఉన్నారో వారికి హౌజ్ సైట్ పట్టాలను ఇవ్వడంకోసం అప్లికేషన్లు పెట్టుకోమని చెప్పడం జరిగింది. మళ్లీ కావలసిన సర్టిఫికెట్లు చూడకుండా పెన్షన్ ఏమైతే వస్తుందో, ఆ పెన్షన్ పేపర్లను ఇస్తే సరిపోయే విధంగా రూల్స్‌ను రిలాక్స్ చేశాము. ఎవరైతే న్యాయంగా ఈ రాష్ట్రానికి, దేశానికి స్వాతంత్ర్యాన్ని తేవడం కోసం ఆనాడు పోరాటం చేశారో వారి పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం ఉంది. ఆ గౌరవభావంతోనే ఈనాడు కొన్ని సౌకర్యాలు కలుగజేస్తున్నామని గౌరవ శాసన సభ్యులకు తెలియజేసుకుంటూ, బోగస్ స్వాతంత్ర్య సమర యోధుల పట్ల కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ బద్దం బాలొరెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు ఇందాక చెప్పారు. 2,290 వరకూ అప్లికేషన్లు పెండింగులో ఉన్నాయని చెప్పారు. నేను మాట్లాడినపుడు కూడా చెప్పడం జరిగింది. స్వర్ణోత్సవాలు జరుగుతున్న సందర్భంలో ఇది పెండింగులో ఉండడం ఎంతవరకూ సమంజసం? స్వాతంత్ర్య సమర యోధుల పట్ల గౌరవం వారు చేసిన త్యాగాలకు మనం రుణం తీర్చుకోవలసిన అవసరం ఉందా లేదా? స్వర్ణోత్సవాల సందర్భంలో 1997లో అన్నీ పూర్తి చేస్తారా? కేంద్రంలో కాని, రాష్ట్రంలో కాని పెండింగులో ఉన్న అప్లికేషన్లను పూర్తి చెయ్యాలి. గతంలో స్వాతంత్ర్య సమర యోధులకు 5 ఎకరాల భూమి గ్రామాలలో ఇచ్చేవారు. 5 ఎకరాల భూమిని వారికి ఇవ్వవలసిన బాధ్యత ఉంది. సిటీలో ఉండేవారికి అదనంగా హౌజ్ సైట్ పట్టాలను ఇవ్వాలని కోరుతున్నాను.

1.50 మ| **శ్రీ టి. దేవేందర్ గౌడ్ :-** అధ్యక్షా, ఈ పెండింగ్ కేసులన్నీ వేరియస్ స్టేజెస్‌లో వెరిఫికేషన్‌లో ఉన్నాయి. వాటన్నింటినీ చూసి సాధ్యమైనంత త్వరలో అన్నీ సరిచేస్తామని తెలియజేస్తున్నాను. సౌకర్యాల గురించి అడిగారు. ఎక్కడయితే అందుబాటులో ఉందో చూసుకొని అంటే హైదరాబాదు, రంగారెడ్డి, విశాఖపట్నంలో తప్ప మిగతా జిల్లాల్లో వారు నివసిస్తున్న గ్రామాల్లో ప్రభుత్వ ల్యాండ్ ఉన్నట్లయితే సమాచారం నిమిత్తం అందుకు సంబంధించి కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము.

ప్రభుత్వ బిల్లు

(1) 1997, ఆంధ్రప్రదేశ్ వేతనముల, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు :

The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1997

Sri P. Ashok Gajapathi Raju :– (Depulising the Chief Minister) Sir, I beg to move--

"That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1997".

Mr. Speaker :– Motion moved. the question is--

"That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1997".

(Pause)

The motion was adopted and the Bill was introduced.

Sri P. Ashok Gajapathi Raju :– (on behalf of Sri N. Chandra Babu Naidu) Sir, I beg to move--

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1997 be taken into consideration".

Mr. Speaker :– Motion moved. the question is-- "that the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1997 be taken into consideration".

(Pause)

The motion was adopted and the Bill was considered.

Sri K.R. Suresh Reddy :– Sir, please hear me.

Mr. Speaker :– Do you want anv discussion? Do you want explanation on the Bill?

Sri K.R. Suresh Reddy :– Sir, I want to speak on the Bill. Sir, we support the bill proposed by the Government. The Legislative work, as you

are aware, has undergone a lot of changes. It is not like earlier days. In the earlier days people used to wait for the Legislators to come. సంవత్సరానికి ఒకసారి శాసనసభ్యుడు నియోజకవర్గానికి వస్తే, ఆ ప్రాంతంలో పండుగలా ఉండేది. ఈరోజు శాసనసభ్యుడు తన ఇంటికి ఎప్పుడు వస్తాడా అని ఆ కుటుంబ సభ్యులు చూస్తూ ఉంటారు. The basic reasons being the work load on the Legislator has gone up tremendously. అంత బాధ్యత శాసన సభ్యుల మీద పడింది అంటే నాకు ఒక చిన్న ఇష్యూ గుర్తుకు వస్తోంది నెహ్రూ జియాలాజికల్ పార్క్‌లో ఒక ప్రత్యేకమైన గాడిద ఉంది. అది ప్రతిదానికి నెత్తి ఊపుతూ ఉంటుంది. ఏది అడిగినా నెత్తి ఊపుతూనే ఉంటుంది. ఒకరోజు ఒక వ్యక్తి మార్పు చేయాలని ఆలోచనతో దాని చెవిలో ఏదో ఊదుతాడు. అది మొదటిసారి ఇలా అంటుంది ఏమి అన్నారని అడిగితే, ఆ గాడిదను నువ్వు శాసనసభ్యుడివి అవుతావా అని అంటే కాను కాను అని తల ఊపిందని చెప్పాడు. అంత బాధ్యతను మోయలేని పరిస్థితి ఈనాడు ఉంది. అది ప్రభుత్వం గమనించాలి. ముఖ్యంగా ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేస్తామన్నారు. ఈ శాసనసభలో నిన్నటివరకూ కంప్యూటర్ క్లాసెస్ బాగా కండక్ట్ చేశారు. What I would like the Government to consider is శాసన సభ్యులకు కంప్యూటర్ ట్రైనింగ్ ఇచ్చారు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఈజ్ ది పవర్ అనే మాట చెప్పారు. అటువంటప్పుడు శాసన సభ్యులకు ఏ విధంగా అంటే పార్లమెంట్‌లో కంప్యూటర్స్ ప్రొవైడ్ చేస్తున్నారో అదేవిధంగా ఇక్కడ శాసన సభ్యులకు కూడా కంప్యూటర్స్ ప్రొవైడ్ చేయమనండి. ఎం.ఎల్.ఏ. టర్మ్ అయిన తరువాత It can be taken back by the Government as is done in Parliament అదే విధంగా మన రాష్ట్ర ప్రభుత్వాలు Many State Governments, today, have subsidised internet facility for the Legislators. శాసన సభ్యులకు ఇంటర్‌నెట్ సబ్‌స్క్రిప్షన్ ఫీజు ఎంత ఉందో అది ప్రభుత్వం తరపు నుండి సబ్సిడైజ్ చేసి ఇస్తే ఇన్‌ఫర్మేషన్ యాక్సిస్ శాసనసభ్యులకు చాలా సులభంగా ఉంటుంది. ప్రభుత్వం దానిని కన్సిడర్ చేయాలని కోరుతున్నాను. రైల్వే ఛార్జీలు రైలు ఏంత వేగంగా ప్రయాణిస్తుందో అంత విపరీతంగా పెరిగిపోతూన్నయి. ఈరోజు రూ. 20,000/- ల వరకూ కూపన్‌స ఇస్తున్నారు. ముఖ్యంగా కోస్తా ప్రాంతాల నుండి వచ్చే శాసనసభ్యులకు ఇబ్బందిగా ఉంటోంది. రూ. 30,000లకు పెంచాలి. అప్పుడు బాగుంటుంది. మినిస్టర్ క్వార్టర్స్‌కి సంబంధించి గవర్నమెంట్ బిల్డింగులలో కానట్లయితే అటువంటి బిల్డింగ్స్‌కి రూ. 10,000 నుండి రూ. 15,000లకు పెంచారు. అదే ఫెసిలిటీ శాసన సభ్యులకు అంటే ఎం.ఎల్.ఏ. క్వార్టర్ తీసుకోనట్లయితే వారికి రూ. 2,000 ఇస్తున్నారు. ఈ హైదరాబాదు మెగాసిటీలో రూ. 2,000లకు ఒక ఇల్లు కిరాయికి రాదు. ఆ రూ. 2,000లను రూ. 5,000లకు పెంచినట్లయితే శాసనసభ్యులకు వీలుగా ఉంటుంది. తెలంగాణా ప్రాంతంలో ఉండే శాసనసభ్యుడికి ప్రభుత్వం సెక్యూరిటీ దృష్ట్యా నలుగురు, ఐదుగురు గన్‌మ్యాన్స్‌ని ప్రొవైడ్ చేశారు. వారంతా కలిసి ఒకే వాహనంలో ప్రయాణించాలంటే ఇబ్బందిగా ఉంది. కాబట్టి ఆర్.డి.ఓ.ని ప్రొటోకాల్ అధికారికిగా వేసి శాసనసభ్యుడు ఆ ప్రాంతంలో ప్రయాణించినప్పుడు

ప్రభుత్వం తరపు నుండి ఒక వాహనం ప్రొవైడ్ చేస్తే బాగుంటుంది. It will really facilitate the Legislators గతంలో కూడా ఉండింది. Earlier the RDO was the Protocol Officer and he was taking care of the work of each Legislator. The same facility may be provided once again now. ఈనాడు పి.ఏ.కిగాను రూ. 750 ఇస్తున్నారు. అది రద్దు చేసి ప్రభుత్వం తరపు నుండి ఒక పి.ఏ.ని డెప్యూట్ చేయమనండి. టర్మ్ అయిన తరువాత వారు వెళ్లిపోతారు. ఇది చాలా మంచిది. ఈనాడు సొంతంగా టైప్ చేయాలన్నా ఇబ్బంది కాబట్టి పి.ఏ. అలవెన్స్ రద్దు చేసి పి.ఏ.ని ప్రొవైడ్ చేయమనండి. That will be very good. The most important thing is లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్, ఫైనాన్స్ మినిస్టర్ కాబట్టి చెబుతున్నాను. ఈరోజు ప్రత్యేకంగా నియోజకవర్గ అభివృద్ధికై రూ. 50 లక్షలు ఇస్తున్నారు. ఈ సంవత్సరం నుండి దానిని ఒక కోటి రూపాయలకు పెంచవలసిందిగా కోరుతున్నాను. పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి పెంచితే శాసనసభ్యులు కూడా అన్సరబుల్ టుది పీపుల్. కనీస అవసరాలు తీర్చడానికి వీలుంటుందని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి :- సురేష్ రెడ్డిగారు రెండవ టర్మ్‌లో వచ్చిన తరువాత ఈ జూపార్క్ కథ చెప్పారు. మేము మొదటిసారి శాసనసభ్యులము, డిఫికల్టీస్ ఉన్నాయి. వారు అనుభవంతో చెబుతున్నారు. శాసనసభ్యులకు నియోజకవర్గాలలో ప్రతీదానిలో అంటే కమిటీలు, జిల్లా పరిషత్తు మీటింగ్‌లు సైమల్‌టేనియస్‌గా జరుగుతూ ఉంటే పని భారం ఉంటుంది. వీరికి ప్రత్యేకంగా కార్యాలయం ఏదీ లేదని గతంలో చాలాసార్లు చర్చ వచ్చింది. మండల ప్రజా పరిషత్తులోనో, ఏదో కార్యాలయంలో ప్రత్యేకంగా శాసనసభ్యులకు వసతి ఆలోచించాలి రైల్వే కూపన్స్‌కి సంబంధించి మాట్లాడతాను. గతంలో కొన్ని ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకించి విశాఖపట్టణం ఆ ప్రాంతంలో ఉన్న శాసనసభ్యులు క్రితంసారి వారి సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. రిజర్వేషన్ అగైనిస్ట్ క్యాన్సలేషన్ పెడుతున్నారో అలా కాకుండా శాసనసభ్యులకు ప్రయారిటీ ఉండవలసిన అవసరం ఉంది. రైల్వే మన పరిధిలో లేకున్నా పరిశీలించాలి. శాసనసభ్యులు హైదరాబాదు రావాలన్నా అంటే ఏదయినా పనిమూలంగా ఇక్కడకు రావాలన్నా ఆ విషయంలో కొన్ని ఇబ్బందులు పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఈ బిల్లును నేను బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

2.00 మ॥ **శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వర రావు (అల్లవరం):-** అధ్యక్షా, మంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకువస్తాను. తీర ప్రాంతంలో తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకోడానికి గతంలో 10 రోజుల వరకు ఎం.ఎల్.ఎ.లకు ప్రభుత్వం జీప్‌ని ఇచ్చేవారు. ఇప్పుడు అది లేదు. గతంలో మాదిరిగానే నేడూ అలా జీప్ ప్రొవైడ్ చేస్తే బాగుంటుందని మంత్రిగార్కి విన్నవిస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju :– Speaker Sir, three Hon'ble Members have spoken on this Bill. The job of a legislator is a very arduous

task and it is going to be more difficult as days go by. In the democracy people are becoming more aware of their rights; their level of expectation of their representations has also grown over the years and they want us to perform properly. Primarily we all being trustees of public funds have to be extremely careful when we handle the people's money. We should not given the impression, even if the impression is erroneous, that we are taking a slice of the funds which we handle as trustees. అతి జాగ్రత్తగా ఉండాల్సిన ఆవశ్యకత, పరిస్థితి ఉందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. As the Bill reveals Rs. 3,000/- hike..... when the rates were fixed a telephone call cost about 0.80 paise, but now it is Rs. 1.40. We have forgotton what the petrol prices were last when we gave Rs. 1,500/- as allowance in view of the jeep that Sri Buchi Maheshwara Rao mentioned, that we intend to make it Rs. 2,000. We know that the fuel cost has gone much higher. The Constituency allowance also has been hiked up from Rs. 1,500/- to Rs. 2,000/- The total hike, everything put together, is Rs. 3,000/-. But the prices have no doubt grown much higher than the allowances given. We all know this fact. But we would like to be conservative. We would like not to give an erroneous impression in the direction I have just mentioned.

Sir, the other issues have also been raised such as use of information and technology. Information is power. If there is power it is in information. We believe that information should reach to the Members freely and we are working in that direction. That is why we had certain programmes.

Sir, Sri Suresh Reddy asked about the facility of computerisation on the Parliament model. అక్కడ మేము ఆశించిన విధంగా జరగలేదని మాకు అనిపిస్తోంది. We would like to study why and how. We would like to go very cautiously because we are the trustees of public funds. We should never waste their money or misuse the trust reposed in us. So, we would like to go extremely cautiously.

Sir, the Hon'ble Members talked about inter-net. I am also dreaming of the day when the Hon'ble Members of this august House will have access to inter-net. We will try to work it out. Then the Hon'ble Members raised the issues of railway tickets, MLA quarters allowance, MLA's security, deputation

of PAs from the Government, Constituency allowance and things like priority in railways. We will look into all these things In fact the Committee on Amenities has already looked into them. In fact it is a continuous process as to how we can go about it. I think the main issue raised here is about Constituency Development Fund, which is not a part of this Bill It is part of Appropriation Bill. But since you have brought it here I would like to say that we are interested in this. దీని వల్ల ఉపయోగం ఉందని మేము భావిస్తున్నాము We have certain constraints and within them we would like to take such steps as are possible. Sir, I have been a Member from 1978. Whenever a modification was sought on this, Members here spoke very little on the Floor of the House. I request the Hon'ble Members to adhere to it. Nothing more or nothing less. They are free to talk whatever they feel. Lest we give a wrong impression. Thank you

శ్రీ ఎం కోదండ రెడ్డి :- అధ్యక్షా, ఈ పెన్షన్స్‌కి సంబంధించిన విషయంపై ఒకే ఒక మాట మనవి చేస్తాను మాజీ శాసన సభ్యులలో చాలామంది స్వాతంత్ర్య సమర యోధులు ఉన్నారు వీరందరూ రాష్ట్రానికి ఎంతో సేవ చేసిన వారు వీరు ఎన్నోసార్లు బస్సు సదుపాయం కల్పించమని, వైద్య సదుపాయం కల్పించమని, రిప్రజెంటేషన్స్ ఇచ్చారు. ఈ రెండు విషయాలను ప్రభుత్వం అంగీకరించాలని కోరుతున్నాను

మాజీ శాసనసభ్యులు ఎప్పుడైనా ప్రజా సమస్యలపైన కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించడానికి వెళ్లినప్పుడు ఆంధ్రప్రదేశ్ భవన్‌లో వీరి వద్ద నుంచి వసూలు చేస్తున్న అద్దె చాలా ఎక్కువగా ఉంది గతంలో ఉన్నరేటునే వసూలు చేయాలని కోరుతున్నాను ఈ మూడు కోర్కెలను పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను

శ్రీ కె. బాపిరాజు :- అధ్యక్షా, అసెంబ్లీ కాన్‌స్టిట్యూయెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎ సి.డీ పి) ఇది దీనికి సంబంధించింది కాకపోయినప్పటికీ ఇంతకు ముందు మంత్రిగారు సమాధానం చెప్పారు కాబట్టి అడుగుతున్నాను. మీరు ఇచ్చిన 25 లక్షల రూ లు 1995-96వ సంవత్సరానికి సంబంధించినవి 1996-97వ సంవత్సరానికి సంబంధించిన 25 లక్షల రూపాయలు ఇంతవరకు ఇవ్వలేదు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా మూడు రోజుల వ్యవధి ఉంది. కాబట్టి, ఈ 25 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ :- ఇది సెపరేట్ ఇస్యూ

శ్రీ కె. బాపిరాజు :- ఆయన (శ్రీ పి అశోక గజపతిరాజు) ఇంతకు ముందు చెప్పారు మేము అపోజిషన్‌లో ఉంది పట్టుకోడానికే 1996-97కి గాను ఇంతవరకు ఇవ్వలేదు అది

2.10 మ॥ ఎక్స్‌టెండ్ చేయాలి. ఫర్థర్‌గా 25 లక్షల రూపాయలివ్వాలి. Above that, with your kind permission...

మిస్టర్ స్పీకర్ :- డిస్కషన్‌లోకి పోకండి. ఎప్రాప్రియేషను బిల్లులో అడగండి.

శ్రీ కె. బాపిరాజు :- రూ. 2 లక్షలు ఆర్. అండ్ బి. రోడ్సు, ఓ.బి.బి.కి రూ 3 లక్షలు, అది కూడా డైరెక్టుగా మా ఫండుగా ఇవ్వమని అడుగుతున్నాం.

శ్రీ పి. అశోక గజపతి రాజు :- అధ్యక్షా, బాపిరాజుగారు అసెంబ్లీ కాన్స్టిట్యుయెన్సీ ఫండు గురించి అడిగారు. This is not the time to reply. I understand all these questions and we will look into them. కోదండ రెడ్డిగారు పెన్షన్సు, బస్ ఫెసిలిటీస్, మెడికల్ ఫెసిలిటీస్, ఎ.పి. భవన్ గురించి, ఎక్స్ ఎం.ఎల్. గురించి అడిగారు. Sir, right from the beginning I have been telling.... I made my mind extremely clear in the Committee on Amenities and also on the Floor of the House. Sir, to my mind the legislators are given facilities for public work. They are not given to them to enjoy life or any such thing. Though I respect all the former legislators, I don't think that because one has been a former legislator one is part of the privileged section in society for eternity at the cost of the tax-payer. Somehow I don't subscribe to that. We have got rid of jamindari system, Maharaja system and privy purses in the name of equality of citizens. Therefore, I cannot support such a proposal.

(Interruptions from Sri Vanka Satyanarayana)

Clauses

Mr. Speaker :– There are no amendments to clauses 2, 3 and 1. Enacting Formula and Long Title. The question is--

"That clauses 2, 3 and 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clauses 2, 3 and 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Ashok Gajapathi Raju :– Sir, I beg to move--

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1997 be passed".

Mr. Speaker :– Motion moved. The question is--

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1997 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

Sri Vanka Satyanarayana :– Sir, as an ex-legislator I want to speak.

Mr. Speaker :– The Bill is passed. The issues can be discussed in the meeting of Amenities Committee. Please take your seat.

Sri Vanka Satyanarayana :– No, I am sorry. He has no right to comment against the ex-legislators. What are the luxuries that they enjoy?

Mr. Speaker :– Once the Bill is passed, you are not supposed to raise the issue... Please take your seat....

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :- ప్రతి ఎమ్మెల్యే తర్వాత ఎక్స్ ఎమ్మెల్యే అవుతాడు. మీరు ఎ.సి. ఛాంబర్సులో ఉండవచ్చు. కాని మేము పేదవాళ్లం. లగ్జరీ అంటే ఏమిటి?

Mr. Speaker :– We will discuss in the meeting of Amenities Committee. Please take your seat.

(2) 1997, ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధం (సవరణ) బిల్లు

Sri N. Raghuram (Minister for Prohibition) :– Sir, with your permission I beg to move--

"That leave be granted to introduce the ?Andhra Pradesh Prohibition (Amendment) Bill, 1997."

(Interruptions)

Mr. Speaker :– Motion moved.

(Members belonging to Congress, CPI (M) and others were on their legs, objecting to the introduction of the Bill)

I know everything. Please take your seats. (To Sri Gade Venkat Reddy) I have seen your notice....

(Sri Gali Muddu Krishnama Naidu, Sri Gade Lingappa Sri T.S.L. Naicker, and Sri S. Madhusudhana Chary rushed to the podium)

If you want to say anything, I will permit you. Please take your seats. Whatever you want to say, you say through the mike. Please take your seats. If any Member raises any objection on introducing the Bill, he should give first a notice under rule 96. Sri Gade Venkata Reddy has given a notice U/R 96. I have to hear him. (To Sri Gade Venkata Reddy) What is your objection?

(Repeated Interruptions)

2.20 మ॥ Let first Sri Gade Venkata Reddy speak on the subject. Please resume your seats. Do not surround the podium. This is not the way to express your opinions.

(Interruptions)

Sri Gade Venkata Reddy had given notice under Rule-96, and that is why I am permitting him. Even though you have not given me any notice, I will also permit you to express your opinions. But first you have to resume your seats.

(At this juncture, Sri G. Muddu Krishnama Naidu, Sri Gade Lingappa, Sri S. Madhusudhana Chari and Sri TSL Naicker, who were arguing with the Hon'ble Speaker sat at the podium)

This is not good. I have to go according to the Rules. Please resume your seats. Sri Gade Venkata Reddy, Sri P. Janardhana Reddy, Sri K. Bapi Raju and Sri Kanna Laxmi Narayana have given me notice under Rule-96. That is why I am allowing Sri Gade Venkata Reddy. I will also allow you, even though you have not given me notice. But first resume your seats.

Sri P. Ashok Gajapathi Raju :– With your permission, I want to appeal to the Members.

Mr. Speaker :– Proceed.

Sri P. Ashok Gajapathi Raju :– Sir, through you, I would request the Hon'ble Members Sri Muddu Krishnama Naidu, Sri T.S.L. Naicker, Sri

Gade Lingappa and Sri S. Muralusudhana Chari, who are sitting at the podium to take note of the fact that Telugu Desam Party is primarily a disciplined Party, and their attitude amounts indiscipline.

Sir, anybody can support a Bill or oppose it. That he can do. Sir, Telugu Desam Party had already issued a whip on the instructions of the Leader of the Party and President of the Party stating that "you are herewith directed to be present and participate in the debate in disciplined manner and vote in favour of Government Bills that are coming up before A.P. Legislative Assembly for consideration on 26.3.1997 and 27.3.1997. If you fail to obey this direction you are liable for action under 10th Schedule of the Constitution". Sir, this is the whip, that has been issued. Sir, I do not want my good friends to be former Members of this august House. I request them through you, with all humbleness that they can express their opinions in supporting the Bill, from their respective seats, as disciplined Party Members. This is my submission Sir.

Mr. Speaker :– Now, I request the Members who are sitting at the Podium to go to their respective seats. I will assure them that I will also give them a chance to express their view points. Whatever they want to say they can do the same from their respective seats.

(At this juncture, the Members sitting at the podium started arguing with the Hon'ble Speaker)

I do not want to hear you. I am not allowing anything. First, you resume your seats. First, I have to put the House in order. Then only I will take up the business. Please try to understand me, and co-operate with the Chair.

(Interruptions)

Please hear me. The Agenda belongs to the entire House, but not to a few individuals. You have no right to stall the proceedings. If that is the case, I will have to take action. Please resume your seats.

Sri P. Ashok Gajapathi Raju :– Sir, through you, I once again appeal to the Hon'ble Members who are sitting at the podium to kindly resume their seats. Sir, we have already issued a whip, on the instruction of the President and Leader of the Telugu Desam Party. If they (Hon'ble Members at the podium) fail to obey the whip, they are liable for disciplinary

action to be taken under 10th Schedule of the Constitution. I, therefore, request them through you, not to press us into taking any disciplinary action. That is not in their interest or in the interest of the Party. I request them to resume their seats.

(Interruptions)

Sir, with you permission, I will move the resolution for Suspension of the Members, who are sitting at the podium under Rule-300(2) of the A.P. Assembly Rules....

Sri P. Nageswara Rao :– Sir, I have a doubt. Through you, I want to ask the Minister for Legislative Affairs, whether he is moving the motion under 10th Schedule of the Constitution or...

Sri P. Ashok Gajapathi Raju :– Sir, 10th Schedule is not discussable in this august House. That I want to bring to the notice of the Hon'ble Member. It is the Hon'ble Speaker who decides about the 10th Schedule but not the Members.

2.30 మ॥ **Mr. Speaker :–** (Amidst Interruptions) I request the Members who are sitting at dias to take their respective seats. I can certainly give them a chance and they can express their opinions through mikes. But this is not the way to express your view-point Please resume your seats.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :– ఒక పెద్ద పాలసినె కాదన్నప్పుడు ఇంకేముంది సర్. మేము ఉదయం కూడా అపోజ్ చేశాము.

Mr. Speaker :– I will permit you. You please go and speak from your seat.

(Interruptions)

If this is the case, I have to take a harsh decision.

Sri P. Ashok Gajapathi Raju :– Sir, with your permission, I beg to move–

"That under Rule-300(2) of the A.P. Legislative Assembly Rules, Sri G Muddu Krishnama Naidu, Sri TSL Naicker, Sri S. Madhusudhana Chari and Sri Gade Lingappa, be suspended from the service of the House for two

days. However, the suspension will not affect the Voting Rights of the Members. They are permitted to vote."

Mr. Speaker :– Motion moved. The question is--

"That under Rule-300(2) of the A.P. Legislative Assembly Rules, Sri G. Muddu Krishnama Naidu, Sri TSL Naicker, Sri S. Madhusudhana Chari and Sri Gade Lingappa, be suspended from the service of the Hosue for Two Days. However, their Suspension will not affect their voting rights. They are permitted to vote.'

The motion was adopted and the above members were suspended for Two Days from the service of the House.

(As the members were reluctant to leave the house, they were carried away by marshals)

(మార్షల్స్ తీసుకువెళ్లేటప్పుడు 'ఎన్టీఆర్ అమర్ హై' అంటూ నినాదాలు ఇవ్వసాగారు)

***Sri Gade Venkata Reddy :–** Sir, I would like to draw your kind attention to Rule No. 90 of A.P. Assembly Rules.

Sir, the Rule says "That the Members incharge of the Bill desiring to move for leave to introduce a Bill. shall give notice of his intention, and shall together with the notice submit a copy of the Bill and an explanatory Statement of objects and Reasons which shall not contain arguments". Sir, the period is 7 days, and the said Bill has to be made available to the Members 7 days in advance, along with the explanatory notes. But unfortunately, this practice was not adhered to by the Government. So, the very introduction of the Bill itself is wrong. That is one point.

My second point is, the Bill, under the Constitution could not be introduced without the previous sanction of the President or recommendation of the Governor, the Member shall annex to the notice such sanction, or recommendation conveyed through a Minister and the notice shall not be valid, until this requirement is complied with. Sir, this you can see in Rule No. 90(2) This was also not adhered toby the Government. That is my second point.

Sir, if we see Rule No. 96(1), it says that "any Member incharge of the Bill desiring to introduce a Bill shall obtain the leave of the House to

---

* Befor the name indicated Confirmation by the Member.

introduce the Bill". This was also not adhered to by the Government. It is certainly unfortunate.

Sir, one more thing, I wish to bring to your kind notice is that this step was taken against the promise given by Sri N.T. Rama Rao before elections. Only because of the assurance given by Sri N.T. Rama Rao, Leader of the Telugu Desam Party that Prohibition Policy would be adopted if his party come to power, the people of Andhra Pradesh have voted for the Telugu Desam Party. Sir, after Sri Chandrababu Naidu became Chief Minister, now the Government have gone back on its assurance and thus deviated from its election manifesto. So, our Congress Party opposes this Bill, at the introduction Stage itself. I, therefore, request the Government through you, to withdraw the Bill and also request the Government to keep up its promise, which it has given at the time of elections.

Sri P. Ashok Gajapathi Raju :– Sir, I have something to say.....

Mr. Speaker :– First, let the Members express their views on the introduction of the Bill. You can speak later. (addressing Sri Gade Venkata Reddy). You gave notice under Rule-96. I had only allowed you to speak on the Introduction and you can also express your opinions in detail at the time of passing of the Bill. Now, you can resume your seat. Now, Sri Rajeswara Rao will be given a chance.

2.30 | మ॥ శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు :- ఏమయినప్పటికీ మీరు చెప్పినట్లుగా మాకెవరికైనా అభ్యంతరముంటే మొదటే నోటీసు ఇవ్వవలసింది. కాని సాక్షాత్తు మీరే అడిగినప్పుడు అధికారాల యొక్క కేంద్రం మీరు కాబట్టి, మీరు చెప్పినట్లుగా మోషన్ ఫర్ లీవ్ టు ఇంట్రడ్యూస్ ఎ బిల్ అనేదాని క్రింద సెక్షన్ 96 ప్రకారం చూసినట్లయితే సామాన్యంగా ఒక మోషన్ శాసనసభలో పెట్టడానికి వారం రోజుల గడువు తరువాతనే చర్చకు అవకాశమివ్వాలని ఉంది. దానిని వేవ్ చేస్తూ, తక్కువ సమయంలోనే చర్చకు పెట్టడానికి అనుమతినిచ్చే అధికారం గౌరవనీయులైన అధ్యక్షుల వారికి ఉంది. దానిని చాలా సందర్భాలలో ఇచ్చారు. మా అబ్జెక్షన్ ఈ 96 ప్రకారం కాదు. 96 ప్రకారం లీవ్ ఫర్ ఇంట్రడక్షన్ అయిపోయింది. లీవ్ ఫర్ ఇంట్రడక్షన్ స్టేజిలో అభ్యంతర పెట్టాలనుకున్నప్పుడు మీరు దీనిని రూల్ చేయవచ్చు లేదా గ్రాంట్ చేయవచ్చు. లీవ్ గ్రాంట్ చేసినంత మాత్రాన ఈవాడు చర్చించడానికి అవకాశం లేదు. మామూలుగా 7 రోజుల నోటీస్ కావాలి. స్పీకర్‌గారు దానిని సవరించి మార్చితే తప్ప అవకాశం లేదు. ఆ పాయింట్‌పైనే మా అభ్యంతరం తెలియజేస్తున్నాము.

శ్రీ ఓ. వెంకటేశ్వర రావు :- మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల ప్రకారం మద్య నిషేధాన్ని అమలు చేయాలని పెట్టుకొన్నాము. నిబంధనలలో ఉన్నటువంటి 90వ సెక్షన్ రెండవ క్లాజ్ ప్రకారం సంపూర్ణ మద్యపాన నిషేధం బిల్లు ఇదివరకే ఆమోదించబడింది. ఈ బిల్లును తిరిగి ప్రవేశపెట్టాలంటే గవర్నరుగారి ఆమోదం పొందాలి. ఏ బిల్లు అయినా ప్రవేశపెట్టాలంటే వారం రోజుల ముందు నోటీసు ఇవ్వాలి తమ ద్వారా మనవి చేసేదేమంటే ఈ బిల్లును మూవ్ చేసేదానికి ఏ రకంగా కూడా హక్కు లేదు దీనికి గవర్నర్‌గారు పర్మిషన్ ఇచ్చారా? స్పీకర్‌గా మీరు ప్రత్యేక పర్మిషన్ ఇచ్చిఉంటే మాకు అభ్యంతరం లేదు. ఇదివరకు చట్టమైన దానిని గవర్నరు గారు ఆమోదించి ఉన్నారు. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల ప్రకారం మద్యాన్ని నిషేధించాలని ఉంది. ఏ రకంగా చూసినా 90వ సెక్షన్ రెండవ క్లాజ్‌గాని, నాలుగవ క్లాజ్ గాని వాటి ప్రకారం వారం రోజుల ముందు నోటీసు ఇవ్వకుండా చర్చకు అనుమతించడం సరైనది కాదు. తమరు ఏదైనా చేస్తే తప్ప. అసలు దీనిని మూవ్ చేసేదానికి అవకాశం లేదని మా అభిప్రాయం. అందువల్ల దయచేసి తమరు దీనిని గమనంలోకి తీసుకొని

2.40 మ॥ బిల్లును మూవ్ చేయడానికి వీలు లేదని తెలియజేస్తున్నాను. ఏ రకంగా చూసిన 90(2) క్లాజుగాని, 90(4) క్లాజు ప్రకారం గాని వారం రోజు ముందు నోటీసు ఇవ్వకుండా, ఆ ముందే చర్చకు అనుమతించడం సరైనది కాదు. తమరు ఏదయినా ప్రత్యేకించి చేస్తే తప్ప. అందుకని ఈ బిల్లు మూవ్ చేయడానికి వీలులేదని మా అభ్యంతరం. దయచేసి మీరు దీన్ని గమనంలోకి తీసుకొని, ఈ బిల్లును మూవ్ చేయడానికి వీలు లేదు.

Sri Asaduddin Owaisi :– Speaker Sir, what is the sanctity of this House? So many promises were made in the House. Now, they are riverting back on the promises.

Secondly, as it has been pointed out by the senior most leaders of the House we do not know as to whether sanction or recommendation has been given by the Governor. Through you, I request that this Bill should not be adopted and it should be taken back.

Sri P. Ashok Gajapathi Raju :– Sir, few Members have raised certain objections. I would like to make my submission to the Chair. It is a very rare incident where at the introduction stage itself a Bill is being opposed. In my whole legislative career this is the second time I have come across a Bill being opposed in the introduction stage itself. Here we have a set of rules. The notice of the Minister was also given for introducing the Bill with a request to waive those rules. You have the power, you have utilised the power. And therefore, it is on our agenda today.

Sir, then on the Governor's recommendation an issue was raised. Any Money Bill under Article 199 of the Constitution has to go to the

Governor. This is not a Money Bill. Hence, no recommendation is necessary under Article 102(i) for the introduction of this Bill. Further, no additional expenditure is involved from the Consolidated Fund of the State. Hence, no recommendation is necessary under Article 207(iii) also. This is the position. Besides, this, I draw your attention to Kaul and Shakdhar; page 498 where, however, a request is made to the Speaker by the Member incharge of the Bill for moving the next motion earlier than two days after making available the Members copies thereof. The Speaker may in his discretion waive the period of notice and allow the motion to be moved after taking all facts and mood of the House into consideration. Sir, just now we have passed another Bill. Just before this, Hon'ble Members passed it unanimously. The notice to introduce that Bill was also given today only.

(Interruptions)

In Parliamentary practices no House has ever stopped from discussing a Bill. The other Members raised other issues like sanctity and talked about the Directive Principles. Further, they have talked about the promises made by Sri N.T.R. The Bill is under consideration of the august House and the Government is bound to reply for each and every point. We will reply. This is the position. Through you, I request this august House to take up this Bill.

Mr. Speaker :– Any further objections, Bodepudi Venkateswara Rao Garu?

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- ఈ బిల్లును మూవ్ చేయడానికి గవర్నర్‌గారు అనుమతి ఇచ్చారా?

Sri P. Ashok Gajapathi Raju :– Under Article 199 of the Constitution of India it is not a Money Bill and hence there is no need for Governor's recommendation under Article 207(i) and Article 207(iii).

శ్రీ పి.వి.జి. రాజేశ్వర రావు :- మనీ బిల్లు కాదు కాబట్టి గవర్నర్‌గారి అనుమతి పొందవలసిన్నదని అన్నారు. ఆ గ్రౌండ్ పైన పోరాడదలచుకోలేదు. వారు ఇపుడే కౌల్ అండ్ షక్ధర్ రచించిన గ్రంథంలోని ముఖ్యాంశాలు చెప్పారు. ఇంట్రడక్షన్ స్టేజ్‌లో రెండు రోజుల క్లియర్ నోటీసు వుండాలని ఇచ్చినట్లయితే స్పీకర్ వారికి ఇంట్రడ్యూస్ చేయడానికి అనుమతి ఇవ్వవచ్చును అన్నది వివరణలో ఉన్నది. అది చట్టం కాదు. రూల్స్ కాదు. కౌల్ అండ్ షక్ధర్ ఇచ్చిన వివరణ, అండర్‌స్టాండింగ్. దీనికి ఏమి సమాధానం చెబుతారు?

Sri P. Ashok Gajapathi Raju :– Sir, a set of rules are there. It is for all of us to adhere to it. Over the years a rare situation has occured. There

have been cases where these rules were waived by the Hon'ble Chair. The Hon'ble Chair has waived it. That is the reason why it was listed in the agenda, otherwise, it cannot even come to the agenda.

శ్రీ కె. బాపిరాజు :- ఆ పాపమేదో సిఎం గారి మీద పెట్టవయ్యా.

శ్రీ పి. అశోక గజపతి రాజు :- ఎవరి మీద పెట్టడం లేదు. పాపమే లేదు కాబట్టి. Just before introducing this Bill we have passed one Bill. పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌లో.....

(అంతరాయం)

ఇది మన దురదృష్టమా అధ్యక్షా.

Sri Asaduddin Owaisi :- This will affect the whole Society.

Sri P. Ashok Gajapathi Raju :- Why don't you allow us to complete?

మిస్టర్ స్పీకర్ :- అబ్జెక్షన్ వుంటుంది కాబట్టి నేను వింటున్నాను. ఆయన ఒపీనియన్ ఆయన చెబుతున్నారు. మీ ఒపీనియన్ ఏమైనా ఉంటే చెప్పండి. అల్టిమేట్‌లీ ఐ విల్ టెల్ యు.

శ్రీ వంకా సత్యనారాయణ :- అధ్యక్షా, నాకు ఒక ధర్మసందేహం ఇపుడు ఉదయించింది. బిల్లు ఇంట్రడ్యూస్ చేశారు. I want to give some amendments but where is the time for me? You have not given me sufficient time to place my amendments. This is my doubt. Please clarify it.

Sri P. Ashok Gajapathi Raju :- I had a submission to the Chair. The moving of amendments is right of a Member, irrespective of the fact whether they are accepted or not. That is also the wisdom of the House but Sir, you may kindly give time. I am sure that they will discuss this issue before they give amendments.

Sri Gade Venkat Reddy :- The Legislative Affairs Minister, Ashoka Gajapathi Raju Garu made a comment that previous Bill was also passed waiving the period of notice. It is highly objectionable. I can say it is an irresponsible answer given by the Minister on the Floor of the House. That is not the way the Hon'ble Minister has to reply. If you want you need not give consent to that Bill. You don't send it for the consent of the Governor. ఇది ప్రజలకు సంబంధించిన సమస్య. అశేష ప్రజానీకానికి సంబంధించిన ఈ బిల్లును ఏదో శాలరీస్ బిల్లు గురించి మినిస్టర్‌గారు 10 వేల నుంచి 15 వేలకు చేసుకున్నారని, టెలిఫోన్ బిల్లు పెంచాలనేటటువంటి దానితో పోల్చి చెప్పడం మంచిది కాదు. సాంప్రదాయం కాదు. మా పార్టీ తరపున ఇది మాకు అవసరం లేదు. కావాలంటే బిల్లును ఉపసంహరించుకొని....

(అంతరాయం)

2.50 ము|| శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు :- అధ్యక్ష,! రూల్ 97ను కోట్ చేస్తున్నాను. మనం చట్టాలు చేయవలసిన అవసరం ఉంది. మన మధ్య భేదాభిప్రాయాలు ఉండవచ్చు. కాని మనం ఏం చేసినా రాజ్యాంగబద్ధంగా, నిబంధనలకు అనుగుణంగా చేయడం కూడా చాలా అవసరం. అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు నిబంధనలను ప్రక్కకు పెట్టే సర్వాధికారాలు మీ చేతిలో ఉన్నాయి. కాదనడం లేదు. కాని రూల్ 97 చూడండి. as soon as the leave to introduce a Bill has been granted, the Bill with the statement of objects and reasons shall be published in the gazette. మీ అనుమతి లేకుండానే మొదలే గెజిట్‌లో పబ్లికేషన్ కూడా అయింది. Provided, that the Speaker may order the publication of any Bill with the Statement of objects and reasons in the gazette although no motion has been made for leave to introduce the Bill and in such a case it shall not be necessary to move for leave to introduce the Bill and, if the Bill is afterwards introduced, it shall not be necessary to publish it again. సంక్లిష్ట పరిస్థితులలో చేయవచ్చు తప్ప సాధారణ పరిస్థితులలో రూల్ 97 క్రింద స్పీకర్‌గారి పర్మిషన్ తీసుకొని ఇంట్రడ్యూస్ చేయాలి. ఇంట్రడ్యూస్ చేసిన తరువాత గెజిట్ పబ్లికేషన్ కావాలి. అందుకే రెండు రోజులు అన్నారు. గెజిట్ పబ్లికేషన్ అయ్యాక సభలో పెట్టాలి. ఆదీ సభా సాంప్రదాయక్రమం. అయితే దానిని కూడా అతిక్రమించడానికి స్పీకర్‌గారు అనుమతించారా? అనుమతిస్తే ఎలాంటి అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని అనుమతించారో స్పీకర్‌గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక గజపతి రాజు :- అధ్యక్షా, వా ఉద్దేశం ఎవరినీ కించపరచడం కాదు. ప్రివియస్ బిల్ గురించి ఆ అర్థం పెద్దలు గాది వెంకట రెడ్డిగారు అట్లా అర్థం చేసుకున్నారంటే వా దురదృష్టమనే నేను అనుకోవాలి.

Mr. Speaker :– Come to the point. Past is past, leave it there.

Sri P. Ashok Gajapathi Raju :– The point is very simple. There are precedents that has happened where the Hon'ble Speaker not only in Andhra Pradesh Legislative Assembly but in all the Legislatures including Parliament of our country have been giving permissions and the latest example was this Bill. That is why I happened to mention it. There is a precedent, there are rules and this Government is not going to do any thing unconstitutional. We have just requested the indulgence of the Chair and we continue to request the indulgence of the Chair.

Mr. Speaker :– So I have heard the objections raised by several Members.

Sri T. Jeevan Reddy (Jagatyal) :- You are going to give a historical ruling. The whole State is watching as to how the Speaker will react.

Mr. Speaker :– The Speaker will react always in accordance to the rules, procedure and conventions. We do not go away from it. Please rèsume your seat.

(Interruptions)

We are after the time. As has been raised by several Members some Members have quoted the rules that the Speaker has got ample powers. Yesterday, we have received the notice and after waiving the concerned rules I have permitted it. The Bill was listed in the agenda. That is why introduction is permitted by the Speaker.

(At this juncture Members from CPI and CPM (M) were on their legs and expressed their objection)

If you want division then I will put it for voting.

(Interruptions)

O.K., I will put it for division.

Sri P. Ashok Gajapathi Raju :– No, it has been permitted and allowed by the Speaker to move the Bill after waiving the concerned rules. This is as per convention and the rules.

(Interruptions)

Mr. Speaker :– Yes, I will put it for division. If you want to oppose it you can oppose it. You cannot prevent the House from transacting its business. Please take your seats.

(At this juncture Smt. N. Lakshmi Parvathi went nearer to the Chief Minister's seat and argued with the treasury bench Members.)

This is not good at all. You cannot go to the Members. Please take your seat.

Sri P. Ashok Gajapathi Raju :– Sir, the Hon'ble Member is using the unparliamentary language.

(At this stage, Smt. N. Lakshmi Parvathi went to the podium and stood at the right side of the Hon'ble Speaker)

Mr. Speaker :– This is very bad. You are violating the rules. Please take your seat.

Sri P. Ashok Gajapathi Raju :– Through you, I can appeal to the august House and the Member concerned to kindly resume her seat. Whatever she feels she can raise it but there is no need for her to come here and make wild abuses in an unparliamentary language. I do not understand this.

Mr. Speaker :– I request all the Members to resume their seats. You are not expected to behave like this. You wanted a ruling from the Chair, the ruling was given.

(At this stage Sri M. Narsimhulu, Sri Y. Kista Reddy, Sri P. Purushotham Rao and Sri R. Damodhar Reddy went to the podium and sat there).

After ruling was given you are not supposed to sit here. If you want to oppose it you can oppose but please take your seats. The Chair has permitted to introduce the Bill. You cannot question the Chair, though, you may question the Government.

(At this stage, the Hon'ble Speaker repeatedly requested the Members to resume their seats)

Rules are permitting, traditions are there. Further, if you insist for division I will put it for voting. Being a leader you are expected to follow the democratic methods.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- అధ్యక్ష, డివిజన్ పెట్టాలి....

మిస్టర్ స్పీకర్ :- మీరు చెప్పినట్లు చేస్తాను. కాని మీరంతా కోఆపరేట్ చేయాలి.

(అంతరాయం)

3.00 మూ **Mr. Speaker :–** I will put it for voting.

(శ్రీమతి లక్ష్మీపార్వతిగారు స్పీకర్‌గారి ప్రక్కన నిలబడ్డారు)

(ఇండిపెండెంటు సభ్యులు కూడా పోడియం మెట్లపై కూర్చున్నారు)

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్ టేక్ యువర్ సీట్స్....

శ్రీమతి ఎన్. లక్ష్మీ పార్వతి :- బిల్లు పెట్టమని హామీ ఇవ్వమనండి...

Mr. Speaker :– That is left to the Government. My duty is to run the House in proper order. I will put it for voting. If you want to oppose it, you oppose it. Please take your seat.

(ఈ సందర్భంలో ఇండిపెండెంటు సభ్యులు తమ స్థానంలోకి వెళ్లారు)

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్ టేక్ యువర్ సీట్.....

శ్రీమతి ఎన్. లక్ష్మీ పార్వతి :- నో సర్. ఐ వాంట్ జస్టిస్.... ఎఛ్టర్‌మెంట్ మోషన్ ఇచ్చాము.....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :– (Addressing the Minister for Legislative Affairs) What is your opinion?

Sri P. Ashok Gajapathi Raju :– Sir, it is our duty to run the House. So, I request the Hon'ble Member (Smt. N. Lakshmi Parvathi) to kindly resume her seat. She claims to be a Floor Leader of a political party. She is a Floor Leader. There is no doubt about it and she is capable of reflecting her arty's point of view. The Floor Leader is not supposed to be on the Speaker's odium much less before the Opposition Benches (Treasury Benches) and hould not abuse the Hon'ble Members and the Government in un-arliamentary language. Through you, I request her to resume her seat. She interdicting the House continuously. If she refuses from abstaining the roceedings, there is no other alternative to this august House except to take decision.

శ్రీ సి హెచ్. రాజేశ్వర రావు :- పార్లమెంటరీ డెమాక్రసీలో మేము ప్రతిపక్షంలో 40-50 ంల నుంచి వని చేశాము. పార్లమెంటరీ డెమాక్రసీలో ఎవరి పాత్ర వారు నిర్వహించుకోవాలని జ్యాంగంలో పొందుపరచబడ్డాయి. ఒకానొక సందర్భంగా మేము ప్రొటెస్టు చేస్తాము. మా స్థాలు మేము సంపాదించుకొని బయటకు వెళతాము. కాని స్పీకరు ప్రక్కన నిలబడి, ప్రతిపక్ష భ్యులతో, అధికారపక్షసభ్యులతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం బాగా లేదు. మీకు ఇష్టం లేకపోతే ర్లమెంటరీ డెమాక్రసీని తృణీకరించడం, ఈ పద్ధతిలో మాత్రం చేయడానికి వీలులేదు.

శ్రీమతి ఎన్. లక్ష్మీ పార్వతి :- నో సార్....

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- మేము మా అభిప్రాయాలు, సలహాలు ఇస్తాము. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయి. ఆ రకంగా, మనం పాటించవలసిన అవసరం ఉన్నది. అభిప్రాయాలు చెప్పుకోవచ్చు. ప్రొటెస్టు తెలుపడానికి మార్గాలు ఉన్నాయి. అందుకని, దయచేసి గౌరవనీయురాలు అయిన శ్రీమతి లక్ష్మీపార్వతిగారు, సభ్యురాలుకు మా విజ్ఞప్తి ఏమిటంటే, మీ అభిప్రాయం చెప్పండి? మీరు స్పీకరు ప్రక్కన నిలబడడం మంచిది కాదు. రండి....

(ఇంటరప్షన్స్)

Inspite of vehement opposition by all the opposition parties తమరు కూడా రూలింగు ఇచ్చారు. నా అనుమతితో బిల్లు వచ్చింది అన్నారు. డెమాక్రసీ వేలో అపోస్ చేయవచ్చు. ప్రొటెస్టు చేయవచ్చు. బయట చేయవచ్చు. ఏమైనా చేయవచ్చు. మేము కూడా లక్ష్మీపార్వతి గారికి రిక్వెస్టు చేస్తున్నాము. కూర్చొని పోరాడతాము. అక్కడ నిలబడి ఏమి లాభం?

Sri Asaduddin Owaisi :- Sir, in this whole Budget Session not a single day has passed without any Member going to the podium. Where are we going? Where is the Parliamentary Democracy? I request through you the Hon'ble Member to come to her seat. Let us have a fruitful discussion. If she wants to oppose she can oppose. But the dignity of the House should be maintained.

శ్రీ పి.హెచ్. విద్యాసాగర రావు :- ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రొటెస్టు చేయడానికి ఎన్నో దారులున్నాయి. ఎన్.టి.ఆర్. తెలుగుదేశం పార్టీ ఒపినియన్‌గా వారు ప్రొటెస్టుగా వారు కూడా ఒక మార్గాన్ని ఎన్నుకున్నారు. ఖచ్చితంగా ప్రొహిబిషన్ మీద తనకున్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, తమ నిరవనను తెలియచేస్తున్నారు. ఏది ఏమైనా మెజారిటీ ఉంది. లేదు అని చెప్పడానికి డివిజన్ పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పడం జరిగింది. ఏది ఏమైనా శాసన సభలో ప్రజాస్వామ్యాన్ని నమ్ముతున్నాము. ప్రజాస్వామ్యం ద్వారానే కొంత మంచి జరిగినా, కొంత చెడు జరిగినా ఈ భారత దేశానికి అది ఒక శ్రీరామ రక్ష. ప్రజాస్వామ్య విలువలు రక్షించవలసిన అవసరం మన మీద ఉన్నది. మీ ద్వారా శ్రీమతి లక్ష్మీ పార్వతి గారికి మనవి చేస్తున్నాను. తమ స్థానంలో కూర్చోండి. ప్రొటెస్టు చేయవచ్చు. తరువాత ప్రజలు నిర్ణయం చేస్తారు. మన అభిప్రాయం మనకు ఉన్నది. ఇది ఖచ్చితంగా ప్రొహిబిషన్‌కు సంబంధించి బాధగా ఉన్నది. సభ్యెక్యలోకి పోవడం లేదు. రీకాల్ అనేది లేదు. ఈ పద్ధతిలో, ప్రజాస్వామ్య పద్ధతిలో పోతే మంచిది. ఎకాకి కావడం సమంజసం కాదనే అభిప్రాయం మీద్వారా మనవి చేస్తున్నాను. మనం అందరం కలిసి ప్రయత్నం చేస్తే బాగా ఉంటుంది. దయచేసి ఈసారి శాసనసభ నప్పెన్షన్ పీరియడ్‌గా మారిపోయింది. మహిళా సభ్యురాలు నప్పెండు కావడం మంచిది కాదు. ప్రజాస్వామ్య పద్ధతిలో నరైనది కాదు కాబట్టి, మీరు సీట్లో కూర్చుంటే బాగుంటుంది.

Sri P. Ashok Gajapathi Raju :– Sir, through you, I make one strong appeal to the Floor Leader of the NTR Telugu Desam Party to kindly resume her seat so that this House can discharge its duties. This is my last appeal through you in this august House.

(అంతరాయం)

3.10 మ॥ శ్రీ గాదె వెంకట రెడ్డి :- అధ్యక్షా, కాంగ్రెస్ వారు లేవగానే మిత్రపక్షాలు, తెలుగుదేశం పార్టీవారు ఎందుకు నవ్వుతారో నాకు అర్థం కావడం లేదు. ఏది ఏమయినప్పటికీ ఒక్క మాట

మిస్టర్ స్పీకర్ :- అటాలీస్ట్ ఈ ఇస్యూలో అయినా కలిసి ఉన్నారని

శ్రీ గాదె వెంకట రెడ్డి :- ప్రధానంగా మనది ప్రజాస్వామ్యం కాన్స్టిట్యూషన్ ఉంది. రూల్స్, రెగ్యులేషన్స్ ఉన్నాయి ప్రతి సభ్యుడికీ హక్కులు ఉన్నాయి. స్పీకర్‌గారికి ఉండే హక్కులు ఉన్నాయి. మంత్రివర్గం సభ్యులకు హక్కులున్నాయి. ఏదయినా ప్రొటెస్ట్ చెయ్యాలి అంటే శాసన సభ్యులకు హక్కు ఉంది. కానీ రాజేశ్వర రావుగారు చెప్పినట్లు, లక్ష్మీ పార్వతిగారికి అప్పీల్ చేస్తున్నాను వారు ఏదైనా ప్రొటెస్ట్ చెయ్యదలచుకొంటే, వాకవుట్ చెయ్యవచ్చు. బిల్లు మీద స్పష్టమైన అభిప్రాయం చెప్పి, వ్యతిరేకిస్తున్నాను అనవచ్చు. అంతేకానీ స్పీకర్‌గారి ప్రక్కన నిలబడి, మాట్లాడిన ప్రతి సభ్యుడికీ అక్కడి నుంచి సమాధానం చెప్పడం మంచి పద్ధతి కాదు. ఈ బిల్లు వారికి ఇష్టం లేకపోతే నిరసన తెలిపి వెళ్లిపోవచ్చు. వారికి అప్పీల్ చేస్తున్నాను. ప్రజలలోకి వెళ్లవచ్చు. ఎన్.టి. రామారావుగారి ఆశయాలు ఇట్లా ఉన్నాయి. చంద్రబాబు నాయుడుగారు ఈ విధంగా చేశారు అని చెప్పండి. కాని దీని వల్ల లాభం లేదని మనవి చేస్తున్నాను.

(శ్రీమతి ఎన్. లక్ష్మీ పార్వతి తమ స్థానానికి వెళ్లి కూర్చున్నారు)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- డివిజన్ కావాలా?

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- మేము డివిజన్ కోరుతున్నాము.

(అంతరాయం)

శ్రీ ఎం. నర్సింహులు (ఆలేరు) :- డోర్స్ క్లోజ్ చెయ్యండి. ఇది అన్యాయం.

(Interruptions)

Mr. Speaker :- Why are you so hurry?

Let me put the Bill for Voting on the very introduction. Those who are for introduction of the Bill. Please say 'Yes' and those who are against the Bill for introduction say 'No'.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- ప్రజలు చూస్తున్నారు బయట టి.వి.లో. ముఖ్యమంత్రిగారిని ప్రజలు చూస్తున్నారు. ఏం వాగ్దానాలు చేశారు, ఏం చేస్తున్నారు అనేది చూస్తున్నారు.

Sri N. Raghuram (Minister for Prohibition) :- Sir, I beg to move-

"That leave be granted to introduce the Andhra Pradesh Prohibition (Amendment) Bill, 1997".

Mr. Speaker :- Motion moved. Now, the question is--

"That leave be granted to introduce the Andhra Pradesh Prohibition (Amendment) Bill, 1997".

Sri P. Janardhana Reddy, Sri Ch. Vittal Reddy, Sri B. Venkateswara Rao, Sri Ch. Vidyasagara Rao, Sri Amanullah Khan, Sri Asadduddin Owaisi and Smt. N. Lakshmi Parvathi pressed for Division and the House then divided thus:

AYES : 184

NOES : 59

NEUTRALS : NIL

The motion was adopted and the Bill was introduced.

Sri N. Raghuram (Minister for Prohibition) :- Sir, I beg to move-

"That the Andhra Pradesh Prohibition (Amendment) Bill, 1997 be taken into consideration".

Mr. Speaker :- Motion moved.

Now discussion on the Bill.

3.20 మ॥ | శ్రీ జక్కా వెంకయ్య :- సవరణలకు టైమ్ ఎప్పుడు ఇస్తారు?

Mr. Speaker :- Time is already over. Even then, I will permit now. The Bill has been placed at 9 O' clock in the morning. Till now you have got ample time. You must have given amendments by now.

శ్రీ పి. రామయ్య :- అవకాశం లేకుండా చేస్తే ఎట్లా సర్?

మిస్టర్ స్పీకర్ :- నిన్ననే రెయిజ్ చేశారు. అన్నింటికీ చెప్పాను.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- బిల్ ఇంట్రడ్యూస్ చేయకముందే సవరణ ఎట్లా ఇస్తాము? అది సాధ్యం అవుతుందా? తమరికి బాగా తెలుసు ఇప్పుడు సమయం లేదు. ఎట్లా చర్చిస్తాము?

Mr. Speaker :- You propose now itself. I will allow.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- రేపు పెట్టమనండి.

*శ్రీ ఎన్. రఘురాం :- అధ్యక్షా, మన రాష్ట్రంలో 16.1 1995 నుండి సంపూర్ణ మద్యపాన నిషేధం అమలులో ఉన్న వాస్తవం సభ్యులందరికీ తెలిసిందే. అంటే గత రెండు సం॥ల పైబడిన ఈ కాలంలో మద్యపాన నిషేధం సక్రమంగా అమలు చేయడం కోసం ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకోవడం జరిగింది. దాదాపు . దాదాపు . .

(అంతరాయం)

దాదాపు 3 లక్షల 45 వేల కేసులను ఈ సందర్భంగా పెట్టడం జరిగింది. 3 లక్షల 10 వేల పైచిలుకు వ్యక్తులను ఈ కేసులలో అరెస్టు చేయడం జరిగింది. మద్యనిషేధం కట్టుదిట్టంగా అమలు చేయడానికి ప్రొహిబిషన్ శాఖతోపాటు పోలీసు శాఖ సహకారాన్ని కూడా తీసుకొని అనేక రకాలుగా ప్రభుత్వ నిర్ణయం సక్రమంగా అమలుచేయడం జరిగింది కానీ దీనికి విరుద్ధంగా దొంగ వ్యాపారం చేస్తున్నారు. పెద్ద నేరస్థులను అదుపు చేయడానికి ఈ పి.డి. చట్టం తేవడం జరిగింది. ప్రభుత్వం తీసుకొన్న చర్యలతోపాటు, గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మద్య నిషేధం కమిటీలను ఏర్పాటు చేసుకొని వారి సహాయ సహకారాలు తీసుకొన్న వాస్తవం కూడా సభ్యులకు తెలుసు. ఇంతేకాక ఈ కేసుల విచారణలో జాప్యం జరుగుతోందనే కారణంతో ప్రతి జిల్లాకు ఒక స్పెషల్ కోర్టు తీసుకొని నడపడం జరిగింది. ఈ స్పెషల్ కోర్టుల ద్వారా విచారణ జరిపి సత్వరంగా వాటిని తీర్చడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్న విషయం కూడా సభ్యులకు తెలుసు. అయితే ఈ నేరాలకు శిక్షలు కఠినంగా అమలు చేయడానికి కూడా గత చట్టానికి సవరణలు తీసుకొని వచ్చాము. అది కాకుండా దొంగ రవాణాను అరికట్టడం కోసం రాష్ట్ర సరిహద్దులలో చెక్ పోస్టులు 79ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరిగింది. కానీ కొన్ని వేల కిలోమీటర్లు విస్తరించి ఉన్న సరిహద్దులను కాపలా కాయడానికి టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, సివిల్ పోలీస్, ఇంటిలిజన్స్ వింగ్‌లను ఏర్పాటుచేసి చర్యలు తీసుకోవడం జరిగింది దాదాపు 46 కోట్ల విలువ కలిగిన మద్యాన్ని పట్టుకోవడం జరిగిందని సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇన్ని రకాల చర్యలు తీసుకొన్నా కూడా గత రెండు సం॥ల నుండి ప్రజల అభిప్రాయం, అన్ని వర్గాల వారి అభిప్రాయం తీసుకొన్నప్పుడు ఈ మద్యనిషేధం పట్ల తేలికపాటి భావం కనిపిస్తున్నది ప్రజల అభిప్రాయం మేరకు, ప్రత్యేకించి మహిళల ఉద్యమ కమిటీల ద్వారా, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయం మేరకు గత చట్టంలో ఉన్న విధంగా యధాతథంగా ఆమోదించాలని ప్రయత్నం చేశాము. కానీ లక్ష్యాలకు దగ్గరగా చేరుకోలేకపోయాము. అనేక రకాల ఇతర దుష్పరిణామాలు దీనివల్ల కనిపిస్తున్నాయి. అక్రమ మద్య రవాణా, అమ్మకాల ద్వారా సమాజంలో కొత్త మాఫియా ముఠాలు బయలుదేరాయి. వారు సమాజంలో మంచి వాతావరణం పతనం చేస్తున్నారు. రోజురోజుకు ఆ ముఠాలు విస్తరిస్తున్నాయి. మనం ఏ లక్ష్యాల కోసం నిషేధం ప్రవేశపెట్టామో దానిని చేరుకోలేకపోతున్న వాస్తవం మన కళ్లముందు కనిపిస్తున్నది. ఒకటి మనం ఆలోచించాలి. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి ప్రజలపట్ల, వారి శ్రేయస్సుపట్ల మనకు బాధ్యత ఉంది. అనాడు ప్రజలు, మహిళా సంఘాలు, ఇతర స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీలు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ప్రజల నుండి మద్యపాన నిషేధం విధించాలని ప్రభుత్వానికి వచ్చిన కోరిక మేరకు

* Befor the name indicated Confirmation by the Member.

ప్రభుత్వం చట్టం తీసుకొని రావడం జరుగుతోంది. కానీ మనం అనుకొన్న రీతిగా ఈ లక్ష్యాలను సాధించడం జరగలేదు. వ్యక్తుల బలహీనత, అట్లాగే పొరుగు రాష్ట్రాలలో నిషేధం లేకపోవడం కారణంగా కేంద్రప్రభుత్వం దీనిని నేషనల్ పాలసీగా తీసుకొని రావడానికి ఒప్పుకోని కారణంగా సమాజంలో వచ్చే మార్పుల కనుగుణంగా తగిన విధానాలు రాకపోవడం ప్రధాన కారణంగా మనం పేర్కొనాలి అందుకని ఈ ప్రభుత్వం అన్ని వైపుల నుండి ఆలోచించి ఈ నిషేధాన్ని ఆచరణకు దగ్గరగా తీసుకొని రావాలని ఈ బిల్‌ను ప్రవేశపెడుతున్నాము. ఇందులో ప్రధానాంశం అరక్ నిషేధం, లిక్కర్ పరిమితంగా ప్రవేశపెట్టి క్రమబద్ధీకరణ చేయడం కోసం బిల్లులో ఎమెండ్‌మెంట్ తీసుకొని రావడం జరిగింది. ఇందులో అక్రమ మద్య రవాణా నిషేధించడం ప్రధానమైన ఉద్దేశ్యం. మహిళలు కోరుకొన్న విధంగా సామాన్యులు దీనికి పాల్పడకుండా అరక్ నిషేధించాము. దానికోసం చట్టంలో సక్రమమైన మార్పులు తీసుకొని రావడం జరిగింది. ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ఆచరణలో ప్రజలకు దగ్గరగా రావాలనే ఈ బిల్లును ప్రవేశపెడుతున్నది. ఎందుకంటే ఒకటి ఆలోచించాలి. ప్రజలకు అధిక ప్రయోజనం అందించడం ప్రభుత్వ బాధ్యత అదే ప్రభుత్వ విధానం కూడా కావాలని తెలియజేస్తున్నాను. చట్టంలో ఆ బాధ్యతను ఈ విధానానికి అనుగుణంగా ఉండాల్సిన అవసరం కూడా ఉంది. చట్టంలో అది ఉండాలని మా అభిప్రాయం. అందుకు ప్రస్తుత పరిస్థితులను బేరీజువేసి ఆచరణ దగ్గర అధిక ప్రయోజనం కోసం ప్రభుత్వం ఈ బిల్ ద్వారా ఉద్దేశించ చేసిందని సభ్యులకు తెలియజేస్తున్నాను. రాజకీయాలకు దూరంగా తప్పనిసరి పరిస్థితులలో ప్రవేశపెడుతున్న ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. సెలవు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- అధ్యక్షా, ...

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అధ్యక్షా, అక్కడ బజారు బంద్ చేశారు. దయచేసి వినండి. పేదవారు రోడ్డున పడుతున్నారు. ఇది ప్రభుత్వం పేదవారికి 1983లో ఇచ్చిన స్థలం. ఒక్క నిముషం వినండి సార్.... దయచేసి వినండి సార్... ఇప్పుడు హౌస్ నడుస్తోందని చెబుతున్నాను.

శ్రీ మిస్టర్ స్పీకర్ :- హౌస్ నడుస్తోందని ఎప్పుడు అంటే అప్పుడు మీ ఇష్టం వచ్చినప్పుడు లేవుతారా? This is not good. I will ask the Minister to contact you. Please take your seat.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- ప్రభుత్వ దృష్టికి తెస్తున్నా సర్. వినండి సర్...

Mr. Speaker :– After Bill is over, you can ask. I will permit then.

(At this juncture Sri Baddam Balreddy went to the Podium demanding opportunity)

Mr. Speaker :– I don't permit. You can raise after the Bill. You are senior Member. I will ask the Minister to discuss with you.

(Sri Baddam Balreddy resumed his seat)

3.30 మ॥ శ్రీ పి. జనార్దన రెడ్డి :- అధ్యక్షా, ఈరోజు మద్యనిషేధ శాఖా మంత్రిగారు ప్రొహిబిషన్ యాక్ట్ 95కు సంబంధించిన బిల్లుకు ఎమెండ్‌మెంట్ తేవడం జరిగింది దానిలోని 8వ సెక్షన్‌లోని నాలుగవ అధ్యాయంలో సారా కానట్టి మద్యాన్ని క్రమబద్ధం చేయడం అని అన్నారు తమ ద్వారా ఒక విషయం మనవి చేస్తున్నాను. 1994లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది, అప్పట్లో ఎన్నికలకు ముందు యన్.టి. రామారావు కానివ్వండి, చంద్రబాబు నాయుడు గారు కానివ్వండి కొన్ని వాగ్దానాలు చేశారు. కాంగ్రెస్ గవర్నమెంట్ ఉంటే కిలో బియ్యం రు. 3.50కి ఇస్తారు. సారాను మాత్రమే నిషేధించి ఐ యం.యఫ్.యల్. అమ్ముతున్నారు. 1 హెచ్.పి. మోటార్‌కు రు. 75 కలెక్టు చేస్తున్నారు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినట్లయితే రెండు రూపాయలకే కిలో బియ్యం ఇస్తాము. మద్యాన్ని టోటల్‌గా నిషేధిస్తామని చెప్పడం జరిగింది అధికారంలోకి వచ్చిన అరగంట లోపలనే సంపూర్ణ మద్య నిషేధాన్ని ప్రవేశపెడతామని వారన్నారు రైతులకు సంబంధించి వన్ హెచ్.పి. మోటర్‌కు రు. 50 మాత్రమే ఛార్జ్ చేస్తామని అన్నారు. నేను తమ ద్వారా మనవి చేసేది ఏమంటే, నెల్లూరు జిల్లాలోని రోశమ్మ అనే మహిళ సారాకు వ్యతిరేకంగా ఆందోళనను జరిపి, మద్యాన్ని నిషేధించాలని కోరడం జరిగింది ఆ రోజుల్లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాలు తీసుకోలేదు. 110 సం॥ల చరిత్రగల కాంగ్రెస్ పార్టీ, ఏదైనా నిర్ణయం తీసుకొనే ముందు బాగా ఆలోచించి, రాష్ట్రాభివృద్ధి దెబ్బతినకుండా, రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా రాష్ట్రంలోని మహిళలను గురించి, కార్మికులను గురించి, రైతులను గురించి అన్నీ ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలనే ఉద్దేశంతో, మద్యాన్ని నిషేధించండి అని అడిగినప్పుడు తొందరపడి నిర్ణయం తీసుకోలేదు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ బాగా అనుభవం ఉన్న పార్టీ. ప్రజలను మోసం, దగా చేసే పార్టీ కాదనే విషయం రాష్ట్ర ప్రజలకు మనవి చేస్తున్నాను. ఆ రోజుల్లో ప్రజల వద్దకు, ఇంటలెక్చువల్స్ దగ్గరకు, మహిళా సంఘాల దగ్గరకు, జర్నలిస్టుల దగ్గరకు వెళ్లి మాట్లాడి, ఏ విధంగా నిషేధిస్తే బాగుంటుందనే విషయంలో సలహాలు అడగడం జరిగింది ప్రజల ముందుకు పోవడమే కాకుండా క్యాబినెట్ సబ్‌కమిటీని కూడా వేయడం జరిగింది. వారిలాగా మేము ప్రజలను మోసం చేయడం కోసం టోటల్ ప్రొహిబిషన్ పెడతామని చెప్పలేదు. ప్రజలను మోసం చేసే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదు. ప్రజలకు నిజానిజాలు చెప్పాలనే ఉద్దేశంతో పార్టీ ఓడిపోయినా ఫరవాలేదు, అధికారంలోకిరాకపోయినా ఫరవాలేదు. ప్రజలకు మాత్రం నిజా నిజాలు తెలియాలనే ఉద్దేశంతో ఆ రోజుల్లో క్యాబినెట్ సబ్ కమిటీని వేయడం జరిగింది. ఆ సబ్ కమిటీ ఏయే రాష్ట్రాలలో ప్రొహిబిషన్ ఉందో అయా రాష్ట్రాలు, గుజరాత్ మొదలైన రాష్ట్రాలు తిరిగి, అక్కడి ప్రజలతో ప్రభుత్వాలతో చర్చించిన తరువాత, ఇక్కడ అన్ని పార్టీల ఎం.ఎల్.ఏ.లతో చర్చించడం జరిగింది ఇప్పటి ముఖ్యమంత్రి అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారు. విజయభాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. సారాను నిషేధించింది, ఐ.యం.యఫ్.యల్‌ను అదే విధంగా కంటిమ్యా చేసి, ఫేజ్డ్ మ్యానర్‌లో చర్యలు తీసుకోడానికి అప్పట్లో నిర్ణయం తీసుకోవడం జరిగిందనే విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

3.40 మ॥ (మిస్టర్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

కాని ఎవరయితే అసెంబ్లీ ఎలక్షన్స్ కన్నా ముందు ముఖ్యంగా స్త్రీలను, మహిళా సంఘాలను రెచ్చగొట్టి వారితో ధర్నాలు చేయించి, వారితో నిరాహారదీక్షలు చేయించి, ముఖ్యంగా వాళ్లంతా వెనక్కి ఉండి, మహిళలను ముందుకు పంపి మరి ప్రత్యేకంగా ఈ తెలుగుదేశం పార్టీ వాళ్లు మహిళలను లారీఛార్జీలకు గురి చేయించి, ఆ రోజు వారికి ముఖ్యంగా ఏ విధంగా నమ్మకం ఇప్పించారంటే, మేము అధికారంలోకి వచ్చినట్లయితే ఈ రాష్ట్రంలో సంపూర్ణ మద్య నిషేధం పెడతాం, అధికారంలోకి వచ్చిన అర్ధగంటకే ఆర్డర్ వేస్తామని, ఆడవారిని అర్ధం పెట్టుకొని ఈరోజు వీరు అధికారంలోకి వచ్చారని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. నేను మనవి చేసేదేమిటంటే ఆ మహిళలందరూ అమాయకత్వంతో ఈ రోజు రాష్ట్రంలో ఏమి జరుగుతున్నదో టి.వి.లో గమనిస్తున్నారని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఆ రోజుల్లో ఎన్.టి. రామారావుగారికి ప్రజల యొక్క పల్స్ బాగా తెలుసు. సుమారు 40 సం॥లపాటు సినిమాల్లో యాక్టింగ్ చేశారు. వారికి ప్రజల పల్స్ బాగా తెలుసు. మహిళల ఓటింగ్ పొందాలనే ఉద్దేశ్యంతో, ఆయన వన్-పాయింట్ ప్రోగ్రాం పెట్టుకొన్నారు. ఏవిధంగా అయినా సరే కాంగ్రెస్ పార్టీని గద్దె దించాలి, మేము అధికారంలోకి రావాలి అని తెలుగుదేశం వాళ్లు స్లోగన్ ఇవ్వడం జరిగింది. దానికి మద్దతుగా పెద్ద పెద్ద వాళ్లు ఇంటలెక్చువల్స్ కూడ మాట్లాడటం జరిగింది. ఆ సమయంలో గవర్నరుగారు చెప్పడం జరిగింది.

(ఒక్కసారిగా తెలుగుదేశం పార్టీ, ఇతర ప్రతిపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

సార్.... వినండి... సార్....

(అంతరాయం)

సార్, నేను దానిని విత్‌డ్రా చేసుకొంటున్నాను.

(అంతరాయం)

సార్ ఆ మాటలు నేను చెప్పింది కాదు. గవర్నర్‌గారే చెప్పడం జరిగింది.....

(అంతరాయం)

మద్యం వల్ల డబ్బు సంపాదించేకన్నా, వ్యభిచారం చేయించడం....

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ప్లీజ్ కూర్చోండి.... ప్లీజ్ టేక్ యువర్ సీట్స్

శ్రీ పి.హెచ్. విరల్ రెడ్డి :- అధ్యక్షా, ఆ సెంటెన్స్‌ను రికార్డుల నుండి తీసివేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- తీసేస్తున్నాను.

శ్రీ బి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, ఈనాడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు జనార్దన రెడ్డిగారూ....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి ఇంకా అంతరాయం కల్గుతూ ఉండగా..)

డిప్యూటీ స్పీకర్ :- ప్లీజ్ టేక్ యువర్ సీట్స్

శ్రీ పి జనార్ధన రెడ్డి :- సార్ వినండి

శ్రీ బి. దేవేందర్ గౌడ్ :- ఒకసారి మీరు రికార్డు తీసి చూడండి కాంగ్రెస్ పార్టీ యొక్క నాయకుడు ఈనాడు మహిళల పట్ల ఆయన ఉపయోగించిన పదజాలం ఒక విధంగా రాష్ట్రంలోని మహిళలందర్నీ కించపరిచే విధంగా ఉన్నాయి

(ఈ దశలో శ్రీ పి. జనార్ధన రెడ్డి క్షమార్పణ చెప్పాలంటూ మహిళా సభ్యురాళ్లు శ్రీమతి వి రత్నకుమారి, శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి, శ్రీమతి వై సీతాదేవి, శ్రీమతి ఎ వెంకట లక్ష్మీ దేవమ్మ, శ్రీమతి వై అన్నపూర్ణమ్మ, కుమారి డెల్లాగాడ్‌ఫ్రేలు పోడియం వద్దకు వచ్చారు)

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :- క్షమార్పణ కోరాలి.

శ్రీ పి. నాగేశ్వర రావు :- అధ్యక్షా, వన్ సబ్మిషన్...

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :- ఇంత హీనంగా మాట్లాడిన వారి మీద చర్య తీసుకోవాలి

(ఈ దశలో శ్రీమతి వై. సీతాదేవి తిరిగి తన సీటు వద్దకు వెళ్లి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- సీతాదేవిగారూ, మాట్లాడండి.

శ్రీమతి వై. సీతాదేవి :- అధ్యక్షా, ఈ హౌస్‌లో అపొజిషన్ పార్టీకి చెందిన ఫ్లోర్ లీడర్ అయిన శ్రీ జనార్ధన రెడ్డిగారు మాట్లాడిన మాటలను అన్‌కండిషనల్‌గా విత్‌డ్రా చేసుకొని, మాకు అపాలజీ చెప్పాలని కోరుతున్నాను. ఈవేళ ఈ రాష్ట్ర మహిళా జాతికే కాదు. మొత్తం దేశంలోని మహిళలందరికీ క్షమార్పణ చెప్పాలి. ఈ రకంగా ఆయన మాట్లాడటం భావ్యం కాదు. సభా సాంప్రదాయాలకు తగినది కాదు. సభా సాంప్రదాయాల్ని ఉల్లంఘిస్తూ, రాష్ట్ర మహిళలను, మహిళా లోకాన్ని అవమానపరిచే రీతిలో మాట్లాడినందుకు అన్-కండిషనల్‌గా అపాలజీ టెండర్ చేసే వరకు ఈ సభ ముందుకు నడవడానికి వీల్లేదని చెపుతున్నాను.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :- అధ్యక్షా, స్త్రీల పట్ల ఇంత అవమానకరంగా మాట్లాడినందుకు క్షమార్పణ చెప్పకపోయినట్లయితే బాగుండదు.

(ఈ దశలో గౌరవ మహిళా సభ్యురాళ్లు తిరిగి తమ సీట్ల వద్దకు వెళ్లారు)

శ్రీమతి పి. భారతి :- సార్. నేను చాలా తీవ్రమైనటువంటి మన:స్థాపంతో తమరి దృష్టికి తీసుకొని వచ్చేది ఏమిటంటే, ఈ మద్యపాన నిషేధ బిల్లును తిరిగి నడలించడం దురదృష్టకరం. దానికే చాలా బాధపడుతూ ఉంటే, గౌరవ సభ్యులు, ఫ్లోర్ లీడర్ అయిన జనార్ధన రెడ్డిగారు మాట్లాడుతూ, మహిళలను అర్ధం పెట్టుకొని, ఉద్యమాలను నడిపి, మద్యనిషేధం తీసుకొని వచ్చారని చెప్పారు. అప్పుడే నాకు చాలా బాధ కల్గింది. అన్ పార్లమెంటరీ పదజాలాన్ని ఉపయోగించి, అభ్యంతరకరమైన, అనాగరికమైన

3.50 మ॥

పధజాలాన్ని ఉపయోగించి అవమానించారు. ఇది ముఖ్యంగా భాగతదేశ స్త్రీ జాతికే తలవంపులు తెచ్చేవిగా ఉన్నాయి. అందుకు వారు క్షమార్పణ చెప్పాలి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, ఈ సభలో ఎవరేదిపడితే అది మాట్లాడటానికి స్వేచ్ఛ ఉంటే ఇది చట్ట సభ కాదు. మహిళలను అవమానకరంగా దూషిస్తే, ఆ విధంగా మాట్లాడినందుకు వెంటనే చర్య తీసుకోవాలి. అన్‌కండిషనల్‌గా క్షమాపణ చెప్పాలి.

శ్రీమతి వి. రత్నకుమారి (విజయవాడ) :- అధ్యక్షా, ఈరోజు సభలో మహిళలు సిగ్గుతో తలవంచుకొనే స్థితిలో ప్రతిపక్ష నాయకులు పి. జనార్ధన రెడ్డి గారు చేసిన వ్యాఖ్యానాలకు మేము తలవంచుకోము. దాని మీద తిరగబడి ఆయనకు బుద్ధి వచ్చే విధంగా పోరాటం చేస్తాము. మహిళలంటే అంత చీపుగా ఉందా? ఇంట్లో వ్యభిచారం చేసి సంపాదిస్తున్నారా? ఆయన ఇంట్లో ఉన్నవాళ్లు మహిళలు కారా? ఆయన కూతురు మహిళ కాదా? మహిళ అంటే అంత చీపా? ఈ మహిళల ఓట్ల మీదనే గెలిచాడాయన. ఈరోజు మహిళల గురించి చీపుగా మాట్లాడుతున్న ప్రతిపక్ష నాయకుడి మీద తప్పకుండా యాక్షను తీసుకోవాలి. ఎపాలజీ చెప్పాలి. మహిళా లోకానికి ఎపాలజీ చెప్పాలి. అతను చేసిన వ్యాఖ్యాల మీద చర్య తీసుకోవాలి. వి డిమాండ్ యాక్షన్.

శ్రీ పి. నాగేశ్వర రావు :- స్పీకర్ సార్, అన్‌ఫార్చునేట్‌గా ఈ డిస్‌కషన్...

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- అధ్యక్షా.....

(ట్రెజరీ బెంచీల నుంచి గట్టిగా అభ్యంతరాలు)

శ్రీ పి. నాగేశ్వరరావు :- సార్. ఈ బిల్లు డిస్‌కస్ చేయాల్సిన పద్ధతిలో డిస్‌కస్ చేయకుండా పక్కదారులవైపు ప్రయాణిస్తోంది. సభా సమయం వృధా కాకుండా చూడాలి. అన్‌కాన్‌స్టిట్యూషనల్‌గా మాట్లాడుతున్నారు. హౌస్ యొక్క ప్రివిలేజికి సంబంధించిన విషయాలు, సభ్యుల యొక్క ప్రివిలేజ హరించబడుతున్నాయి. పార్లమెంటరీ డీసెన్సీ కూడా అబ్జర్వ్ చేయకుండా మాట్లాడుతున్నారు. అన్‌ఫార్చునేట్‌గా ఫ్లోర్ లీడర్ ద్వారా ఒక మాట వాడబడింది. కాంగ్రెసు మిత్రులకు కూడా విజ్ఞప్తి చేయబోతున్నాను. నేను దగ్గరుండి వింటున్నాను. ఎన్.టి. రామారావు గారి బైములో ఎట్లా అన్నారు, గవర్నరు గారు ఎట్లా అన్నారు చెబుతున్నారు. అవన్నీ కరెక్టు. కాని ఇప్పుడీ బిల్లు పాస్ చేసుకోవడం ద్వారా ఆడవాళ్ల చేత వ్యభిచారం చేయిస్తున్నారా అనే మాట రికార్డుల్లోకి వెళ్లింది. నేను మరోసారి అపీల్ చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ లీడర్ అన్‌కండిషనల్‌గా ఆ మాటలను విత్‌డ్రా చేసుకోవాలి. అపాలజీ చెప్పాలి. లేకపోతే అవసరమైన చర్య తీసుకోవలసి వస్తుంది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- అధ్యక్షా మహాశయా! సభ్య సమాజం సిగ్గుపడే విధంగా దుర్మార్గమైనటువంటి, దౌర్భాగ్యమైనటువంటి భాషలో, సభ ఎంతో సిగ్గుపడే విధంగా ఒక అటవిక మనిషి అనే విధంగా మాట్లాడిన ఆ సభ్యుడికి సభలో ఉండే అర్హత లేదు. మీరు ఆయనను వెంటనే డిస్‌క్వాలిఫై చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అటువంటి దౌర్భాగ్యమైన భాష ఇంతవరకూ ఎవరూ ఉపయోగించి ఉండరు. వెంటనే మీరు ఆయనను డిస్‌క్వాలిఫై

చేస్తారా చేయరా? భారతదేశంలో ఉండే ప్రతి మహిళనూ ఆయన అవమానపరిచారని తెలియజేస్తున్నాను. మీరు వెంటనే రూలింగివ్వాలి. ఆయనను ఇమీడియెట్‌గా డిస్‌క్వాలిఫై చేస్తారా లేదా చెప్పండి. మీరు చేసేంతవరకూ సభ ముందుకు వెళ్లదు.

శ్రీమతి ఎన్. లక్ష్మీ పార్వతి :- స్పీకర్ సర్, మహిళలను మైకు ముందు గాని, మైకు వెనుక గాని అవమానపరిచేటట్లు ఎవరు మాట్లాడినా దానిని ఖండించాల్సిన అవసరం ఉంది. ఈ రోజు ఆ పదజాలం భయంకరంగా ఉచ్చరించడానికి వీలుకాని విధంగా వచ్చాయి దీనికి మహిళలందరూ బాధపడుతున్నారు అయితే గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకుల భాషను కూడా మనం దృష్టిలో ఉంచుకొని ఆలోచించాలి.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

నన్ను పూర్తిగా మాట్లాడనివ్వండి అందుచేత వారిచేత క్షమాపణ చెప్పించండి. సరిపోతుంది.

శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి :- అధ్యక్షా, మామూలుగా మనిషికి ఆవేశం వచ్చినపుడు అహంకారంతో మాట్లాడటం సహజం. అయితే ఇది దురహంకారానికి పరాకాష్ట. ఇంత దురహంకారంగా ఎవరుంటారు. ఈ దురహంకారానికి జాతీయస్థాయిలో ఉండే మహిళా కమిషనుకు రిఫర్ చేసి చట్టపరంగా చర్య తీసుకోమని డిమాండు చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- అధ్యక్షా...

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- కూర్చోండి. జనార్ధన రెడ్డిగారు అన్‌పార్లమెంటరీ భాష మాట్లాడేరు. ప్లీజ్ కూర్చోండి. ప్రతిభా భారతిగారూ, కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- అధ్యక్షా, నాకు మహిళలంటే గౌరవం, వినండి

(అంతరాయం)

4.00 సా॥ శ్రీ పి. జనార్ధన రెడ్డి :- నేను మీద్వారా మనవి చేసేది ఏమిటంటే....

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- కూర్చోండి..

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- వారు మహిళల సెంటిమెంట్స్ దెబ్బతినే విధంగా మాట్లాడారు. ముందు మహిళలను మాట్లాడనివ్వండి. తరువాత వారివి కూడా చెప్పమనండి. అది బాగుంటుందని అనుకొంటున్నాను.

Miss Della Godfrey :– (Nominated Member) Mr. Speaker, Sir, you have been kind enough to allow discussion on the Bill. It is not at all good to make serious allegations against women. All the time women are victims of rape and so many things. The Hon. Member has said that we are going to

make money in such and such a manner. This is something very serious. We are taking strong objection to this. We would like him to give an unconditional apology on the floor of the House. Many times ladies have given so much of respect to the gentlemen. If we want, we can use unparliamentary language, but we have never done it. When a Member, the floor leader of a party, said something so serious against us, all the leaders are agitated. We request the Member to tender an unconditional apology and see that the discipline of the House is maintained.

శ్రీమతి ఎ. వెంకట లక్ష్మీదేవమ్మ (తంబళ్ళపల్లి) :- అధ్యక్షా, ఈరోజు మహిళలకు న్యాయం చేయాల్సిన మనం, ఎంతో రెస్పెక్ట్‌గా చట్టసభలలో ఉండే మనం మహిళలను కించపరిచేవిధంగా, భారతదేశంలోని మహిళలను కించపరిచే విధంగా ప్రతిపక్ష నాయకుడు జనార్ధన రెడ్డిగారు మాట్లాడం చాలా సిగ్గుచేటు. దీని విషయంలో వెంటనే రూలింగ్ ఇచ్చి యాక్షన్ తీసుకోకపోతే మా మహిళలు అంతా రిజైన్ చేసే పరిస్థితి వస్తుంది. వారు ఈ దేశంలోని మహిళలందరినీ అవమానపరిచారు. ఈ విషయంలో మీరు వెంటనే వారిని డిస్‌క్వాలిఫై చేయాలి. చట్టసభలలో చట్టాలు చేయాల్సిన మనం ఈ విధంగా మహిళలను చిన్నచూపు చూసే విధంగా మాట్లాడినందుకు వారిని డిస్‌క్వాలిఫై చేసేవరకు మా మహిళలు ఊరుకొనే పరిస్థితి లేదు కనుక వెంటనే యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి బి. శోభారాణి (అళ్ళగడ్డ) :- అధ్యక్షా, పి. జనార్ధన రెడ్డిగారు మహిళలను అవమానపరిచే విధంగా మాట్లాడినందుకు, మహిళలందరికీ క్షమాపణ చెప్పాలనీ, వారిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- అధ్యక్షా, నేను మీద్వారా మనవి చేసేది ఏమిటంటే, నేను కార్మికరంగం నుండి వచ్చాను. కర్మాగారంలో పనిచేసే సోదరీమణి ఎవరయినా రాకీ పున్నమినాడు రాఖీ కడితే వాళ్ల కాళ్లు మొక్కుతాను. వారి కాళ్లకు దండం పెడతాను. ఏ సోదరీమణిని నేను కించపరచను. ఇక్కడ కూర్చున్న ఏ సోదరీమణికయినా నేను చేసినదాంట్లో తప్పు కనిపించితే అందరి కాళ్లు పట్టుకోడానికి సిద్ధంగా ఉన్నాను. నేను మహిళలను గౌరవిస్తాను. ఒకప్పుడు ఈ గవర్నమెంట్‌లో ఎన్.టి. రామారావుగారు - ఇప్పుడు లేరు. చనిపోయారు. వారు చెప్పిన మాట గుర్తు చేశాను తప్ప ఏదన్నా పొరబాటుగా, నేను తెలంగాణా భాషలో మాట్లాడి ఉండవచ్చు కావీ....

(తీవ్ర అంతరాయం)

వినండి.... గవర్నరుగారు, ఎన్.టి. రామారావుగారు ఈ బిల్ విషయంలో మాట్లాడిన మాటలు నేను ఒకసారి గుర్తు చేస్తున్నాను. నిజంగా వారు ఉన్నట్లయితే ఏమి జరిగి ఉండేదో అవే ఉద్దేశ్యమే తప్ప ఏ మహిళను కించపరచాలనే ఉద్దేశ్యం నాకు లేదు. నా వలన ఏ సోదరీమణికయినా

ఇబ్బంది అయితే చెప్పమనండి. నేను చెడు ఉద్దేశ్యంతో చెప్పలేదని. సవినయంగా మనవి చేస్తున్నాను. ఎవరికయినా ఏమన్నా బాధ కలిగితే నేను కూడా బాధపడుతున్నానని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వర రావు :- అధ్యక్షా, కండిషన్ అవసరం లేదు.

(అంతరాయం)

I appeal through you to all the lady Members. జనార్దన రెడ్డిగారు బాధ కలిగితే అని అన్నారు. అవసరం లేదు. బాధ కలుగుతుంది. నేను విన్నాను. రామారావుగారు ఇక్కడ ఉండగా నన్నపనేని రాజకుమారిగారు మాట్లాడిన తరువాత ఏదో సామెత వాడిన సందర్భంలో అన్‌కండిషనల్‌గా ఆ పెద్దమనిషి అపాలజీ చెప్పారు. It will enhance the prestige of the floor leaders. లేకపోతే సభ్య సమాజం కించపరిచే మాటలు అన్న తరువాత అది అన్‌కండిషనల్ అపాలజీ వైపు ప్రయాణం చేస్తుంది. దీనిని మనం క్షమించడానికి వీలులేదు. జనార్దన రెడ్డిగారు ఏదైనా బాధ కలిగి ఉంటే అని కాదు. అన్‌కండిషనల్‌గా అపాలజీ చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

4.10 సా॥ శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు :- అధ్యక్షా! వారు కనీ, వినీ ఎరుగని పద్ధతిలో మాట్లాడడం జరిగింది. ఒక్క మహిళా లోకానికే కాదు. సభ్య సమాజమే తలవంచుకొనే విధంగా, ఈ శాసనసభే తలవంచుకొనే విధంగా మాట్లాడడం జరిగింది. మేము అంతా చింతిస్తున్నాము, బాధ పడుతున్నాము. దానిని ఏ రకంగా సమర్థించుకుంటాము అనేది సమస్య కాదు. పైగా తెలంగాణా భాషలో మాట్లాడానని అన్నారు. అది తెలంగాణా భాష కాదు. సంస్కారహీనమైన భాష. దయచేసి దానిని బేషరతుగా ఉపసంహరించుకుంటే తప్ప ఈ సభ క్షమించకూడదని కోరుకుంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- ఈ సభలో శ్రీ జనార్దన రెడ్డిగారు మాట్లాడిన మాటలు ఏమైతే ఉన్నాయో, అవి ఏ రకంగా కూడా సమర్థించుకోడానికి వీలులేనివీ, సభ్య సమాజం సహించరానివి. దానికి ఏ రకమైన పాలిష్ పెట్టవలసిన అవసరం లేదు. అన్ కండిషనల్‌గా క్షమాపణ చెప్పడం తప్ప మరొక మార్గం లేదని మనవి చేస్తున్నాను.

(తీవ్ర అంతరాయం)

శ్రీ సిహెచ్ విద్యా సాగర్ రావు :- అధ్యక్షా, జనార్దన రెడ్డిగారు మనస్ఫూర్తిగా అనాలని ఆ మాట ఉపయోగించలేదు. దానికి వారు వివరణ కూడా ఇవ్వడం జరిగింది. ఆ వివరణ వల్ల చాలా మంది సభ్యులు అధికార సభ్యులు కాని, ప్రతిపక్ష సభ్యులు కాని, ఇంకా సరియైన వివరణ రాలేదు, ఖచ్చితంగా, అన్‌కండిషనల్‌గా క్షమాపణ చెబితే బాగుంటుందని నలభై కూడా ఇవ్వడం జరిగింది. ఏ సభ్యుడికి అయినా ఉద్దేశ్యం అనేది ఉండదు... మరి జనార్దన రెడ్డిగారు దొరికారు కదా అని దానిని సాగదీయడం మంచిది కాదు.

(అంతరాయం)

నేను జనార్దన రెడ్డిగారికి కూడా మనవి చేసుకుంటున్నాను. ఆయన చాలా స్పష్టంగా నేను అన్న మాటకు క్షమాపణ చెబుతున్నాను అనే మాట చెబితే అందరికి బాగుంటుంది. మహిళల పట్ల ఆయనకు గల గౌరవం గురించి చెప్పారు. అయితే దానిని సాగదీసి ఆ పదాన్ని గురించి పదే పదే మాట్లాడేకంటే, నేను జనార్దన రెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను, అందరూ బాధపడుతున్నారు కాబట్టి దానిని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- విద్యాసాగర రావుగారు కొన్ని విషయాలు చెప్పారు. మీరు దొరికారు కదా అని మాట్లాడడం లేదు. వారు చెప్పింది సబబుగా ఉంటే, మహిళలు అందరూ అప్రిషియేట్ చేస్తారు. బాధపడరు అనుకుంటే ఆయన ఏ అపాలజీ చెప్పవలసిన అవసరం లేదు. విద్యాసాగర రావుగారు నర్టిపై చేసిన తరువాత మీరు ప్రొసీడింగ్స్ ఏవిధంగా తీసుకున్నా మాకు అభ్యంతరం లేదు.

(అంతరాయం)

నేను కోరేది ఒక్కటే. ఈరోజు నేను 15 నిలల నుంచి హౌజ్ గమ్మున కూర్చొని వింటున్నాను ఎంత బాధపడుతున్నారో సభలో చూస్తున్నాను. టి.వి.లో లైవ్ కాస్ట్ వెళ్లిపోయింది. మీరు ఇప్పుడు ఎక్స్‌పంజ్ చేసినా, క్షమాపణ చెప్పినా అది పోతుంది తప్ప ఏమయితే మాట్లాడామో దానిని తిరిగి తీసుకోలేము. రాష్ట్రం మొత్తం శాసన సభ అంటే అసహ్యించుకుంటారనే బాధగా ఉంది. దయచేసి ఇటువంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలి తప్ప ఏదో ఒక విషయం మాట్లాడుతూ, ఒక్క ఆంధ్రప్రదేశ్ కాదు. దేశంలో ఉండే, ప్రపంచంలో ఉండే మహిళలందరినీ అవమానపరిచే విధంగా మాట్లాడడం మంచిది కాదు. జనార్దన రెడ్డిగారి విషయం తెలుసు. ఎన్నోసార్లు చెప్పారు. వారికి తల్లులున్నారు, సిస్టర్స్ ఉన్నారు, భార్యలు ఉన్నారు.... భార్య ఉన్నారు....

(నవ్వులు)

వారి ఇంట్లో కూడా మహిళలున్నారు. వారు చెప్పిన మాట ఒకసారి వారి టి.వి.లో చూసుకొని, లేకపోతే సాయంత్రం వెళ్లిన తరువాత వారి ఇంట్లో ఉండే మహిళలను అడిగి వారు నర్టిపై చేయగలిగితే వారిని ఆ విధంగా మాట్లాడమనే మాట చెబుతున్నాను. అది వారి సభ్యతకే ఒదిలిపెడుతున్నాను. అన్ కండిషనల్‌గా చెబుతారా, లేక ఏ విధంగా అపాలజీ చెబుతారా అనేది వారికే వదిలిపెడుతున్నాను. మీరు ఏ విధంగా చెబితే ఆ విధంగా చేయడానికి సిద్ధంగా ఉన్నాని చెబుతున్నాను.

శ్రీ పి. జనార్దన రెడ్డి :- అధ్యక్షా, నేను ఇంతకు ముందే చెప్పడం జరిగింది. నేను కార్మిక రంగం నుంచి వచ్చానని చెప్పడం జరిగింది. మహిళలంటే వాకు చాలా గౌరవం. కార్మాగారంలో ఉండే మహిళలు వా చేతికి రాఖీ కడితే నేను వారి కాళ్లకు దండం పెట్టడం జరుగుతుంది.

(నవ్వులు)

ఇది అసెంబ్లీలో మాట్లాడడం కాదు. ఇండస్ట్రీలో పనిచేసే మహిళలు అందరికీ తెలుసు. నాకు మహిళలను కించపరచాలనే ఉద్దేశ్యం లేదు. మహిళల గురించి ఏమైతే మాట్లాడానో... ఇప్పుడు ఉన్న గవర్నరుగారు కాని, అప్పుడు ఉన్న రామారావుగారు కాని మాట్లాడిన మాటలను మీ దృష్టికి తీసుకురావడం జరిగింది మద్య నిషేధం ఎత్తివేస్తున్నారు. మద్య నిషేధం ఎత్తివేస్తే వారు చెప్పిన మాటలు ఏమవుతాయని అడగడం తప్ప వేరే ఉద్దేశ్యంతో అనలేదు. మహిళలను కించపరచాలనే ఉద్దేశ్యంతో అనలేదు. మహిళలు అంటే నాకు గౌరవం ఉంది.

ఇందాక ఎవరో చెప్పిన విధంగా వారికి భార్యలు ఉంటే ఉండవచ్చు కాని నాకు భార్య మాత్రమే ఉంది. నాకు కూతుళ్లు ఉన్నారు. వారికి పెళ్లిళ్లు చేశాను. నాకు మహిళలంటే చాలా గౌరవం ఉందని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. నేను ఇంతకు ముందే చెప్పాను. టి.వి. చూసిన తరువాత బయట సోదరీమణులు ఎవరికైనా కాని నా వల్ల బాధ కలిగిందంటే క్షమాపణ అడుగుతానని చెప్పడం జరిగింది. నేను చెప్పిన మాటలను ఏ సోదరీమణి తప్పుగా అనుకున్నట్లయితే, వారందరినీ క్షమాపణ అడగడానికి సిద్ధంగా ఉన్నాని చెబుతున్నాను. అన్ కండిషనల్‌గా క్షమాపణ అడుగుతాను తప్పుగా ఫీల్ అయినట్లయితే అని కూడా మనవి చేస్తున్నాను.

(అధికార పక్ష మహిళా సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, చాలామంది ఫ్లోర్ లీడర్స్ కాని, మహిళా సభ్యులందరూ కూడా అందోళన చెంది డిమాండు చేశారు. అన్ కండిషనల్‌గా అపాలజీ చెబుతారని అందరూ ఆశించారు కాని.....

(అంతరాయం)

వారు చెప్పింది అన్ కండిషనల్ అపాలజీ అయితే, బయట రికార్డులున్నాయి కాబట్టి చూసుకోండి. మనమే అన్నీ అనుకోవడం కరెక్టు కాదు. ఈ విషయాన్ని చాలా వరకూ తీసుకెళ్లాము. చాలామంది అభిప్రాయాలు చెప్పారు వారి యొక్క పార్టీ ఉంది, వారి వారి సంస్కృతి, వారి విజ్ఞత నేను దాని గురించి మాట్లాడడం లేదు నేను మహిళా సభ్యురాళ్లను లీడర్ ఆఫ్ ది హౌజ్‌గా జరిగిన దానికి క్షమించమని, మహిళలను సహకరించమని అందరినీ కోరుకుంటున్నాను.

(అంతరాయం)

4.20 సా॥ శ్రీ పి. జనార్ధన రెడ్డి :- నేను మొదట నుండి చెబుతున్నాను. నేను మాట్లాడిన మాటతో.... వారికి బాధ కలిగినట్లయితే నేను అన్‌కండిషనల్ క్షమాపణ చెప్పుకోవడం జరిగింది. మొట్టమొదట రికార్డ్ చూడమనండి. నేను చెప్పిన మాటతో ఎవరికయినా బాధ కలిగినట్లయితే....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- జనార్ధన రెడ్డిగారూ, రాజేశ్వర రావుగారు, నాగేశ్వర రావుగారు చెప్పారు. నేను కూడా చెబుతున్నాను. మీరు పరపాటుగా చెప్పారు. చెప్పకూడని మాట చెప్పారు. నేను కూడా విన్నాను. నేను చెబుతున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- నేను తప్పు ఉద్దేశ్యంతో చెప్పలేదు. నేను అన్నది వారికి బాధ కలిగినట్లయితే క్షమించమని కోరడం జరిగింది. ఇప్పుడు కూడా చెప్పడం జరుగుతోంది. నా తరపున బాధ కలిగిన వారందరికి క్షమాపణ చెప్పడం జరిగింది. నా మాటల వల్ల వారికి బాధ కలిగినట్లయితే నేను క్షమాపణ అడుగుతున్నాను.

(అంతరాయం)

నా వల్ల వారికి బాధ కలిగినందుకు నేను క్షమాపణ చెబుతున్నాను. లేక లేక అవకాశం దొరికిందని...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- లేక లేక అందరికీ ఇబ్బంది పెట్టారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- దీనిని డైవర్ట్ చేయాలనే ఉద్దేశ్యం తప్ప ప్రభుత్వానికి వేరే ఏమీ లేదు. తమ ద్వారా మనవి చేసేది ఏమిటంటే, ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పుడు....

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధర రావు :- ఈ ప్రభుత్వ తప్పుదోవ పట్టిస్తోందని అన్నారు. అసలు హౌజ్ సమయం జాప్యం జరగడానికి, ఇష్టం వచ్చినట్లు మాట్లాడి, ఆలస్యం చేశారు. అన్‌కండీషనల్‌గా ఐయామ్ సారీ అనే ఒక్కమాట అతడే నమసిపోయేది. అలా అయ్యుంటే చర్చ కొనసాగేది, ఆలస్యం చేసి, ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని, ప్రభుత్వం మీద ఆరోపణ చేయడం ఎంతవరకూ సమంజసం? వారి విధానాలను మార్చుకోమనండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు మూడు వాగ్దానాలు ప్రజలకు చేయడం జరిగింది. అందులో ముఖ్యమైనది రెండు రూపాయలకు కిలో బియ్యం, రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం. 1 హెచ్.పి. మోటార్‌కి రు. 50/ ఛార్జ్ చేస్తామని చెప్పడం జరిగింది. కొత్త పన్నులు వేయము అని ఆ రోజుల్లో ఎన్.టి.ఆర్. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఉన్నప్పుడు, చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఉన్నప్పుడు, చంద్రబాబు వాయుడు తెలుగుదేశం పార్టీ సెక్రటరీగా ఉన్నప్పుడు ప్రజలకు వాగ్దానాలు చేయడం జరిగింది. దాని తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఒక క్యాబినెట్ సబ్ కమిటీ వేసి దాని మీద పూర్తిగా పరీక్ష చేసిన తరువాత సారాని నిషేధించడం జరిగింది. తరువాత ఐ.ఎం.ఎఫ్.ఎల్.ను ఫేజ్డ్ మ్యానర్‌గా తీసివేయడం జరిగింది. ఆ రోజుల్లో రామారావుగారిపైన నమ్మకం, విశ్వాసం పెట్టుకొని ప్రజలంతా సుమారు 225 సీట్ల మెజారిటీతో వారిని అధికారంలోకి తీసుకురావడం జరిగింది. తరువాత ఈ ఎన్నుకోబడిన 225 మంది ఎన్నుకున్న ముఖ్యమంత్రిని ఈ రాష్ట్రం ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు వెన్నుపోటు పొడిచి వారిని పదవి నుండి దించడం జరిగిందని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. పార్లమెంట్ ఎలక్షన్స్ ముందు ఈ చంద్రబాబు నాయుడుగారు.....

(అంతరాయం)

వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి పదవి తెచ్చుకోవడం జరిగింది.

డాక్టర్ అబ్దుల్ రహమాన్. ఎస్ (విశాఖపట్నం) :- ప్రజాస్వామ్యంలో మెజారిటీ ఎం.ఎల్.ఏలు ఆయనను బలపరచారు.

శ్రీ పి. జనార్దన రెడ్డి :- ఇప్పుడు ఎవరయితే 225 మంది ఎం.ఎల్.ఏలు కూర్చున్నారో వారు ఎన్.టి. రామారావు దయా దాక్షిణ్యాల మీద ఎన్నికయ్యారని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. సంపూర్ణ మద్య నిషేధం రావాలని అప్పుడు సెమినార్లు, పోలీస్ స్టేషన్ల వద్ద ధర్నాలు చేయడం. లారీ దెబ్బలు తినడం, జైలుకి పోవడం, నిరాహారదీక్షలు చేయడం, అప్పుడున్న మహిళలను అర్ధం పెట్టి....

(అంతరాయం)

ఏ మహిళలు నిరాహారదీక్షలు చేశారో, ఏ మహిళలు త్యాగాలు చేశారో వారి పేరు వల్ల వీరు ఈ రోజు అధికారంలోకి వచ్చి ఆ మహిళలను మరచిపోయారు. ఏమైనా, ఏదైనా మహిళ గురించి చెబుతూ, మహిళలను ఉసిగొల్పి వారిని రెచ్చగొట్టి ఓట్లు సంపాదించారు. ఈరోజు మహిళల ఓట్లు దేనివల్ల ఫలితాయంటే ఈ సంపూర్ణం మద్య నిషేధం వల్లనే అని మనవి చేస్తున్నాను. స్త్రీలను నమ్మించి ఎన్.టి. రామారావుగారు 220 సీట్లు తీసుకురావడం జరిగింది. వారిని పదవిలో నుండి దించిన తరువాత ఎవ్వుడయితే పార్లమెంట్ ఎలక్షన్స్ జరిగాయో, దానికన్నా ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో, బయట అంటే ప్రజల వద్దకు పాలన సందర్భంగా ఎక్కడయితే లంబాడావారు ఉన్నారో అక్కడకు వెళ్లి మీ వద్ద సారా బాటిల్స్ ఉన్నాయా అని అడిగి, ఉంటే చెప్పండి, నేను వచ్చి కుండలు బ్రద్దలు కొడతానని ఆ స్త్రీలతో చెప్పడం జరిగింది. మహిళలలో పూర్తిగా నమ్మకం, విశ్వాసం కల్పించారు. పార్లమెంట్ ఎన్నికలకన్నా ముందు మహిళలకు వాగ్దానం చేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేదం పెడతానని చెప్పడం జరిగింది. అప్పుడు 225 సీట్లు వచ్చినా, పార్లమెంట్ ఎలక్షన్స్‌లో అసెంబ్లీవైజ్, సెగ్మెంట్‌వైజ్ చూసినట్లయితే 150 సీట్లలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ వచ్చింది. సెగ్మెంట్‌వైజ్ పరిశీలించండి. ప్రజలకు, మహిళలకు వాగ్దానాలు చేసి ఈ రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం పెడతామని ముఖ్యమంత్రిగారు అయిన తరువాత సెప్టెంబరు 9వ తేదీన జూబ్లీ హాలులో మీటింగ్ పెట్టి జర్నలిస్టులను పిలిపించి, ఇంటలెక్యుయల్స్‌ని పిలిపించి, రోషమ్మ అనే ఆవిడను నెల్లూరు నుండి పిలిపించి, మహిళా సంఘాలను పిలిపించి ఈ రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధంకి సంబంధించి ఏమి చేయాలని అడిగితే, ఏవయితే హెల్త్ పర్మిట్స్ ఉన్నాయో అవి రద్దు చేయమని చెబితే, రామారావుగారు ఉన్నప్పుడు హెల్త్ పర్మిట్స్ ఇచ్చారు. నేను ఒక అడుగు ముందేసి హెల్త్ పర్మిట్స్‌ని క్యాన్సిల్ చేస్తానని అన్నారు. రాష్ట్రమంతా కంట్రోల్ చేస్తామంటున్నారు. స్వయంగా మీ కమ్ముడు నారా రామ్మూర్తి నాయుడు మద్యం వ్యాపారం చేస్తున్నారని మేము చెప్పడం జరిగింది.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మీరు ఎవరి పేరుమీదయినా మాట్లాడేటప్పుడు నోటీను ఇవ్వాలి.

శ్రీ పి. జనార్దన రెడ్డి :- ఈనాడు మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లులో మద్యం దొంగలను కంట్రోల్ చేయలేకపోతున్నామని చెప్పడం జరిగింది.

(అంతరాయం)

4.30 సా॥ శ్రీ పి. అశోక గజపతి రాజు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఎవరిపైనైనా ఆరోపణలు చేసేప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకోవాలి. రూల్ 281 ప్రకారం తమరికి నోటీసులు ఇవ్వాలి. ఆ గౌరవ సభ్యునికి ట్రిప్లికేట్‌గా నోటీసులు ఇచ్చినప్పుడు ఆయన ఎక్స్‌ప్లేన్ చేసే అవకాశం కలిగి ఉంటుంది. అధ్యక్షా! ఆ విధంగా వీరు తమరికి నోటీస్ ఇచ్చారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఇవ్వలేదు.

శ్రీ పి. అశోకగజపతి రాజు :- నోటీస్ ఇవ్వకుండా ఇక్కడ ప్యాండమోనియం సృష్టించడానికి, మహిళలపైన చెప్పలేని పదాలు వినియోగించి ఈ హౌజ్‌ను ప్యాండమోనియం చేయడం మంచిది కాదు. అలా అయితే తమరు ఆయన స్పీచ్ డిస్‌కంటిన్యూ చేయమని ఒక డైరెక్షన్ ఇవ్వాలి.

(అంతరాయం)

శ్రీ ఎన్. రామ్మూర్తి నాయుడు (చంద్రగిరి) :- అధ్యక్ష,! గతంలో శ్రీ జనార్దన రెడ్డి ఈ విధంగానే నన్ను అభాసుపాలు చేయడానికి మాట్లాడినప్పుడు ఆయన ఈ విషయాలను నిరూపిస్తే నేను రాజీనామా చేస్తానని సవాలు చేశాను. ఇంతవరకు ఏమాత్రం నిరూపించకుండా మళ్లీ ఈరోజు నన్ను అభాసుపాలు చేసే విధంగా మాట్లాడడం జరిగింది. ఈయన నిద్రలేస్తూనే భూకబ్జాలతో జీవితం గడుపుతున్న వ్యక్తి. హైదరాబాద్ నగరంలోని ల్యాండ్‌ని కబ్జాచేస్తూ కోట్ల రూపాయలు గడిస్తూ, ఈయన నా గురించి మాట్లాడడం బాగా లేదు. ఆయన చేస్తున్న కార్యక్రమాలను నేను ప్రూవ్ చేస్తానని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎం. ఆంజనేయులు :- అధ్యక్షా, చాలా తీవ్రమైన పరిణామాలతో కూడినటువంటి బిల్లుని ప్రవేశపెట్టడం జరిగింది. దీని విషయమై చాలా సీరియస్‌గా చర్చ జరగాలి. నాకు ఇప్పుడనిపిస్తున్నదేమంటే జనార్దన్ రెడ్డిగారు ప్రక్కదారి పట్టించి, ఇఫెక్టివ్‌గా అపోజ్ చేయాల్సిన వారిని, మమ్మల్ని నిర్వీర్యం చేయడానికి ఇలా ఎందుకు మాట్లాడుతున్నారో తెలియడం లేదు. ప్రభుత్వానికి సహాయం చేసే ధోరణిలో ఇస్యూని డైవర్ట్ చేస్తూ ఉంటే ఎట్లా? బిల్లుని ఇఫెక్టివ్‌గా వ్యతిరేకించండి. మేము సంతోషిస్తాము. లేకపోతే మేము ఆ విధంగా మాట్లాడిన తరువాతనైనా మీరు మాట్లాడండి. మొదట చర్చని మీరు ప్రారంభించి ఒక విధంగా పరోక్షంగా ప్రభుత్వానికి

సహాయపడే ధోరణిలో ఇస్యూని డైవర్ట్ చేస్తే మాకు చాలా ఇబ్బంది కలుగుతోందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్దన రెడ్డి :- అధ్యక్షా, నేను నారా రామ్మూర్తి నాయుడు చేసే మద్యం వ్యాపారం గురించి చెప్పడం జరిగింది. ఇక్కడే కాదు అనేక చోట్ల చెప్పడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి గార్ని జుడీషియరీ ఇంక్వయిరీ చేయించమనండి. మేము ప్రూవ్ చేస్తాము. ముఖ్యమంత్రిగార్కి మద్యంతో సంబంధం ఉంది.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- జనార్దన రెడ్డి గారు సబ్జెక్ట్‌పైన మాట్లాడండి. ఏమి మాట్లాడుతున్నారో ఏమో?

శ్రీ పి. జనార్దన రెడ్డి :- భూకబ్జాల గురించి వారు చెపుతున్నారు. ప్రభుత్వం వారిది. ఏ ఇంక్వయిరీ అనుకొంటే ఆ ఎంక్వయిరీ వేయండి. మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- కానీయండి. నేను ఆరు గంటలకు సభని అర్జర్న్ చేస్తాను.

(అంతరాయం)

అందరు సభ్యులకు అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. త్వరగా కానీయండి

శ్రీ పి. జనార్దన రెడ్డి :- ఆంజనేయులు గారు ఇందాకన ఏదో చెప్పారు. మేము మాట్లాడే మాటలు తెలుగుదేశానికి ఎంతో వారికి అంతే. నా మాటల వల్ల తెలుగుదేశం పార్టీ వారు ఎంత ఇబ్బందికి గురౌతున్నారో మిత్రపక్షాలైన ఆంజనేయులు గార్కి అదే ఇబ్బంది అవుతుంది. అందుకనే వారికి చెప్పడం జరుగుతోంది. ఈ తెలుగుదేశం పార్టీ చేసే తప్పులను మేము ఏ విధంగా బయటపెడుతున్నామో ప్రజలకు బాగా తెలును. నేను మాట్లాడే మాటలకు వారు (ఆంజనేయులు) సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం లేదు. వారు ఉదయం లేవగానే తెలుగుదేశం పార్టీ వారితో పనులు తీసుకొని వారికి తొత్తులై ప్రవర్తిస్తున్నారు. వారు మా గురించి అనడం మంచిది కాదని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- జనార్దన రెడ్డిగారు ఏమి మాట్లాడుతున్నారు. మీరు కంక్లూడ్ చేయండి.

(అంతరాయం)

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :- మేము తొత్తులమా, సాంప్రదాయ హీనంగా మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్దన రెడ్డి :- ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ముఖ్యంగా మూడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చారు. రెండు రూ॥లకు కిలో బియ్యం ఇస్తామని చెప్పి రు. 3.50కి పెంచారు. హార్స్ పవర్ ఒక్కింటికి 50 రూ॥లు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో 75 రూ॥లు ఉంటే ఇప్పుడు 150 రూ॥ల నుంచి 450 రూ॥లకు పెంచడం జరిగింది. రాష్ట్రంలో సంపూర్ణ మద్య నిషేధం ఉంటే ఇప్పుడు ఐ.ఎం.ఎఫ్.ఎల్.ని ఎత్తి వేశారు. ఈరోజు ఉదయమే బిల్లు పెట్టి ఇప్పుడే ఎందుకు చర్చకు తేవాలి? ఎందుకు ఇంత అదుర్దానో అర్థం కావడం లేదు. ఈ బిల్లుకి సంబంధించి ఉద్దేశ్యాలు, కారణాలు చెపుతూ, నిషేధ శాసనోల్లంఘనదారుల వద్ద పేరుకొంటున్న డబ్బు, కండబలం మూలంగా సంఘంలో శాంతి సామరస్యాలకు భంగం వాటిల్లేందుకు అపాయకరమైన అవకాశం ఏర్పడుతోంది. సరిహద్దుల ద్వారా జరుగుతున్న దొంగ రవాణాను అరికట్టడంలో తమ సహాయ, సమర్ధనలను అందించవలసిందిగా పొరుగు రాజ్యాలను ప్రభుత్వం పదే పదే కోరడం జరిగింది. పొరుగు రాజ్యాలలో సంపూర్ణ మద్య నిషేధం లేనందున మద్యం దొంగరవాణా నిరంతరాయంగా కొనసాగింది. ఈ దొంగ రవాణా వస్తోందని, దానిని అరికట్టలేక పోతున్నామని అంటున్నారు. అరికట్టలేకపోతున్నాము కాబట్టే ఐ.ఎం.ఎఫ్.ఎల్.ని ఎత్తివేయడం జరుగుతోందని చెప్పారు. ఈరోజురాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో నక్సలైట్స్ గొడవలు జరుపుతున్న సంగతి అందరికీ తెలుసు. అలా అని వారికి ప్రభుత్వాన్ని అప్పచెపుతారా? అని అడుగుతున్నాను. ఈ గవర్నమెంట్‌కి చిత్తశుద్ధి ఉందా? అని అడుగుతున్నాను. మంచిగా పనిచేసే ఆరుగురు కమీషనర్స్‌ని మార్చారు. నలుగురు మంత్రులను మార్చారు. ఏ విధంగా ఇక్కడ మీరు మద్య నిషేధం అమలు చేయడానికి ప్రయత్నించారని అడుగుతున్నాను. పార్వతిపురంలో ఎన్నికలు జరిగే సందర్భంలో మంత్రి శ్రీ జి.ఎం.సి. బాలయోగి గారి కారులో మద్యాన్ని వారి గన్‌మెన్ ఒరిస్సా రాష్ట్రం నుంచి తీసుకురావడం జరిగింది. ఏ విధంగా వీరికి చిత్తశుద్ధి ఉందని అడుగుతున్నాను. కొంతమంది అధికారులకు రాజకీయ నాయకులకు సంబంధం ఉందని ఎక్సైజ్ కమిషనర్ శ్రీ జన్నత్ హుస్సేన్ కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో చెప్పారు. ఆ విధంగా ఆయన చెప్పినప్పుడు ముఖ్యమంత్రిగారు ఆ అధికారులు ఎవరని ఎందుకు అడగలేదని ప్రశ్నిస్తున్నాను. ఈ మద్యం వ్యాపారంలో మీకు కావలసిన వారు, కొంతమంది మంత్రులు, ఎం.ఎల్.ఎ.లు ఉండడం వల్ల మీరు కంట్రోల్ చేయలేకపోతున్నారని మనవి చేస్తున్నాను. ఈ రెండు మూడు సంవత్సరాల కాలంలో రాష్ట్రానికి వచ్చే ఆదాయం ఎవరి జేబుల్లోకి వెళ్లిందని అడుగుతున్నాను.

(అంతరాయం)

ఈ విషయాలన్నీ ముఖ్యమంత్రి గార్కి బాగా తెలుసు. ఎటువంటి చర్యలు తీసుకోకుండా వారిని కాపాడారు. రేపు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఒక్కో నియోజక వర్గానికి ఒక కోటి రూపాయలు ఖర్చు పెట్టాలని.... ఇప్పుడు ప్రభుత్వానికి వచ్చే ఆదాయం 7 వందల కోట్ల రూపాయలు

...కాంట్రాక్టర్ ఇక్కడ పెద్దవారు ...ళ్ళి ...రాం ...ళ్ళను ... ...ధాలు ఎవరి దెబ్బలకైనా ...ళ్ళిన మీరు ఇలాంటి ... ...ండి దెబ్బలు ఈ డిస్టిలరీలు ... ...

ప్రజలలో ఒక నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించి టి.డి.పి. వారు. చంద్రబాబు నాయుడుగార ఎలక్షన్స్‌లో నెగ్గారు. అప్పుడే ఎన్.టి. రామారావును వెన్నుపోటు పొడిచి, దగా చేసి, మోసం చేసి ఈ చంద్రబాబు నాయుడు తాను ముఖ్యమంత్రి అవుతారని ప్రజలు నమ్మారు. ఈ మద్యం నిషేధం వల్ల మహిళలో పాదుపులు పెరిగాయి. పేద ప్రజలంతా పొదుపు స్కీములో చేరి పొదుపు చేయడం మొదలెట్టారు. ఈ నిషేధం వల్ల ఎటువంటి గొడవలూ జరగడం లేదు. కర్మాగారాలలోని కార్మికులంతా వేళపట్టున సాయంత్రం కాగానే ఎవరిళ్లకు వాళ్లు చేరుతున్నారు. ఇంత సత్ఫలితాలనిచ్చిన ఈ సంపూర్ణ మద్య నిషేధాన్ని కావాలని ప్రజలు కోరుతున్నారు. భార్యాబిడ్డలంతా సుఖంగా, సంతోషంగా ఉంటున్నారు. అలాంటి ఈ విషయంలో సరైన కంట్రోలింగు చేయలేకపోతున్నామన్న నెపంతో మీరు తొలగిస్తున్నాం అనడం దారుణం అని నేను తెలియజేస్తున్నాను. ఈ టి.డి.పి. ప్రభుత్వం ప్రజలకు వాగ్దానాలు చేసినప్పుడు కిలో రెండు రూపాయిల బియ్యం పథకం, సంపూర్ణ మద్యపాన నిషేధం, రైతులకు 50 రూపాయలకు హార్స్ పవర్ అన్నవి అమలు చేస్తామన్నారు. ఇప్పుడు మోటార్స్ అంటూ, వాటర్ సెస్సు అంటూ రైతుల మీద 925 కోట్ల రూపాయలు సైగా ఎలక్ట్రిసిటీ ఛార్జీలు వేశారు. శ్రీ దేవెగౌడ గారిని **కూడా** వాళ్ల రాష్ట్రంలోనూ, దేశంలోనూ సంపూర్ణ మద్య నిషేధం, కిలో రెండు రూపాయల బియ్యం పథకం పెట్టమని సలహా ఇచ్చారు. అందుకు అవసరమైన నిధులను కేంద్రం నుండి తెస్తామని మనకి చెప్పారు. అయితే ఇప్పటి వరకూ వారిని ఈ విషయాలలో డబ్బులు కావాలని మన ముఖ్యమంత్రిగారు అడగలేదు. ఈ చంద్రబాబు గారు ముఖ్యమంత్రిగా అయిన తరువాత మన రాష్ట్రానికి చంద్ర గ్రహణం పట్టింది. ఎటువంటి మంచి కాలేదు. ఆలమట్టి డ్యాం వివాదం, లక్ష్మవాలా కమిషను, విద్యుత్ అభివృద్ధి కార్యక్రమాలన్నీ కూడా వెనుకబడి పోయాయి. వీరు ఎన్నికల వాగ్దానాలు చేసి వాటిని పాటించడం లేదు. మీకు చిత్తశుద్ధి ఉంటే ప్రజలలోకి నడవండి, వారి తీర్పును తీసుకోండి. ఈ విధంగా వారిని మోసం, దగా చేయకండి. మీరు ఏవో మాటలు చెప్పి తప్పుత్రోవ పట్టించకండి. ప్రజలను మహిళలను దగా చేయకండి. నేను ఈ బిల్లును ప్రవేశపెట్టవద్దని డిమాండు చేస్తున్నాను. ప్రజల తీర్పును వారి దగ్గరకు వెళ్లి తీసుకోండని తెలియజేస్తున్నాను.

శ్రీ సి హెచ్. విరల్ రెడ్డి :- అధ్యక్షా, మీరు ఆర్థం చేసుకోండి సంపూర్ణ మద్య నిషేధం గురించి ప్రజలలో మహోన్నత పోరాటం జరిగింది. మన రాష్ట్రంలో నెల్లూరు దూబగుంటలో ప్రారంభమై రాష్ట్రవ్యాప్తంగా, స్త్రీ, పురుషులు గాంధీజీ సిద్ధాంతాలను నమ్మిన వారు, దేశభక్తులు అంతా పోరాడారు సాధించుకున్నారు. కొన్ని చర్యలు తీసుకున్నారు. ఈ ఉద్యమం ప్రజా ఉద్యమంగా మారింది చట్టాన్ని సంతరించుకుంది. ఇప్పుడు అది బలహీనపడింది. మీరు ఈ [illegible] గ్రామాలలో కొన్ని [illegible] గోదావరి ఉంది. మౌలిక మార్పులు తెచ్చి గ్రామీణ స్థాయి లో [illegible] స్త్రీలతో [illegible] కమిటీలు, మండల స్థాయి కమిటీలు, జిల్లా స్థాయి కమిటీలు పెట్టి, వారికి ఎన్ని అమలు పరిచే [illegible] ఇచ్చి ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదు.

4.50 | ఈ విధంగా జరిగేది కాదు కాని వెంటనే జనరల్ ఎన్నికలు రాగానే రాజకీయలబ్ధి
సా. | కోసం ఆనాడు మద్యనిషేధం ప్రకటించారు కాని మద్యనిషేధం మన రాష్ట్రంలో ఈనాడు ఏ విధంగా అమలు జరుగుతున్నది మనం ఆలోచించవలసిన అవసరం ఉన్నది ప్రభుత్వం మద్యనిషేధం అని ప్రకటించినాగానీ ప్రజా ఉద్యమం రాలేదంటే దానిక కారణం మహిళల మీద ఉన్న ఉద్యమం బలహీనపడిపోవటమే దినిలో ఎక్సైజ్ అధికారులు వేలులుపెట్టారు కోట్లాది రూపాయలు ఆస్తులు సంపాదించారు పోలీసువారు చేతులు పెట్టారు వారు కూడా బాగా ఆస్తులు సంపాదించారు ఈ మద్యనిషేధాన్ని వీరంతా ఈ విధంగా ఉపయోగించుకున్నారు నేను వారిని నిందించటం లేదు కొంతమంది రాజకీయ నాయకులు కూడా ఈ మద్యంలో ఏహారం జరుపుతున్నారు నేను వారి పేర్లు చెప్పదలుచుకోలేదు ఉన్నతమైన పదవులలో ఉన్నవారు ఈ మద్యం వ్యాపారంలో పాల్గొన్నారు అది గమనించవలసిన అవసరం ఉన్నది గ్రామీణ ప్రాంతాలలో దీనివలన ఈనాడు ఒక శక్తివంతమైన మాఫియా గ్యాంగ్ తయారైనది దీనిని మనము అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నది ఎవరైతే నైతికి విలువల గల పార్టీలుగా ఉన్నారో వారిక ప్రమాదకరమైన పరిస్థితి ఈనాడు మన యొక్క గ్రామీణ ప్రాంతాలలో ఉంది శక్తివంతమైన మాఫియా గ్యాంగ్‌వారు ఈనాడు కోట్లాది రూపాయల మద్యం బిజినెస్ నడిపిస్తున్నారు దానిని అరికట్టే శక్తి ఈ ప్రభుత్వమునకు లేదు ఎవరైతే మద్యనిషేధం కోసం పార్టీపరంగా పనిచేశారో, ఉద్యమాన్ని నడిపించారో వారికి ఈనాడు మాఫియా గ్యాంగులవలన ప్రమాద పరిస్థితులున్నాయి దీనిని గమనించాల్సిన అవసరం ఉన్నది మాఫియా గ్యాంగ్‌లను అరికట్టే శక్తివంతమైన చట్టాలు లేవు, విధానాలు లేవు చిత్తశుద్ధితో చట్టాలు చేసి చర్యలు తీసుకొన్నట్లయితే ఈనాడు ఈ మాఫియా గ్యాంగులు వచ్చేవి కావు అప్పుడు గ్రామీణ ప్రాంతాలలో ఈ మద్యనిషేధం సక్రమంగా అమలు జరిగేది ఈనాడు ఈ ప్రభుత్వం మద్య నిషేధాన్ని అమలు జరపదని అంటే కాదు, ఇందుకు ప్రజా ఉద్యమం కావాలి ప్రజా ఉద్యమం ముందుకు పోవాలి మద్యనిషేధం కోసం ఏ పోరాటాలు, ఉద్యమాలు చేశామో అవి ముందుకుపోయిన నాడే గ్రామీణ ప్రాంతాలలో మద్యం సక్రమంగా అరికట్టగలము అప్పుడే అది బలహీనపడుతుంది ఈ పరిస్థితులు గమనించవలసిన అవసరం ఉన్నది గ్రామీణ ప్రాంతాలలో ఒక్క మద్యమే కాదు, గుడుంబా మరియు సారా ఉంది దీనిని ఎవరు అరికడతారో, దేవుడే అరికడతారో మనము చెప్పే పరిస్థితిలో లేము వేలాది లీటర్లు ఈనాడు దిగుమతి అవుతున్నాయి లక్షలాది లీటర్లు ఒక ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి పోతూ ఉంది. అధికారులు అరికట్టడం లేదు దీనివలన రైతులు, బీద ప్రజల యొక్క ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తుందని గుర్తుంచుకోవాలి ఇది కల్తీసారా ఇది చాలా ప్రమాదకరమైనది దీనిని ఎవరైనా అరికడతారా? విచ్చలవిడిగా ఇది దొరుకుతోంది, విక్రయిస్తున్నారు మన పొరుగు రాష్ట్రాల నుండి వేలాది లీటర్లు ఈనాడు దిగుమతి అవుతోంది లంచగొండి అధికారులు, అవినీతి అధికారులు, ఎక్సైజ్‌వారు, పోలీస్‌వారు ఈ దిగుమతిని అరికట్టలేకపోతున్నారు రాజకీయ నాయకులు కూడా దీనిలో ఇన్‌వాల్వ్ అయ్యారు అందుకే ఈనాడు మద్యనిషేధం

శ్రీ ఎ వెంకటేశ్వరరావు :- అధ్యక్షా ప్రభుత్వం ఈనాడు తీసుకొచ్చిన ఈ బిల్లుపై ప్రారంభంలోనే మేము డివిజన్ కోరాం ఇది ఏ రకంగా కూడా సమర్థించటానికి వీలులేదు దీనికి అవకాశం ఇవ్వకుండా మాకు అధికారం ఇచ్చారని దీనిని ప్రవేశపెట్టటం, అయినా మాకు ఉన్న అభిప్రాయాలు మాకు ఉన్నాయి మద్యం అనేది ఒక సోషల్ ఈవిల్ దీనికి వ్యతిరేకంగా ఏ ప్రభుత్వం ముందు చొరవ తీసుకోలేదు ప్రజలే చొరవ తీసుకున్నారు నెల్లూరు జిల్లా మొత్తం స్థంభించిపోయింది దాని ఆదర్శాన్ని ఎన్ని జిల్లాలకు ప్రాంతాలకు తెలుగుదేశం పార్టీ, అన్ని పార్టీలు దీనిని భుజాన వేసుకున్నాయి కాంగ్రెసు గవర్నమెంటు ఆనాడు ఉన్నది ఎత్తిడి చేసాము ప్రజలు ఉవ్వెత్తు లేచారు ప్రజలపై కేసులు పెట్టినా పోరాడారు ప్రభుత్వం ఇప్పుడు ఈ మద్య నిషేధం అమలు కావటం లేదని అమలుకానందున అది ఎందుకని చెప్పటం సరికాదు మొట్టమొదట రోజులో సుమారు 70 మంది గ్రామ సీమలలో త్రాగటం మానేశారు కమిటీలు మీరు వేశారు నా సహచర శాసనసభ్యుడు ఒకతను చెప్పటం జరిగింది గ్రామ సీమలలో ప్రత్యక్షంగా పాల్గొన్న వారివరు కమిటీలో సభ్యులుగా లేరని ఎవరైతే ఉపన్యాసాలకు పరిమితమయ్యారో వారినే వేయటం జరిగిందని చెప్పటం జరిగింది ప్రత్యక్షంగా అరికట్టడానికి వారిని ఫాగస్వాములను చేయకుండా మీరు ఆ రకంగా కమిటీలు వేసారు ఇది కాదనలేని సత్యం

5.00 | ఇది యదార్థం, కాదనలేని సత్యం, తరువాత మీరు దబ్బుల్లేవని, దుర్వ్యాపార
నా. | నిషేధాన్ని అమలు చేయడం వల్ల, రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వడం వల్ల 2500 కోట్ల రూపాయల భారం అదనంగా పడుతుందని చెప్పి కొన్ని రకాలయిన పన్నులు పెంచారు, బియ్యం పెంచారు, కరెంట్ ఛార్జీలు పెంచారు, ఇవన్నీ పెంచి తిరిగి ఎక్కడిక వచ్చామంటే భూమి గుండ్రంగా ఉందన్నట్లు మళ్లీ మద్యనిషేధం సడలింపుకు వస్తున్నాము. రేపు పొద్దున ఇచ్చే బియ్యానికి ఎసరు రాదని గ్యారంటీ లేదు. మీకు అనేక సందర్భాలలో చెప్పాము. అనేక వనరులు మన రాష్ట్రానికి ఉన్నాయి. వాటిని సమీకరించుకొండి, అడవాళ్లు ఈ ముఖ్యమంత్రి గారిక ధన్యవాదాలు తెలియజేసారు. మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చాయి. దానితో పాటు ఆస్తిపైన హక్కు కల్పించారు. దానికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజున అదే మహిళలు విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చెస్తున్నారు. హైదరాబాదులో అయిదారు చోట్ల తీవ్రమైన లారీఛార్జీలు జరిగాయి. స్వాతంత్ర్య సమరయోధురాలు శ్రీమతి మల్లు స్వరాజ్యం గారికి దెబ్బ తగిలింది. ఆమెతో బాటు ఇతర స్త్రీలకు కూడా దెబ్బలు తగిలాయి. వారిని తీసుకొని వెళ్లి పోలీసు స్టేషన్లలో పెట్టారు. మేము చెప్పిన ప్రత్యామ్నాయ వనరులను సమీకరించుకుంటే దీనిని తప్పనిసరిగా అమలుపరచడానికి అవకాశముంటుంది. తమరు పరిశీలించినట్లయితే, ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి గురించి నెను పెద్ద పెద్ద మాటలు చెప్పను గాని, అమలు జరిపే తీరునే నేను శంకిస్తున్నాను. మీరు మొదట శాసనసభలో ఈ రకమైన వాటిని తీసుకువచ్చి బజారులో పడేసిన తరువాతనే విచ్చలవిడి సారా వ్యాపారం సాగింది. అంతకుపూర్వం గ్రూపుల్లో బాగానే అమలు జరుగింది. మా జిల్లాకు చెందిన మంత్రిగారు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారితో కలిసి నేను నా నియోజకవర్గంలో పర్యటన చేశాను. నాలుగు మండలాలలో ఖచ్చితంగా అమలు జరిగింది. శాసనసభ్యుడు బాధ్యత తీసుకున్నారు. పోలీసు డిపార్ట్‌మెంట్ కూడా బాధ్యత తీసుకుంది ఇటీవలనే కంపు కంపు అయ్యింది. దీనికి కారణమెవరో గుండెల మీద చేతులు వెసుకొని ఆలోచిద్దాము. దీనిని అమలుపరచడంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించడం లేదు. ఏ రకంగా ప్రయత్నం చెశామని అడుగుతున్నాను. అనేక చోట్ల మహిళలు మాకు దెబ్బలు తప్పాయి, మేమిద్దరం కష్టపడి పనిచెసి నాలుగు మెతుకులు తింటున్నామని భావిస్తున్న రోజుల్లో దీనిని సడలించడానికి ఒక రకమయిన పునాది వేశారు. మీరు పన్నులు వేసి కూడా తిరిగి దీనిని ప్రవేశపెట్టడం ఏ రకంగాను న్యాయం కాదు, సహేతుకం కాదు. ప్రక్క రాష్ట్రాలు ఇదివరకు మన దృష్టిలో లేవా? ఈ చట్టాన్ని పాస్ చేయడంలో మేము భాగస్వాములం కాదలచుకోలేదు. దీనిలో మేము పాల్గొనము. దీనికి అమెండ్‌మెంట్స్ ఇస్తే గొంగట్లో అన్నం పాసి వెంట్రుకలను ఏరుకున్నట్లుంటుంది. అందువల్ల దీనిని అవ్-కండిషనల్‌గా ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని మా పార్టీ తరుపున చెబుతున్నాను. ఇది ఏరకంగాను గౌరవం కాదు. ముఖ్యమంత్రి గారిని మహిళలు శ్లాఘిస్తూ కరపత్రాలు వేశారు. ఏ ప్రభుత్వం చేయలేని దానిని మీరు చేశారు, మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. వారు పదవులలోకి వచ్చేటట్లు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి మహిళలకు ఆస్తి హక్కు తీసుకువచ్చింది. ప్రజలు

మిమ్మల్ని గెలిపించారు. నేను ముఖ్యమంత్రి గారికి మరొకసారి హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మనం ఆనాడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిగ్గదీశాం. డబ్బులు తగ్గాయనే కదా పన్నులు ఎక్కువ చేసింది. ఆ డబ్బును ఎందుకు వసూలు చేయలేకపోయారు? రాష్ట్రంలో అనేక రకాల ఆర్థిక వనరులున్నాయని చెప్పాం. ఖనిజ సంపద ఉంది. భూ సంపద ఉంది. వాటిని సక్రమంగా అమలు పరిస్తే కావలసిన డబ్బు వస్తుంది. దీని తరువాత ఇంకొకటి పోదని గ్యారంటీ లేదు. ఈ అవకాశం ఇచ్చిన తరువాత మిగతా వాటిని కూడా చేయరని గ్యారంటీ లేదు. దీనిలో మేం భాగస్వాములు కాదలచుకోలేదు. దీనిని ఖచ్చితంగా ఉపసంహరించుకోవాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తూ, ఇది చట్టం కావడానికి వీలులేదని ఎంతో బాధతో చెబుతున్నాను. దీనిలో మేం ఎంత దూరమైనా పోవడానికి సంసిద్ధంగా ఉన్నామని మీతో మనవి చేస్తూ, దయచేసి ఇప్పటికయినా ఆలోచించి, ఉపసంహరించుకోండి.

శ్రీ పి. రామయ్య :- ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోమని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

(సి.పి.ఎం. సభ్యులు తమ స్థానాల నుండి స్పీకర్ పోడియం దగ్గరకు వచ్చి మాట్లాడసాగారు)

శ్రీ డి. రాజగోపాల్ :- ప్రజలకు మంచిది, రాష్ట్రానికి మంచిది, దీనిని ఉపసంహరించుకోవాలి.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- ఈ బిల్లును ఉపసంహరించుకోవాలి. చాల సలహాలు ఇచ్చాము. వాటిని అమలు చేయండి.

శ్రీమతి పి. భారతి :- రాష్ట్రంలో మూడున్నర కోట్ల మంది మహిళలున్నారు. వారికి న్యాయం చేయడానికి ప్రభుత్వం ఈ బిల్లును ఉపసంహరించుకోవాలి. మహిళల హక్కులను కాపాడాలి.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- ప్రభుత్వం తన వాగ్దానాలను నిలబెట్టుకోవాలి. బిల్లును ఉపసంహరించుకోవాలి.

శ్రీమతి పి. భారతి :- ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా అమలు చేయాలి. వారికి అన్యాయం చేయకూడదు.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- పేదవారి బ్రతుకులను చీకటి చేయకండి. వారి జీవితాలను నాశనం చేయకండి. ముఖ్యమంత్రి గారు తమ వాగ్దానాలను విలబెట్టుకొని ఈ బిల్లును ఉపసంహరించుకోవాలి.

శ్రీమతి పి. భారతి :- ఆడవాళ్ల జీవితాలు కాస్త బాగుపడ్డాయి. వారిని గౌరవంగా బ్రతకనివ్వండి. వారి జీవితాల్లో వెలుగును దూరం చేయకండి.

(At this juncture the slogan "withdraw bill' was raised by the C.P.I.(M) party members)

(Interruptions)

Mr. Deputy Speaker :- Please let the debate go on. Resume your seats.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, బోడేపూడి వెంకటేశ్వరరావు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సి.పి.ఎం. సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. నేను మిమ్మల్ని కోరేది ఒకటే మీ అభిప్రాయాలు మీరుచెప్పారు సి.పి.ఐ. వారు చెప్పారు. అదే విధంగా బి.జె పి వారు మిగిలిన వారు ఉన్నారు, వారిని చెప్పనివ్వండి, నా అభిప్రాయం కూడా వినండి ప్రజాస్వామ్యంలో ఎన్నో పద్ధతులున్నాయి అన్ని పద్ధతుల్లో చేసుకోవచ్చు కాని మీరు మాట్లాడిన వెంటనే ఇంకెవరూ మాట్లాడకూడదని, రిప్లై ఇవ్వకూడదని అంటే మాత్రం సమంజసం కాదు. ఆలోచించమని కోరుతున్నాను.

(అంతరాయం)

5.10 సా॥ శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంలో హౌస్ డిసార్డర్‌కు లోనైంది.

(సి.పి.ఐ.(ఎం). సభ్యులు పోడియం ముందు నిలబడి నినాదాలు చేశారు)

(మిస్టర్ స్పీకర్-అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి :- సార్, ప్రజల మనోభావాలను రక్షించాలి. రాష్ట్ర ప్రజలను మహిళను అభిమానించాలి ఈ బిల్లును ఉపసంహరించుకోవాలిసార్. ప్రభుత్వానికి డబ్బులు రావాలంటే అనేక మార్గాలున్నాయి సార్.

శ్రీ డి. రాజగోపాల్ :- సార్ మా హక్కులను కాపాడాలి. ఈ బిల్లును ఉపసంహరించుకోవాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంలో...

మిస్టర్ స్పీకర్ :- అందరూ మాట్లాడిన తర్వాత మీకు నచ్చిన విధంగా మీరు కూడా ప్రొటెస్ట్ చేయవచ్చు. ఈ విధంగా కాదు. యిందాక మీ లీడర్‌గారు చాలా స్పష్టంగా చెప్పారు He told many good things. But you are acting quite opposite to what he had said.

శ్రీమతి పి. భారతి :- మేము ప్రభుత్వానికి మిత్రులుగా చెప్పాం. ఈ బిల్లును ఉపసంహరించుకోవాలి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- అందరూ మాట్లాడిన తర్వాత మీకు నచ్చిన విధంగా ప్రొటెస్ట్ చేసుకోవచ్చు.

(అంతరాయం)

శ్రీ జక్కా వెంకయ్య :- బిల్లును ఉపసంహరించుకోండి. మహిళా ప్రయోజనాలను కాపాడాలి.

శ్రీమతి పి. భారతి :- మద్యపాన నిషేధ సడలింపు బిల్లును ఉపసంహరించుకోవాలి. కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంటున్న పరిస్థితిని మీరు కూడా ఎదుర్కొంటారు. ఓటర్ హక్కులను కాపాడాలి

(అంతరాయం)

శ్రీ డి. రాజగోపాల్ .- ఎన్నికల ముందు ఎందుకు వాగ్దానాలు చేశారు.

శ్రీమతి పి. భారతి :- భవిష్యత్తులో ఏ పార్టీ ప్రణాళికను ప్రజల నమ్మరు, మీరు ఈ విధంగా చేస్తే ప్రజలు నమ్మరు.

మిస్టర్ స్పీకర్ :- అందరూ మాట్లాడిన తర్వాత మీరు ప్రొటెస్ట్ చేయండి. ప్లీజ్. డోంట్ స్టాప్ ప్రొసీడింగ్స్. లెట్ అదర్ మెంబర్స్ స్పీక్. యిప్పటి వరకు సిద్ధాంతాల గురించి చెప్పారు. మీరు చెప్పిన సిద్ధాంతాలకు మీరే వ్యతిరేకం. At this juncture, I do not allow such things, Please resume your seats.

శ్రీ డి. రాజగోపాల్ :- ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని రిక్వెస్ట్ చేస్తున్నాం సార్. దీన్ని ఉపసంహరించుకోవాలి.

మిస్టర్‌స్పీకర్ :- వెంకయ్యగారు, వెంకటేశ్వరరావుగారు, అందరూ మాట్లాడిన తర్వాత ప్రొటెస్ట్‌చేయండి. మిగతా సభ్యులు మాట్లాడనివ్వండి.

(సి.పి.ఐ.(ఎం) సభ్యులు శ్రీ బి. వెంకటేశ్వరరావు, శ్రీ జక్కా వెంకయ్య, శ్రీ డి. రాజగోపాల్, శ్రీ ఎన్. నర్సింహారెడ్డి, శ్రీమతి పి. భారతి, శ్రీ జె. రంగారెడ్డి, శ్రీ పి. రామయ్య, శ్రీ కె బొజ్జి శ్రీ ఎస్. వెంకటవీరయ్య, శ్రీ కె. రాములు స్పీకర్ పోడియం ముందు బైఠాయింపు చేశారు)

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- సార్, హౌస్ ఆర్డర్‌లో లేదు. తీసుకురావడానికి పెద్దలు వెంకటేశ్వరరావు గారికి పలహా యివ్వవలసిన అవసరం లేదు. యింతకు ముందు డిప్యూటీ స్పీకర్ గారు వున్నప్పుడు మా అభిప్రాయాలను చెప్పమంటే, మేము అభిప్రాయాలను చెప్పడం జరిగింది. మేము అన్నీ నీతి కథలుగానే చెప్పడం జరిగింది. అదే పరిస్థితి యిపుడు పునరావృతం కావడానికి దారితీస్తోంది. దయచేసి వాళ్ల సీట్లలో కూర్చుంటే మేము కూడా మాట్లాడతాం. తర్వాత అందరం కలసిఒకేసారి వాకౌట్ చేస్తే బాగుంటుంది. అపోజిషన్‌లో సాంద్రత ఎక్కువ చూపించవలసిన అవసరం లేదు.

Mr. Speaker - I will request the Hon'ble Members to take their seats first. If they want to discuss, they do participate, otherwise, they can allow the other Members to speak.

Sri P. Ashoka Gajapathi Raju - Sir, I want to appeal through you to the Hon'ble Members to take their seats. Sir, in my life I never thought that I would be compelled to move a motion against Sri Venkateswara Rao Garu ఫ్లోర్ లీడర్ బోడేపూడి వెంకటేశ్వరరావుగారు నా తండ్రి లాంటి వ్యక్తి. సేమ్ ఏజ్ గ్రూప్. In my life time, I never thought that I would have to face this situation.

శ్రీ జక్కా వెంకయ్య :- ఫాదర్ లాంటి వ్యక్తికి కోపం వచ్చేలా మీరు చేయకూడదు.

(Interruprions)

శ్రీ జక్కా వెంకయ్య :- తండ్రికి కోపం వస్తే తిడతారు.

5.20 సా॥ **Sri P. Ashok Gajapathi Raju** :- Through you, I appeal to the Hon'ble Members to resume their seats and make this House to reflect a vibrant democracy in our State.

శ్రీ కె. బాపిరాజు :- అధ్యక్షా, లెజిస్లేటివ్ ఎఫెయిర్స్ మినిస్టరుగారు అప్పీలు చేసినట్లు తమద్వారా సోదరులకు నేను కూడా అప్పీలు చేస్తున్నాను. తప్పనిసరిగా మేము కూడా ఈ బిల్లును అపోజ్ చేస్తాం వారే కాదు. మేమే కాదు, నైతిక విలువలు వున్న ఎవరైనా సరే దీనిని వ్యతిరేకించవలసిందే. అయితే బోడేపూడి లాంటి వారికి సలహా ఇవ్వడానికి నేను సాహసించను. అందువల్ల వారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. డెమొక్రటిక్‌గా అందరం కష్టసుఖాలు చెప్పుకొందాం. అందరం సహకరించి వారి మాటలు వింటే అది ప్రజాస్వామ్యబద్ధంగా బాగుంటుందని ప్రాధేయపడుతున్నాను తప్ప దీనిని సలహాగా భావించవద్దు. విద్యాసాగర్‌రావుగారు నాకు నాలుగు సార్లు చెపితే విన్నాను కాని నేనే మీకు సలహా చెప్పే అవకాశం వస్తుందని అనుకోలేదు.

(సభలో నవ్వులు)

నవ్వేసి ఎగబెడతారు మీరు పెద్దలు దయచేసి నా మాట విని సభకు సహకరించాలని కోరుతున్నాను. మీతోపాటు మేమూ ఉన్నాం. ఈ బిల్లును వ్యతిరేకించి తీరుతాం, మీ వెనకాలే ఉంటాం. ఆయన స్నేహం వదిలిపెట్టి ఇప్పటినుంచైనా కలిసివుందాం.

(సభలో నవ్వులు)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- అధ్యక్షా, నాకు కూడా ఇంత త్వరగా అవకాశం వస్తుందని అనుకోలేదు ఇలా చెప్పడానికి.

(సభలో నవ్వులు)

ఎన్టీఆర్ ఆశయాలకు విరుద్ధంగా ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు నేను ఉదయం, ఇప్పుడు కూడా రెండుసార్లు ఆవేశపడ్డాను. ఆ సమయంలో పూజ్యులు, మా అందరికీ ఆదర్శమూర్తులు అయిన వెంకటేశ్వరరావుగారు అంటే అందరికీ గౌరవం ఉంది. అందువల్ల వారు చెప్పిన మీదట నేను తిరిగి నా సీట్లోకి వచ్చి కూర్చోవడం జరిగింది. ఇందాక ఈ బిల్లును ప్రవేశపెట్టకూడదనే దాని మీదే నేను కూడా గోడవ చేయడం జరిగింది. వారు చెప్పిన మీదటే తిరిగి నా సీట్లోకి రావడం జరిగింది. అదే విధంగా ఇప్పుడు ఇద్దరు ఫ్లోర్ లీడర్స్ మాట్లాడిపోయారు. వారు ఏం చెపుతారో తెలుసుకొని అందరం కలిసి మూకుమ్మడిగా ఈప్రభుత్వం మీద తిరుగుబాటు చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. దయచేసి పెద్దలు సహకరించాలని కోరుతున్నాను.

Sri Asaduddin Owaisi :- Speakr Sir, as we have to utilise the opportunity to speak, through you I request the same thing what all the Hon'ble Members have said.

శ్రీ వి.హెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, నా మూడు టర్మ్‌లో ఎవ్వరూ కమ్యూనిస్టులకి సలహా చెప్పే ఇలాంటి అవకాశం కలగలేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- Your leader has already appealed.

(At this stage Sri J. Venkaiah consulted Sri B. Venkateswara Rao) No consultation is allowed in the well of the House. If the consultation is to resume your seats then it is O.K.

శ్రీ వి.హెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ఇది అప్రజాస్వామిక వర్ధతి. కేంద్ర ప్రభుత్వానికీ, రాష్ట్ర ప్రభుత్వానికీ సలహా చెప్పేవారు వీరు. కాని ఇప్పుడు ఈ విధంగా ఒకరు చెప్పే అవకాశాన్ని రాకివ్వకుండా చేయడం సమంజసం కాదు. ప్రాబ్లెమ్ చేయాలనుకొంటే వాకౌట్ చేయవచ్చు. కాని ఇలా కార్యక్రమాలను స్తంభింపజేయడం సరైన వర్ధతి కాదు. కాబట్టి మీ ద్వారా బొడేపూడి గారికి మనవి చేసేది ఏమిటంటే వారంత సీట్లలో కూర్చోవాలి, లేదంటే వాకౌట్ అయినా చేయండి. అధ్యక్షా, ఈ పరిస్థితి ఎన్నడూ రాలేదు. ఈ వేళ అన్ని అనుకోని వర్ధతిలో జరుగుతున్నాయి. ఒకరికి ఇంకొకరు చెప్పే పరిస్థితి..

మిస్టర్ స్పీకర్ :- విఠలరెడ్డిగారూ మీ అభిప్రాయం...

(ఈ సందర్భంలో శ్రీ వి.హెచ్. విఠలరెడ్డిగారు మాట్లాడేందుకు విముఖతను ప్రకటించారు)

మెన్బర్ స్పీకర్ :- అప్పీలు చేసేవారంతా ఒక్కొక్కరు వచ్చి ఇక్కడ కూర్చుంటే ఫైర్ ఏం చేస్తుంది...

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, ఈ ప్రభుత్వం పది కాలాల పాటు నిలబడాలని కోరుకొనే వాళ్లలో మేము మొదట ఉన్నాం. ఈ ప్రభుత్వం తీసుకొన్న చర్యలను మేమంతా సమర్థించాం. ఈ ప్రభుత్వం పది కాలాల పాటు నిలవాలంటే ముందు ఈ బిల్లును ఉపసంహరించుకోవాలనేది మా కోరిక. అందుకే ఇంత బాధాకరమైన విషయం తీసుకొన్నామని చెపుతున్నాను. ప్రతిపక్ష వాయకులు మాట్లాడితే మాకు అభ్యంతరం లేదు.

(Interruptions)

Mr. Speaker :- Please take your seats.

(Interruptions)

Please Nagender we should appeal to the Members to resume their seats. Let us first put the House in order then we can discuss the issue. I fyou want to appeal to them then I will permit you. I also request the Members who are in the well of the House to resume their seats and allow to other Members to speak on the subject.

శ్రీ పి. పురుషోత్తమరావు :- అధ్యక్షా, అనేకసార్లు మేము పొడియంలోకి పోయినప్పుడు పెద్దలు వెంకటేశ్వరరావుగారు మాకు అనేకసార్లు నలహా ఇచ్చారు. మీ మీ సీట్లకు వెళ్లి కూర్చోండని నలహా ఇచ్చేవారు. నేను మనవి చేసేది ఏమిటంటే ముందు మీ సీట్లకు వెళ్లి కూర్చోండి, తరువాత ప్రాబ్లెమ్ చేయవచ్చు అని వారు మాకు నలహా ఇచ్చేవారు కాబట్టి దయచేసి పెద్దలు వెంకటేశ్వరరావుగారు ఆలోచన చేసి కూర్చోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, బోడేపూడి గారిని ఇప్పటికి రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇంతకుముందు వేరే సభ్యులు పొడియంలోకి వచ్చినప్పుడు వారే నలహా ఇచ్చారు. అప్పుడు విఠలరెడ్డిగారు కూడా చెప్పారు కాని ఇప్పుడు వారు ఏమీ మాట్లాడడం లేదు. మాట్లాడు అనివారు (విఠలరెడ్డిగారు) చెయ్యి కూడా ఊపుతున్నారు. అందరూ న్యాయం ప్రకారం పోతే ప్రజలు కూడా అప్రిషియేట్ చేస్తారు. ప్రజాస్వామ్యంలో తగిన రీతులు ఉన్నాయి. మీరు మిత్రపక్షంగా ఉన్నారు కాబట్టి మమ్ములిన్ సపోర్ట్ చేయమని నేను కోరడం లేదు. మీ వద్దతిలో మీరు ప్రాబ్లెమ్ చేయండి, కాదనడం లేదు. మిగతావారు చెప్పేది కూడా వినండి, లేకుంటే ప్రజలు అపార్థం చేసుకుంటారు. మీరు డెమొక్రటిక్‌గా ఏం చేయాలో అన్ని విధాలుగా ప్రాబ్లెమ్ చేయవచ్చు అని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయంలో నేను మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం పది కాలాలపాటు నిలబడాలంటే ఈ బిల్లును

తేవడాన్ని మానుకోండి. మీరు సభా నిబంధనల ప్రకారం మాపై ఏం చర్య తీసుకొన్నా మాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబువాయుడు :- నేను బోడేపూడి గారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక్కొక్కరికి ఒక్కొక్క రకమైన వ్యూస్ ఉంటాయి. నేను కాదనడం లేదు. జ్యోతిబసుగారు ఈ మధ్యన మన రాష్ట్రంలో ఏ మాట్లాడారో మీరు చూశారు. ఆయన మీ పార్టీనే, సీనియర్ పాలిట్ బ్యూరో మెంబర్. ఆయన కూడా చెప్పారు. ప్రొహిబిషన్ పాలసీ దేశంలోనే కాదు ప్రపంచంలో కూడా ఇంప్లిమెంట్ కాలేదు. ఇది వాస్తవం.....

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్ :- మొత్తం దేశంలోనే పెట్టండి, మన రాష్ట్రంలోనే కాదు...

Mr. Speaker - Please Nagender now the issue before the House is how to appeal to the Members to resume their seats. Let us first put the House in order then we can debate the issue. If you desire to appeal to them, I will permit you.

శ్రీ ఎన్. చంద్రబాబు వాయుడు :- కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ వారు పరిపాలిస్తున్నారు. కొన్ని రాష్ట్రాలలో బి.జె.పి. వారు పరిపాలిస్తున్నారు. సి.పి.ఎం. వారు కొన్ని రాష్ట్రాలలో పరిపాలిస్తున్నారు. వేరు వేరు రాష్ట్రాలలో వేరు వేరు పార్టీలవారు గవర్నమెంట్స్ రన్ చేస్తున్నారు. ఎక్కడ ఏ పాలసీని ఇంప్లిమెంట్ చేస్తున్నారో మనం చూస్తున్నాం. డెమొక్రసీలో ఎవరైనా సిద్ధాంతపరంగా ప్రొటెస్ట్ చేయవచ్చు. చేయవద్దని కోరడం లేదు. కాని నేను కోరేది ఒకటే. అందరినీ మాట్లాడనివ్వండి. తరువాత మీరు ఏ విధంగా ప్రొటెస్ట్ చేస్తారో చేయండి ప్రజలు అర్థం చేసుకొంటారు. కాని వీళ్ళు చెప్పడం, ఇంకో విధంగా ప్రవర్తించడం బాగుండదేమో అని మనవి చేస్తున్నాము.

శ్రీ బి. జీవన్‌రెడ్డి :- దేశం మొత్తం మీద పెట్టండి అని ఇదే సభలో ముఖ్యమంత్రి గారు అన్నారు.....

Mr. Speaker :- I once again request the Hon'ble Members who are in the well of the House to take their seats and allow othr Members to speak on the subject.

(ఇంటరప్షన్స్)

5.30 పిఎ | This is not good Bodepudi Venkateswara Rao Garu. The time is over and the other Members have to speak.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- మేము ఏమీ అభ్యంతరం పెట్టడం లేదు. బిల్లు తేవడానికి వీలులేదని చెప్పాము. సభానిబంధనల ప్రకారం చర్య తీసుకుంటే సిద్ధంగా వున్నాం.

Mr.Speaker :- Then we cannot help, we cannot do the business.

Sri P. Ashok Gajapathi Raju :- This is rather very painful. Please resume your seats, let us conduct this House. Let all views come out. In a democracy one is bound to agree and one is bound to disagree. Let us go ahead with the business of the day, let us complete it. Please resume your seats. తమద్వారా సి.పి.ఎం. మెంబర్సుకు, ఫ్లోర్ లీడరు గారికి ప్రార్థిస్తున్నాను. Let us set up democratice practices. వెంకటేశ్వరరావుగారు అప్పీలు చేయడంలో అనహజం ఏమీ లేదు. అప్పీలు చేయడం న్యాయమే. బిల్లు చర్చకు రాకూడదని మాత్రం నిరసన తెలియచేస్తున్నా సభా నిబంధనల ప్రకారం చర్య తీసుకోండి కట్టుబడి వుంటాం అంటున్నారు. అలా కోరడం న్యాయమే. అందుకు సమన్యలేదు.

Mr. Speaker :- Please move motion. Let us not test our patience.

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు :- చాలా బాధగా వున్నది సార్, నా జీవితంలో మానసికంగా కృంగిపోతున్నాను.

శ్రీ పిహెచ్. విద్యాసాగరరావు :- సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు వున్నాయి. సమయం వృధా పోతున్నది. శ్రీ అశోక్‌గజపతి రాజు గారికి శ్రీ బోడివూడి వెంకటేశ్వరరావు గారి మీద చర్య తీసుకోవడానికి వారికి గుండె ధైర్యం గాని, మనో ధైర్యం గాని సరిపోవడం లేదు. ఏదో నిర్ణయం తీసుకుంటే ముఖ్యమంత్రి గారే తీసుకోవాలి.

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు :- మానసికంగా కృంగిపోతున్నానని తమరికి మనవి చేస్తున్నాను. నా జీవితంలో అనుకోలేదు.

మిస్టర్ స్పీకర్ :- ఏమి అనుకోలేదు.

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు :- నాకు యీ పరిస్థితి వస్తుందని..

శ్రీ పిహెచ్. విద్యాసాగరరావు :- యీ పరిస్థితి అంటే ధారుణమైన పరిస్థితి కాదు. డెమొక్రటిక్ ప్రాసెస్. మంత్రిగారు బాధపడితే రాష్ట్ర ప్రభుత్వమే పీక్ అవుతుంది.

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు :- మిత్రులు శ్రీ విద్యాసాగరరావుగారికి ...I do not want to go into that. It is very, very painful but I ought to do my duty, we have to do it. I thank Mr. Vidyasagara Rao Garu for telling me to do my duty. I will do my duty. అయన అలాగే సెలవు ఇచ్చారు గనుక ఆ మనోధైర్యంతో.....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. కోదండరెడ్డి :- యీ బిల్లు శాసనసభలో పెట్టడం మా పార్టీ వైపు నుంచి నోటీసు యిచ్చాం. పెద్దలు బోడేపూడి వెంకటేశ్వరరావుగారు ఒక సూచన చేశారు. దీనిపై డివిజన్ కావాలని అడిగారు. తెలుగుదేశం శాసనసభ్యులు తప్పిస్తే మిగతావారందరూ ఏకాభిప్రాయానికి వచ్చి ఆ సూచనకు అంగీకరించాము మేము అప్పుడే అనుకున్నాము. ఏ ప్రకారం డివిజన్ అడుగుతున్నారని. అడిగే అవకాశం లేకపోయినా వారితో ఏకీభవించాము. ఇంకా మా అభిప్రాయాలు చెప్పవలసి ఉంది. అయితే పెద్దలు వెంకటేశ్వరరావు గారితో మనవి చేస్తున్నాను. మాకు ఎప్పుడు కూడ చాలా సందర్భాలలో మంచి సలహాలు ఇచ్చారు. వారి సలహాలు పాటించాము. అయితే మా పార్టీ పక్షాన మేము కూడా మనవి చేస్తున్నాను. యిది రాష్ట్ర ప్రజలకు సంబంధించిన చాలా సున్నితమైన సమస్య. యీ సున్నితమైన సమస్య విషయంలో ప్రతిపక్షం పట్ల బాధ్యత వున్నది. మేము మా అభిప్రాయాలు చెప్పవలసిన అవసరం వున్నది. దానిపై ప్రజలు తెలుసుకుంటారు. ప్రజాప్రతినిధులు అనేది అన్ని పార్టీలకు సంబంధజంచింది. ఈ సందర్భంగా అందరికి మాట్లాడే అవకాశం కలగాలి. కాబట్టి, మనఃపూర్వకంగా మనవి చేస్తున్నాను. మీరు మీ స్థానంలో కూర్చోండి. అన్ని రాజకీయ పార్టీల నుంచి విన్న తరువాత ఏ రాజకీయ పార్టీల ప్రతినిధులు మార్గాలున్నాయో వాటిని అవలంభించవచ్చు. దయచేసి తమ స్థానంలోకి వస్తే బాగుంటుంది.

Mr. Speaker :- I once again appeal to you to resume your seats.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- ముఖ్యమంత్రి గారు వినాలి. ఫ్లోర్ లీడర్స్ విజ్ఞప్తి పట్టించుకోవాలి. ఫ్లోర్ లీడర్సు ఎనౌన్సు చేసినట్లుగానే, గత్యంతరం లేని పరిస్థితుల్లో యీ నిర్ణయం తీసుకున్నాము. మేము తీసుకున్న నిర్ణయం ప్రకారం వెనక్కుపోము. సభా నిబంధనల ప్రకారం ఏ చర్య తీసుకున్నా బాధ్యులం.

Sri P. Ashok Gajapathi Raju :- With great pain, under sub rule(2) of Rule 300 of Assembly Ruls, I beg to move :

."That the following Members be suspneded from the service of the House for the rest of the day :

1. Sri T. Chenchiah
2. Sri N. Narasimha Reddy
3. Sri D. Raj Gopal
4. Sri. P. Ramaiah
5. Sri N. Ram Mohan Rao
6. Sri K. Ramulu
7. Sri J. Ranga Reddy

8. Sri J. Venkaiah

9. Sri S. Venkata Veeraiah

10. Smt. P. Bharati

11. Sri Kunja Bojji

12. Sri B. Venkateswara Rao "

Mr. Speaker :- Motion moved. Now, the question is :

"That the following Members be suspneded from the service of the House for the rest of the day :

1. Sri T. Chenchiah

2. Sri N. Narasimha Reddy

3. Sri D. Raja Gopal

4. Sri. P. Ramaiah

5. Sri. N. Ram Mohan Rao

6. Sri K. Ramulu

7. Sri J. Ranga Reddy

8. Sri J. Venkaiah

9. Sri S. Venkata Veeraiah

10. Smt. P. Bharati

11. Sri Kunja Bojji

12. Sri B. Venkateswara Rao "

(Pause)

The motion adopted and the Members were suspended from the service of the House for the rest of the day.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- యీ బిల్లును సభలో యీ రోజు ప్రవేశపెట్టక ముందు ఎన్నో సందర్భాలలో బిల్లును ఖచ్చితంగా ప్రవేశపెట్టే పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయని - "మద్యపాన నిషేధాన్ని సడలించే అవసరం ప్రభుత్వానికి వుందని, ఎన్నో

సందర్భాల్లో ప్రభుత్వం వ్యక్తం చేయడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమర్పించింది. శ్వేతపత్రంపై వివిధ మండలాల్లోగాని, జిల్లా పరిషత్తుల్లోగాని, చివరకు రాష్ట్ర శాసనసభలో చర్చ జరిగినప్పుడు ప్రభుత్వం తరుపున మంత్రులుగాని, సభ్యులు గాని దీన్ని వ్యక్తం చేయడం జరిగింది. అది కాకుండా, ప్రొహిబిషన్ కమిషనరు గారు గాని, సంబంధిత అధికారులు గాని, రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం అవుతుందని వారు చెప్పడం జరిగింది. ఎక్సైజు కమిషనరు గారు చెప్పిన విషయాన్ని సంబంధిత మంత్రిగారు మేము వారితో చెప్పించాము అని చెప్పడం జరిగింది. రాష్ట్రంలో, ప్రజల్లో ముఖ్యమంత్రిగారు ఒక వాతావరణాన్ని కల్పించారు. మద్యపాన నిషేధం అమలు కావాలనే రాష్ట్ర ప్రజల్లో వున్నటువంటి అభిప్రాయాన్ని సన్నగిల్లే విధంగా ప్రభుత్వ యంత్రాంగంతో విశ్వప్రయత్నం చేసి యీనాడు యీ బిల్లును
5.40 సా॥ ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లు ప్రవేశపెట్టడం, ప్రభుత్వానికి, సభ్యులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా, ఎంతో అవసరంగా భావిస్తున్నారు. ఎందుకంటే ఈ రోజు చర్చల వల్ల చాలా స్పష్టంగా తెలుస్తుంది. ఏ బిల్లు మీద మనం ఇంత అటెండెన్స్‌ని శాసనసభలో చూడలేదు. ఎంతో ప్రధానమయిన బిల్లులను ప్రవేశపెట్టాము. కాని ఈ రోజు సెంట్ పర్సంట్ అటెండెన్స్ ఉంది. ఈ బిల్ల మీది ఏది మాట్లాడినా, విరుచుకుపడే విధంగా ఉత్సాహంగా సభ్యులు ఉన్నారని మనవి చేస్తున్నాను. ఎంతో అత్యవసరంగా పాస్ చేయాలంటే మాట్లారుతున్నట్లు అర్థమవుతోంది. రాష్ట్రంలో మద్యపాన నిషేధం అమలుకావాలని ముఖ్యంగా బీద ప్రజానీకం అందరూ కృషి చశారు. ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో మద్యపాన నిషేధ ఉద్యమం ఒకసారి పరిశీలించినట్లయితే, అప్పురున్న మహిళలు, నెల్లూరు జిల్లా కలెక్టరు అంటే ఇప్పుడు ప్రస్తుతము చీఫ్ మినిష్టరు కార్యదర్శిగా ఉన్న సాంబశివరావుగారు వీరంతా ఎంతో కృషి చేసారు. నెల్లూరు మహిళలు, సాంబశివరావుగారు వీరిద్దరూ, మొత్తం దేశ వ్యాప్తంగా ఎన్నో రాష్ట్రాలు వీరిని ఆదర్శంగా తీసుకునే ఈ సందర్భంలో ప్రజలను నీరు కార్చడం సరయ్యింది కాదు. ఇటువంటి సిన్సియర్ ఆఫీసర్ల హృదయాలు మార్పు చేసే ప్రయత్నం ముఖ్యమంత్రి చాలా జాగ్రత్తగా ఎన్నో రోజుల నుండి చేస్తూ చివరకు ఈ రూపంలో ఈ విధంగా ఉంది. ఎన్నికలలో ప్రభుత్వాలు పర్మనెంట్ కాదు. ఏ పార్టీ ప్రభుత్వమయిన రావచ్చు, ఏ ప్రభుత్వమయినా అధికారం నుండి పోవచ్చు. కాని ప్రజలకు అనుకూలమయిన విధానాలు, సమాజానికి సరిపోయే విధానాలు, సంక్షేమ కార్యక్రమాల కోసం ఏ విధంగా ప్రభుత్వం పాటు పడుతుంది, ఎన్నికలలో ఏ విధంగా వాగ్దానాలు చేస్తుంది, అవి అమలు చేయడం కోసం ప్రభుత్వం నుండి కఠినమయిన చర్యలు తీసుకునే విధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వం ఉండాలనే విషయం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎన్.టి. రామారావు అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీలు వచ్చినా కూడా, ఇంతకుముందు ప్రతిపక్ష హోదా కల్గిన గుర్తింపు కూడా లేకుండా-ఈనాడు తెలుగుదేశం పార్టీ పూర్తి మెజారిటీతో రావడం జరిగింది. అధికారంలోకి వచ్చిన తరువాత వెంటనే మద్యపాననిషేధం రాష్ట్రవ్యాప్తంగా అమలువరుస్తూ, ఆర్డినెన్స్ మీద సంతకం పెట్టి రెండు సంవత్సరాలు కూడా

కాలేదు. తిరిగి రెండు సంవత్సరాలకే మద్యపాన నిషేధం నడలింపు బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఇది ఖచ్చితంగా అప్రజాస్వామిక విషయమని తమద్వారా మనవి చేస్తున్నాను. మన రాజ్యాంగంలో ఎన్నికలలో చేసిన వాగ్దానాలకు సంపూర్ణంగా వ్యతిరేకంగా విధానాలను అమలు చేసినట్లయితే ఆ ప్రభుత్వాన్ని ఏమి చేయాలి? ఆ రాజకీయ నాయకులకి ఎటువంటి శాస్తి జరగాలనే విషయం మన రాజ్యాంగంలో చెప్పకున్నా, స్విజర్‌ల్యాండ్, అమెరికాలలో ఉన్న కొన్ని రాష్ట్రాల్లో రికాల్, రెఫరెండం మొదలైన పద్ధతులున్నాయి. మన భారతదేశ రాజ్యాంగాన్ని సవరించుకోవాలని ఎంతో మంది పెద్దలు చెప్పడం జరిగింది. ముఖ్యంగా మద్యపాన నిషేధం రాష్ట్రంలో అమలుచేసింది ఎన్.టి. రామారావు గారని పదే పదే ఆ విషయం రీకాల్ అనే పద్ధతిలో ఉండాలని చెప్పడం జరిగింది. ఈ రోజు ఇదే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు చాలా స్పష్టంగా కోరుతున్నారు. ఎన్నికల మ్యానిఫెస్టో ఈ అంశాన్ని చాలా స్పష్టంగా చెప్పి, ఎన్నికల తరువాత మద్యపాన నిషేధాన్ని రాష్ట్రంలో అమలు చేసే ప్రభుత్వం ఈరోజు ప్రజల అభీష్టానికి వ్యతిరేకం చేసి, వారి వాగ్దానాలకు భిన్నంగా ఈ రోజు మద్యపానాన్ని ఆంధ్ర రాష్ట్రంలో అమలువరుస్తున్నారంటే ఖచ్చితంగా ప్రజలు ఈ ప్రభుత్వాన్ని రీకాల్ చేయాలనే విషయం కోరుతున్నారని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఆర్థిక సంక్షోభం ఉంది. బిల్లులో రెండవ పరిచ్ఛేదంలో సవరణ చెబుతూ ఈ సారాని డిఫైన్ చేశారు. "సారా అనగా బట్టీపట్టిన రంగు వాసన లేద్ా నుగంధ ద్రవ్య రుచిగల సారాతో సహా దేశీయ మద్యమని అర్థము" మంచి తెలుగు అనువాదంతో నుగంధ ద్రవ్య రుచిగతలది అన్నారు. ఇది వరకు ఏ బిల్లులో ఈ పదం చూడలేదు. బ్రహ్మాండమయిన పదాలు వినియోగించారు. ఈ చట్టంలో ఏమీ చెప్పలేదు. మద్యపాన నిషేధాన్ని నడలిస్తామని ఇందులో వివరంగా చెప్పకుండా తరువాత వచ్చే రూల్స్‌లో పెట్టారు. అనలు రూల్స్ ఈ యాక్ట్‌ని ఓవర్‌రైడ్ చూసే పరిస్థితి ఈ రోజు కలిగే ప్రమాదం ఉంది. దీనినిబట్టి చూస్తే సారాకి కూడా ఈ రాష్ట్రంలో నిషేధం తీస్తారనే అభిప్రాయం ఈ బిల్లు వల్ల కలుగుతోంది. ఈ విషయంలో రాష్ట్రంలో ఒక విధానాన్ని రూపొందించవలసిన విషయం ఉంది. ప్రక్క రాష్ట్రాల్లో మద్యపాన నిషేధం అమలులో ఉన్న చోట్ల స్మగ్లింగ్ జరిగే అవకాశం ఉంది. గతంలో మద్యపాన నిషేధం అమలుచేసిన పెద్ద పెద్ద దేశాలు చూసినట్లయితే ముఖ్యంగా ఈ అమెరికాలో స్మగ్లర్స్, మాఫియా గ్యాంగ్ వచ్చిన విషయం చెప్పకున్నాము. అయినప్పటికీ ఈ రాష్ట్రంలో ఆలోచిస్తే ఈ మన జీవన విధానం వేరు. ప్రభుత్వం ఆర్థికంగా దివాలా తీయవచ్చు. రుణాలు విదేశాల నుండి తీసుకోవచ్చు. ఈనాడు డబ్బుకు సమాంతరంగా బడ్జెట్ అనేది ఉంది. ఆర్థిక వ్యవస్థ ఉంది. ఈనాడు రాష్ట్రంలో తిరిగి మద్యపాన నిషేధం ఎత్తివేయడం వల్ల ప్రభుత్వ ఖజానా పెరగవచ్చు కాని కుటుంబ ఆర్థిక జీవన విధానం చిన్నాభిన్నమయ్యే పరిస్థితి కలుగుతుంది. మద్యపాన నిషేధం వల్ల ప్రభుత్వానికి నష్టం వచ్చిందనే విషయం స్పష్టంగా చెప్పడం జరిగింది. ప్రక్క రాష్ట్రాల్లో మద్యపాన నిషేధం లేదు. దానివల్ల కూడా ఇబ్బందుఅన్నారు. రాష్ట్రస్థాయిలో విధానంలేదనే అంశం పరిగణనల్లో తీసుకోవచ్చు. ఇది వాస్తవం. ఏదో ఒక రాష్ట్రం ముందకు వచ్చింది అంటే మనం మన రాష్ట్రంలో మద్యపాన నిషేధం అమలు చేసిన

తరువాత హర్యానా, కర్ణాటక మొత్తం భారతదేశ వ్యాప్తంగా ఆలోచన వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత పర్మిట్ సిస్టం తీసిన తరువాత ముఖ్యమంత్రి మీద గౌరవం పెరిగింది. కేవలం ఆంధ్ర రాష్ట్రంలో కాదు. భారతదేశ వ్యాప్తంగా అమలు చేయాలనే ఉద్యమం వచ్చిన సందర్భంలో ఈ రోజు ఆర్థిక పరిస్థితి పేరుతో ముఖ్యమంత్రి .ఈ నిర్ణయం తీసుకోవడం సరయిన పద్ధతికాదని మనవి చేస్తున్నాను. వాస్తవానికి దాదాపు రూ. 2,000 కోట్లు కావచ్చు. ఏదయినా కొంత నష్టం ప్రభుత్వానికి వచ్చిన మాట వాస్తవమే. దానికి పకడ్బందీగా టాక్సెస్ కలెక్ట్ చేయడం అటువంటివి చేసుకొని ఈ లోటును భర్తీ చేసుకునే అవకాశం ఉంది. రూ. 1500 కోట్లు, రూ. 2000 కోట్లు నష్టం వస్తే, ప్రజలకు లెక్కకడితే రూ. 5,000 కోట్లు కన్నా ఎక్కువ లాభం అబుతుందనే విషయం ప్రభుత్వం తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఇది సంక్షేమానికి సంబంధించిన అంశం. వెల్‌ఫేర్ స్టేట్ కావాలంటున్నాము. ఈ రోజు మద్యపాన నిషేధం అమలు కావడం వల్ల ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయి. ఎంతోమంది మహిళలు తమ భర్తలు గురించి చెప్పుకుంటున్నారు. వారంతా ఇంటికి వస్తున్నారనీ, జీతం ఇంటికి తెస్తున్నారని, ఎన్నో కుటుంబాలు చెప్పుకుంటున్నాయి. చిన్న పిల్లల భవిష్యత్తు కూడా బాగుపడుతుంది. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకి ఈ రెండు, మూడు సంవత్సరాలు మద్యపాన నిషేధం పకడ్బందీగా అలముచేస్తే ఈ జనరేషన్ వారు కూడా మద్యం తాగకుండా ఉండే అవకాశం కలుగుతుంది. మద్యపాన నిషేధం రాష్ట్రంలో అమలు జరిగిన తరువాత చిన్న మొత్తాల పథకం డిపాజిట్స్ చూసినట్లయితే మహిళలు అందులో డబ్బు ఎంతో ఆదా చేశారు. శ్రీకాకుళం, సింగరేణి మొదలగు ప్రాంతాల్లో ఈ చిన్న మొత్తాల పథకం క్రింద డిపాజిట్స్ చూసినట్లయితే తెలుస్తుంది. పేపర్లలో చాలా బాగా వ్రాశారు. ఇవి గణనీయంగా పెరిగాయి. వారి కొనుగోలు శక్తి పెరిగింది. నేరుగా ప్రభుత్వానికి ఈ సారా వల్ల మద్యం వల్ల ఇన్‌కమ్ పెరగకపోయినా పరోక్షంగా రూ. 5,000 కోట్ల వరకూ ఇన్‌కమ్ వచ్చిందని తెలియజేస్తున్నాను.. మహిళలు డబ్బు ఆదా చేసుకుంటూ దానిని ఖర్చు పెట్టుకుంటారు. గాజులు, చీరలు మొదలైనవి కొంటారు. ఇతర వస్తువులు కొంటారు, ప్రత్యక్షంగా దీని వల్ల వచ్చేది టాక్స్ ప్రభుత్వానికి అంతా చూసినట్లయితే ఈ రోజు ప్రభుత్వానికి ఒక నష్టమే. ఆర్థిక సంక్షేమం మాత్రం ఉంది. ఇన్ని వందల కోట్ల రూపాయలనే ఆలోచన చేయవచ్చు. కాని పరోక్షంగా ఎన్నో కోట్ల ఇన్‌కమ్ ప్రభుత్వానికి వస్తుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి. కోట్లాది రూపాయల మద్యాన్ని డెస్ట్రాయి చేయడం జరిగింది. మాఫియా గ్యాంగ్స్ వస్తున్నాయి.

5.50 ప్రా రాజకీయనాయకులు ఈనాడు ఎలిగెత్తి చూపే పరిస్థితి ఉంది. కొంతమంది మాఫియా గ్యాంగ్ మెయిన్‌టైన్ చేసే వాళ్లు కూడా అనుకున్నారు. ప్రభుత్వ బలహీనతలను మొదటి నుంచీ చూసిన తరువాత ఇతర రాష్ట్రాల నుంచి వాళ్లు స్మగుల్ చేసి పోలీసులకు దొరకకుండా, అరెస్ట్ కాకుండా వుండే వాళ్లు. చాలా స్పష్టంగా ఎన్నోసార్లు ఒకవాడు ఈ రాష్ట్ర ప్రభుత్వము మద్యనిషేదాన్ని సడలిస్తుంది, అప్పుడు మరల ఈ రాష్ట్రానికి వేరుకుంటామని చెప్పిన వందర్భాలు ఎన్నో వున్నాయి. మర్జర్స్ కాని, డకాయిట్స్ కాని రేప్స్ కాని, నక్సలైట్స్ హింస కాని మనం అరికట్టలేకపోతున్నాము. వేరాలను అరికట్టలేకపోతున్నాము కాబట్టి వాటిని లీగలైజ్ చేయడమో, వాటికి నరెండర్ కావడమో, వాటికి బానిసల కావడమో

వుండదు. ఈనాడు పగడ్బందీగా జరగవలసిన అవసరం వున్నది కాబట్టి ముఖ్యమంత్రి గారు ఇందులో ఏదీ చెప్పకున్నా రూల్స్‌లో ఎన్నో విపరీతమైన అంశాలు రాబోతున్నాయి ఈనాడు మద్యపాన నిషేధం అనేది మహిళలకే గాకుండా ఆరోగ్య రీత్యా రాష్ట్రంలోని ప్రజలందరికి సంబంధించిన విషయం. ఈ ఆంధ్ర రాష్ట్రంలో మరల ఈ మద్యం వుండడానికి వీలు లేదు కాబట్టి ముఖ్యమంత్రి గారికి తమ ద్వారా మా పార్టీ తరుపు నుంచి మనవి చేస్తున్నాను. ఇది ఒక ఆదర్శంగా వుండాలి. బి.జె.పి. పాలిత రాష్ట్రాలలో మేము చేస్తున్నామనే అంశాన్ని ముఖ్యమంత్రిగారు ఖచ్చితంగా అడుగుతారు. ఇది వాస్తవమే. కానీ ఈనాడు ఆదర్శప్రాయంగా వుండవలసిన అవసరం వున్నది. ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో మద్య నిషేధం అమలు విఫలం అయిందనడానికి వీలులేదు. విఫలం కొంతవరకు అయింది. విఫలం కావాలని మనం ఆలోచించాము. కానీ మద్యపాన నిషేధం వలన చిన్న, చిన్న కార్మికులు కానీ, వ్యవసాయం చేసుకునే రైతులు కానీ, రైతు కూలీలు కానీ మద్యం దొరకక వాళ్ల జీవితాలు మెరుగుపడ్డాయి. కాబట్టి ఈనాడు మద్యనిషేధాన్ని అలాగే వుంచి ఇతరులకు ఆదర్శంగా వుండవలసిన అవసరం ఎంతయినా వున్నది కాబట్టి ఈ బిల్లు ఉపసంహరించుకోవలసిందిగా తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

شری اسدالدین اویسی :۔ محترم چیف منسٹر صاحب یہاں پر دو باتیں بڑی خصوصیت کی حامل ہیں۔ سب سے پہلی بات یہ ہے کہ اس ہاؤز کے تقدس کو برقرار نہیں رکھا گیا۔ دوسری بات یہ ہے کہ سیاسی جماعتیں الیکشن کے دوران اپنے اپنے مینی فیسٹو میں وعدہ کرتے ہیں اسکی تکمیل نہیں کرتے۔ اسپیکر صاحب اس سے پہلے بھی اس ہاؤز میں سابق چیف منسٹر مسٹر این ٹی راماراؤ نے بھی وعدہ کئے تھے کہ آندھرا پردیش میں نشہ بندی کی پالیسی پر سختی کے ساتھ عمل آوری ہوگی۔ اس وقت کسی جگہ پر بھی ریاست کی مالی موقف کمزور پڑجانے کی کوئی وضاحت نہیں کی۔ وہ اپنے پالیسی پر عمل پیرا رہے۔ تین الیشوز پر آپ کی حکومت اقتدار پر آئی تھی۔ عوام نے آپ کو دل کھول کر ووٹ دیا تھا۔ عوام کو امید تھی کہ یہ پارٹی اپنے وعدوں پر برابر قائم رہیگی اور اسکو عملی جامہ پہنائیگی۔ آندھرا پردیش میں مکمل طور پر نشہ بندی نافذ رہیگی۔ لیکن آپ عوام کو دیئے گئے وعدوں

سے منحرف ہو گئے۔ آپ نے عوام سے جو تین وعدہ کئے تھے۔ (۱) ۲ روپیہ کیلو چاول (۲) ۱۵ روپئے میں فارمرس کو بجلی کی سربراہی کرنا۔ (۳) نشہ بندی پر عمل آوری۔ آپ پہلے ہی دو چیزوں کو ختم کر دیا تھا اب اس بل کو لاکر تیسری چیز کو بھی ختم کر رہے ہیں۔ آپ نے اس بل کے ایم اور آبجکٹ (aims and objects) میں کہا ہے۔

Mr. Speaker :- The cultural programme which is supposed to held today is postponed to 28.3.1997 to 6.00 P.M. at Ravindra Bharathi, Hyderabad.

شری اسد الدین اویسی :۔ اسپیکر صاحب اس بل کے اسٹیٹمنٹ (آبجکٹ اور ایمس) میں کہا گیا ہے کہ حکومت نشہ بندی کے ایکٹ میں ترمیم کر رہی ہے۔ یہاں پر مافیا گیانگ طاقتور ہوتا جا رہا ہے۔ آخر اس مافیا گیانگ کو کون طاقتور کر رہے ہیں۔ کیا یہ حکومت کی ذمہ داری نہیں ہے۔ حکومت کس گیانگ کو گرفتار کی ہے۔ ایک مثال تو بتائیے۔ گرفتار کر کے عوام کو بتائیے کہ ہم نے ان مافیا گیانگ کے لوگوں کو گرفتار کئے ہیں۔ ایسا کچھ نہیں کیا گیا۔ نشہ بندی کے خلاف ریاست میں لوگ اسمگلنگ کر رہے ہیں۔ اخبارات میں خبریں آرہی تھیں کہ پولیس نے ۳ پارسل شراب پکڑا ہے۔ ایک کریٹ شراب پکڑا ہے۔ کہیں بھی اخبار میں یہ ذکر نہیں آیا کہ نشہ بندی پولیس فورس نے ۱۰، ۱۵ لاری شراب پکڑی ہے۔ حکومت کے لوگ خود اس میں ملوث ہیں ان ہی کی ایماء پر یہ کاروبار چل رہے ہیں۔ دو سال کے اندر ریاست کو ۴ ہزار کروڑ روپئے کا نقصان ہوا۔ ہم نے اپنی ریاست کی ترقی اور پلاننگ کی قربانی دی اس لئے کہ ہمیں امید تھی کہ نشہ بندی پر سختی سے عمل کرنے کیلئے حکومت نے جو قدم اٹھایا ہے وہ بہت ہی بہتر ہے۔ آنیوالی نسل کی زندگی خراب نہیں ہوگی۔ نئی نسل کی زندگی پاک و صاف ہوگی لیکن یہ ہماری پیش قیاسیاں غلط نکلی۔ نشہ بندی کیلئے حکومت

نے جو قدم اٹھایا تھا وہ اس لئے کہ لوگ نشہ کی حالت میں اپنے بیوی اور بچوں کو مار رہے تھے ان پر ظلم و زیادتی کی جارہی تھی اس ظلم کو ختم کرنے کیلئے حکومت نے نشہ پر پابندی لگادی تھی لیکن اب اس بل کے ذریعہ نشہ پر سے پابندی نکالدی جارہی ہے۔ اب مرد نشہ کی حالت میں اپنی بیوی بچوں کو مارینگے۔ ان عورتوں پر ظلم کیا جائیگا۔ شراب پینے میں اپنی محنت کی پوری کمائی ختم کردینگے۔ حکومت ان لوگوں کے خلاف کیا کریگی۔ ان معصوم عورتوں پر جو ظلم ہوگا ان عورتوں کو حکومت کیا دلاسہ دے گی۔ اسپیکر صاحب اس مقدس ایوان کے اندر ایک قرارداد عورتوں کیلئے پاس کی گئی تھی کہ انھیں ہر جگہ ۳۳ فیصد کوٹہ مقرر کیا جائیگا۔ جب عورتوں سے اتنی محبت تھی تو نشہ بندی کو ختم کرنیکی کیوں کوشش کی جارہی ہے۔ جب لوگ نشہ کی حالت میں اپنی عورتوں کو مار دھاڑ کرینگے۔ کیا حکومت ان معصوم عورتوں کو کس طریقہ سے بچائے گی۔ گذشتہ سال وزیر اعظم نے سارے ہندوستان کے چیف منسٹرس کی کانفرنس میں واضح طور پر کہا تھا کہ سارے ہندوستان کے اندر مکمل طور پر نشہ بندی نافذ کیجائیگی۔ یہاں چیف منسٹر نشہ بندی کو ختم کرنیکے لئے بل پیش کررہے ہیں۔ یونائیٹیڈ فرنٹ حکومت کے ساتھ بھی نشہ بندی پر نافذ کرنیکا مسئلہ زیر غور تھا۔ سارے ہندوستان میں آندھرا پردیش ریاست نشہ بندی نافذ کرنے میں ایک مثالی ریاست بنی ہوئی تھی۔ کیرالا اور ہریانہ ریاست والے بھی نشہ بندی نافذ کرنیوالے تھے۔ خود نائیٹار نے کہا تھا کہ مجھے ہمت افزائی ہورہی ہے۔ اردو کے مشہور شاعر غالب صاحب تھے انھیں رنگین پانی کا بہت شوق تھا۔ یہ ان کی غربت کا زمانہ تھا۔ ان کی بیوی بچے اپنے شوہر سے کہتے تھے کہ ہماری زندگی کیسے گذریگی۔ ہمیں بھوک پیاس کے سوا کچھ نہیں مل رہا ہے۔ اسوقت دہلی کے بادشاہ نے غالب صاحب کو ایک وظیفہ مقرر کردیا۔ خاندان کے لوگ خوش تھے کہ ہماری غربت ختم ہوجائیگی۔ اب ہمیں کھانا روٹی ملیگی۔ غالب صاحب کو جب وظیفہ ملا تو انھوں نے اس وظیفہ سے چاول، آٹا، گیہوں خریدنے کی بجائے

انھوں نے شراب خرید کر اپنے گھر لے گئے ان کی بیوی بچوں نے کہا کہ آپ اس وظیفہ سے شراب کیوں خرید کر لائے ہیں ۔ غالب صاحب نے جواب دیا کہ خدا نے ہر آدمی کو کھانا کھلانے کا وعدہ کیا ہے لیکن شراب پلانے کا وعدہ نہیں کیا ہے ۔ اسلئے میں اس پیسہ سے شراب خرید لیا ہوں ۔ اسلئے زندگی میں میں شراب پی رہا ہوں ۔ لوگ اپنی محنت کی کمائی شراب پینے میں صرف کر دینگے ۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ وہ عوام سے معافی مانگے کیونکہ حکومت کے وعدوں پر ہی عوام نے آپ کو ووٹ دیئے تھے ۔ آپ کو اس ہاؤز سے بھی معافی مانگنی ہوگی کیونکہ آپ نے اس ایوان کے تقدس کو پامال کیا ۔ کیا حکومت اوکھ پر سے بھی پابندی اٹھانے کیلئے کوئی بل لائیگی ؟ حکومت کے رویہ سے صاف ظاہر ہوتا ہے کہ نشہ بندی اٹھا دینا چاہتی ہے ۔ اسلئے یہ بل لایا گیا ۔ اس بل کے اندر کہیں بھی یہ نہیں کہا گیا کہ لائسنس کس طریقہ سے جاری کئے جائینگے ۔ شراب خانہ مساجد اور منادر کے قریب کھل جائینگے ۔ اس بل کا مقصد ہی صاف ہے کہ شراب کھولدی جائیگی ۔ اب ہمیں یہ کہا جارہا ہے کہ ریاست کا معاشی موقف ٹھیک کرنیکے لئے نشہ بندی کو ختم کیا جارہا ہے ۔ کیا حکومت ڈرگس جیسی چیزوں کو بھی باقاعدہ کردیگی ۔ اس سے لوگ تباہ و برباد ہو جائینگے ۔ فوری اس بل کو واپس لینے کی ضرورت ہے ۔ ۲ سال سے جو نفرت تھی حکومت نے انگور کی بیٹی سے شادی رچائی کسی شاعر نے ایک اچھا شعر کہا ہے ۔

نفرت کے یوں فاصلے طئے ہوئے
کہ چلتے چلتے تم نے مے خانہ کھول دیئے

اس بل کو فوری واپس لے لیا جائے نہیں تو آنے والی نسل تباہ ہو جائیگی ۔ عوام کی معاشی حالت کمزور ہو جائیگی ۔ عوام کی صحتوں پر اثر پڑیگا ۔ حکومت کو چاہیئے کہ عوام کے مستقبل کیلئے حکومت کو قربانیاں دینا پڑیگا ۔

شری محمد امان اللہ خان :۔ نشہ بندی کے بل کے اندر ترمیم لانے کیلئے جو بل پیش کیا گیا ہے وہ دیکھنے میں ایسا محسوس ہوتا ہے کہ شراب پر سے پابندی کو اٹھایا جارہا ہے ۔ میں اپنی بجٹ کی اسپیچ میں کہا تھا کہ جب تک سماج میں کوئی تبدیلی نہیں آئیگی کوئی قانون پر عمل آوری نہیں ہوگی ۔ میں بحیثیت ایک مسلمان اس بات پر آج بھی قائم ہوں کہ سارے ھندوستان میں نشہ بندی ہونا چاہیئے ۔ شراب اور سیندھی پینا ہمارے اسلام میں منع ہے ۔ جب آندھرا پردیش میں چیف منسٹر مسٹر این ٹی راماراؤ صاحب نشہ بندی نافذ کئے تھے اسوقت ہم نے اسکی تائید کی تھی ۔ مسٹر چندرا بابو نائیڈو جب چیف منسٹر بنے تھے انھوں نے ۲ر اکٹوبر کو فتح میدان کے جلسہ میں خود کہا تھا کہ نشہ بندی نافذ رہیگی ۔ لیکن آج جن وجوہات کی بنا پر کچھ نشہ بندی کو ختم کرنا چاہتے ہیں ، اسپر غور کرنیکی ضرورت ہے ۔ آج یہ کہا جاتا ہے کہ نشہ بندی پر مکمل طریقہ سے عمل کرنے نہیں دیا جارہا ہے ۔ یہاں پر ایک مافیا گینگ بنا ہوا ہے اس گینگ پر صحیح طریقہ سے کنٹرول نہیں کیا جاسکا ۔ ہمارے پڑوسی ریاستوں میں شراب پر کوئی پابندی نہیں ہے وہاں پر کھلے طور پر شراب دستیاب ہے اسلئے آندھرا پردیش کے جو بارڈر کے لوگ دوسری ریاستوں میں جاکر پی رہے ہیں ۔ وہاں پر پینے والوں کا ایک جاترا بنا ہوا ہے ۔ لوگ فیشن کے طور پر دوسرے ریاستوں کو جاکر شراب پی رہے ہیں ۔ وہاں پر ایک میلہ بنا ہوا ہے ۔ لوگ دو روپیہ کی شراب کو ۲۰۰ روپئے میں خرید کر پی رہے ہیں ۔ دو سال سے تقریباً ۳۰۰۰ کروڑ روپئے کا نقصان ریاست کو ہوا ۔ جسکی وجہ سے ہمارے پلان اور پراجکٹس جیسے کے ویسے رہ گئے ۔ کوئی ترقی نہیں ہوسکی ۔ اس سے ہماری ریاست کو نقصان ہوا ۔ شراب پینے پر پابندی لگانے سے سماج میں کوئی تبدیلی نہیں ہوگی بلکہ خود سماج میں انقلاب آنے کی ضرورت ہے ۔ خود سماج میں سدھار آنیکی ضرورت ہے ۔ زبردستی قانون کے ذریعہ سماج میں تبدیلی نہیں لاسکتے ۔ شراب کے تعلق سے یہاں پر ایک مافیا

گیانگ بنا ہوا ہے۔ جس طریقہ سے ڈیری ڈیولپمنٹ والے دودھ کے پاکٹ گھروں پر سپلائی کرتے ہیں اسی طریقہ سے یہ مافیا گینگ شراب کو پاکٹوں کے ذریعہ گھروں پر سپلائی کر رہے ہیں۔ شراب گھروں پر تقسیم ہو رہی ہے۔ شراب چھوٹے چھوٹے گاؤں میں بہ آسانی طریقہ سے دستیاب ہو رہی ہے۔ حکومت نیک نیتی سے عمل کرنا چاہتی تھی اسمیں حکومت کی کوئی خراب نیت نہیں تھی۔ نشہ بندی کی وجہ سے حکومت کو کافی نقصان برداشت کرنا پڑ رہا تھا۔ لیکن سماج میں کوئی تبدیلی نہیں آئی تھی۔ لوگ دو روپئے کی شراب کو ۲۰۰ روپیہ دیکر پی رہے تھے۔ سماج میں تبدیلی لانے کیلئے جس طریقہ سے فیملی پلاننگ کے اندر فیملی ویلفیر سنٹر قائم کئے تھے اسی طریقہ سے بجٹ میں کچھ رقم مختص کر کے سوسائٹی میں تبدیلی لانے کیلئے مذہبی طریقہ سے چھوٹے چھوٹے گاؤں میں ٹی وی کے ذریعہ وی ڈی او کے ذریعہ شراب پینے سے جو نقصانات ہوتے ہیں اسی کی پبلیسٹی ہونی چاہئے تھی لیکن ایسا نہیں کیا گیا۔ اور یہ بھی بتانا ضروری تھا کہ شراب پینے کی وجہ سے سماج میں کیا کیا نقصانات ہو رہے ہیں۔ غریب لوگوں کی زندگیوں پر کیا اثر پڑ رہا ہے۔ بہر حال حکومت مجبوراً اس بل کے ذریعہ نشہ بندی پابندی ہٹا لینا چاہتی ہے۔ اسکی میں مخالفت کرتا ہوں۔ اگر حکومت صرف آمدنی کیلئے یہ بل لائی ہے اسکی میں ضرور مخالفت کرتا ہوں اس کی وجہ سے سماج میں بہت ہی خراب اثر پڑیگا۔ بجٹ میں کچھ رقم مختص کر کے گاؤں گاؤں میں ٹی وی اور ریڈیو کے ذریعہ شراب کے نقصانات کی پبلیسٹی کرنا چاہیئے تاکہ شراب پینے سے جو نقصانات ہوتے ہیں عوام کو معلوم ہو سکے۔ اس سے سماج میں بھی تبدیلی آ سکتی ہے۔ میں اس بل کی مخالفت کرتا ہوں۔

6.00 సా॥ శ్రీ ఎన్. లక్ష్మీపార్వతి :- స్పీకర్ సర్, ప్రొద్దున నుంచీ ఇప్పటివరకు నేను మంచి నీరు కూడా తీసుకోలేదు. దీని మీద నా నిరశనను, నా ఆవేదనను ఈ విధంగా వ్యక్తం చేయదలచుకున్నాను. నేను ప్రభుత్వం గురించి విమర్శనా దృక్పధంతో, విమర్శనా ధోరణితో మాట్లాడడం లేదు. నేను ఇప్పటికి కూడా వారు నన్ను తిట్టి, ఎన్టీఆర్ గారిని పడగొట్టి వారు అధికారంలోకి వచ్చినా ఈ రోజుకు కూడా నేను వారి వెల్ విషర్‌గానే మాట్లాడుతున్నాను. నేను దాని గురించి పట్టించుకోవడం లేదు. నా ఆవేదన ఒకటి వారు అర్థం చేసుకోవలసిన అవసరం వున్నది. ఎందుకంటే ఆనాడు 1994 సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలలో ముందు ముఖ్యమంత్రిగారు ప్రచారానికి రాలేదు. దాదాపు 90 శాతం, ఎం.ఎల్.ఏలు, ఎన్.టి.ఆర్.గారు, నేను రాష్ట్రం అంతటా పర్యటించాము. వారి, వారి నియోజకవర్గాలకు వెళ్లినప్పుడు అక్కడి మహిళలు అంతా ఆవేదనతో ఎన్టీఆర్ గారికి మెమరాండం ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఆయన కాళ్లకు మ్రొక్కి కళ్లనీళ్లతో ప్రార్థన చేసి 'అన్నా' దయచేసి ప్రొహిబిషన్ పెట్టి మమ్ములను, మా కుటుంబాలను కాపాడండి అని ముఖ్యంగా మధ్య తరగతి మహిళలు వేడుకున్నారు. అనేక ఆవేదనలకు గురి అవుతున్న పరిస్థితులలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వుండగా మహిళలు చాలా బాధపడి సారా ఉద్యమాన్ని నడవడం జరిగింది. దాని మీద విజయభాస్కరరెడ్డి గారు కూడా స్పందించి సారా బ్యాన్ చేశారు. ఐ.ఎం.ఎఫ్.ఎల్. అట్టే వుంచారు. ఏది ఏమయినా ఎన్.టి.ఆర్.గారు ఒక చరిత్ర సృష్టించారు. ఇది అందరు ఒప్పుకోవలసిన సత్యం. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఎలా జరిగినా కానీ 1994 సంవత్సరం ఎన్నికలకు ముందు ఒక మ్యానిఫెస్తో వచ్చింది. ఇందాకా గౌరవసభ్యులు ఒకరు చెప్పారు. స్విట్జర్లాండ్‌లో వున్నది. అదే విధంగా అమెరికాలో, రష్యాలో వున్నది. మనదేశంలో వుంటే తప్పు ఏమిటి అనుకునే దానికంటే స్విట్జర్లాండ్, అమెరికాకు వాతావరణంలో ఒకసారి పరిశీలించి చూస్తే అక్కడ త్రాగకపోతే చచ్చిపోతారు. ఇక్కడ త్రాగితే చచ్చిపోతారు. ఎందుకంటే ఇది ఉష్ణదేశం. దేశం అంతటా కూడా ఈ ప్రొహిబిషన్ అమలు చేయవలసిన ఈ పరిస్థితులలో ఒక చారిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకుని ఎన్.టి.ఆర్ గారు ఎవ్వరు చేయలేని ఒక సాహసాన్ని చేసి ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రొహిబిషన్‌ను అమలు చేయడం జరిగింది. ఆ విధంగా వాగ్దానాలు కూడా చేయడం జరిగింది. ఈ పర్యటనలో ఆయనతో కూడా నేను వున్నప్పుడు మహిళల ఆవేదన, వారి కన్నీళ్లు చూసి ఎన్టీఆర్ గారు చలించిపోయి చాలాసార్లు ఆయన కూడా కళ్లనీళ్లు పెట్టుకోవడం జరిగింది. ఒకరు వచ్చి మా వూళ్లెలు అమ్మి మా భర్తలు త్రాగి వస్తున్నారు అన్నా, మాకు న్యాయం చేయడండని అంటే, ఆయన అదే ఉపన్యాసాలలో చెబుతూ ఇలాంటి పరిస్థితుల నుంచి ఈ రాష్ట్రాన్ని రక్షించవలసిన అవసరం నాకు ఉన్నది. ఈ మహిళలకు, ఈ ఆడపడుచులకు గౌరవంగా, కానుకగా నేను ఈ వరాన్ని ఇవ్వాలనుకున్నాను. ఎలాంటి పరిస్థితులు వచ్చినా సరే దీనిని అదిగమించి గత 35 సం॥ల కాంగ్రెస్ పాలనలో చేయలేని ఎన్నో పనులు నేను ఈ ఏడు సంవత్సరాలలో ఏ విధంగా చేసానో, అదే విధంగా నేను ఈవాడు ఇంప్లిమెంట్ చేయదలచుకొన్న రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం కాని, మహిళలకోసం పోరాడి సదించుకున్న ఈ సంపూర్ణ మధ్యనిషేదం కాని, రైతులకు హార్స్ పవర్ 50 రూపాయలకు కాని, మరి నేను పూర్తిగా తీసులు చేయడావికి, లేని పక్షంలో నా ప్రాణాన్ని అయినా యివ్వడానికి నేను సిద్ధంగా వున్నాను అని ఆ నాడు

ఎన్.టి.ఆర్‌గారు ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఆ మ్యానిఫెస్టో మీద, అదే సైకిల్ గుర్తు మీద, అదే తెలుగుదేశం మీద ఈనాడు అందరు ఎలెక్ట్ అయి ఈ రోజు ఈ బిల్లును వారంతా సపోర్ట్ చేస్తున్నారంటే వారు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోమని తప్ప నేను విమర్శచేయడం లేదు. నేను చాలా ఆవేదన పడుతూ ఈ మాట అంటున్నాను సర్. ఒకటి ముఖ్యమంత్రిగారు గుర్తుంచుకోవలసిన అవసరం వున్నది. ఆ నాడు ఆయన ఆరోగ్యం చూపించుకోడానికి ఇంగ్లండ్ వెళ్లే ముందు కేవలం 9 డిస్టిలరీస్‌కు ఆయన పర్మిషన్ ఇవ్వాలన్న ఆలోచనతో అధికారులతోచర్చలు జరిపి ఆ ఫైల్ ఎక్కడో పెడితే అధికారులు ఆ ఫైల్ అనాడు రెవెన్యూ మినిష్టర్ మరియు ఫైనాన్స్ మినిస్టర్‌గా వున్న ఈనాటి ముఖ్యమంత్రి గారికి అందజేస్తే వారు ఏ విధంగా నిర్ణయం తీసుకోవాలి సర్? ఎన్టీఆర్‌ను బయటపెడతారా సర్. వారు ఫోన్ చేసి ఇది మనం తరువాత మాట్లాడుతామని రహస్యంగా మాట్లాడి వుంటే బాగుండేది. అలా కాకుండా అందరి ముందు, ప్రెస్ వాళ్ల ముందు ఇంగ్లాండ్‌కు ఫోన్ చేసి మాట్లాడడం జరిగింది. అధ్యక్షా, ఆనాడు పేపర్స్‌లో వ్రాసింది మీరు చదవండి చాలా దారుణంగా మరునటి పేపర్స్‌ల్లో ఎన్టీఆర్ ప్రజాద్రోహి అని వ్రాయడం జరిగింది. ఆ మహానుభావుడు ఎంతో ఆవేదన పడ్డాడు. ఒక్కసారి మీరు ఆలోచించండి. ఎంత ఆవేదన అంటే, తలచుకొంటే, కళ్ల వెంబడి నీళ్లు వస్తాయి. ఆయన్ని అడుగడుగున అవమానం చేసి, మీరు సాధించింది ఏమిటి? ఆయన్ని అవమానం చేశారు. పరిపాలించడానికి ఆయనకు అర్హత లేదని చెప్పారు. ఒ.కే. మీకు మెజార్టీ ఉంది. మీరు వచ్చారు. దాదాపు సంవత్సరంన్నర అవుతుంది. మీరువచ్చి మీరు ఒక్కటైన అమలు చేయగాలిగారా? రెండు రూ.ల కిలో బియ్యం పథకం అమలు చేయగలిగారా? పేద వాళ్లకు న్యాయం చేయగలిగారా? ఏ బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం, ఏ నిమ్న జాతుల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందో మీకు తెలుసు, నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్‌ను కూడా ఏర్పాటుచేసి, దేశంలో కాంగ్రెస్ పార్టీ లేకుండా చేయగల్గింది అంటే దానికి కారణం ఎన్.టి.ఆర్. ఆశయాల వల్ల ప్రజలందరూ ఆకర్షితులై, తెలుగుదేశం పార్టీ వెంట నడవడం జరిగింది. అవన్నీ మరచిపోతూ.. ఒ....కే. మాకేమీ అభ్యంతరం లేదు సార్. మీరు ఈనాడు మీ ఇష్టం వచ్చినట్లు నిర్ణయాలు తీసుకోండి. కాని నిర్ణయం తీసుకొనే ముందు ఎన్.టి.ఆర్. పార్టీని వాడుకోవడం గాని, ఆయన సింబల్ తీసుకొనే హక్కు గాని మీకు లేదు. అది కరెక్టు సార్. మీరు వేరే పార్టీ పెట్టుకోండి. వేరే సింబల్ తీసుకోండి. మీకు ఇష్టమైన పథకాలు మీరు చేసుకోండి. అది మీ ఇష్టం. దానిని గురించి ఏమీ అనడం లేదు. కాని ఆ పార్టీ మ్యానిఫెస్టోలో చేసిన ఏ మూడు అంశాలు ఇంప్లిమెంట్ చేస్తామని ఎన్.టి.ఆర్.గారు హామీలిచ్చారో, వాటిని ప్రజలు-ముఖ్యంగా మహిళలు విశ్వసించి ఓట్లు ఇచ్చారు. ఓటు ఇవ్వడమే అంటే ఒక ఓటు కాదు, రెండు కాదు, గంపెల కొద్దీ ఓట్లు ఇచ్చారు. 54% ఓటింగ్ ఇచ్చి తెలుగుదేశం పార్టీకి, 224, మరి 34 సీట్లు ప్రతిపక్షాల వారికి ఇచ్చి, కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రతిపక్ష స్థానం కూడా లేకుండా చేయగల్గిన స్థాయి ఎందుకు వచ్చింది? అంటే ప్రజలందరూ ఆకర్షితులయ్యారు. ఎన్.టి. రామారావు గారు వస్తే తప్పకుండా అలము చేస్తారు, ఎన్.టి. రామారావు గారు వస్తే ప్రొహిబిషన్ వస్తుంది, ఎన్.టి. రామారావు గారు వస్తే, రెండు రూ.ల రైస్ స్కీమ్ వస్తుంది. ఆయన వస్తే రైతులకు న్యాయం జరుగుతుందనుకొన్నారు. ఏడు సంవత్సరాలు ఆయన అధికారంలో

6.10 సా॥

ఉండి, అన్ని కార్యక్రమాలుపూర్తి చేసినందువల్ల ప్రజలు విశ్వాసం చూరగొన్నారు. ప్రజల విశ్వాసంతో ఆయనకు అన్ని సీట్లు ఇస్తే, ఆయన్ని అవమానపరచి, ఆయన్ని కూలగొట్టారు. ఒ.కే.. తరువాత మీరు వచ్చి ప్రజలకు మీరు ఏమి న్యాయం చేశారు? ప్రజలకు మీరు న్యాయం చేయండి. మేము ఏమీ అనడం లేదు. ఎన్.టి.ఆర్ పథకాలను మీరు కంటిన్యూ చేయండి.

ఇదే ముఖ్యమంత్రి గారు పార్లమెంట్ ఎలక్షన్స్ ముందు ఏమి చెప్పారో అందరికి తెలుసు. పార్లమెంట్ ఎలక్షన్స్ ముందు కూడా కాదు, వారం రోజుల క్రిందట మేము ప్రొహిబిషన్ అమలుచేస్తామని చెప్పారు. మరి ఈ బిల్‌ను తీసుకొని రావడంలో వారు ఎంత చిత్తశుద్ధిగా వ్యవహరించారో ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోమనండి. నేను సూటిగా మాట్లాడుతున్నాను అని మీరు బాధపడవద్దు. మీ ప్రభుత్వంలో కొంత మంది శాసనసభ్యులు, కొంతమంది మినిస్టర్స్ కూడా ఈ వ్యాపారంలో లావాదేవీలు నడుపుతుంటే మీరు ఎందుకు యాక్షన్ తీసుకోలేదు. మీకు తెలుసు. తెలియదని కాదు. తెలిసి కూడ, ఈ గవర్నమెంట్‌ని నిలబెట్టుకోవడానికి, దానిని చూసీచూడనట్లుగా నటించారు. అదే విధంగా ఇది ఫ్లాప్ అయింది కాబట్టి, ప్రొహిబిషన్‌ను నేను రద్దు చేస్తున్నాను అని చెప్పి, అనేక చోట్ల అనేక సమస్యలు సృష్టించి, అనేక డ్రామాలు ఆడింది ఈ గవర్నమెంట్. ఇంకా ప్రజల అభిప్రాయాల్ని అర్థం చేసుకోలేని అమాయకమైన పరిస్థితిలో ఈ గవర్నమెంట్ ఉంది అనుకోవాలి.

30 శాతం మధ్యతరగతి వాళ్లు, 40 శాతం క్రింది తరగతుల వారు ఉన్నారు ఈ రాష్ట్రంలో. వారందరూ కూడా, ఈ ప్రొహిబిషన్ తీసేస్తే, వారి కుటుంబలు బజారున పడుతాయోమోనని ఆవేదనకు గురవుతున్నారు. అందుకే నేను ఎంతో ఆవేదనతో ఉదయమే అర్జర్మెంట్ మోషన్ ఇచ్చాను. అసలు ఈ బిల్‌ను సభలో పెట్టడానికి వీల్లేదు. ఎందుకంటే, ఎవరూ ఇవ్వని హామీలను ఆయన ఇచ్చారు. ఆయన ఇచ్చిన హామీలు అటువంటివి. అపర గాంధేయవాధిని నేను, తప్పకుండా మహిళల శ్రేయస్సు కోరేవాడిని, మహిళల యొక్క గౌరవాన్ని కాపాడుతానని 6 కోట్ల రూ.లు ఖర్చు పెట్టి. టి.వి.ల్లో పబ్లిసిటీ చేసుకొన్న ఈ ముఖ్యమంత్రిగారు, పార్లమెంట్ ఎన్నికల ముందు నా ప్రాణం ఉన్నంతవరకు దానిని కాపాడతామని చెప్పిన ఈ ముఖ్యమంత్రిగారు ఈ రోజు ఆర్థిక విధానాన్ని అర్థం పెట్టుకొని, ఈ విధంగా ప్రజల యొక్క శ్రేయస్సును ఎన్.టి. రామారావు గారు ఇంప్లిమెంట్ చేసిన ఆశయాల్ని నీరుగార్చడం అన్నది చాల దురదృష్టకరమైన ఘడియ ఇది. అందుకనే మా పార్టీ తరుపున నిరసనను తెలియజేస్తున్నాను. అసలు ఈ బిల్ మీద డిస్కషనకే వీల్లేదు. బిల్‌ను ప్రవేశపెట్టడానికి వీల్లేదని చెప్పి, మా పార్టీ తరుపున నిరసన తెలియచేస్తూ, వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి వాకౌట్ చేశారు)

శ్రీ ఎం. కాశిరెడ్డి :- అధ్యక్షా, మద్యనిషేధ బిల్లుకు సవరణ తీసుకొని వస్తూ ప్రవేశపెట్టిన బిల్‌కు నేను మద్దతు తెలియచేస్తూ, ముఖ్యంగా నేను కొన్ని సూచనలు మీ ద్వారా సభ వారికి తెలియచేస్తాను.

అధ్యక్షా, గతంలో మద్యం సేవించే వారిని నీచంగా చూసేవారు. చాల పలుచగా చూసేవారు అటువంటి పరిస్థితుల్లో మద్యాన్ని ఒక ఆదాయంగా తీసుకొని గత ప్రభుత్వాలు అధికారంలో కొనసాగాయి. మద్యం, సారా మీద వచ్చే డబ్బుతోనే ప్రభుత్వాలు నడవడం అలవాటు చేసుకొన్నాయి. మీకు తెలుసు ఆక్షన్స్‌లో కలెక్టర్సే పాటదారులను ఎంకరేజ్ చేసి, ఇక్కడ డి ఆర్.డి..ఎ. పథకాలున్నాయి. అక్కడ డి.పి.ఎ.పి ప్రోగ్రామ్స్ ఉన్నాయి, కాబట్టి పాట బాగా పెట్టండి, ఆ ప్రాజెక్టులు వస్తాయి, ఈ ప్రాజెక్టులు వస్తాయని చెప్పారు. అయితే సారా వ్యాపారములో రాను, రాను కొత్త కొత్త పథకాలు పెట్టారు. వారుణవాహిని అని ప్లాస్టిక్ సంచుల్లో సారాను, మంచినీళ్ల కూడ దొరకని కుగ్రామాలకు కూడ తీసుకొని వెళ్లడం జరిగింది. ఆర్టీసి బస్సులో కూడా కొంత దూరం పోయిన తరువాత నిషా తగినప్పుడు, జేబులో ఉన్న సారా ప్యాకెట్ తీసుకొని, త్రాగే సులభమైన పద్ధతులు వచ్చాయి ఆ విధంగా సారా వ్యసనానికి బలైపోయారు. అది ఆ విధంగా విస్తరించిన తరువాత, మహిళల్లో ఒక మహోద్యమం వచ్చింది. దాని ఫలితంగానే కీర్తిశేషులు ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత మద్యనిషేధం పెట్టిన సంగతి మీ అందరికీ తెలుసు. గత రెండు సంవత్సరాలుగా మద్య నిషేధం ఏ విధంగా అమలుపరచబడింది. ఎట్లా జరిగింది అనే దానిని మనం కొంత రెవ్యూ చేసుకోవలసిన ఆవశ్యకత ఉంది. గత చరిత్రను పరిశీలిస్తే, కమ్యూనిస్ట్ దేశాలు యొక్క విధానాల్లో స్టైల్ ఆఫ్ ఫంక్షనింగ్‌లో అనేక మార్పులు వచ్చాయి. మొదట అనుకొన్న పాలసీలు అన్నీ కూడా రెవ్యూ చేసి, ప్రజల అవసరాలకు, ప్రయోజనాలకు అనుగుణంగా మార్పులు తీసుకొని వచ్చారు. మనం అవన్నీ చూస్తూనే ఉన్నాం. మన భారతదేశంలో కూడా పెట్టుబడిదారీ వ్యవస్థను రూపుమాపాలనే ఉద్దేశ్యంతో పబ్లిక్ సెక్టార్స్‌ల్లో ఎన్నో కార్పోరేషన్స్ తెచ్చాం. అయితే వాటి యొక్క వనితీరును పునఃసమీక్షించి, తిరిగి ప్రియివైజేషన్ వైపు మొగ్గుతున్నాం. అందువల్ల, మనం పెట్టేది అదే విధంగా ఉండాలి, దానిని మార్చకూడదు అనేది కూడదు అని నేను ఈ సభ ద్వారా మనవి చేస్తున్నాను. అధ్యక్షా మీకు తెలుసు ఈ రెండు సంవత్సరాల్లో మద్యనిషేధం వల్ల ఎవరు లబ్ధిపొందారో.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ఈ వ్యాపారం మీద మజిల్ పవర్‌తో మనీ పవర్‌ను సంపాదిస్తున్నారు. ఎవరు ఎన్ని ఎక్కువ మర్జర్ చేస్తే వారే ఇంకా బాగా సంపాదిస్తున్నారు. ఉదయం 10 రూ.లు పెట్టుబడి పెడితే సాయంత్రానికి 100 రూ.లు సంపాదిస్తున్నారు. దానిని ఆపడానికి ఎవరి తరం? తుపాకులు ఎక్కి పెట్టినా వాడు సంపదించేది సంపాదిస్తూనే ఉన్నాడు. కాబట్టి ఇటువంటి నున్నితమైన ఈ సమస్యల్ని అన్ని రాజకీయపక్షాలు రాజకీయం చేయకుండా, దానిని ప్రక్కదారి పట్టనీయకుండా, క్రిమినల్స్ చేతుల్లోకి పోకుండా చూడాలి. క్రిమినల్స్ చేతుల్లోకి వెళ్లితే ఏ విధమైన పరిణామాలు వస్తాయో మన అందరికీ తెలుసు. ఆనాడు ఎంతో మంది తమ ఆత్మ బలిదానంతో ఈ స్వాతంత్ర్యం తెచ్చారు. దానిని, ఈ ఆగష్ట్ హావ్‌ను మనం రక్షించుకోవాలి. కాబట్టి క్రిమినల్స్ రాకుండా చూడవలసిన బాధ్యత మన అందరి మీద ఉంది.

అధ్యక్షా, కేవలం చట్టం చేసినంత మాత్రాన మార్పు రాదు గత చరిత్రను పరిశీలిస్తే, రాజారామ్మోహన్‌రాయ్ రూపుమాపిన సతీసహగమని చట్టం వల్ల ఆగిపోలేదు. ప్రజల్లో ఆయన మార్పులు తీసుకొనిరావడం, సంఘసంస్కర్తలు ముందుకు రావడం వల్లనే అది జరిగింది. అదే విధంగా కందుకూరి వీరేశలింగం పంతులు రూపుమాపిన బాల్యవివాహం రద్దు కేవలం ప్రజలు ముందుకు వచ్చి, ఉద్యమాలు చేయడం ద్వారానే సాధ్యమైంది. వరకట్న నిషేధ చట్టం ఏమైంది? ఎంత ఎక్కువ కట్నం తీసుకొని, ఎంత ఆర్భాటంగా పెళ్లి చేస్తే అంత గొప్పగా ఫీల్ అవుతున్నాం. మనం ఆ పెళ్లిళ్లకు వెళ్లుతున్నాం. కాబట్టి కట్నం తీసుకొనే వాడి పెళ్లికి వెళ్లకుండా ఉంటే, తీసుకొనే వాడు కూడా సంకోచిస్తాడు. కాని మద్య వ్యాపారం చేసి, ఎంత సంపాదిస్తే, అంత గొప్పగా వాడిని కీర్తిస్తూ ఉంటే, చట్టాలు ఏమి చేస్తాయి? శాసనాలు ఏమి చేస్తాయని ప్రశ్నిస్తున్నాను.

చుట్టు ప్రక్కల రాష్ట్రాల నుండి మద్యం స్మగ్లింగ్‌లాగా వచ్చి పడుతూ ఉంటే, ఎక్కడకక్కడ వస్తూ ఉంటే ఎట్లా? ఉదాహరణకు చెబుతాను, నా నియోజకవర్గంలోని వెలిగొండ పోలీసు స్టేషన్ ఎస్.ఐ. 23 ఫుల్ బాటిల్స్ తీసుకొని వెళ్లుతూ ఉంటే, వెల్లూరులో పట్టుబడ్డారు. చట్టాన్ని రక్షించాల్సిన ఎస్.ఐ. యిట్లా వుంటే చట్టాన్ని చేస్తున్న మనలోనే కొంతమంది యింకా వర్నల్ హేబిట్సును వదులకోలేక, ఈ రకంగా అన్ని పార్టీలలోనూ వున్నారు. ఎవరు అతీతులు? మనలో మార్పురావాలి ఫంక్షను చేస్తే మద్యం తీసుకున్నవాడే మంచివాడు, మొనగాడును. మాబోటివారు చేతకాని, పనికిరానివాళ్లం, చవటలం అంటారు. ప్రజలలో యిపుడు చైతన్యం మార్పు వచ్చాయి. గమనిస్తున్నారు మీడియా ద్వారా. ఈ రిలాక్సు చేసిన మనీతో మన యంత్రాంగం పటిష్టం చేయాలి. మీడియాకు ఎక్కువ ఖర్చుపెట్టాలి. త్రాగుబోతుకు ఏ విధంగా కష్టాలు వస్తాయి? ఏ విధంగా మరణం సంభవిస్తుంది అనేది ప్రచారం ద్వారా రావాలి.

6.20 సా॥

ఇప్పుడు బస్సులలో చూస్తున్నాం. గతంలో విపరీతంగా స్మోక్ చేసే వారు యిపుడు సిగ్గుపడుతూ, నందేహిస్తున్నారు. ఆ విధంగా పబ్లిక్‌లో ఛేంజ్ వస్తే, అవగాహన వస్తుంది. ఆ పరిస్థితి వస్తేనే యివన్నీ అరికట్టబడతాయి. చిత్తశుద్ధితో ప్రభుత్వాలు అమలు చేస్తున్నా క్రిందిస్థాయిలో అమలు చేసేది ఎవరు? మనం పీటన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలని మనవి చేస్తున్నాను. మహారాష్ట్రలో సంఘ సంస్కర్తలు వారు చేసిన కృషి ఫలితంగా గ్రామాల్లో కట్టుబాట్ల ద్వారా మార్పు తెచ్చారు. గతంలో మనకు కూడా గ్రామాలలో కట్టుబాట్లు ఉండేది. త్రాగుబోతులలో కూడా అటువంటి మార్పు వస్తేనే మనం తీసుకురాగలము. ఒంగోలులో లాకప్ డెత్ జరిగింది. త్రాగోబోతును, అమ్మేవాడిని శిక్షిస్తే జరిగింది. కొన్ని ఫాల్సు రేప్ కేసులు పెడుతున్నారు. కొందరు ఎస్.ఐ., సి.ఐ.లు నిజాయితీగా పనిచేసే వారివి, అనేక రకాలు కేసులు పెడుతున్నారు. అందుకని ఈ మద్యం రాకెట్సును, స్మగ్లర్లను అరికట్టాలంటె ఎవరైతే 20 నుంచి 30 సంవత్సరాల వరకూ అడిక్ట్ అయివున్నారో వారు ఏ విధంగానైనా తాగుతారు. అటువంటి వారికి రిలాక్సు చేసి బార్సు రెస్టారెంట్లు లేకుండా కొన్ని సెంటర్లలో

పెట్టి, ధిల్లీలో మాదిరి పెడితే మద్యం రాకెట్టు, స్మగ్లర్లు అరికట్టబడతారు. కేవలం ఈ మద్యం డబ్బుతో మనం నడవాలనే ఆలోచన కాకుండా ఈ మద్యం మాఫియాలను, స్మగ్లింగులను అరికట్టే విధంగా కృషి చేయాలని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, లక్ష్మీపార్వతిగారు సభలో లేరు. వారు కొన్ని వ్యాఖ్యలు చేసారు. ఎమ్మెల్యేలు, గన్‌మెన్‌లని చెబుతున్నారు. ఆమె పర్సనల్ ఫ్యామిలీ డాక్టర్ డాక్టర్ అనిల్ అనే ఆయన బంజారాహిల్స్‌లో దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారి యింటి మీదకు తాగివెడితే, వారి అనుచరులు పట్టుకుంటే ఏం దొరికాయి? ఎవరు దీనికి అతీతులు? కేవలం వీళ్లు ఎన్‌కరేజ్ చేస్తున్నారని కాదు. మన సి.ఎల్.పి. లీడరు జనార్ధనరెడ్డి గారు పశ్చిమగోదావరి రైతులను పరామర్శ చేసి అయిన ట్రైన్‌లో వచ్చారు. వారి అనుచరులు మద్యం సేవించి వున్నారని, బాటిల్సు దొరికాయని అన్నారు. ఇది హౌసులో కూడా వచ్చింది. ఈ రెండు కేసులు కేవలం ఉదాహరణలు. అదే విధంగా బి.జె.పి. కార్యకర్తల నుంచి సీజ్ చేసినట్లు పేపర్లలో వచ్చింది

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- మినిస్టరు బాలయోగి గారి మనుషుల దగ్గర మద్యం దొరికింది. ముఖ్యమంత్రి గారి హెరిటేజ్ పాలవ్యానుల్లో మద్రాసు, బెంగుళూరు పాలకు పోయి వచ్చేటప్పుడు బ్రాందీ, విస్కీ తీసుకువస్తున్నాయి, మేము ప్రూవ్ చేస్తాం.

శ్రీ ఎమ్. కాశిరెడ్డి :- నేను మాట్లాడుతున్నప్పుడు మీరు మాట్లాడటం సభా సంప్రదాయం కాదు. ఆయన సీనియర్ లీడర్. 1964లో చట్టం చేస్తే, అట్టి భయపడే పరిస్థితులలోనే అది అమలు కాలేదు. అటువంటి పరిస్థితులున్నాయి. డిస్టిలరీస్, బ్రూవరీస్ మీద ఎన్.టి. రామారావు గారి టైములో సంతకం చేసినపుడు అల్లరి చేశారని అంటున్నారు. వారికి ఉద్దేశ పూర్వకంగా యిది లేకపోయినా, లక్ష్మీపార్వతి గారు ప్రోత్సహించిన సంగతి మనకు తెలుసు. ఏనాడూ కాంగ్రెస్ నాయకుల ఇంటికి భోజనానికి వెళ్లని ఎన్.టి. రామారావు గారు నుబ్బరామిరెడ్డి గారి ఇంటికి వెడితే, మాగుంట నుబ్బరామిరెడ్డిగారు కూడా అక్కడకు వచ్చారు. ఇవన్నీ ప్రజలలో ఎన్‌క్యాష్ చేసుకోవడానికి ఎందుకు ప్రచారం చేస్తారు. సమస్యల్ని తప్పుదోవ పట్టించే విధంగా కాకుండా, బేరీజు వేసుకుని ప్రజలకు సంబంధించిన ఈ నున్నితమైన సమస్యను కూర్చుని సెటిల్ చేసుకుంటేనే ఈ మాఫియా ర్యాకెటు బలవడకుండా వుంటాయి. ఆ బాధ్యత మనందరి మీద ఉంది. లక్ష్మీపార్వతి గారు కొన్ని వ్యాఖ్యలు చేసారు. అందరూ కలిసి ఎన్.టి.ఆర్.గారిని వెన్నుపోటు పొడిచారని. మేమేదో ప్రజలకు ఒరగబెడతామని నియోజకవర్గంలో ప్రజలు ఆశించారు. అయితే ఈమె ఎంటరీ అయినాక కొద్ది కాలంలోనే ఎన్టీఆర్ గారి స్టైల్ ఆఫ్ ఫంక్షన్‌ను మార్చివేసింది. 6 - 7 గంటలపాటు శాసనసభ్యులు వెయిట్ చేసినా ఈమె పుణ్యమా అని వారి ఇంటర్వ్యూ దొరికేది కాదు. అంటే వేరేదారిలో ఈమెను యింటర్వ్యూ చేసుకోవాలని ఆమె ఉద్దేశం. కొంతమంది పోయారుగాని, మావంటివారు పోలేదు. ఆ విధంగా ఆయనను డైవర్ట్ చేసింది. మీకు తెలుసు. ఎన్టీఆర్ గారిని గద్దె దించాలని లేదు. కొంతమంది ఎమ్మెల్యేలు నిష్కారణంగా నస్సెందు కాబడిన ఫలితంగా ఎమ్మెల్యేలు ఎట్లా అయిన ఈమె నలహాలు వినవద్దని, ఆ విషయం అంతా టి.వి.లో టెలికాస్టు అయింది. ఎమ్మెల్యేలు పుల్లలని, అంత హీనంగా

ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలని చిత్రీకరించారు. ఈ విషయాలందరికీ తెలుసు. మాటమాటకు ఎందుకు వెన్నుపోటు అని మాట్లాడతారు? ఈమె వెన్నుపోటు పొడిచిన వీరగంధం బ్రతికాడు. కాబట్టి, మద్యం మాఫియాలను అరికట్టాల్సిన అవసరం ఉంది. కేవలం ఆదాయం కోసమే యిది చేస్తున్నామని కాకుండా ఈ రిలాక్సేషను విషయంలో ముఖ్యమంత్రిగారు ఆలోచించాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) :- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ మద్య నిషేధ చట్టాన్ని సవరించడానికి ఏ పరిస్థితులలో ఈ బిల్లు తీసుకురావాల్సి వచ్చిందో యిక్కడున్న అన్ని పార్టీల నాయకులతో బాటు ప్రతి ఒక్క శాసనసభ్యుడూ ఆలోచించాల్సిన అవసరం ఉంది. కష్టమైనా, యిష్టం లేకున్నా సమాజ శ్రేయస్సు కోసం, సమాజ మనుగడ కోసం, గతంలో చేసిన చట్టాలను మార్చుచేయడానికి కఠోర నిర్ణయాలు తీసుకుంటూ, ఆ చట్టం సవరణ చేయాల్సిన అవసరం ఈనాడు ప్రభుత్వానికి, ప్రభుత్వానికి మార్గదర్శకంగా నిలిచే ఈ శాసనసభకూ ఉంది. గతంలో మనం చేసిన చట్టాలను మనం ఏ విధంగా యింప్లిమెంటు చేయగలిగాలి? వీటిలో వున్న లోటుపాట్లను సవరించకుని, సమాజంలో జరిగే హాని తగ్గించడానికి మనం చేసే ప్రతి చట్టం దాని నేపథ్యంలో సవరణ చేయవలసి వుంటుంది. మనం ఈ సవరణను ఈ రోజుతో చూడకుండా చరిత్రలోకి వెళ్లి చూస్తే చరిత్రలో ఎన్నో ఉద్యమాలు వచ్చాయి. ఎన్నో సంస్కరణలు వచ్చాయి. ఏ సిద్ధాంతమైనా, ఉద్యమమైనా సమాజంలో వచ్చే మార్పు చేర్పులకు అనుగుణంగా సవరణలను పొందుతూ ముందుకు సాగిపోయిందే తప్ప సవరణలు లేకపోతే నిజానికి ముందుకు సాగలేదు.

6.30 సా॥ ముఖ్యంగా ఈ ఆర్థిక రాజకీయ వ్యవస్థలో, ప్రజాస్వామ్యంలో ఇటువంటి కాలానుగుణమయిన మార్పులు ప్రజలకు హితమయిన మార్పులు చేయక తప్పదని చరిత్ర నేర్పుతోంది. సోదర శాసనసభ్యులు గాంధీ గురించి, గాంధేయవాదం గురించి మాట్లాడారు. ప్రధానంగా ఇందులో ఈ దేశ స్వాతంత్ర్యం కోసం నాయకుడుగా ఎదిగిన గాంధీగారు వారికి ఇష్టం లేకపోయినా కొన్ని నిర్ణయాలు తీసుకొన్నారు. దేశ సమైక్యత కోసం,సమగ్రత కోసం దీక్ష పూనారు. అలనాడు దేశవిభజన కావాలని పట్టుబడితే, వారికి ఇష్టం లేకపోయినా తలవంచక తప్పలేదు. దేశవిభజనకు అంగీకరించక తప్పలేదు. గాంధీగారు ఇష్టం ఉండి చేశారో అంటే లేదని చరిత్ర చెబుతున్న సాక్ష్యాలను పరిశీలిస్తే కష్టంతో ఇష్టం లేకపోయినా సరే అని దేశ విభజనకు అంగీకరించిన పరిస్థితి వచ్చింది. ప్రపంచంలో కీలకమయిన పాత్ర వహించిన రష్యా భౌతికవాద సిద్ధాంతాన్ని నమ్మారు. వారు అగ్రస్థాయికి ఎదిగినా, ప్రైవేటు పెట్టుబడిదారీ వ్యవస్థకు ఏ పరిస్థితిలో కవాటాలు తీయవలసి వచ్చిందో ఆలోచించాల్సిన అవసరం మనకు ఉంది. వారు నమ్ముకున్న సిద్ధాంతంలో కొన్ని లోపాలు వున్నాయనీ, సామాన్య మానవుడు కడుపు మంటతో, ఆకలితో దారిద్ర్యం అనుభవిస్తుంటే మనం నమ్ముకున్న సిద్ధాంతాలు చూపిస్తున్న దారి వదలి ఆశతో, మనకు కనిపిస్తున్న మరో ప్రత్యామ్నాయ వైపు చూడాలంటే గోర్బచెవ్ వంటి నాయకులు రష్యాలో, డెంగ్ వంటి నాయకులు చైనాలో అనేక సంస్కరణలు తెచ్చి ఆర్థిక విధానాన్ని సరళీకృతం చేసి ప్రైవేటు పెట్టుబడిదారీ వ్యవస్థను కూడా కలుపుకొని, దాని కోసం సమాజంలో అట్టడుగు కార్మికుడి

కడుపు నింపడం ముఖ్యోద్దేశ్యంగా భావించారు. వారి కుటుంబాలలో దీపం వెలిగించాలనే ఉద్దేశ్యంతో చేశారు తప్ప వారి మౌలికమయిన సిద్ధాంతాల పట్ల నమ్మకం లేక కాదు. ఇది చారిత్రక సత్యం. చరిత్ర చెబుతున్న ఆధారాలు. ఈ నేపథ్యంలో మనం మన భారతదేశంలో చేపట్టిన...

(సిపిఐ పార్టీకి చెందిన గౌరవసభ్యులు శ్రీ జి. మల్లేష్ లేచి అభ్యంతరం తెలుపసాగారు)

నేను గౌరవంగా మాట్లాడాను తప్ప దురదేశ్యంతో కాదు. నాకు తెలిసిన చారిత్రక సత్యాలు సభ దృష్టికి తెస్తున్నాను. ' మన భారతదేశంలో మనం పెట్టుబడిదారీ వ్యవస్థకు చోటు కల్పించకూడదనే, గుత్తాధిపత్యం, అధికార కేంద్రీకరణ తగ్గించాలనే ఉద్దేశ్యంతో వబ్లిక్‌రంగ సంస్థలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నాలుగయిదు దశాబ్దాలుగా వీటిని పరిశీలించినపుడు, ఇవి నత్తనడక నడుస్తూ, ప్రజాధనం దుర్వినియోగం అయి, ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేటీకరణ పేరుతో, డిస్ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో ఇతర వ్యక్తుల చేతిలో పెడుతున్నాము అంటే ఒకనాడు నమ్మిన సిద్ధాంతాలను కాలానుగుణంగా మార్చుకొంటున్నాము తప్ప మనం సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పోవడం లేదు. అదే ప్రజాస్వామ్య విధానం. ఇదే ముఖ్యమయింది. కాలానుగుణంగా ప్రజలకు ఏది హితం అవుతుందో అదే చేయాల్సిన అవసరం ఉంది. మద్యనిషేధం చాలా నున్నితమయిన సామాజిక ఉద్యమం గురించి మాట్లాడితే, సమాజంలో విప్లవం ద్వారా చైతన్యం వచ్చి అది ప్రజల సహకారం ద్వారానే సాధ్యం అవుతుంది తప్ప ప్రభుత్వం చట్టం తెస్తే ఉపయోగింలోకి వస్తుంది అని అనడం భ్రమ. ఇది వాస్తవాలకు దూరంగా వున్న విషయం. ఈ ఒకటిన్నర సంవత్సరాల కాలంలో మద్యపాన నిషేధాన్ని మన అనుభంలో తరచి చూస్తే ఇదే శాసనభలో ప్రతిపక్షాలవారు, ఇతరులు కూడా చెప్పారు. మద్యం పుష్కలంగా ప్రతి గ్రామములోను దొరుకుతుంది, ఈ రోజు అంతా విచ్చవిడిగా, గ్రామ గ్రామంలోను లభ్యం అవుతోంది అంటే దానికి కారణం ఏమిటి? మనకున్న యంత్రాంగం ఏమిటి అని ఆలోచించాలి. మన సమాజంలో గతంలో జరిగిన నష్టాని సరిచేయడానికి, పేద కార్మికుడు నష్టపోతున్నాడనే ఉద్దేశ్యంతో ఈ చట్టం తేవడం జరిగింది. ఈ రోజు అదే చట్టం వలన సమాజానికి మరింత నష్టం వచ్చే పరిస్థితి వచ్చింది. మద్యనిషేదము ద్వారా అక్రమ సారా అమ్మకానికి అలవాటుపడి సంఘ విద్రోహక మాఫియాలు తయారవుతున్నాయి. వారు సంపాదించిన ధనంతో పాటీ ప్రభుత్వాన్ని నడిపేస్థాయికి వారు వచ్చారు. రాబోయే కాలంలో దేశంలో శాసనసభ్యులు రాజ్యం చేయరు. శాసనసభలో కూర్చునే సభ్యులు కాదు. మాఫియా ముఠా నాయకుల చేతుల్లోకి పోతుందని ఖచ్చితంగా చెప్పగలుగుతాను. దీనికి అమెరికా లాంటి దేశాలలో గతంలో జరిగిన విధానాలే మనకు సాక్ష్యం అని తెలుస్తున్నది.ఈ నిషేధం ఇలానే కొనసాగితే, మాఫియా సంస్కృతి పెరిగి, మద్యపాన నిషేధం విధించినందున అన్యాయం జరుగుతుంది. సమాజానికి దీనివలన కలిగే నష్టానికి రెండింతలు ఈ వ్యవస్థ కబళిస్తుందని తెలియజేస్తున్నాను. ఈ రోజు ప్రభుత్వం మద్యపాన నిషేధం నడలిస్తుంది అంటే ఆదాయం కోనమే అనేవాదనతో నేను ఏ మాత్రం ఏకీభవించను. ఆదాయం కోనం ప్రత్యామ్నాయ మార్గాలు ఎన్నో వున్నాయి. ఈ ముఠా సంస్కృతిని అరికట్టడానికి ఏమిచేశామని చూస్తే, ప్రభుత్వంతో ఏది సాధ్యం అవుతుందా అని ఆలోచించాల్సిన అవసరం ఉంది. అనంతపూర్

జిల్లాను ఆదర్శంగా తీసుకొంటే అక్కడ 400 కిలో మీటర్ల దూరం రాష్ట్ర సరిహద్దు ఉంది ఎక్సయిజ్ శాఖలో కేవలం 400 మంది కానిస్టేబుల్స్ వున్నారు ఎన్ని కిలోమీటర్లు వారు కంట్రోల్ చేయగలరు? రాష్ట్రంలో వున్న 60 వేల గ్రామాలకు, 10 గ్రామాలలో 10 కేసులు వస్తే రోజుకు 6 వేల కేసులు ఏ న్యాయస్థానం విచారణ చేస్తారు? ఇది విచారణ చేయడానికి ఎన్ని వెల కోట్ల సంవత్సరాలు కావాలి? కాలగ్రహణం పట్టిన చట్టానికి, దానిని సమాజానికి ఉపయోగపడే విధంగా మార్పు తీసుకొని రావలసిన నేపథ్యంతో సవరణ చెయడం జరిగింది నిషేధం కొనసాగించాలనే ఉద్యమకారులతో మేము కూడా ఏకీభవిస్తున్నాము ఈ పరిస్థితిలో నిషేధం కొనసాగించవలసిన బాధ్యత కేవలం ప్రభుత్వానిదే కాదు మొత్తం కేవలం విమర్శలకే పరిమితం అవుతామనేది కాదు సలహాలు ఇవ్వాలి నిజాయితీతో నడుం బిగించిన మహిళలు ప్రతి గ్రామంలోనూ సారా పారుతుంటే ఎందుకు ఊరుకొంటున్నారు అని ఆలోచించాలి రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించి గ్రామ గ్రామంలో మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దీనిని అరికట్టిననాడే మద్యపాన నిషేధం సఫలం అవుతుంది

మనదేశంలోనే నాలేగాంసిద్ధి గ్రామంలో గ్రామస్థులె కూర్చొని త్రాగినవాడికి గ్రామసభలో శిక్ష విధించారు తద్వారా ప్రభుత్వ అవసరం లేకుండా వారు మద్య నిషేధం అమలు చేసుకొగలిగారు ఈ సభలో వున్న ప్రతినాయకుడు ప్రజలను ఇదే విధంగా చైతన్యవంతులను చేయవలసి ఉంది ఒకరిమీద ఒకరు ఆరొపణలు చేసుకొంటూ మురానంస్కృతిని ఎదగనిస్తే, ప్రజాస్వామ్య వ్యవస్థ కూకటివేళ్లతో పెళ్లగించబడే పరిస్థితి ఏర్పడుతుంది దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చేసిన ఈ చట్ట సవరణను సహృదయంతో స్వీకరించి అన్ని పక్షాల వారు తమసూచనలను తెలియజేసి, ఆమోదించవలసిందిగా కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజెస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు :- రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు జరపాలని మన గౌరవ ముఖ్యమంత్రిగారు నీతితో, నిజాయితీతో, చిత్తశుద్ధితో దీనిని ప్రవేశపెట్టారు కానీ వారి యొక్క ఆశయాలు నెరవేరాలంటే, మన పొరుగు రాష్ట్రాలలో కూడా నిషేధం అమలు ఉండాలని భావించి వారిని కూడా రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఆనాటి భారత ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు గారిని దేశం అంతా ప్రొహిబిషన్ పెట్టమని గౌరవ ముఖ్యమంత్రిగారు కోరారు కానీ ప్రక్క రాష్ట్రాలలో గానీ, భారతదేశంలో కానీ ప్రొహిబిషన్ పెట్టలేని పరిస్థితి ఏర్పడింది. అందువలనే అటు మద్రాసు, ఇటు కర్ణాటక, మన రాష్ట్రంలో పొందిచ్చేరి గవర్నమెంట్‌కు చెందిన యానాంలో గానీ అటు ఉత్తరం వైపు ఒరిస్సా నుండి విపరీతంగా మద్యం నరఫరా అవుతోంది. దాని కోసం ప్రభుత్వ యంత్రాంగం ఎంత కృషి చేసి, ఎన్ని రెయిడింగ్స్ చేసి, దాడులు చేసి, కేసులు పెట్టినా సాధించలేకపోయాము. ప్రతి గ్రామంలోనూ, విచ్చలవిడిగా, స్వేచ్ఛగా
6.40 సా. సారా, బ్రాందీ అమ్మకం జరుగుతోంది. మన తెలుగుదేశం ప్రభుత్వం చేసినమంచి కార్యక్రమాన్ని ఏ విధంగా చెడగొట్టాలని చెప్పి, భ్రష్ట పట్టించాలని చెప్పి, కొన్ని రాజకీయశక్తులు, ఆరాచక శక్తులు ఈ మ్యదపానాన్ని ఏ విధంగా పారిస్తున్నారో రాష్ట్రంలో అందరికీ తెలుసు. కాబట్టి దీనిని ఏ విధంగా అరికట్టాలి అంటే అరికట్టలేని పరిస్థితి

ఏర్పడుతోంది. దీనికి పోలీసు శాఖ విఫలం అయింది, ఎక్సైజు శాఖ విఫలం అయింది. ఈరెం శాఖలూ విఫలమయ్యాయి. మొట్టమొదట కేసులు పెడితే ఆ కేసుకు 50/- నుంచి 50 వరకూ జరిమానా వెయ్యాలని చెప్పారు. ఆ పెట్టిన కేసులలో మహిళలు ఎంతమం వుదుపులు ఎంతమంది అనేది ఒకసారి పరిశీలించండి అనేకమంది స్త్రీలు కూడా వున్నా మద్యం కేసులను పోలీసువారు కోర్టుకు అప్పజెబితే వారి ఆదాయం పడిపోతుంది అలాగే ఎక్సై వారు పట్టుకొని కోర్టుకు అప్పచెప్పిన వారి ఆదాయం పడిపోతుంది. కాబట్టి ఆ పోలీ స్టేషనులోనో, ఎక్సైజు స్టేషనులోనో ఎంతో కొంత పరిహారానికి చారు పాల్పడి వారిని ఒదిలిపెట్టే సందర్భాలు అనేకం వున్నాయి.

ఎందుకంటే కొనుక్కునేవాడు లేకపోతె అమ్మేవాడే వుండడు అనే వుండదు. కొనుక్కునేవా అధికంగా వున్నారు. సమాజంలో, ప్రజలలో మార్పు రావాలి. మార్పు రాకుండా చట్టాన్ని ఎం కట్టుదిట్టంగా అమలు చేసినా దీనిని నిర్వీర్యం చేయడానికి అనేక దుష్టశక్తులు వున్నాయి రాష్ట్రం మొత్తం మీద జనాభా లెక్కలోకి తీసుకుంటే 100 శాతం జనాభాలో 50 శాతం మం స్త్రీలున్నారు. వారు త్రాగరు. మిగతా 50 శాతంలో 20 శాతం త్రాగేవారున్నారు. మిగతా 30 శాత పురుషులు త్రాగరు. 20 శాతం పురుషులు మాత్రమే త్రాగుతారు. ఆ 20 శాతంలో 15 శాత సారా త్రాగేవారున్నారు. ఆ సారాకు మనం పర్మిషన్ ఇవ్వడం లేదు. 5 శాతంమాత్ర ఐ.ఎం.ఎఫ్.ఎల్. త్రాగేవారున్నారు. వీరు మధ్యతరగతి వారు, అప్పర్ క్లాస్ వారు. కాబట్టి ఈ శాతం త్రాగేవారి కోసం 80 శాతం త్రాగని వారిని బలిపెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగ వుండకూడదు. కాబట్టి గౌరవనీయ ప్రొహిబిషన్ శాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన మద్య నిషేధ బిల్లును సంపూర్ణంగా బలపరుస్తూ ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాల తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి :- అధ్యక్షా, ఈ రోజు ప్రొహిబిషన్ మంత్రిగారు ప్రవేశపెట్టిన మద్యనిషేధ చట్టం అమెండ్‌మెంట్‌ను నేను వ్యతిరేకిస్తున్నాను. దయచేసి ఇప్పటికైనా దీనిని విత్‌డ్రా చేసుకోవాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, నాకన్నా ముందు మాట్లాడిన సభ్యులు చెప్పినట్లు 1994 ఎన్నికలలో 3 ప్రధాన ఎన్నికల వాగ్దానాలపై తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు నెల్లూరు జిల్లాలో మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. మద్యాన్ని నిషేదించమని, వారి కుటుంబాలను కాపాడాలని పెద్ద ఉద్యమం చేసారు. ఆ రోజు వున్న ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి గారు సారాను నిషేధించారు. ఐ.ఎం.ఎఫ్.ఎల్.ను కంటిన్యూ చేశారు.

ఆ రోజు ఉన్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గౌరవనీయులు కీ॥శే॥ ఎన్.టి. రామారావు గారు తాను అధికారంలోకి రాకముందు, ఎన్నికలు రాకముందు, తెలుగు జాతి ఆశలకు, ఆశయాలకూ ప్రతీక తెలుగుదేశం పార్టీ ప్రణాళిక అని ఒక ప్రణాళికను ముద్రించారు. ఇందులో చూసినట్లయితే, మద్య నిషేధం గురించి వారు వ్యాఖ్యానించారు. "ఎక్సైజు శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తుంది. అయితే మద్యపానం వల్ల

ప్రజా జీవితం [illegible] కైవసము కాదు ఎన్నో సామాన్య సంసారాలు [illegible] చిక్కుకొని [illegible] కాబట్టి ఈ తమ సంసారాల శ్రేయస్సు [illegible] ఈ ఉచిత విద్యుత్ ను ఎత్తివేసి బిల్లులు కారాదని తెలుగుదేశం పార్టీ [illegible]

[illegible] తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నారా చంద్రబాబు నాయుడుగారు ప్రతీ [illegible] రాష్ట్రంలో ఏనీ రామారావుగారు [illegible] ఈ [illegible] ఈ [illegible] పథకాలు [illegible] అన్నారు. అన్నలూ, అక్కల్యాలు [illegible] వేశారు. చాలా, గుండె [illegible] ఎన్.టి. రామారావు గారు [illegible] ఎన్.టి. రామారావు గారు బ్రతికి వున్నట్లయితే ఈ రోజు ఏ విధంగా వుండేదో ఆలోచించమని ఒకసారి తమద్వారా తెలుగుదేశం నాయకులను [illegible]

అంతేకాదు, 1994లో [illegible] ఎన్నికల మానిఫెస్టోలో చెప్పారు. [illegible] శ్రేయస్సును [illegible] రూ 50/- లకే విద్యుత్‌సౌకర్యం కల్పించడం మా ఆశయం. ప్రజలకు [illegible] ఎన్.టి.ఆర్ గారు 1994లో ఎలక్షన్ మానిఫెస్టోలో చెప్పారు. ఈ ముఖ్యమంత్రి గారు తాను ముఖ్యమంత్రిని అయిన తరువాత 1996 తెలుగుదేశం ప్రణాళికలో చెప్పారు. సంపూర్ణ మద్యనిషేధం గురించి, "దేశవ్యాప్తంగా సంపూర్ణ మద్య నిషేధాన్ని అమలుచేయడం తెలుగుదేశం పార్టీ లక్ష్యం. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజల మద్దతు, రాజకీయ దృఢసంకల్పం వజ్రాయుధంగా సంపూర్ణ మద్యనిషేధాన్ని విజయవంతంగా అమలుచేయడం జరుగుతుంది. మద్యనిషేధం అనేక సమస్యలకు, అనేక అవరోధాలకు లోనవుతుంది కనుక దేశమంతటా మద్య నిషేధాన్ని లమలు చేయడం మహాత్మాగాంధీకి ఘన నివాళి అవుతుందని" చెప్పి ఎన్.టి. రామారావు గారి బొమ్మ వేసుకుని, కీ.శే. ఎన్.టి. రామారావు గారి ఆశయ సాధన ధ్యేయంగా 1996 ఎన్నికల మానిఫెస్టో ప్రింట్ వేసుకున్నారు. దీంట్లో ఇంకొక విషయం ఏమిటంటే, "పేద ప్రజలే నా దేవుళ్లు, వారి సేవకే నా జీవితం అంకితం. దేశంలో పేదరికం పూర్తిగా రూపు మాపిననాడే స్వాతంత్ర్యం సిద్ధించినట్లు, ఆ లక్ష్య సాధనకు మనమందరమూ కలసి పనిచేద్దామని" చెప్పారు. ఇది ఎన్నికల మానిఫెస్టో.

ఈ రోజు చూస్తే, తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో అధికారంలోకి రావడానికి తోడ్పడిన 3 వాగ్దానాలలో ఇంతవరకూ రెండింటికి తూట్లు పొడిచారు. ఈ రోజు ఉన్న ఆ ఒక్క దానికి మంగళం పాడుతున్నారు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారని మనవి చేస్తున్నాను. ఇది నమ్మక ద్రోహం కాదా, ప్రజావంచన కాదా అని అడుగుతున్నాము.

మొదటిసారిగా 1994లో ఎన్.టి.రామారావుగారు తాను ముఖ్యమంత్రి అయిన సందర్భాన ప్రమాణ స్వీకారోత్సవానికి లాల్‌బహదూర్ స్టేడియంకు వెళ్తిన సందర్భంలో నేను కూడా అక్కడ వున్నాను ఈ మద్య నిషేధం గురించి వారు మాట్లాడినప్పుడు అక్కడకు వచ్చిన వేలాది మంది చప్పట్లుకొట్టారు. ప్రత్యేకంగా మహిళలు, ఎందుకంటే వారికి ఇచ్చిన వాగ్దానం ప్రకారం తాను ప్రమాణ స్వీకారం చేసిన ఆర్నెల్లగంట లోపలే మద్యాన్ని నిషేధించడం జరిగింది ఈ రోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారు ఏమి చేస్తున్నారంటే, తన మామ అయిన ఎన్.టి రామారావు గారికి వెన్ను పోటు పొడిచారు, తూట్లు పొడిచారు. ఇచ్చిన 3 వాగ్దానాలకు తూట్లు పొడవటం జరిగింది

(అంతరాయం)

భరత్‌సింహారెడ్డిగారు కూర్చోండి

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- దామోదర్‌రెడ్డి గారూ తర్వాతగా మీరుంటే నెమ్మదిగా.

(అంతరాయం)

6.50 సా॥ శ్రీ ఆర్ దామోదర్‌రెడ్డి :- "పేద ప్రజల నా దేవుళ్లు, వారి [illegible] నా జీవిత అంకితం" ఇది నారా చంద్రబాబునాయుడు ఫిబ్రవరి 1996లో చెప్పిన సందేశాత్మకము

(అంతరాయం)

ఇందులో ఉన్నదే చదువుతున్నాను. వారికి ఇంత భయం ఎందుకు? రేపు ఊళ్లకు పోతే తంతారనే భయంతో ఇక్కడ లాల్లి పెడుతున్నారు. 45 రోజులు ఈ శాసనసభ నడుస్తూ ఉంటే ఆఖరి రోజున ఈ చట్టం ప్రవేశపెట్టడంలో అర్థమేమిటో చూసుకోవాలి ఎందుకు లాల్లి పెడుతున్నారు? ధైర్యం ఉంటే, దమ్ము ఉంటే పాండి, రేపు మహిళలే జవాబు చెబుతారు. ఈ సభకు మహిళలు కరపత్రాలు పంపారు ఏమని పంపారో ఒక్క సారి అర్థము చేసుకోవాలని అంటున్నాను. ఎన్నో త్యాగాలు చేసి, కష్టనష్టాలతో అవమానాలు భరించి, పోలీసుల దౌర్జన్యానికి, దుర్మార్గానికి, వారి చర్యలకు పాల్పడి, ఆనాడుజైళ్లలో పెట్టిన, కేసులతో హింసించినా లక్ష్యపెట్టక మహిళాలోకం ఆత్మవిశ్వాసంతో పోరాడి తెచ్చుకున్న దానిని ఈ విధంగా చేస్తే ఎలా? ఒక పత్రికా విలేఖరి ముఖ్యమంత్రి గారిని అడగడం జరిగింది జనజాగృతి, ప్రజల వద్దకు పాలన ప్రయోగం చేసినప్పుడు అక్రమసారా వినియోగంలోకి వస్తోంది, మీరే అంగీకరిస్తున్నారు, దానిని నివారిస్తారా అంటే.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు అన్ని పాంప్లెట్స్ ఇక్కడ తెచ్చి చదివితే ఎలా?

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి :- పాంప్లెట్లు కాదు, వారు ఇచ్చిన స్టేటిమెంట్ చదివిచెప్పాను నేను కల్పించి చెప్పడం లేదు. ఒక్కసారి ఆలోచించివలసిందిగా కోరుతున్నాను. అక్రమ సారా నిషేధానికి ప్రజల సహకారం తీసుకుంటామని మరో ఉద్యమాన్ని దీని కోసం ప్రజల ద్వారా చేయించి దొంగసారా అమ్ముతున్న వారిపైన, త్రాగిన వారిపైన వత్తిడి తెచ్చి మానుకోవాలని చూస్తున్నారు. ఇప్పుడు మరో ఉద్యమం ఇదేనా అని అడుగుతున్నాను

(అంతరాయం)

కఠిన నిర్ణయాలు అన్నవి, కఠోరమయిన నిజాలు చెబితే ఎందుకింత భయం. కఠోర నిజాలు చెబుతున్నాను.

(అంతరాయం)

ఈ మద్యపాన నిషేధం గురించి ముఖ్యమంత్రి గారు పగడ్బందీగా చేస్తామన్నారు గ్రామస్థాయి, మండలస్థాయి, జిల్లా స్థాయి కమిటీలు వేసారు. ఎన్నడయినా ఆ కమిటీలు సమావేశాలు జరిపాయా? మా జిల్లాలో జరగలేదు మాతోటి శాసనసభ్యులున్నారు. జిల్లా పరిషత్తు సమావేశాల్లో, జిల్లా ప్రణళికా సమావేశాల్లో, చర్చకు వచ్చినా మేము సూచనలు ఇస్తామన్నాము సలహాలు ఇస్తామన్నాము. ఎన్నడూ అది అధికారులకు, మంత్రులకు చెవికి ఎక్కలేదు. ఒకసారి ఆలోచిస్తే ఈ రోజు ముఖ్యమంత్రి గారు తన సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా ఏమి మాట్లాడారంటే ఈ క్రైమ్ రేట్స్ తగ్గిందన్నారు. ఆర్థిక స్థైమత పెరిగిందన్నారు. సేవింగ్స్ పెరిగాయని అన్నారు. ఈనాడు అవన్నీ ఏమయినాయి. ప్రత్యక్షంగా మనకు నిధులు రాకున్నా పరోక్షంగా సంక్షేమం వల్ల ఎన్నో నిధులు మిగుల్చుకోగలుగుతున్నామని అన్నారు. సంవత్సర కాలం తరువాత పరిపాలన చూసిన సందర్భంలో ఆర్థిక వనరులు పెరిగాయన్నారు, ఆర్థికంగా బాగుపడ్డామన్నారు. వాటిని మరచిపోయారా, తిరిగి ఆలోచించవలసిందిగా తమ ద్వారా ముఖ్యమంత్రిని అడుగుతున్నాను. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకోమనండి గతంలో సంపూర్ణ మద్యనిషేధం అన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని పునరాలోచించి ఈ బిల్లుని విత్‌డ్రా చేసుకోమని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. ఒక దిన పత్రికలో మద్యపాన నిషేధం రాక ముందు రోజుకు నాలుగైదు పేజీల ప్రకటన వచ్చేది. స్టేట్‌మెంట్స్ వచ్చేవి. ఈ రోజు ఏమయ్యింది. ఆ పత్రికా యాజమాన్యం ఇక్కడ ఒక ఫిల్మ్‌ఇన్‌స్టిట్యూట్ తెరిచిందని అక్కడ ప్రొడక్షన్ లేదని వేరే రాష్ట్రాలవారు రావడం లేదని ఈ రోజు ఆ పత్రిక కూడా మరచిపోయింది.**

(అంతరాయం)

పునరాలోచించుకొని ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవాలని తమరి ద్వారా కోరుతూ, వాకు ఇచ్చినీ అవకాశానికి గాను ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri P. Ashok Gajapathi Raju :- Sir, we have a Rule that people who participate in the Debate should not bring in the names of the high dinitaries. It is not proper to bring in the names of high dignitaries to influence the debate.

Mr. Deputy Speaker :- it is expunged.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- ఈ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం 1995లో యాడ్ వెం. : 17 ద్వారా ఈ రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని అమలు చేయడానికి ఈ చట్ట సభలో ఒక బిల్లుని

** Expunged by the Chair.

తీసుకువాడం జరిగింది. మళ్ళీ 2 సంవత్సరాల 1 నెలలో తరువాత ఇది చట్టానికి సవరణ తెస్తూ, ఈ ప్రభుత్వం మరొక నిర్ణయం తీసుకోవడం ఈ నిర్ణయం ప్రకారం, మా పార్టీ అభిప్రాయం మేరకు దేశంలో, రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు మహిళా సంఘాలు ప్రజాసంఘాలు అభీష్టం మేరకు కొన్ని కఠినమయిన నిర్ణయాలు తీసుకోవాలని ఉన్నది. మోడల్ సిద్ధాంతాలలో ఈ మద్యపాన నిషేధ చట్టం ఒకటి. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి గాంధేయవాద సిద్ధాంతాలు నమ్మే పార్టీ. కాబట్టి.....

(అంతరాయం)

వారు మాట్లాడేటప్పుడు నిదానంగా విన్నాము. ఇప్పుడుమేము మాట్లాడేటప్పుడు ఓపికతో వినాలి. నేను అశోక్ గజపతిరాజుగారితో మనవి చేస్తున్నాను. వారి పార్టీ సభ్యులకు మా అభిప్రాయాలను వినమని చెప్పమంటున్నాను. తరువాత వారి అభిప్రాయాలంటే చెప్పమనండి.

శ్రీ అశోక్‌గజపతి రాజు :- తమ ద్వారా గౌరవసభ్యులందరిని ప్రశాంతంగా ఉండమని కోరుతున్నాను. 'గాంధేయవాదం' అన్నప్పుడు ఏ గాంధీ అనేది ఎవరికి అర్థంగాక ఈ పరిస్థితి ఏర్పడింది. దయచేసి అలాంటి క్లిష్టపరిస్థితిలో మమ్ములను పడనివ్వకుండా ఉంటే సంతోషిస్తాను. గౌరవసభ్యులకు తమద్వారా ప్రశాంతంగా ఉండవలసిందిగా కోరుతున్నాను.

7.00 రా॥ శ్రీ ఎం. కోదండరెడ్డి :- అధ్యక్షా, అశోక్ గజపతిరాజు గారు చదువుకొన్న వారు. అనుభవం ఉన్న వారు. ఆయన ప్రతిసారీ నాకు సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉంది. చాలా కాలం నుంచి శాసనసభ్యునిగా ఉన్నానని చెబుతుంటారు. మహాత్మాగాంధీ అన్న ఆయన ఒకరే ఉండేవారు.

(అంతరాయం)

గాంధేయవాద సిద్ధాంతాల మేరకు ఆనాడు రాష్ట్రములో అంచలంచలుగా మొత్తం మీద సంపూర్ణ మద్యనిషేధం పెట్టాలనే అభిప్రాయం మాకూ ఉండేది. ఈ రాష్ట్రములో మీరు సంపూర్ణ మద్య నిషేధం పెట్టి మరలా ఆ చట్టానికి సవరణ తీసుకువస్తూ మద్య నిషేధాన్ని ఎత్తి వేయడానికి నిర్ణయం తీసుకోవడం దురదృష్టకరం. ఇటువంటి దుర్దినం వస్తుందని అనుకోలేదు. ఇది మహిళా లోకానికి చీకటి దినంగా మా పార్టీ భావిస్తోంది. తెలుగుదేశం పార్టీ 1983లో ఆవిర్భవించిన తరువాత. లక్ష్మీపార్వతి గారు ప్రస్తుతము ఇక్క డలేరు. ఆమె ఎప్పుడైనా తన ఆవేశపూరితమైన మాటలు మాట్లాడి వెళ్లిపోతుంది. ఆమె ఉంటే బాగుండేది. మాట మాటకి, ప్రతి పదానికి శ్రీ ఎన్.టి. రామారావు పేరు తెస్తుంది. ఇది సందర్భం కాబట్టి నేను మనవి చేస్తున్నాను. 1983లో మొట్టమొదటి సారిగా అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ద్వంద విధానాన్ని అవలంభించింది. ఆనాడు శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన శాసనసభ్యులు శ్రీ సిద్ధారెడ్డి గారు మద్యనిషేదం గురించి ఒక ప్రశ్న అడిగితే శ్రీ ఎన్.టి. రామారావు గారు బంగారు గుడ్లు పెట్టే బాతుని ఎవరైనా కోసుకొంటారా? అంత పిచ్చివారమా పద్ధతిలో వారు ఆయనకు సమాధానం చెప్పడం జరిగింది. అంతేకాకుండా ఆనాడు ఎన్.టి. రామారావు గారు గ్రామ గ్రామానికి వెళ్లి తెలుగుదేశం పార్టీ పెట్టిన తరువాత

అధికారంలోకి వచ్చి వీధుల పేర్లు, ప్రాజక్టుల పేర్లు, పారశాల లపేర్లు, చివరికి పార్కుల పేర్లు మార్చి చూర్చి పెట్టడం జరిగింది. వరుణవాహిని పేరుతో

(అంతరాయం)

వారుణవాహిని పేరుతో ఎందుకంటే మీకు బాగా తెలుసు. వారుణ వాహిని పేరుతో గ్రామ గ్రామానికి.

(అంతరాయం)

సభ్యులు ఇలా అభ్యంతరం చెపుతూ ఉంటే ఎట్లా? మీరు విషయాలను ఓపికగా వినాలి వారుణవాహిని పేరుతో సారాయి దుకాణాలను పెట్టించి పోలీసులకు ఆదేశాలు ఇచ్చి తప్పకుండా ఇంత అమ్మకాలు జరగాలని ఆదేశాలు ఇచ్చి అమ్మించిన రోజులు తమకు గుర్తు చేస్తున్నాను అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు మహిళలు, విజ్ఞులు, చదువుకొన్న వారు అంతా కలిసి ఈ సమాజంలో ఇంకా పేదరికం ఉందని, దానిని తొలగించాలని దానిని తగ్గ కార్యక్రమాలు తీసుకోవాలనీ, సమాజంలో ఉన్న రుగ్మతలను తొలగించాలన్న ఆలోచన అన్ని పార్టీలకు వచ్చింది. నేను ఆనాడు శాసనసభ్యునిగా ఉన్నాను. కోట్ల విజయభాస్కరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీ ఎన్.టి రామారావు ప్రతిపక్ష నాయకుడిగా ఉండి, నెల్లూరుకు బకమాటింగ్ నిమిత్తం వెళుతూ ఆ జిల్లాలో సారాని నిషేధించాలని ఉద్యమం చేస్తుంటే అక్కడ రైలు ధిగి ఈ ఉద్యమానికి నేను నాయకత్వం వహిస్తానని అన్నారు. వారు (తెలుగుదేశం) ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి వారి మాటను వినాలన్న ఉద్దేశంతో శ్రీ విజయభాస్కరరెడ్డి గారు అనుభవంతో ఈ విషయమై ఒక సబ్ కమిటీ వేశారు ఆంధ్రరాష్ట్రంలో గతంలో కూడా మద్యం నిషేధించి, తరువాత ఎత్తి వేయడం జరిగింది. ఆ చేదు నిజాలు ఇంకా గుర్తున్నాయి తొందరపడకూడదన్న ఉద్దేశంతో దేశంలోని ఇతర రాష్ట్రాలలోని పరిస్థితులు అవగాహన చేసుకొని ప్రస్తుత పరిస్థితులలో ఏ విధంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలో అని ఆలోచించి అన్ని రాజకీయ పార్టీలతో సంప్రదించి ఒక సబ్ కమిటీ వేశారు. మద్యనిషేధ మంత్రి శ్రీ గాదె వెంకటరెడ్డి ఉన్నారు ఈ సందర్భంగా గతాన్ని ఎందుకు గుర్తు చేస్తున్నానంటే ఇదే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలో లేనప్పుడు ఒకమాట మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత వారు చేసిన చట్టాలనే మార్చి నిర్ణయం తీసుకోవడం ఏ రకంగానూ మంచిది కాదని తెలియజేస్తున్నాను. ఎన్.టి రామారావు గారు పేదరికం తొలగించడానికి చాలా నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. వామపక్ష పార్టీలు చాలా కాలం నుండి అధికారంలో లేకపోయినా అనేక ఉద్యమాలు చేస్తు వచ్చారు. పేదరికం తొలగించడానికి కఠోరమైన నిర్ణయాలు తీసుకొన్నారు. ల్యాండ్ రిఫాంలు బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు తదనంతరం వచ్చిన నిర్ణయాలు, ఆ మేరకే తీసుకోబడ్డాయి. మద్యనిషేధం కూడా అమలు జరిగినట్లయితే కొంతమేరకు పేదరికం దూరం చేయడానికి, పేదవాడికి సంబంధించిన ధనం అంత వ్యసనానికి ఖర్చుచేయకుండ ఆ కుటుంబానికే ఖర్చు చేయడానికి ఆ నిర్ణయం తీసుకున్నాము. ఆనాడు రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రెండు వేల కోట్ల రూపాయలు నష్టము జరిగినా ఈ నష్టాలు లెక్కలోకి తీసుకోడానికి వీలు లేదు. ఏదేమైనా పేదరికాన్ని

చెలగండడానికి నిర్ణయం తీసుకొన్నాము. ఎన్నికల ప్రణాళిక విషయానికి వస్తే ఏ రాజకీయ పార్టీకైనా పేదవారికి తక్కువ ధరకు బియ్యం సరఫరా చేయడం, నిలబడి కొనుగోలు శక్తి పెంచడానికి మనం ప్రయత్నం చేయాలి. ఆ విధంగా పేదవారి కొనుగోలు శక్తి పెంచడానికి ప్రయత్నం చెయకుండా ఈ రకముగా రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళికలో ఉప్పుచక్కెరపై నిర్ణయాలు తీసుకొని తాత్కాలికమైన నిర్ణయాలు తీసుకొని స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా రాజకీయ పార్టీలు, ఎన్నికల ప్రణాళికలు ప్రజల ముందు పెడితే దానిని మరొక రకంగా, ఎన్నికల అయిన తరువాత మరొ రకంగా మారుస్తూ పోతే ప్రజలలో విశ్వాసం పోతుందనే మాట మా సార్టీ భావిస్తోందని మనవి చేస్తున్నాను

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- కానీయండి

7.10 hrs

శ్రీ యం. కోదండరెడ్డి :- అధ్యక్షా నేను ఒక విషయం మనవి చేస్తున్నాను. నేను ముషిరాబాద్ నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎన్నికయ్యాను. 1994లో ఎన్నికల్లో పోటు చేసేందుకు భోలక్‌పూర్ వెళ్ళాను. అప్పుడు సమయం 7. గంటలు ఆ ప్రాంతములో స్త్రీల క్యూని చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను. ఆశ్చర్య ఏదో ప్రమాదం జరుగుతుందని ఊహించాను. స్త్రీలు కఠినమైన నిర్ణయం ఏదో తీసుకున్నారని. ఏదో జరుగుతుందని అనుకున్నాను. అలాగే జరిగింది చరిత్రలో ఎన్నడూ, ఎక్కడా లేనంతగా ఎన్.టి.ఆర్.గారు అన్నట్లు పెద్ద ఎత్తున తుఫాను వారి ప్రక్కకు వచ్చింది. వారు గెలిచారు. వారి పార్టీ గెలిచింది. ఆదో రెవల్యూషన్ అన్నారు. దానిని మీరు గుర్తించుకోవాలి.

శ్రీ డి.కె. భరతసింహారెడ్డి (గద్వాల్) :- మాకు లేని బాధ మీకు ఎందుకు?

శ్రీ యం. కోదండరెడ్డి :- అధ్యక్షా, భరత సింహారెడ్డిగారు మాటి మాటికి అడ్డు వస్తున్నారు. ఈ శాసన సభలో ఈ మద్యపానం నిషేధాన్ని ఎత్తివేయడం వల్ల వారికి కొన్ని ఇబ్బందులు వున్నాయి.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి :- అధ్యక్షా, 1995 యాక్ట్ 17 బిల్లులో శాసనసభలో చర్చలు జరిగినప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ దీనిని గూర్చిచెప్పడం జరిగింది. అయ్యా, మీరు ఎందుకు అన్నారు, ఎందుకు ఈ పరిస్థితి చేస్తున్నారు అన్నాము. ఇందులో చాలా అవకతవకలు జరిగాయి. ప్రక్క రాష్ట్రం నుంచి మద్యపానం వచ్చింది, మేము అరికట్టలేకపోయిమని యిప్పుడు ఇందులో మీ ఉద్దేశ్యాలలో చెప్పారు. అనాడే మేము ఈ చట్టం గూర్చి బాగా ఆలోచించుకుని చర్చలు చేసి, అవసరం అయితే ఒక సెలక్టు కమిటీ వేసి దీనిని అందులో కూలంకుషంగా చర్చించి ఈ బిల్లుకు రూపకల్పన చేయమని చెప్పాము. అయినా ఈ నాడు అదరాబాదరా ఈ చట్టం ఎందుకు పాస్ చేశారు? బాధ్యతంతా మీ మీద వుంది.

మేము ముఖ్యమంత్రి గారికి ఈ విషయంలో చెప్పాము. మద్యపాన నిషేధం పాక్షికంగా వున్నప్పుడు మేము ప్రభుత్వంలో వున్నప్పుడు వాల్‌పోస్టర్స్, పుస్తకాలు, బ్యానర్స్ పెట్టి విపరీతంగా ప్రచారం చేశాము. ఈ టి.డి.పి. ప్రభుత్వం సంపూర్ణ మద్యపానం రాష్ట్రంలో అమలులోకి తెచ్చిన తరువాత కూడా దీనిపై ఎటువంటి ప్రచార కార్యక్రమాలు చేపట్టలేదు.

మేము ఆనాడు యంత్రాంగాన్ని రాజకీయ ప్రయోజనాలకు కాకుండా ప్రచారానికి ఉపయోగించుకోవాలని స్పష్టం చెప్పాము ప్రచార సాధనాల ద్వారా ప్రజలను ఆ ప్రక్రియ: మరలించేందుకు మీ ప్రభుత్వం ప్రయత్నించలేదు. మీరు ఎన్నికల ప్రణాళికలో దీనిని పెడుతున్నారు తప్ప చిత్తశుద్ధిగా ప్రయత్నించడం లేదు. ఇది ప్రజలలో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నది. కనుక ఈ విషయంలో మీరు ప్రజలలోకి వెళ్ళి వాళ్ళ తీర్పును తీసుకోవాలి. ప్రజాస్వామయ్యంలో నమ్మకం కలిగించాలి. వారు మీపై ఎంతో నమ్మకంతో, విశ్వాసంతో అధికారంలోకి మిమ్ములను తెస్తే ఈ విధంగా చేసి మోసం చేయకూడు. మీరు ఎన్నికల ప్రణాళికలో ఎన్నో వాగ్దానాలు చేసారు. వాటన్నిటినీ ఈ రోజు చెత్త బుట్టలో వేశారు. ముందు ఒక లక్ష్యం, తరువాత ఒక విధంగా చేయడం బాగా లేదు. ఇదిపెను సమస్య. ద్వంద్వ వైఖరి పనికి రాదు. అప్పుడు అలా చేశాము, ఇప్పుడు పరిస్థితులు యిలా వున్నాయి. కనుక మాకు సపోర్టు చేయండి అనడం మంచి పద్ధతికాదు. ఇక్కడ యా వ్యవస్థలో, ఈ రాజకీయ వ్యవస్థ డెమొక్రటిక్ సెటప్ చేయాలి. రాబోయే కాలంలో ఎన్నికల సందర్భంలో పోటీ చేసేవారు ఏ విధంగా కట్టుబడి వుండాలన్న విషయాలను, నియమ నిబంధనల ద్వారా రాజకీయ పార్టీలకు విధించాలి అప్పుడే ప్రజాస్వామ్యం నిలబడుతుంది. చిత్తశుద్ధిలేకుండా, ఎదో ఎన్నికల ప్రణాళికలు చేసి అధికారంలోకి వచ్చి ఏదో చేయడం కాదు. కనుక మీరు మళ్ళీ ఒకసారి ప్రజల దగ్గరకు వెళ్లండి. మీ విధానాలకు కారణాలు వారికి చెప్పండి. ప్రజల తీర్పు తీసుకోండి. ఈ విషయంలో తప్పకుండా వారి అభిప్రాయం తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. ఈ బిల్లు పాస్ చేయడానికి ఏ మాత్రం వీలు లేదని మా పార్టీ భావిస్తున్నది.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- సి.ఎం. గారిని మాట్లాడనీయండి. తరువాత క్లారిఫికేషన్స్ అడగండి.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులందరూ నిలబడి తమ వ్యతిరేకతను తెలియజేశారు. శ్రీ డి. నాగేందర్ మరియు శ్రీ డి. రెడ్యానాయక్ పోడియం వద్దకు వెళ్లి తమ వ్యతిరేకతను తెలిపారు.)

(అంతరాయం)

7.20 రా॥ **మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :-** టు మినిట్స్ అవకాశం ఇస్తాను.

శ్రీ పి. నాగేశ్వరరావు :- అధ్యక్షా, ఇంకొక గంట ఓపిక పట్టాలండి. రెండు నిమిషాలలో పూర్తి చేయటం ఇంపాజిబుల్. వారికి ఇష్టం వచ్చినట్లు తీసుకెళ్లకుండా ఇంకో గంట సమయం ఒప్పుకొని ముఖ్యమంత్రి గారు సమాధానం చెబితే మధ్యలో మేము వెల్‌లోకి రాము. మధ్యలో వాకౌట్ చేయము. అన్నీ వారితో మాట్లాడి ఒప్పించటానికి ప్రయత్నం చేస్తాము. చెప్పదలచుకున్నది చెబుతాము. ఓపికుంటే వినండి, లేకపోతే మాట్లాడవద్దంటే మాట్లాడము.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- స్పీకర్ సార్, ఇప్పటికే కొన్ని గంటలపాటు మనము చర్చించుకున్నాము. ఆ చర్చ సమయం దృష్టిలో ఉంచుకుంటే హెచ్చు భాగం టైమ్ గౌర:

ప్రతిపక్షం నాయకులు మాట్లాడారు. ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు సమాధానం ఇచ్చే అవకాశం ఉంది. దానికికూడా మేము అడ్డువస్తామంటే ఏమి న్యాయం అధ్యక్షా. క్లారిఫికేషన్స్ అడగవచ్చు. డిబేట్‌పైన, క్లాజెస్‌పైన మాట్లాడవచ్చు. ఎవరూ ఆపరు. సర్, ఏన్ ఆపర్చ్యునిటీ మస్ట్ బి గివెన్ టుది లీడర్ ఆఫ్ ది హౌస్.

శ్రీ పి. నాగేశ్వరరావు :- మీరు అవసరం లేదని భావిస్తే అంతా బయటికి వెళ్లిపోతాము వాటీజ్ దిస్?

(అంతరాయం)

అధ్యక్షా, గత కొంత కాలంగా మన ముఖ్యమంత్రిగారు ఎక్కడికి వెళ్లినా, ఎవరితో చెప్పినా ఈ రోజు రాష్ట్రంలో ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితులలో కొన్ని కఠినమైన, కఠోరమైన నిర్ణయాలు తీసుకుంటామని చెబుతూ వచ్చారు.

(అంతరాయం)

ఆ కఠినమైన, కఠోరమైన నిర్ణయాలలోసంపూర్ణ మద్య నిషేధ చట్టానికి సవరణ చేసే అంశం కూడా ఉందని పత్రికలలో వార్తలు వస్తున్నాయి. అయినా సరే ఆయన చివరి దాకా, అసెంబ్లీ ఇంకా రెండు రోజులలో ముగుస్తుందనగా బిల్లు తీసుకురావడం, ఇప్పుడు చివరి నిమిషంలో హఠాత్తుగా బిల్లు పాస్ చేపించే పద్ధతి సరైనది కాదు. దీని ఫేట్ ఏమిటో మాకు తెలుసు. ఎందుకుంటే ఉదయం ఇంట్రడక్షన్ టైమ్‌లోనే డివిజన్ కోరాము. ఆ డివిజన్‌లో వారికి 154 మంది ఉన్నారని, మాకు 59 మంది ఉన్నారని ఫైర్ డిక్లేర్ చేసింది. వారు ఏమి చేయదలచుకున్నారో, మేము ఏమి చేయదలచుకున్నామో, వారి అభిప్రాయం ఏమిటో, మా అభిప్రాయం ఏమిటో స్పష్టంగా తెలిసింది. చట్టాలుప్రవేశపెట్టినప్పుడు ఎవరి అభిప్రాయాలు వారు స్పష్టంగా చెబుతారు. మా అభిప్రాయం కూడా స్పష్టంగా చెప్పటం కోసం వ్యవధి ఇవ్వమని కోరుతున్నాము. మధ్యను సభను స్థంభింపచేయాలనే ఉద్దేశ్యం మాకు లేదు. అట్లానే పార్ట్ కట్స్ కొట్టాలని, మరి రివల్యూషనరీగా ఉండాలని మేము ఏమి తొందరపాటునిర్ణయాలు చేయటం లేదు. ఒక అంశంలో చివర దాకా మేము చెప్పదలచుకున్నది చెప్పి, ప్రభుత్వం చెప్పింది విని, మాకు ఇష్టమైన చర్యలు మేము చేపడతాము. చంద్రబాబుగారి కొద్దిగా తెలివైనవారు. ప్రజలను సైకలాజికల్‌గా కండిషనలైజ్ చేయటంలో ఆయన చాలా బాగా ఆరితేరినవాడని స్పష్టంగా అర్థమవుతుంది. ఒక సంవత్సరం క్రితం ఆంధ్రప్రదేశ్‌లో మీరు వైట్ పేపర్ పెట్టిన తరువాత ఆర్థిక వ్యవస్థను బాగుచేయటం కోసం ఏమి చేయ్యాలా అని ఆలోచించి అవ్వకావాలి, బువ్వకావాలా అని రెండూ అయితే ఇవ్వలేమని ఈ రెండు రూపాయల కిలో బియ్యం, లేక మద్యనిషేధం ఏదో ఒకటి మాత్రమే అమలుచేయగలమని చర్చ చేశారు. చాలా పెద్దపెద్దవారు ఈ చర్చలలో పాల్గొన్నారు. మేధావులు వచ్చారు, పత్రికాధిపతులు వచ్చారు. అందరితో డిస్కస్ చేశారు. అల్టిమేట్‌గా ఒకదాని మీద నిర్ణయానికి వచ్చారు. ఆ నిర్ణయం ఎంత కఠినంగా, కఠోరంగా అన్పించినా బియ్యం కిలో రూ. 3.50పైసాయి, 25 కిలోలు ఇచ్చే బియ్యం 20 కిలోలు

అయ్యాయి. అయినప్పటికీ పీపుల్ బై - ఎలక్షన్స్‌లో మిమ్మల్నే గెలిపించారు. ఆనాడు అవ్వ కావాలా, బువ్వ కావాలా అని అడిగి ఒక దాని మీదకు వెళ్లారు. ఇప్పుడు ఆ రెండవది కూడా కాకుండా చేస్తున్నారు ఏదైతే కమిట్‌మెంట్ ఉందని మీరు చెబుతున్నారో ఈ రోజు దాని మీదకే మీరు వచ్చారు. నిషేధం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి రాలేదు సామాజిక పరిస్థితులలో దూబగుంటలో ఒక ఉద్యమం వచ్చింది. ఇంతకు ముందు మిత్రులు చెప్పినట్లుగా గత 15 సంవత్సరములుగా పరిపాలన చేసిన వారు ఎవరైనా కానీయండి ఎంత క్వాంటిటీలని పెట్టుకుని సాచెట్లలో సప్లై చేసి విలేజెస్‌లో ఎవరెక్కువ అమ్మేస్తే వారికి బెండర్లు ఇచ్చే పరిస్థితులు చూశాము. చారిత్రక పరిస్థితులలో కొన్ని ఉద్యమాలు వచ్చాయి. మహిళా ఉద్యమాలు వచ్చాయి. స్వచ్ఛంద సేవాసంస్థలు కూడా పాల్గొన్నాయి. అల్టిమేట్‌గా రాజకీయ పార్టీలన్నీ కూడా కండిషనలైజ్ అయ్యాయి. అప్పుడు రామారావు గారు అధికారంలోకి వస్తే సంపూర్ణ మద్యపాన నిషేధం తీసుకువస్తానని చెప్పారు. ఇటువంటి చట్టాలు తీసుకురానిచోట్ల కూడా ప్రభుత్వాలు మారాయి. ఇప్పుడు దాని మీద వాదోపవాదాలకు దిగటం లేదు కిలో రెండు రూపాయల బియ్యం పెట్టకపోయినా, మద్యనిషేధం పెట్టకపోయినా కూడా కర్ణాటకలో కాంగ్రెస్ వారికి అధికారం పోయింది. అందుకే ఫలానా దానివల్ల వచ్చిందని, ఫలానా దానివల్ల రాలేదని నేను చెప్పటానికి సిద్ధంగా లేను. పొలిటికల్ కమిట్‌మెంట్‌వైపు ప్రయాణం అయ్యాము ఒక చట్టం తీసుకొచ్చి దానిని మరింత పకడ్బందీగా అమలు చేయటం కోసం మీరు ఏ చర్యలు తీసుకున్నారు? మాటలు వేరు? చేతలు వేరుగా ఇక్కడ జరిగాయి. అందుకే ఈ రోజు ఇక్కడ ల్యాండ్ అయ్యాము. మీరు చెప్పారు. "The Government made earnest efforts and took a serious of steps to effectively enforce the prohibition Law through out the State". it is a fact. నేను ఫ్యాక్ట్ కాదని అంటున్నాను. ఒకవేళ ఫ్యాక్ట్ అయితే ఇక్కడ ల్యాండ్ అయ్యేవారం కాదు. ఫ్యాక్ట కాదు కాబట్టే ఇక్కడ ల్యాండ్ అయ్యాము. మా మిత్రులు ఇంతకు ముందు చెప్పినట్లు దీనిని ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ చేయాలంటే చట్టబద్ధంగా కమిటీలు క్రిందివరకు వెయ్యనియ్యాలి అడిగాము. కమిట్‌మంఎటు ఉన్నవాళ్లనే వెయ్యమని అడిగాము. ఎటువైపు ప్రయాణం కాలేదు. మధ్యలోనే ఆగిపోయింది. జిల్లా కమిటీలు, రాష్ట్ర కమిటీలు వేసారు. అందులో నిజమైన చిత్తశుద్ధి ఎంతమందికి ఉందో ఎవరికీ తెలియదు. నేను చెప్పదలచుకున్నది చెప్పాలి, ముఖ్యమంత్రిగారు వినాలి. ప్రజలు ఈ చట్టాన్ని సద్వినియోగం చేయటానికి ఏమి చేయాలో వారు అర్థం చేసుకుని ఆలోచించుకోవాలి. మా అభిప్రాయం చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఇంప్లిమెంటేషన్ కోసం ఎఫెక్టివ్ స్టెప్స్ తీసుకున్నామని చెప్పినదాంట్లో వాస్తవం లేదు. ఈ సంవత్సరం కాలంలో కేసులు తగ్గిపోయాయని, క్రైమ్ రేటు తగ్గిపోయిందని, వయొలెన్స్ తగ్గిపోయిందని, పాడుపు పెరిగిందని, పర్చేజింగ్ కెపాసిటి పెరిగిందని ఎన్నో వాదనలు పొలిటికల్‌గా చెబుతూ వచ్చారు. కాని ఇప్పుడు మాఫియా గ్యాంగ్స్ పెరుగుతున్నాయి. ఎక్కడ వడితే అక్కడ సారా డోర్ డెలివరీ జరుగుతోందని అంటున్నారు. అవును, ఇటీజ్ ఏ ఫ్యాక్ట్. ఇది పెయిల్యూరే, నో డౌట్ ఎబౌట్ ఇట్. మేము విజయభాస్కరరెడ్డిగారు ఈ చట్టాన్ని ప్రవేశపెట్టేనాడే చెప్పాము. ఆంధ్ర ప్రాంతంలో మా అనుభవాలను చెప్పాము.

వెనుకటికిఉన్నటువంటి పరిస్థితిని చెప్పాను. ఏదీ దాచలేదు. ఆ తరువాతే మనము ఒక నిర్ణయానికి వచ్చాము. చట్టాలు చేశాము. తరువాత మీరు ఎంతవరకు అమలు చేశారనేది ప్రశ్న ఒకనాడు ఆంధ్ర ప్రాంతంలో సంపూర్ణ నిషేధం ఉండే నిషేధం ఎత్తివేయటం కొసం జైళ్లకు వెళ్లారు. ఉమ్మడి కమ్యూనిస్ట్ ఉద్యమం జరిగింది. అదికూడా చెప్పాము. రికార్డ్ లో ఉంది చారిత్రకంగా వచ్చినటువంటి పరిస్థితులలో మహిళా ఉద్యమాలు వచ్చిన తరువాత ఒక పాలిటికల్ కమిట్‌మెంట్‌తో ఈ చట్టాన్ని తీసుకువచ్చాము. దీనిని ఇంప్లిమెంట్ చేయటం కొసం తీసుకున్న చర్యలు ఏమిటండీ?

7.30 రా॥ శ్రీ. పి. నాగేశ్వరరావు :- దానిని ఇంప్లిమెంట్ చేయడం కొసం చెసిన ప్రయత్నం ఏమిటండి? ఎక్సయిజ్ స్టేషన్లను ఎత్తివేశారు. సఫిషియంట్ స్ట్రాఫ్‌ను ఇవ్వలెకపాయాము వాళ్ల మీద పోలీసులను పెట్టాము. వాళ్లకు, వీళ్లకు తగవులు వచ్చాయి. ఎక్సయిజ్ వాళ్ల మిద పోలీసులను కూర్చోబెట్టామని వాళ్లందరూ సమ్మె చేశారు. దానియొక్క పర్యవసానం అనుభవించాం ఏదైనా గుణపాఠలు నేర్చుకోవాలంటే ఇప్పటికయిన సరియైన నిర్ణయాలు తీసుకోవాలి. దీనిని అమలు చేయాలంటే చిత్తశుద్ధితో అమలు చేయలేమా? త్రాగేవాళ్లు తెల్లవారెటప్పటికి మానేస్తారని మా పార్టీ అనాడే, ఈనాడు కూడా భ్రమపడలేదు. ఇట్ విల్ టేక్ సర్టైన్ టైం కాని మన మార్గం ఏమిటి? మన సామాజిక రుగ్మతలను మానిపించేవారికి ప్రయాణం చేయడమా? లేకపోతే త్రాగడానికి అనుకూలంగా ప్రయాణం చేయడమా? ఈ చట్టాన్ని సవరణ చేయడం కొసం మీరు ప్రయత్నిస్తున్నారు. మా అభిప్రాయాలు చాలా స్పష్టంగా ఉండటంతో ఇంట్రడక్షన్ దశలోనే వ్యతిరేకమని చెప్పాం. దీనిని పాస్ చేయడానికి అంగీకరించమని చెప్పాం. ఇప్పుడు కూడా దీనిని జనరల్‌లాగా పాస్ చేస్తున్నారు. ఏమేమి పెడుతున్నారో, ఎలా పెడుతున్నారో ఈ చట్టంలో లేవు, అన్ని రూల్స్ ఫ్రేం చేసుకొని మీ ఇష్టాయిష్టాలతో చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు. అయినా స్పష్టత ఇంకా రాలేదు. వస్తే, దాని మీద కూడా అభిప్రాయం చెప్పడానికి అభ్యంతరం లేదు. ఇన్ ప్రిన్సిపుల్‌గా మేము వ్యతిరేకిస్తున్నాం. ఆనాడు చెప్పాము. ఈనాడు కూడ చెబుతున్నాము నిజానికి మీకు వచ్చిన ట్రబుల్సును ప్రజల ముందు పెట్టి వారికి నచ్చచెప్పడానికి ప్రయత్నిస్తే ప్రజలు అర్థం చేసుకుంటారు. మాకు మెజారిటీ ఉంది కనుక మేం పాస్ చేసుకుంటామనే పద్ధతి అపార్థాలకు దారితీస్తుంది. దీనివల్ల మీకు నష్టం జరుగుతుందనే అభిప్రాయంతో కొన్ని అంశాలను మీ ముందు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- నాగేశ్వరరావుగారు పూర్తి చేయండి. చాల సేపు మాట్లాడారు.

శ్రీ పి. నాగేశ్వరరావు :- సార్, కోర్టులో పట్టుకుని, సీజ్ చేసిన లిక్కర్ మాయమైందని ఇక్కడ క్వశ్చన్ వేస్తే లేదన్నారు. మా మంత్రిగారు తుమ్మల నాగేశ్వరరావు గారి నియోజకవర్గపు హెడ్ క్వార్టర్స్‌లో పట్టుకున్న లిక్కర్ మాయమైంది. ఎలా మాయమైంది? హాంఫట్‌లు వచ్చాయా? సమ్‌బడీ, ఐదర్ బుడిషియరీ ఆర్ పోలీసు యంత్రాంగం ఇన్‌వాల్వ్ కాలేదా? ఏమిటి మన చిత్తశుద్ధి? మనం కంట్రోల్ చేయడానికి ప్రయత్నిస్తే, ఈ పరిస్థితి ఎందుకొస్తుంది? బోర్డర్ స్టేట్స్ గురించి చెబుతున్నారు. ఆరేడు బోర్డర్ స్టేట్స్ ఉన్నాయని ఆనాడు కూడా మనకు తెలుసు. అయినా సరే సిద్ధపడ్డాం.అమలు చేయడానికి ప్రయత్న చేశారా? ఫెయిల్ అయ్యాము కాబట్టి

చెప్పండి ఫెయిల్ అయ్యామని, ఉన్న వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకొని చెప్పండి. కాంప్రమైజ్ మధ్య పెట్టడం సరియైనది కాదు, ఇవి కుంటిసాకులు మాత్రమే. 562 కోట్ల లోటుతో బడ్జెట్ పెట్టిన తరువాత, అది మరింత పెరగడానికి ప్రయత్నం చేస్తున్న తరువాత దీనిని పెట్టడానికి ఉన్నటువంటి కారణాలను ప్రజలకు వివరించవలసిన తరువాత ఈ అంశాలను పదే పదే చెబుతున్నా సమాధానం రాలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- కంప్లీట్ చేయండి. థ్రీ లేక్ ప్లీజ్. చాలా సేపు మాట్లాడారు.

శ్రీ పి. నాగేశ్వరరావు :- పుల్‌ప్లెడ్జ్‌గా డిస్కస్ చేద్దామన్నారు మేం భయపడం. మీరు కూడా భయపడకండి. మేం కూడా భయపడకుండా చెబుతున్నాం. కొంతమంది అంటున్నారు. సి.యం. గారు అన్నారు. మీ లెఫ్ట్ పార్టీస్ కేరళ, బెంగాల్‌లో ఎందుకు అమలు చేయడం లేదని, బెంగాల్‌లో మద్యాన్ని నిషేధిస్తామని చెప్పలేదు. ఆ పేరు మీద ఓట్లు సంపాదించలేదు. ప్రజలను మోసం చేయలేదు. ఫెయిల్యూర్ అయితే ఎందుకు ఫెయిల్యూర్ అయ్యామో దానికి కారణాలు ప్రభుత్వం తరుపున కానీ పార్టీ తరుపున కాని నేను కావాలనే వారిని విమర్శించడానికి సిద్ధంగా లేను. కాని చిత్తశుద్ధిగా ప్రయత్నాలు చేయకపోవడం వల్ల తొందరగా విఫలమవ్వడానికి కారణమయింది. రెండేళ్లలోనే బిల్లును మార్చే పరిస్థితి వచ్చిందని ఆవేదనతో చెబుతున్నాను. ఒక మంచి కోసం ప్రజలందరినీ ఒప్పించి చేసిన చట్టాన్ని, సమాజంలోని అందరినీ ఇన్‌వాల్వ్ చేసి తయారు చేసిన చట్టాన్ని మార్చేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నాను. రాజకీయ లబ్ధి కోసం ప్రజల జీవితాలతో ఆటలాడకూడదు. వారి జీవితాలో చెలగాటమడడం కోసం మనం రాజకీయం చేయకూడదు. మీరు కాని, మేము కాని ఎవరైనా కాని ఎన్నికలలో ఓట్లు సంపాదించుకోవం కోసం ఎన్ని పద్ధతులు అవలంబించినా మనం ఆడిన మాట మీద నిలబడడానికి తప్పకుండా ప్రయత్న చేయాలి. పేదరికంతోనూ, సామాజిక రుగ్మతలను రాజకీయాలు చేసే పరిస్థితి వస్తే అనుభవాలు వేరేగా ఉంటాయి. పేద ప్రజలకు మెరుగైన ఆర్థిక పరిస్థితులు కావాలి, వీరు కావాలి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు కావాలనే విషయాలపై ఆలోచిస్తే ఇవాళ పరిస్థితులు వేరేగా ఉంటాయి. మీరు ఆ వైపు బయలుదేరలేదు. దురదృష్టవశాత్తు ఇపుడు బయలుదేరతామంటున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుంది. మేము మిత్రపక్షాలుగా మంచి సలహాలు ఇస్తున్నాము. మీరు మరింత ముందకు వెళ్లాలని కోరుకుంటున్నాము. మీరు రాజకీయాల కోసం ఈ చట్టం చేస్తున్నారు తప్ప ప్రజలకు జీవన పరిస్థితులను పెంచడానికి గాని, పేదలకు అనుకూలమైన జీవన ప్రమాణాలను తేవడానికి గాని కాదు. మేము కూడా పొలిటికల్‌గా వ్యతిరేకిస్తున్నాము. మా పార్టీ ఈ సవరణ చట్టంలో భాగస్వామి కాదలచుకోలేదు. మీరు విత్‌డ్రా చేసుకుంటే మంచిదని మా అభిప్రాయం. అనాడూ చెప్పాము. ఈనాడు చెబుతున్నాము. ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగింది. ఇప్పటికయినా రాజకీయాలలో లాభం పొందాలనే ఆలోచన లేకుండా అభివృద్ధివైపు, ప్రజల జీవనప్రమాణాలను పెంచడానికి ప్రయత్న చేస్తే మంచిదవి, ఈ చట్టాన్ని ఉపసంహరించుకోమని మరొకసారి మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

7.40 రా॥ శ్రీ కె. బాపిరాజు :- అధ్యక్షా, ఈవాడు మద్యపాన నిషేధం మీద ఈ శాసనసభలో నాక ఒక ప్రత్యేకమయిన అనుభవం కలిగింది. మన గౌరవనీయులు లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గారు, అశోక్‌గజపతిరాజుగారికి వాళ్ళు 18 ఏళ్ళుగా వున్న స్నేహంలో, పరిచయంలో కలిగిన కొత్త అనుభవం ఏమంటే, బోడేపూడి వెంకటేశ్వరరావుగారు ఈ బిల్లు మీద మిత్రపక్షంగా వుంటూ, ఒక డిసిప్లినుకు అంకితమయిన మనిషిగా వుంటూ, ఎంతో క్రమబద్ధంగా బాధ్యత నిర్వహించే మనిషిని ఈవాడు యిక్కడినుంచి వస్పెండ్ చేసే ముందు ఆయన పడినటువంటి బాధ, సానుభూతి వాళ్ళు ఈ వేళ కొత్త అనుభవాన్ని యిచ్చింది. ఆయనకు యిటువంటి ఫీలింగ్స్ వున్న విషయంలో గతంలో ఎవ్వడూ కూడా అనుభవం కాలేదు. ఇటువంటి ఫీలింగ్ వున్నప్పటికీ, నా డ్యూటీ నేను చేశావని వస్పెండ్ చేయడం జరిగింది. యిదే సందర్భంలో మన ముఖ్యమంత్రి గారు నాకు చాలా సన్నిహితులు. అయన కూడా యిదే మాదిరిగా, మన అశోక్‌గజపతిరాజుగారు, ఏ విధంగా అయితే వెంకటేశ్వరరావు గారిని వస్పెండ్ చేయడానికి తన డ్యూటీ చేశారో, మనముఖ్యమంత్రి గారు కూడా అసెంబ్లీలో వుంటూ, తాను స్నేహితుడైనా, ఎంత ప్రేమ వున్నా, ఎంత విశ్వాసం వున్నా, ఒకే ఒకమాట అన్నారు. రాజుగారు చాలా మంచివారు, అయనను ఏ లంచం మీద అరెస్టించము గాని, ఈ వాడు రాష్ట్రంలో మహిళలు యిటువంటి ఉద్యమం చేసినపుడు, దేశంలోనే ఒక అదర్శమయిన ఉద్యమం వచ్చినపుడు, ఆ మహిళల ఉద్యమాలు, పెంటిమెంట్సుకు భంగం కలుగకుండా వుండాలని అయన యిక్కడ అన్నట్లు నాకు కొంత గుర్తు. దీన్ని గురించి అయన పదవికి రాజీనామా చేయాలని నొక్కి చెప్పారు. ఎంత ప్రేమ వున్నప్పటికీ, డ్యూటీకి ఎంత ప్రాధాన్యత యిచ్చినప్పటికీ, ఆయన ఉద్యమం గురించి ఎంత రియాక్ట్ అయ్యి, ఆ ఉద్యమాన్ని గుర్తించడానికి, స్నేహితునిగా గౌరవించి, రాజీనామా చేయి, సాక్రిఫైస్ చేయి, సమాజంలో ఆదర్శంగా మిగిలిపోతావు అని ఆయన నాకు సలహా యిచ్చారు ఆ సలహా మీద మంత్రి పదవికి, ఎంఎల్‌ఏ పదవికి రాజీనామా చేయడం జరిగింది. యిపుడ నా స్నేహితున్ని అటువంటి త్యాగాలు చేయమని చెప్పను. అర్జెంట్‌గా ఎలక్షన్‌కు వెళ్లమ చెప్పను. కాని తాను ముఖ్యమంత్రిగా అయిన తర్వాత, ఏ రీతిగా అయ్యాడో అన్న విషయంలో నేను వెళ్లను, ఎందుకంటే, యింటర్నల్ ప్రాబ్లమ్, నాకు సంబంధంలేని విషయం. ఒక విషయం ఏమంటే, ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత, అవ్వక ముందు కూడా ఆయనకు తెలుసు ఈ విషయం. రామారావు గారి గురించి ఎవరు మాట్లాడినా చాలా జాగ్రత్తగా మాట్లాడేవారు. బ్రతికివున్నపుడు ఎన్నయినా మాట్లాడవచ్చుగాని, కీర్తిశేషులైన ఒక వ్యక్తి గురించి చాలా ఆచితూచి మాట్లాడవలసిన అవసరం ఉంది. ఆయనకు రాజకీయంగా ప్రత్యేకమయిన జీవితం ఉంది. నేను యిన్ని సంవత్సరలుగా శాసనసభలోవున్నప్పటికీ, నేను గమనించిందేమంటే, రామారావు గారి రాజకీయ జీవితం ఒక విచిత్రమయిన జీవితం. ఆయన ఏదైనా అనగలరు, ఏదయినా చేయగలరు. ఈ అరాక్ విషయంలోగాని, ఐఎంఎఫ్‌ఎల్ విషయంలోగాని, ప్రత్యేకంగా ఈ అరాక్ విషయంలో, అయన హయంలో ఎంత కన్‌ఫ్యూజ్ అయిందంటే, అది ఒక చరిత్ర. ఆయన అలా చేయగలిగాడు. ఏది వద్దనుకుంటే అది నిర్మొహమాటంగా చేయగలరు. ఆయనే కృష్ణుడు, ఆయనే భీముడు, ఆయనే రావణాసురుడు, ఏది అనుకుంటే

ఖది చేస్తాడే తప్ప వెనక్కుపోయే పరిస్థితి లేని మనిషి ఆయన. ఈ రాష్ట్రంలో యింతవరకు ఆ ముందు విషయంలో ఏమి చేయగలిగారంటే, చేయవలసింది చేశారు, ఈ ఉద్యమాన్ని ఖనుసరించుకొని, అపుడు మహిళలు స్పందించి ఉద్యమానికి రాగలిగారో, మళ్లీ దానంతటే అదే వచ్చింది. అనాడు ఈ రాష్ట్రంలో అరాక్ విషయంలో ఐఎంఎఫ్ఎల్ విషయంగా ఎంత గర్వంగా చేయగలిగారంటే, ఈ ఉద్యమాన్ని ఒక అడుగు ముందకు వచ్చేటట్లు చేసి,. యింతవరకు భారతదేశంలో చరిత్ర సృష్టిస్తామని ప్రజలకు చెప్పాం కదా, మరి యిపుడు ప్రజల నుంచి ఏమయినా ఎదుర్కోవలసి వస్తుందేమోనని, ఆలోచించి ప్రజల నుంచి ఎటువంటి ఆక్షేపణ రాకుండా నిర్మొహమాటంగా ఆయన చక్కగా లీడ్ తీసుకొని మళ్లీ ప్రజలలోకి వెళ్లి వాళ్లను ఒప్పించగలిగాడు. అదేరేర్ క్వాలిటీ. ఎవరికీ లేని క్వాలిటీ. ఆయన ప్రజలను నమ్మించగలిగాడు. ఏమయ్యా నిన్నటిదాకా సారా త్రాగించారు ఈ నెల ఉద్యమం తీసుకువస్తారా అని క్వశ్చన్ చేయకుండా నూటికి నూరు శాతం నమ్మించి, ఒప్పించి ఒక హిస్టారికల్‌గా కూడా తన కాననభ్యులందరినీ కూడా గెలిపించుకోగలిగిన వ్యక్తి ఆయన. ఆ తరుణంలో మన ముఖ్యమంత్రి గారు తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత (అందరూ చెప్పినట్లు రిపీట్ చెయ్యకుండా, క్లుప్తంగా,నమయాన్ని దృష్టిలో వుంచుకొని చెబుతాను) నాకున్న అనుభవంలో, యిందాకాపువ్వాడ నాగేశ్వరరావుగారు చెప్పినట్లు, చంద్రబాబు గారు చాలా తెలివైన వ్యక్తి. ఆ తెలివితేటలతో, జూబ్లిహల్‌లో మాట్లాడినప్పుడు ఆయన చాలా ఆవేదనతో (సహజంగా ఆయనకు తెలివి అధికమే గాని మనిషికి కొంచెం ఆవేదన తక్కువ) చాలా అన్‌యూజువల్‌గా, సీరియస్‌గా ఏమయినా సరే, యిది యింప్లిమెంట్ చేయాలనే ఆవేదనతో, ఈ పర్మిట్లను కూడా క్యాన్సిల్ చేసి, ఒక్క చుక్క కూడా ఈ రాష్ట్రంలో ఎక్కడా దక్కకుండా, డిస్టిల్లరీస్ నుండి వచ్చే రెక్టిఫైడ్ స్పిరిట్ మందు ఫ్యాక్టరీలకుమనం ఉపయోగించుకోవచ్చును అని తెలిసినప్పటికి అవసరమయితే యింపోర్ట్ చేసుకోవచ్చు. యిక్కడ ఏ రకమయిన తయారీ కాకూడదు అనే విశ్వాసంతో చాలా స్పీడ్‌గా చేస్తున్నారని నాకు విశ్వాసం కలిగింది. అవిధంగా మన ముఖ్యమంత్రిగారి మీద విశ్వాసం కలిగింది. నూటికి నూరు పాళ్లు చేస్తున్నారని నమ్మాను. తర్వాత అనుకున్నాను. ఎందుకు డీవియేట్ కావలసి వచ్చిందని ఆలోచిస్తే. ఆరోజు అక్కడ సీరియస్‌గా వుండడానికి కారణం మీద నాకు అనుమానం వచ్చింది. రామారావు గారు పవర్ పోయిన తర్వాత కూడా బ్రతికి యున్నారు కాబట్టి, ఆయన అవలంబించిన పద్ధతులను పాటించాలని ఈ విధంగా సీరియస్ ఆలోచించి, చిత్తశుద్ధితో చేయాలని ఎక్కడా మందు రాకుండా ప్రయత్నం చేస్తామన్న మాటను ఈ రకంగా చేశారేమోనని అనుమానం వచ్చింది. ఏది ఏమయినవప్పటికి అధ్యక్షా. తర్వాత పార్లమెంట్ ఎలక్షన్స్ వచ్చాయి. ఎలక్షన్‌లో తీవ్రంగా ప్రయత్నించి తన అభ్యర్థులు గెలిచేటట్లు చేశారు. ఐ యామ్ కనఫైనింగ్ ఓన్లీ ఈ ప్రొహిబిషన్‌కు సంబంధించి మాత్రమే. ఎందుకంటే, ఈ ప్రొహిబిషన్ విషయంలో ఎంతగా తన మామగారిని మించినటువంటి శక్తిని ఎక్కడ సంపాదించుకున్నారో తెలియదు గాని, ఏమయినా పోయేటప్పుడు చివిలో ఊదాడేమో తెలియదు గాని, పార్లమెంట్ఎన్నికలలో బాగా తిరిగి, టివిలో ఏ రకంగా చెప్పారంటే, ప్రొహిబిషన్ విషయంలో అమలు జరగాలంటేమేము ఉండాలి. భారతదేశాని యావత్తు తీసుకువస్తాం.

ఎవరినీ నమ్మవద్దు. మమ్మల్ని మాత్రమే నమ్మండి గవర్నమెంట్ మా చేతుల్లో ఉంది. మేము దీన్ని యింప్లిమెంట్ చేయగలుగుతాం. ఈ విధంగా ఎంత చెప్పారంటే, నాకు టివి చూసిన వాళ్లు చెప్పారు. వాకు టివి చూసే సమయం లేదు. ఓట్లు తక్కువై ఎంపిగా ఓడిపోయిన తరువాత టి.వి చూడలేకపోయాను. చూసిన వాళ్లు ఏమి చెప్పారంటే, నీకు ఎవరుఓటు వేస్తారు. చంద్రబాబు ఏమి చెప్పాడో చూశావా, ఫ్యామిలీస్ అన్ని ఎలా బాగుపడుతున్నాయో అని చాలా గర్వంగా చెప్పారు. అధ్యక్షా ఈ నిషేధం వుండడం మూలానా అన్నీ కుటుంబాల బాగుపడుతున్నాయి.

7.50 రా॥ శ్రీ కె. బాపిరాజు :- అధ్యక్షా, గతంలో అశోక్‌గజపతిరాజుగారు చెప్పారు. మద్యపాన నిషేధం వల్ల అనేక సంసారాలు బాగుపడుతున్నాయి. యాక్సిడెంట్స్ తగ్గిపోయాయి అని చక్కటి ఇంగ్లీషు, వచ్చీ రాని తెలుగులో మాట్లాడి మనందరినీ మెప్పించి ఎంతో సానుభూతిని సంపాదించుకున్నారు. అలాంటిది ఇప్పుడు మౌనం వహించారు. అలాంటి వారు ఇప్పుడు దేవుడి మీద ఒట్టువేశారో లేక తన మీద ఒట్టు వేసుకొన్నారో తెలియదు కాని అసలు ఈ నష్ట్ ఎక్కడమే మానివేసారు. అశోక్‌గజపతిరాజు మాట్లాడినప్పుడు ఆగడం వుండదు, కాని ఇప్పుడు ఇట్లా ఆగడం వుంటుందని నేను అనుకోలేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాంపోజిట్ మద్రాస్ స్టేట్‌లోని సేలం జిల్లాలో ప్రొహిబిషన్ పెట్టి ఒక డికేడ్ పాటు అబ్జర్వ్ చేస్తూ కూర్చున్నారు. ఆ తరువాత కూడా మన రాష్ట్రంలో ప్రొహిబిషన్‌ను పాక్షికంగా పెట్టడం జరిగింది. మొత్తం రాష్ట్రంలో పెట్టలేదు, అంటే గతంలో అనుభవం వున్న రాజకీయ నాయకులు ఎంతగా ఆలోచించేవారో ఆలోచించండి. తెలంగాణాలో అసలు ప్రొహిబిషన్ జోలికే పోలేదు. అనాడు ఒక రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతంలో ప్రొహిబిషన్ వుండి తెలంగాణా ప్రాంతంలో లేకపోవడం అంటే మన నాయకులకు అంతగా ఆలోచన వుండింది. ఎందుకంటే ఇక్కడ ఒక రకమైన వాతావరణానికి అలవాటుపడ్డ మనుషులు జోలికి వెళ్లకూడదనే ఆలోచనతో ఉన్నారు. అందువల్ల నేను ముఖ్యమంత్రి గారికి మనవి చేసేది ఏమిటంటే ఈ బిల్లు విషయంలో ప్రతిపక్షాల వారు తమ అభిప్రాయాలను చెప్పినట్టుగానే వారి పార్టీ వారు కూడా మాట్లాడడం అవసరం. లేకుంటే ఒక సైడ్ వర్షన్ రికార్డులోకి పోతుంది. వారి పార్టీవారు ఏ విధంగా సమర్థించుకొంటారనేది చెప్పాలి. నా ఎక్స్‌పీరియన్స్‌లో అసలు ఇది సమర్థించవలసిన బిల్లు కానేకాదు. ఎందుకంటే ఇది రాజకీయ మనుగడ కోసం తీసుకొన్న నిర్ణయం, నేను న్యాయం చేయడానికే ఈ విధంగా చేస్తున్నాను అని ముఖ్యమంత్రి గారు స్టేయిన్‌గా చెప్పి ప్రజల ముందుకు వెడితే ఏమౌతుందో తెలియదు. దీనిని మానిఫెస్టోలో పెట్టి మళ్లీ ఎలక్షన్స్ పెట్టమని నేను అనను కాని ఈ నిర్ణయం తీసుకొనేటప్పుడు ప్రజల ముందుకుపోవడం మారల్ బైండింగ్, పరిపాలనా విధానమని మనవి చేస్తున్నాను. పరిపాలనలో అనేక సమస్యలు వస్తుంటాయి. అందువల్ల నేను ముఖ్యమంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే నిర్మొహమాటంగా ప్రజల ముందుకు వెళ్లి రాజకీయ మనుగడ కోసం గతంలో ఆ విధంగా చేశాను భవిష్యత్తులో నాకు తోచిన విధంగా చేస్తాను, ఇది నా ప్రజలకు నచ్చితే నా వెనకాల వుంటారు, లేకుంటే లేదని ప్రజల ముందకు వెళి సుపంగా చెప్పాలి

(మైక్ ఆపివేయబడింది)

శ్రీ కె. బాపిరాజు :- అధ్యక్షా, ఒక నిమిషం మైక్ ఇవ్వండి.

(తిరిగి మైక్ కనక్షన్ ఇవ్వబడింది)

(ఈ సందర్భంలో శ్రీ యం.నరసింహులు పోడియంలోకి వచ్చారు)

శ్రీ యం. నరసింహులు :- అధ్యక్షా, మేము కూడా సభ్యులమే...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సభ్యులు కాకుంటే సభలోకి ఎందుక వస్తారు, తెలుగుదేశం వారికి చాలా మందికి ఇచ్చాను.

(ఈ సందర్భంలో శ్రీ యం. నరసింహులు తమ స్థానంలోకి తిరిగి వెళ్ళారు)

శ్రీ కె. బాపిరాజు :- అధ్యక్షా, అశోక్‌గజపతి గారు గారికి ఒక మాట చెప్పదలచుకున్నాను ప్రొహిబిషన్‌మంత్రిగారు మాట్లాడుతూ 2 లక్షల 75 వేల కేసులు పెట్టడం జరిగింది. ఆ కేసులను విచారించడానికి ఎన్ని కోర్టులు పెట్టాలి, ఏరకంగా విచారించాలి, ఏ రకంగా న్యాయం చేయాలని ఆందోళన చెందారు. అయితే నేను ఇది ఎందుకు మనవి చేస్తున్నానంటే 2 లక్షల 75 వేల మందిపై కేసులు పెట్టే బదులు మెయిన్ స్మగ్లర్స్ వెరైతే ఉన్నారో ఆ పది మంది మీద కేసులు పెట్టండి. సి.ఎం. గారి కంప్యూటర్‌లో ఏది ఎక్కిస్తే అది వస్తుంది. అందువల్ల వారి పిన్‌ను కంప్యూటర్‌లో ఎక్కిస్తే డెఫినెట్‌గా స్మగ్లర్లను ఆపగలిగి వుండేవారని నా నమ్మకం. 10 మంది స్మగ్లర్స్‌ను కంట్రోల్ చేసే బదులు 2 లక్షల 75 వేల మందిపై ఈ రకంగా ఎందుకు కేసులు పెట్టాలి? అధ్యక్షా, స్త్రీలుఅన్నం వుడికిందో లేదో తెలుసుకొనేందుకు ఒకమెతుకును పట్టుకొని చేస్తారు తప్ప అన్ని మెతుకులను పట్టుకోరు. అదే విధంగా పేరు మోసిన పది మంది స్మగ్లర్స్ ఒక్కరిని పట్టుకొంటే ఎంతో కంట్రోల్ అవుతుంది. ఇక్కడ ఏం మాట్లాడినా టి.విలు ఉన్నాయి జనం చూస్తున్నారని ముఖ్యమంత్రి గారు అంటున్నారు. జరిగేది తెలుసుకొనేందుకు టి.వి.లే ఉండక్కరలేదు, మనప్రజలు 6 కోట్లో, 7 కోట్లో ఎంత మంది ఉన్నారో ముఖ్యమంత్రిగారికి లెక్కలు బాగా తెలుసు. ఎందుకంటే వారు అత్మగౌరవం పేరు చెప్పి వచ్చారు కాబట్టి వారికి బాగా తెలుసు. కాబట్టి ఎన్ని కోట్ల మంది ప్రజలు వుంటే అంతకు రెండింతల కళ్లు మనను గమనిస్తున్నాయి కాబట్టి అంతకంటే పవర్‌పుల్ ఇంకొకటి లేదు. అందువల్ల నేను ముఖ్యమంత్రి గారికి మనవిచేసేది ఏమిటంటే మారల్‌గా దీనిని విత్‌డ్రా చేసుకోండి. నూటికి నూరు శాతం మారల్స్ మీద నిలబడి ఉండాలి. ఈ బిల్లును విత్ డ్రా చేసుకొంటే ప్రతి మానవుడికి న్యాయం జరుగుతుంది తప్ప మీకు వచ్చే డబ్బు చాలా తక్కువ. బిల్లును విత్‌డ్రా చేసుకొన్నట్లయితే అంతకు మించి ఈ దేశంలో మీరు ఎదుగుతారని మనవి చేస్తూ ఈ బిల్లును విత్‌డ్రా చేసుకొమ్మని తమ ద్వారా మరీ మరీ చెపుతున్నాను.

శ్రీ యం. నరసింహులు :- అధ్యక్షా, వాకు ఈ అవకాశం రావడానికి మీ అనుగ్రహాన్ని సాందేవరకు నముద్రాన్ని ఉదినంత పనైంది వాకు. ఒక దళితుడిగా నాలుగుసార్లు ఈ

శాసనసభకు ఎన్నికైన నేను ఈ శాసనసభలో ఎన్నోసార్లు వేళ [illegible] చకాకు చొరకడం లేదు

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఏ పార్టీకి ఇచ్చాను కదా?

శ్రీ యం. నరసింహులు :- ఈ శాసనసభలో ఉదయం నుంచి తిండి లేకపోయినా అందరం కలిసి మాట్లాడుకొందామని ఆందరం ఉన్నాం

ఒక గౌరవ సభ్యుడు :- భోజనం ఉంది

శ్రీ యం. నరసింహులు :- తినగలిగితే భోజనం ఉంది. ఈ నేల వున్న పరిస్థితి చాలా బాధాకరం. విషయం ఏమిటంటే ఎన్.టి. రామారావు గారు మమ్ములనందరినీ గెలిపించిన మహానుభావుడు. ఈ రాష్ట్రాన్ని భారతదేశంలోనే ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్ది, తిండి లేనివాడికి బుక్కెడు అన్నం పెట్టాలని, అదే విధంగా ఇల్లు లేనివాడికి ఒక ఇల్లు ఇచ్చి - ఈ భారతదేశంలో ఎవరూ చేయని పనులను పకడ్బందీగా చేసి ప్రజల మెప్పు పొందాలన్న ఉద్దేశంతో అన్నగారు ప్రవేశపెట్టిన స్కీమ్స్ మూడు ఉన్నాయి. అందులో ఒకటి ఏమిటంటే అన్నం పెట్టే రైతు ఎక్కువ డబ్బు కట్టలేడు కదా, వారు పండించే పంట జాతీయ ఉత్పత్తి క్రిందికి వస్తుందనే ఉద్దేశంతో హార్స్‌పవర్‌కు 50 రూపాయలన్నారు. కాని ముఖ్యమంత్రి గారు ఈ స్థితికి వచ్చారుకాబట్టి వారి బాధలు మర్చిపోయి ఉండవచ్చు. కాని నాకు బాధలు తప్పడం లేదు, నాకు బాధలు పడడం చిన్నప్పటి నుంచీ అలవాటే కాబట్టినేను ఇబ్బందిపడడం లేదు. నేను ఇండిపెండెంట్‌గా వుండి ప్రజలలో ఏ అభిప్రాయం ఉంది? ఫస్ట్‌టైం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళాలని ప్రయత్నం చేస్తే మెడలు పట్టి బయటకు గెంటించారు. అది చాలా బాధాకరం. ఉన్న విషయం చెప్పడానికి తప్ప ముఖ్యమంత్రిగారిని దించే శక్తి నాకు లేదు, సమయం వచ్చినప్పుడు ఏమి జరగబోతున్నదనేది ఇక్కడ చర్చించుకోవడం అవసరం. ఎవరూ చెప్పకపోయినా, వున్న విషయాలను కంప్యూటర్‌లోకి ఎక్కించుకొనే ముఖ్యమంత్రిగారు నా మాట వింటారేమోనని ఆశించాను కానీ నన్ను మెడలు పట్టి గెంటివేయిస్తారని అనుకోలేదు, అందుకు చాలా బాధపడుతున్నాను. అనాడు కూడా ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు నాయుడు గారికి మేమంతా చెప్పాం. 14 గంటలు కరెంట్ ఇస్తే 16 గంటలు ఇవ్వాలని ఇండిపెండెంట్‌గా వున్న మేమంతా ఇక్కడ మూర్చున్నాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సబ్జక్టుకు రండి.

శ్రీ యం. నరసింహులు :- రెండు రూపాయలకు కిలో బియ్యం. కరెంట్ విషయం వంటి ముఖ్యమైన విషయాలపై అన్నగారి ఏరికోరి పోరి చర్యలు తీసుకొంటే ఇదే చంద్రబాబు నాయుడుగారు ఇదే సభలో వాటి గురించి ఉపన్యాసాలు ఇచ్చిన ఉదంతాలు ఉన్నాయి, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం గురించి ఉపన్యాసాలు ఇచ్చిన సంఘటనలు ఇక్కడ రికార్డులో ఉన్నాయి ఆత్మపరిశీలన చేసుకుని, తెలుగుదేశం పార్టీని కాపాడాలని ప్రార్థిస్తున్నాను. ఇప్పుడు ఉన్న పరిస్థితి ఏమిటి? మొన్న 15 రోజుల క్రితం సంభవించిన

8.00 రా॥

విషయాలు. నర్సీపట్నం గారిని మెడపట్టి గెంటెయ్యవచ్చుగాని గమనించండి మంచాలాలు జరుగుతున్నాయి, ప్రజలకు సోదర శాసనసభ్యులకు తెలియనిది కాదు. ముఖ్యమంత్రిగారు బహుశా ఏమీ చెయ్యలేకున్నారు. కాని ఎమీ చేయకపోతే, ఎ లిక్కరు విషయంలో ఇక్కడ వున్నవారు ఓటుపోవచ్చు, అక్కడి వున్నవాడు రెండు పన్నే అవకాశం వుంది నూటికి నూరుపాలు నిజం.

(ఇంటరప్షన్స్)

యీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి - తెలుగుదేశం పార్టీ కార్యకర్తలలో నేను ఒకరిగా 1990 నుంచి వున్నాను గతంలో జరిగిన రాజకీయ పరిణామాలలో అనేక సంఘటనలు జరిగి వుండవచ్చు. మీరు సైతం సుఖపడింది లేదు. యిక యీ గ్యాప్‌లో రాబోయే రోజుల్లో ప్రభుత్వం పాయో ప్రమాదం వున్నది అప్పు ఇంకొంచెం కోసు ఇవాళ ఉన్న పరిస్థితులలో ముఖ్యమంత్రిగారికి నేను తెలియచేస్తున్నాను. ఇప్పటికి అందరూ ఆత్మపరిశీలన చేసుకోండి ప్రజలు అంతా ఎందుకు ఓట్లు వేశారు? ఎందుకు యీ కుర్చీలో కూర్చోగలుగుతున్నాము? ఎవరి దయాదాక్షిణ్యాల మీద యివన్నీ అలోచన చేసుకోవాలి. ఓట్లు అనేది ఎట్లా చేస్తే అట్లా రావడానికి అవకాశం లేదు. ప్రజలకు యిచ్చిన వాగ్దానాలకు వ్యతిరేకంగా పోతున్నారు. రాజకీయపరిణామాలు ప్రభుత్వంలే ఎ విధంగా మారుతున్నాయి? మారబోతున్నాయని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఇవాళ ప్రవేశపెట్టిన బిల్లుకు నేను సపోర్టు చేశారు. చర్చకు సపోర్టు చేశాను నిజమే. నా బాధలు అయినా చెప్పితే, వింటారని, నా లాంటి పేదవాడు ప్రజల కడుపులో వున్న బాధను చెప్పితే వినగల మనస్తత్వం వున్నది అనుకుంటాను. నేను కూడా సపోర్టు చేస్తున్నాను. మీ కంటె ఎక్కువ చేయగలను సపోర్టు. సపోర్టు చేసినంత మాత్రాన ప్రభుత్వాలు వుండవని గమనించాలని మనవి చేస్తున్నాను 14 సంవత్సరాలుగా చేశాను ఒక పెత్తుడిగా తెలియజేస్తున్నాను. సహకారంగా బాగుపడండి? ఇవాళ పరిస్థితి ఏమిటో ఆంచనా వేసుకోవాలని మనవి చేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం ఏమో చేస్తుంది అనుకున్నారు ఓట్లు వేసుకుని చేయలేకపోయారు. మద్యం పెట్టడం వల్ల అట్టడుగువారు, సైతులు, మహిళలు, మామూలు జనం యీనాడు బాధపడుతున్నారని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను మీరు గమనించాలి. చంద్రబాబు నాయుడు రైతులకు వ్యతిరేకంగా నిర్ణయాలు చేయడం యీనాడు మహిళలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు తీసుకోవడం వల్ల ప్రభుత్వ పతనానికి యిది నాందీ ప్రస్తావన అని మరొక్కసారి తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో యిది జరిగేది కాదు. ఇది వుండేది కాదు - మరొక్కసారి మనవి చేస్తున్నాను. యీ రోజు అయినా సరే యీ సభలో ఉన్న సోదరులు - మిత్రపక్షాలు మహిళా లోకానికి న్యాయం చేయాలని మరొక్కసారి యీ సందర్భంగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్దనరెడ్డి :- బిల్లు విత్‌డ్రా చేయండి?... ఈ రోజె ఉదయం పెట్టారు..

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- క్లారిఫికేషన్ ఇస్తామంటున్నారు.

ఎం॥ఎస్

(interruptions)

Don't present the proceedings of the House. You don't seek clarifications, please.

("ప్రివిలేజ్ కమిటీ" అని కాంగ్రెస్ ఎల్ సభ్యులు మరి నినాదాలు)

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- మొదటిది గవర్నమెంట్ పక్షాన

("మొదటిది తప్పుడుపబ్లిసిటీ ప్రభుత్వం రద్దుచేయాలి" అని కాంగ్రెస్ ఎల్ సభ్యులు మరి నినాదాలు)

Sri P. Ashok Gajapathi Raju :- Speaker Sir, under sub rule (2) of Rule 208 of A.P. Legislative Assembly rules, I beg to move.

"That the following Members be suspended from the service of the House for two days with immediate effect

1. Sri. P. Janardhan Reddy
2. Sri K. Papi Raju

3. Sri M. Kodanda Reddy

4. Sri S. Sambaiah

5. Sri N. Venkata Rama Raju

6. Sri T. Jeevan Reddy

7. Sri D.S. Redya Naik

8. Sri D. Nagender

9. Sri N. Varadaraju'a Reddy

10. Sri E. Pratap Reddy

11. Sri. C. Venkat Reddy

12.Sri J.C. Diwakar Reddy

13. Sri K. Lakshminarayana

14. Sri M. Sikhamani

15. Sri K.R. Suresh Reddy

16. Sri R. Venkat Reddy

17. Sri K. Rambhupal Reddy

18. Sri Y.S. Vivekananda Reddy

Mr. Speaker :- Motion moved, The question is :

"That the following Members be suspended from the service of the House for two days with immediate effect."

1. Sri. P. Janardhan Reddy

2. Sri K Bapi Raju

3. Sri M. Kodanda Reddy

4. Sri S. Sambaiah

5. Sri N. Venkata Rama Raju

6. Sri T. Jeevan Reddy

7. Sri D.S. Redya Naik

8. Sri D Nagender

9 Sri N Varadaraiula Reddy

10. Sri E Pratap Reddy

11. Sri G. Venkat Reddy

12 Sri J.C. Divakar Reddy

13. Sri K Lakshminarayana

14 Sri M Sikha mani

15. Sri K.R. Suresh Reddy

16. Sri R. Venkat Reddy

17 Sri K. Rambhupal Reddy

18 Sri Y.S. Vivekananda Reddy

(PAUSE)

The motion was adopted and the above named Members were suspended from the service of the House for two days

Mr. Speaker :- (Addressing the Members standing at the podium) You are under suspension for two days, please leave the House.

(Interruptions from treasury benches)

Please take your seats.

(The suspended Members continued to stand at the Podium)

(At this stage Marshals entered the House and cleared the suspended Members from the House.)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఈ రోజు చాలా మంది గౌరవ సభ్యులు ప్రొహిబిషన్ ఎమెండ్‌మెంట్ బిల్లుపై చాలా చాలా అభిప్రాయాలు చెప్పారు. అదే విధంగా హుందాగా ప్రవర్తించవలసిన ఈ సభలో కొంత మంది ఏ ఏధంగా చేస్తే ఎక్కువ పబ్లిసిటి వస్తుందో ఆ విధంగా చేయడం - కాగితాలు చింపడం వంటి పనులు చేయడం చూస్తే ఒక విధంగా చెప్పాలంటే ప్రజాస్వామ్యం చిన్నబోయే విధంగా ప్రవర్తిస్తున్నారని మనవి చేస్తున్నాను. అందుకనే మనం టి.వి లు కూడా పెట్టాం. ప్రజాస్వామ్యంలో ప్రొటెస్ట్ చేసే అధికారం ప్రతి ఒక్కరికి ఉంది. ఎవరి సిద్ధాంతాలకు అనుగుణంగా వారు చేయవచ్చు. కాని ప్రజాస్వామిక పద్ధతిలో కాకుండా ఈ విధంగా చేయడం పట్ల నా విచారాన్ని తెలియజేస్తున్నాను అంతేకాక

దేనిని తీవ్రంగా ఖండిస్తున్నానని కూడా శైలయజేస్తున్నారు ఈ రోజున ప్రొహిబిషన్ ఎమెండ్‌మెంట్ బిల్లును నేను గానీ, ప్రభుత్వం గానీ ఆనందంగా తీసుకురావడం లేదు. మేము బాధపడుతున్నాం. ప్రొహిబిషన్ కొరకు మేము చేయవలసిందంతా చేశాం అయితే ఫైనల్ అయ్యాం ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కొరకు, ఆంధ్ర ప్రజల భవిష్యత్తు కొరకు తప్పనిసరి పరిస్థితులలో ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని దుసవి చేస్తున్నాను మీకెందరికి తెలుసు ఆనాడు 16 1 1995న ఆంధ్ర రాష్ట్ర మహిళలంతా జరిపిన పోరాటం వల్ల, ఆ ఉద్యమ స్ఫూర్తిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని విధిస్తున్నామని ప్రకటించడం జరిగింది. రాష్ట్రంలో సామాజిక న్యాయం కొనం, సామాజిక ప్రయోజనం కోనం అనాడు మద్యపాన నిషేధానికి చట్టాన్ని తెస్తే దానికి విరుద్ధంగా అనేక ప్రమాదాలు వచ్చాయి

8.20 రా॥

ఆ విదంగా సామాజిక ప్రయోజనాలు చేకూరకపోవడమే గాకుండా సమాజంలో దుష్పలితాలు వచ్చాయని నేను వారికి తెలియజేసుకుంటున్నాను. త్రాగుడు మానివేస్తే త్రాగుబోతుల ఆరోగ్యం బాగుపడుతుందని, అదే విధంగా పేద ప్రజల్లో పొదుపు పెరుగుతుందని, సమాజంలో నేరాల సంఖ్య తగ్గుతుందని, పేదకుటుంబాలు, మహిళల జీవితాలు బాగుపడతాయని, అంతేగాకుండా రాష్ట్రాభివృద్ధి కూడా బాగా జరుగుతుందని, మూతన సమాజాన్ని క్రియేట్ చేసుకుంటారనే ఉద్ధశ్యంతోటి ఆ రోజు బిల్లు పెట్టాము కానీ ఆశించిన ప్రయోజనాలు రాలేదు. మాఫియా గ్యాంగ్స్ పెరిగాయి. స్మగ్లర్స్ తయారు అయ్యారు. అదే విధంగా రాష్ట్రంలో ప్రధానంగా చూస్తే బార్డర్స్‌లో ఎవరు వున్నా సరే ప్రక్క రాష్ట్రానికి పోయి ఒక బాటిల్, రెండు బాటిల్స్, లేదా అయిదు బాటిల్స్ ఎన్ని తెచ్చుకోగలిగితే అన్ని తెచ్చి అమ్మే పరిస్థితి వచ్చింది. ఇన్నివేల కిలోమీటర్ల బార్డర్లలో ఎన్ని వేల మంది పోలీసులను పెట్టినా కంట్రోల్ చేయలేని పరిస్థితి వచ్చిందని వారికి తెలియజేస్తున్నాను. కొన్ని ప్రాంతాలలో కల్తీ సారా వచ్చింది ఇల్లిసిట్ డిస్టిలేషన్ వచ్చింది. డబ్బులు కావాలనే ఉద్దేశ్యంతో మోర్ ఎఫెక్టివ్‌గా వుండాలనే ఉద్దేశ్యంతో ఇల్లిసిట్ డిస్టలరీస్‌ను తయారు చేసి అమ్మించే దానికి ప్రయత్నం చేశారు అంతేగాకుండా కల్తీ కల్లు, కల్తీ మద్యం ఇలాంటి వాటి వాడకం పెరిగిపోయింది. ప్రొహిబిషన్ వచ్చిన తరువాత కల్తీ మద్యం మత్తు మందుల వాడకముతో ఆరోగ్యాలు పాడై కుటుంబాలు సర్వనాశనం అయిపోయాయని కొన్ని జిల్లాలకు వెళ్లినప్పుడు చాలా మంది చెప్పారని, వారికి తెలియజేసుకుంటున్నాను. 31 మంది చనిపోవడం జరిగింది. ప్రభుత్వం ఎందుకు చేయలేకపోయింది అని వారే మాట్లాడినారు. చాలా చీప్ మనీ, ఈజీగా వచ్చేది డబ్బులు. ప్రక్క రాష్ట్రాలకు పోయి ఒక బాటిల్ తెస్తే 300 రూపాయలు లేదా 400 రూపాయలు వస్తువ్వాయి. కొంత మంది చిన్న పిల్లలను స్కూలుకు పంపకుండా ప్రక్కకు వెళ్లి బాటిల్స్ తెప్పిస్తున్నారు. మహిళలు అయితే పోలీసులు అరెస్ట్ చేయరని మహిళలను ఉపయోగించుకుంటున్నారు. వేరే దగ్గర నుంచి స్మగ్లర్స్ వున్నారని, వాళ్లను అరెస్ట్ చేస్తే నరిపోతుందని కొంత మంది చెప్పారు. కేసులు పెట్టాము. కొంతమందిని అరెస్ట్ చేశాము. ఇలా ఎన్ని చేసినా కూడా మొత్తం భారతదేశం అంతా ప్రొహిబిషన్ లేక ఒక్క ఆంధ్ర రాష్ట్రంలో వున్నందున ప్రక్క రాష్ట్రాల నుంచి వచ్చే దానినివిమనం అరికట్టలేకపోయామని

తెలియజేసుకుంటున్నాను ఈ యొక్క క్లైములో చాలా మంది అమాయకులను, నిరుద్యోగులను, యువకులను, మహిళలను ఇన్వాల్వ్ చేసి, డబ్బులు కావలసిన వారు ఆ డబ్బును సంపాదించుకోవడం కోసం ప్రొహిబిషన్ పేల్ కావడం కోసం ఎన్ని విధాలు ప్రయత్నం చేయవలయునో అన్ని విధాల చేశారని తెలియజేసుకుంటున్నాను ఒకసారి 'సండిమీద చెయ్యి వేసుకుని ఆత్మసాక్షిగా' మాట్లాడాలంటున్నాను నన్ను చాలా మంది కలిసి చెప్పారు ఇదే హౌస్‌లో ఎవరు మాట్లాడినది ప్రతి ఒక్కరు కాన్‌సెన్స్‌తో మనస్సాక్షిగా ఒకసారి ఆలోచించమని నేను కోరుతున్నాను చాలా మంది వచ్చి నాతో ఒక విషయం మాట్లాడినారు ఆంధ్రకు ఎం ఎల్.ఏలు ఇక్కడ కాగితాలు చింపి గోల చేశారు నా దగ్గరకు వచ్చినప్పుడు చెప్పింది మేము రాజకీయాల కోసం ఏదో ఒకటి చేస్తాము ఆంధ్రరాష్ట్రం బాగుపడాలంటే మీరు తప్పకుండా పార్టియల్‌గా లిక్ట్ చేయాలని చాలా మంది చెప్పారని తెలియజేసుకుంటున్నాను ఇది వాస్తవమని తెలియజేస్తున్నాను అయితే వారు చెప్పారు కాబట్టి నేను ఆనందంతో చెప్పడం లేదు నాకు బాధ వున్నది. ఈరోజు ఏదో చేశాము కాబట్టి రాష్ట్రానికి డబ్బులు కోసం మాట్లాడారు నేను ఒక విషయం చెబుతున్నాను డబ్బులుసెకండరీ ఒక వెళ మనం ఆప్షులలో వున్నాం బాధలోవున్నాం ఎవ్వరు మాట్లాడినా ఒక్కటే చెబుతున్నారు. 'ఇన్ని ప్రోగ్రామ్స్ పెట్టుకుని ప్రొహిబిషన్ పెట్టి రాష్ట్ర ప్రభుత్వం కూడా భారతదేశంలో విజయవంతం కాలేదు అన్నారు. ఏ సామాజిక ప్రయోజనాలను మనం ఆశించామో అవి నెరవేరలేదు సామాజిక ప్రయోజనాలునెరవేరకపోతే రాబోయే రోజులలో భావితరాలు సఫర్ అయ్యే విధంగా మాఫియా గ్యాంగ్, స్మగ్లర్స్, బూట్‌లెగ్గర్స్ తయారు అయి రాష్ట్రాన్ని శాసించే పరిస్థితి వస్తూ వున్నదని తెలియజేసుకుంటున్నాను అందుకని చాలా రోజుల నుంచీ ఇవన్నీ ఆలోచించాను. నా మీద ఎన్నో ఒత్తిడులు వచ్చాయి. ఎంతోమంది చెప్పారు. నేను సిన్సియర్‌గా దీనిని అటెంప్ట్ చేయాలని నా శాయశక్తులా మంచి అధికారులను పోస్ట్ చేశాను మంచి మంత్రులను వేశాను. కమిషన్ ఫర్ ఎక్సైజ్ ఆయన పోను అన్నారు. జస్టిస్‌హుస్సేన్‌గారిని ఎక్సైజ్‌కు వెళ్లమంటే ప్రొహిబిషన్ లేకపోతే నేను వెళతాను, ప్రొహిబిషన్ వుంటే వెళ్లను, నాకు వద్దు సర్, సివిల్ సప్లయిస్‌లోనే బాగుంది అని చెప్పినా, నువ్వు అయితే మనసా, వాచా ఇంప్లిమెంట్ చేయడానికి అవకాశం వున్నది, ఎందుకంటే రెలీజియస్ పరంగా ఇంప్లిమెంట్ చేస్తారనే ఉద్దేశ్యంతో నేనే జస్టిస్‌హుస్సేన్‌గారిని పంపించాను. అయితే జస్టిస్ హుస్సేన్ గారిని అడిగితే సర్ , నేనే కాదు, తమరు ఎంత మందిని పెట్టినా దీనిని ఇంప్లిమెంట్ చేయలేము. దీనిలో అన్ని లొసుగులు వున్నాయి. కాబట్టి ప్రభుత్వం ఆలోచించాలని చెప్పే పరిస్థితి వచ్చిందని వారికి తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు బార్డర్స్‌కు కూడా పోయి చూశారు. కర్నాటక, తమిళనాడు, పాండిచ్చేరి, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా ఇన్ని రాష్ట్రాల బోర్డర్స్ స్టీరింగ్ కమిటీలో మాట్లాడుతూ వుంటే కొంతమంది ముఖ్యమంత్రులు అంటున్నారు. కనీసం మీ రాష్ట్రంలో ప్రొహిబిషన్ అలాగే వుంటే మా రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుందని చెప్పారు. వాళ్లు అలా మాట్లాడే పరిస్థితి వచ్చింది. నేను బాధపడుతూ అందరికి లెటర్స్ వ్రాసి మీ రాష్ట్రంలో

సీనియర్‌గా ఇంప్లిమెంట్ చేయమని అడుగుతే, తిరిగి వాళ్లు చెప్పింది. ఏమిటంటే ఈ ప్రపంచంలో ఎక్కడా కూడా ఇది ఇంప్లిమెంట్ కాలేదు. మీరు ప్రొహిబిషన్ పెట్టారు కాబట్టి మాకు ఆదాయం వస్తుందనే పరిస్థితిలో మాట్లాడారు. మనం ఇక్కడ ఏదో కష్టపడినా, బార్డర్స్ నుంచి లారీలలోను, కారు సీట్లలోను, ఆయిల్ ట్యాంకర్స్‌లోను, టైర్ల ట్యూబ్స్‌లోను తీసుకువస్తున్నారు. ఆఖరుకు మనుషులు తెస్తే పట్టుకుంటున్నారని, డ్యాంకీస్ ద్వారా కూడా ట్రాన్స్‌పోర్ట్ చేసే పరిస్థితి వచ్చింది. అదే మాదిరిగా కొంతమంది ఫోన్‌లు అయితే ప్రాబ్లం వస్తుందని, పేజర్స్‌ద్వారా ఆపరేషన్ ఈ విధంగా ఎంత తెలివి మితిమీరి పోయిందంటే ఒక చట్టం పెట్టిన తరువాత దీనిని ఏ విధంగా వయలేట్ చేయడంకోసం ప్రయత్నం చేశామని కూడా తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు ప్రభుత్వాన్ని అందరు తప్పపట్టారు. అది వారి డ్యూటీ కాబట్టి చేశారు. నేను బాధపడడం లేదు. ఇక్కడ అందరూ ప్రజా ప్రతినిధులుగా వున్నారు. కనీసం ఈ రెండు సంవత్సరాలలో ఫలానా దగ్గర త్రాగుతున్నారు. ఫలానా స్మగ్లర్స్ వున్నారు. ఫలానా వాడు వున్నాడు అని ఒకరన్నా చెప్పగలిగారా? నేను బాధతో అడుగుతున్నాను. ఒక రోజు నేను రాఘవరెడ్డిగారి నియోజకవర్గానికి శ్రమదానానికి వెడితే, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చెయాలనే ఉద్దేశ్యంతో ఒక అతను బాటిల్ తీసుకువచ్చి చూపించారు. ఆ బాటిల్ తెచ్చి చూపించిన అతనే ఇంటి దగ్గర అమ్ముతున్నారని, కావాలని అప్రతిష్టపాలు చేయడానికి చేశారని రాఘవరెడ్డిగారే చెప్పారు. నేను ఏమి అంటున్నానంటే రాజకీయం కోసం చేశారు తప్ప సామాజికంగా బాగు చేయాలని, లేకపోతే దీని వలన సామాజిక ప్రయోజనాలు వస్తాయని, ఎవ్వరం చెయలేకపోయాము. ఈరోజు ఎంతమంది నాయకులు ప్రొహిబిషన్ పెట్టిన తరువాత దాని ఇంప్లిమెంటేషన్ కోసం కృషి చేశారు? అదే మాదిరిగా స్వచ్ఛంధ సంస్థలు, సంఘాలు, యూత్స్ వున్నారు. వాళ్ళంతా ఎన్ని కేసులు పట్టించారని నేను అడుగుతున్నాను. ప్రొహిబిషన్ పెట్టేవరకు అందరు చెప్పారు. ప్రొహిబిషన్ పెట్టిన తరువాత కాంగ్రెస్ వాళ్లు మాట్లాడుతున్నారు. ఇది ప్రభుత్వ రెస్పాన్స్‌బులిటీ, ప్రభుత్వమే చూనుకోమని లందరు వదిలిపెట్టారు. ప్రజల సహకారం లేకపోతే ఈ పాలసీ ఎప్పుడు కూడా ఇంప్లిమెంట్ అయ్యే అవకాశాలు లేవు. ఇంప్లిమెంట్ చేయడంకోసం ఆ విధంగా కొంతవరకు ప్రజల సహకారం తగ్గిందని తెలియజేసుకుంటున్నాను. ఆ రోజు ఎన్నో కుటుంబాలు ముందుకు వచ్చాయి. ఈ రోజు మరల ఆ కుటుంబాలలో త్రాగడం అంటే అక్కడ కూడా నిరసన రాలేదు.

8.30 రా॥ ఆ విధంగా ఇళ్లలో కూడా త్రాగుడు అలవాటు అయ్యే పరిస్థితి వచ్చింది. కొన్ని, కొన్ని గ్రామాలలో సారా బట్టీలు పెట్టి అమ్మకాలు కూడా జరిగాయి. అలాగని అధికార వ్యవస్థ బ్రహ్మాండంగా పని చేసిందని నేను చెప్పలేదు. ఇది ఈరోజు వచ్చిన అడ్మినిస్ట్రేషన్ కాదు. 50 సంవత్సరాల నుంచి ఈ అడ్మినిస్ట్రేషన్‌ను మనం కొనసాగిస్తున్నాము. ఎన్నో ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే కొంతమంది బాగా పనిచేసే కలెక్టర్లను నేను అడిగినప్పుడు బార్డర్స్ దగ్గర సెక్యూరిటీ పెట్టలేము. ఒకవేళ మొత్తం పెట్టవలసి వస్తే మాకు ఈ పని తప్ప ఇక వేరే వనులు ఏమీ చేయలేము అని నిర్మొహమాటంగా చెప్పిన కలెక్టర్లు వున్నారని

తెలియజేసుకుంటున్నాను. ఆ విధంగా అవినీతి పెరిగింది. కొంతమంది అధికారులు డబ్బులు తీసుకోడానికి ప్రయత్నం చేశారని తెలియజేస్తున్నాను. మేము ప్రజల వద్దకు పాలన పోయాము. ప్రజలను అడిగాము. 'మీరంతా ఒకప్పుడు ఉద్యమం చేశారు. మరి ఈ రోజు ఎందుకు పోరాదని అడిగితె సమాధానం చెప్పకుండా మౌనాన్ని పాటించారు. ప్రొవోక్ చేశాను. మూవ్‌మెంట్ తెమ్మన్నాను. మీరు కూడా ఉత్సాహంగా ముందుకు రండి, నేను కూడా వస్తాను, సారా బట్టీలు ఎక్కడ వున్నా చెప్పమని అడిగితే చెప్పలేదని తెలియజేసుకుంటున్నాను. ప్రజలను చైతన్యవంతులను చేయడం కోసం నాకు చేతనయినంతవరకు ప్రయత్నం చేశాను. కొన్ని కొన్ని జిల్లాలకు పోతే కొంతమంది త్రాగి మా ముందుకు వస్తే ఏమీ చేయవలయునో అర్థం కాని పరిస్థితి వుండినది. ఇవన్ని చూసినప్పుడు నేను కలెక్టర్లపైన మరియు ఎస్.పి.ల పైన కోపగించుకున్నానని కూడా తెలియ జేసుకుంటున్నాను. కొన్ని గ్రామాలలో స్మగర్లనే కాంగ్రెస్ వారు సపోర్టు చేశారు తప్ప డిపార్ట్‌మెంట్స్‌ను సపోర్ట్ చేయని సందర్భాలు వున్నాయి. ఆ విధంగా అటాక్స్ జరిగాయి కొన్ని గ్రామాలలో పోలీసుల మీద కూడా అటాక్ చేశారని తెలియజేసుకుంటున్నాను అంతేగాకుండా ఈ ప్రొహిబిషన్ పెట్టిన తరువాత 31 డిస్టిలరీలను, బ్రూవరీస్‌లను మూసివేయడం జరిగింది. హెల్త్ పర్మిట్స్ వలన రాష్ట్రంలో ప్రొహిబిషన్ ఇంప్లిమెంట్ కావడం లేదు. ఇది కాన్సిల్ చేస్తే ఇంప్లిమెంట్ అవుతుందని చెప్పారు. వారు చెప్పిన తరువాత హెల్త్ పర్మిట్స్ అన్నీ కాన్సిల్ చేశాము. మద్యపాన నిషేధ చట్టాన్ని బాగా ఇంప్లిమెంట్ చేయాలంటే శిక్షణలు ఇంకా ఎక్కువ చేయాలని కఠినంగా వుండాలని చెప్పారు. అలాగే చేశాము. నేను హైదరాబాద్‌లో ఆల్ పార్టీ లీడర్స్‌ను పెట్టి అదేమాదిరిగా చాలామందిని పెట్టి ప్రొహిబిషన్ కమిటీని వేశాము. ఆరోజున కూడా ఇప్పుడు ఇక్కడ మాట్లాడుతున్న జనార్దన్‌రెడ్డిగారు ప్రొహిబిషన్ కమిటీ రెండో మీటింగుకో, మూడో మీటింగుకో వచ్చి రాజీనామా పెట్టి నాన్ కో-ఆపరేషన్ చూపించారు. అలాగే ఆరోజు ప్రొహిబిషన్ కమిటీని వేశాము. నేను ఇంటర్‌ఫియర్ కాను, జిల్లా కమిటీలను, మండల కమిటీలను మీరు కాంగ్రెస్ వారినే వేసుకోమని చెప్పి సర్వాధికారాలను వారికి ఇచ్చాము. వాళ్లు వేసుకున్నారు. కాని ఎంతమంది దీనిలో పనిచేశారని నేను అడుగుతున్నాను? ఆ విధంగా కమిటీలు వేసినా అవి పనిచేయకుండా పోయాయి. ప్రతిఒక్క జిల్లాలో కూడా స్పెషల్ కోర్టును పెట్టాము. అదేమాదిరిగా సరిహద్దులలో 56 చెక్‌పోస్టులు వుంటే వాటిని 79కి పెంచాము. ఇది కాకుండా డి ఐ.జి. ర్యాంకును, అడిషనల్ ఎస్.పి.లాంటి వారిని ప్రొహిబిషన్‌ను కట్టుదిట్టంగా అమలు చేయడంకోసం డెప్యూటేషన్ మీద కూడా నియమించాము. స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ను క్రియేట్ చేశాము. స్పెషల్ ఇంటలిజెన్స్ టీమును క్రియేట్ చేయడం జరిగింది. 50 మంది బూట్ లెగ్గర్స్‌ను, స్మగ్లర్స్‌ను అరెస్టు చేశాము. 21 మంది ఇప్పటికీ కూడా ప్రివెంటివ్ డిటెన్షన్‌లో వున్నారు. 2500 మంది పోలీస్ కానిస్టేబుల్స్‌ను డిప్యూటేషన్ మీద ఎక్సైజ్ డిపార్టుమెంటులో తీసుకున్నాము. అలాగే అన్ని జిల్లాలో రెండు నుంచి నాలుగు వరకు ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను పెట్టాము. ఇదేకాకుండా ఈరోజు ప్రొహిబిషన్‌ను ఇంప్లిమెంటు చేయడంలో ఒక ఎక్సైజ్ డిపార్టుమెంటే కాకుండా మొత్తం పోలీసు వ్యవస్థకు అప్పచెప్పాము. రెవిన్యూకు పవర్స్ ఇచ్చాను. వి.ఏ.లను

కూడా రైడ్ చేయమని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. ఇదేకాకుండా భారతదేశం మొత్తం మద్యనిషేధం అమలు పరచవలసిందిగా నేను ఢిల్లీకి వెళ్ళినప్పుడు ముఖ్యమంత్రుల సమావేశంలో యునైటెడ్ ఫ్రంట్ స్టీరింగ్ కమిటీలో రైజ్ చేశాను. అప్పుడు వాళ్ళన్నది ఏమిటంటే "మీ రాష్ట్రంలో మీరు ప్రొహిబిషను పెట్టి బాగా నష్టపోయారు. మమ్ములను కూడా ఇంప్లిమెంటు చేయమని అడుగుతున్నారా?' అని అవాయిడ్ చేశారు. అందుచేత నేను చేయవలసిన ప్రయత్నాలన్నీ జాతీయ స్థాయిలోకానీ, రాష్ట్రస్థాయిలో కానీ మాగ్జిమం చేశానని తెలియజేసుకుంటున్నాను. కామన్ మినిమం ప్రోగ్రాంలో కూడా ఇంక్లూడ్ చేయమన్నాము. ఒకవేళ వేరే రాష్ట్రాల వాళ్లు ఇంప్లిమెంట్ చేయలేకపోతే మా రాష్ట్రానికి గ్రాంట్ ఇవ్వమని రిక్వస్ట్ చేశాను. అది కూడా కాలేదని తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా సంపూర్ణ మద్యనిషేధ దినంగా అక్టోబరు రెండవ తేదీని డిక్లేర్ చేసి దానిని కూడా ఒక మూవ్‌మెంటుగా తీసుకుపోవాలని ముందుకు వెళ్లాము. ఆరోజు కూడా కొంతమంది కామెంట్ చేశారు. పిల్లలందరినీ రమ్మని డిమాన్‌స్ట్రేషన్ చేయమంటే దీనికి కావాలని పిల్లలను ఉపయోగిస్తున్నారని కామెంట్ చేయడం జరిగింది. సెమినార్‌లు కండక్ట్ చేశాము. ర్యాలీలు పెట్టాము. బహిరంగ సభలు పెట్టాము. ఇవన్నీ కూడా కొంతవరకు చేశాము. అయితే కేసుల విషయంలో ఈ రెండు సంవత్సరాలలో ఎూడు లక్షల కేసులు వచ్చాయి. సుమారు 3 లక్షల 16వేల మందిని అరెస్టు చేసి జైళ్ళలో పెట్టాము. అదేగాకుండా 9,286 వెహికల్స్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేయడం జరిగింది. 10 లక్షల 62వేల 535 ఐ.ఎం.ఎఫ్.ఎల్. మద్యం సీసాలను పట్టుకోవడం జరిగింది. 19 లక్షల 79వేల లీటర్ల ఇల్లిసిట్ లిక్కర్‌ను సీజ్ చేయడం జరిగింది. అదే గాకుండా 3 లక్షల 50వేల 689 కిలో లీటర్ల వ్యాష్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ విధంగా ఎన్ని చేయవలయునో అన్నీ చేశాము. జైళ్లలో పెట్టిన వారిసంఖ్య పెరిగిపోవడం తప్ప మద్యం కంట్రోల్‌గాకుండా పోయింది. నేను రెండుసార్లు చీఫ్ జస్టిస్‌ను కలిశాను. కేసులు నాలా వున్నాయి. స్పెషల్ కోర్టులు వేయమన్నాము. కొన్ని స్పెషల్ కోర్టులు పెట్టారు. అయినా కూడా కేసులు డిస్‌పోజ్ కాలేదు. జైలుకు వెళ్లిన వాళ్లు మాత్రం భయపడకుండా మరల ఈ వ్యాపారం చేసే పరిస్థితి వచ్చిందని కూడా తెలియ జేసుకుంటున్నాను. అయితే చాలామంది మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రంలో 1935వ సంవత్సరం నుంచే అంచెలంచెలుగా ప్రొహిబిషన్ పెట్టారు. 1969వ సంవత్సరంలో రామమూర్తి కమిటీ సిఫార్సులకు అనుగుణంగా మరల నిషేధం చేశారు. కమ్యూనిస్టు పార్టీ నాగేశ్వరరావుగారు కూడా చెప్పారు. ఆ రోజు తెలంగాణా మొత్తం కమ్యూనిస్టు పార్టీలు కలిసి మద్యాన్ని ఎత్తివేయమని .....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మేము జైళ్లకు వెళ్లాము.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- రాజేశ్వరరావుగారు చెప్పినట్లు ఆరోజు ఆందోళన చేశారు. కానీ ఇంప్లిమెంట్ కాలేదు ఆ రోజు కూడా ఈరోజు మాదిరిగానే నిషేధం నీరుకారిపోయి, దొంగసారా బట్టీలు విపరీతంగా పెరిగిపోయి, ఆరోగ్యాలు చెడిపోయే పరిస్థితులు వస్తే ఇల్లిసిట్ డిస్టిరీస్ పెరిగితే వారంతా కూడా ఆందోళన చేశారు. ఆ రోజులలో పెద్ద, పెద్ద వాళ్లంతా కూడా

దీనిలో పార్టిసిపేట్ చేయడం జరిగింది. ఆరోజు మరల ప్రొహిబిషన్‌ను లిఫ్ట్ చేశారని తెలియజేసుకుంటున్నాను. ఇదే గాకుండా చాలా దేశాలలో చైనా, జపాన్, నార్వే, స్వీడన్, రష్యా, కెనడా, అమెరికా మొదలగు దేశాలలో ప్రొహిబిషన్ పెట్టారు. మరల తీసి వేయడం జరిగింది. ఎక్కడ కూడ పర్మనెంటుగా ప్రోహిబిషన్ పెట్టిన దాఖలాలు లేవు. అమెరికా నిషేధం పరిస్థితిపై వికర్షం కమిషన్ 1931వ సంవత్సరంలో ఒక రిపోర్టు కూడా ఇచ్చింది నిషేధం చట్టం వరకే పరిమితం అయిపోయింది. మద్యం సేవించే వారందరికీ మద్యపానం లభిస్తున్నది. చట్టం చట్టంగానే వున్నది. ఎవరికి కావాలన్నా దొరికే పరిస్థితి వచ్చింది. అంతేగాకుండా మద్య నిషేధ ప్రవాహంతో దేశంలో చట్టానికి విలువ ఇచ్చేదానికి బదులు చట్టాన్ని ఉల్లంఘించడం ప్రజలందరికీ పరిపాటి అయిందని కమిటీ కూడా చెప్పింది. ఇక్కడ కూడా మనం అదె సిచ్యుయేషన్‌ను అనుభవించాము. అందుకని మనం ఆలోచించవలసిన అవసరం వున్నది. ఈ ప్రొహిబిషన్ సడలించడం ఆనందంతో కాదు, రేపు రాబోయే రోజులలో ఇంకా విపరీతమైన పరిస్థితులు వస్తాయనే ఉద్దేశ్యంతోనే ఇవన్నీ ఆలోచించామని కూడా తెలియజేసుకుంటున్నాను. 10, 15 సంవత్సరాలుగా సారా త్రాగమని మనమే ప్రోత్సహించాము. కాంపిటిషన్‌తో సాచెట్‌లు పెట్టామని అశ్యూరెన్సు ఇచ్చాము. గ్రామాలలో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని చెప్పి మనమే ప్రోత్సహించాము. దాని వలన ఎన్నో పర్యవసానాలు వచ్చాయి. ఆరోగ్యాలు దెబ్బతిన్నాయి. ఆర్థికంగా దెబ్బతిన్నారు. ఒక ఎజిటేషన్ రావడానికి కారణం అయింది. దాని మీదనే మనం ఆలోచించాము. ఇంకో ఎక్‌సప్రీమిస్ట్ స్టెప్‌లో ప్రొహిబిషన్‌కు వెళ్ళాము. ప్రొహిబిషన్ పెట్టి హెల్త్ పర్మిషన్ కాన్సిల్ చేశాము. ఎవ్వరు త్రాగడానికి లేదని చెప్పారు. ఏదయితే ఎక్స్‌ట్రీమిస్ట్‌కు వెళ్లామో స్మగ్లింగ్ వచ్చింది. ఇల్లిసిట్ డిస్టిలరీ వచ్చింది. ఇంకో ప్రక్క ఏదో ఒక ఆదాయంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఇల్లిసిట్ లిక్కర్ తయారు చేసే పరిస్థితి వచ్చిందని కూడా తెలియజేసుకుంటున్నాను. ఉద్యమం చేసిన మహిళలు కూడా ఇటీవల దీనిలో పార్టిసిపేట్ చేసే పరిస్థితి వచ్చింది. అంటే వాళ్లే చేశారని నేను అనను. వాళ్ల దగ్గర చేయించారు. ఈజీగా డబ్బులు వస్తాయి కాబట్టి వెనకాల ప్రోద్బలంతో ఈ వ్యాపారం చేసిన సంఘటనలు వున్నాయని తెలియజేసుకుంటున్నాను. నాగేశ్వరరావుగారు ఒక మాట అన్నారు. నేను ఇంతకు మునుపే చెప్పాను. వెస్ట్‌బెంగాల్‌లో సి.పి.ఎం. వున్నది. జ్యోతిబసుగారు ఒక్కటే మాట అన్నారు.

ఈ బిల్లును యాక్సెప్ట్ చేయండి .... Liquor flowed the world over. When control was imposed liquor went underground in Russia and America, He said, "You know what happened in Russia when Gorbachew stopped Vodka". అయన వైజాగ్ వచ్చినప్పుడు క్లియర్‌కట్‌గా ప్రపంచంలో ఎక్కడా కూడా ఇది ఇంప్లిమెంట్ అవుతుందని అనుకోవడంలేదు. ఆంధ్ర రాష్ట్రంలో ఒక ఎక్స్‌పరమెంటల్ బేసిస్ మీద చేశారు. సాధక బాధకాలు వాళ్లు భరిస్తున్నారు. నేను కామెంట్ చేయను అని అన్నారు. ద్రోణంరాజు సత్యనారాయణగారు మాట్లాడుతూ రాష్ట్రంలో మద్య నిషేధం ఎత్తివేయడానికి ఇదే సమయం అని వారు అభిప్రాయపడ్డారు. సంపూర్ణ మద్య నిషేధం లేదన్నారు. సంపూర్ణ విప్లవం మాత్రమే

వున్నదని వ్యాఖ్యానించారు. ఆయన బుధవారం ఇక్కడ ఆంధ్రభూమితో మాట్లాడుతూ ఎరిసర రాష్ట్రాలలో నిషేధం అమలులో లేకుండా పోవడం వలన మన రాష్ట్రంలో అమలు చేయడం
8.40 రా॥ కష్టసాధ్యం అని ఆయన అన్నారు. పరిసర రాష్ట్రాలలో అమలులో లేకుండా పోవడంవల్ల మన రాష్ట్రంలో అమలు జరగనటువంటి దుస్థితి ఉందని ఆయన అన్నారు నిషేధం ఎత్తివేస్తే ఆందోళన సాగిద్దాం అని కాంగ్రెస్, తదితర పార్టీలు భావించడం సరైనది కాదని ఆయన అన్నారు. మంచో, చెడో ఒక విధానం అంటూ అమలు చేశాక, దానిని పరిశీలించాక, దాంట్లో మార్పులు తేవడం తప్పేమి కాదని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పాలడుగు వెంకట్రావు చాలా స్పష్టంగా చెప్పాడు. ఇది పూర్తిగా విఫలమయింది. దానివల్ల రాష్ట్రాన్ని నాశనం చేయకండి, అది కరెక్టు కాదు, ఇప్పటికైనా గవర్నమెంట్ డిసిషన్ తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా నిన్ననే ఒరిస్సా గవర్నమెంట్ వారు ఒక డిసిషన్ తీసుకొన్నారు. చీప్‌లిక్కర్స్‌ను అమ్మడానికి ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయడంకోసం డిసిషన్ తీసుకొన్నారు. మనం ఎప్పుడూ చీప్‌లిక్కర్ పెడతామని చెప్పలేదు. అదేవిధంగా ఇంద్రజిత్ గుప్తాగారు ఇటీవల నైజాగ్ వచ్చినప్పుడు ఆయన ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. అది మీకు కూడా తెలుసు. మొన్ననే భజన్‌లాల్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. నేను ఏమంటున్నాను అంటే ఈ రోజు కొన్ని రాష్ట్రాల్లో బి జె.పి., మరికొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్, అదేమాదిరిగా సి.పి.ఎం. కొన్ని రాష్ట్రాల్లో అధికారంలో వుంది. ఆ రాష్ట్రాల్లో వాళ్లు ఇంప్లిమెంట్ చేయలేకపోతున్నారు. నేషనల్ లెవెల్‌లో సపోర్ట్ చేయమని మీ పార్టీల వారందరినీ కోరితే, ఎక్కడా వారు సహకరించే పరిస్థితి లేదు. ఆ విధంగా ఆ రాష్ట్రాల్లో ఇంప్లిమెంట్ చేయకుండా, మన రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేయమని చెప్పడం, నా దగ్గర ఒక మాట మాట్లాడటం, బయట ఒకటి మాట్లాడటం ఏమి న్యాయమని తెలియజేస్తున్నాను. నేను కూడా బాధపడుతున్నాను. అయితే ఈరోజు ఈ పరిస్థితుల్లో ఆలోచించుకోవలసి వుంది. కొంతమంది క్రిటిసైజ్ చేశారు. నేను వారికే వదిలిపెడుతున్నాను. ఎవరు క్రిటిసైజ్ చేశారో వారికే వదలిపెడుతున్నాను. జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ఎలక్షన్స్ మ్యానిఫెస్టోలో చెప్పిన దాని గురించి క్రిటిసైజ్ చేశారు. అట్లా చాలామంది చాలా విషయాలు చెప్పారు. నేను వాటి జోలికి వెళ్లడంలేదు. కాకపోతే ఒక విషయం మీరు ఆలోచించుకోవాలి. ఇది ఇంప్లిమెంట్ కాదని తెలిసిన తరువాత, దానివల్ల రాబోయే కొన్ని రోజుల్లో తీవ్ర పరిణామాలు వస్తాయి అని తెలిసిన తరువాత ఈ డిసిషన్ తీసుకోలేకుండా ఉండలేకపోతున్నాను అని మీ ద్వారా తెలియచేసుకొంటున్నాను. నాగేశ్వరరావుగారు ఒక మాట చెప్పారు. మళ్ళీ ఎలక్షన్స్ వచ్చినప్పుడు ఇవి పనిచేస్తాయా అని చెప్పారు. పాయినసారి ఈ రెండు రూపాయల కిలో బియ్యం పథకం వల్లనే, ప్రొహిబిషన్ వల్లనే 224 సీట్లు గెలవగలిగారు అని వారు చెప్పారు. కర్ణాటకలో ఈ రెండూ ఇవ్వలేదు. అయినా కాంగ్రెస్ పార్టీ అక్కడ ఓడిపోయింది. తమిళనాడులో కథూ సేమ్ రింగ్. గౌరవ సభ్యులు చాలామంది చెప్పారు. మ్యానిఫెస్టోలో చెప్పింది ఇంప్లిమెంట్ చేయలేదని అంటున్నారు. ఇదే హౌస్‌లో ఎలక్షన్ ముందు చెప్పారు. 5 సంవత్సరాల్లో ముగ్గురు ముఖ్యమంత్రులు మారిపోయారు. ఎలక్షన్స్ మ్యానిఫెస్టోలో చెప్పిన దానిని ఫీలైనంత వరకు ఇంప్లిమెంట్ చేయాలనే ఆలోచిస్తున్నాం.

మీరు ఒకసారి ఆలోచిస్తే, భారతదేశం గానీ, ప్రపంచంగాని డే బై డే పరిస్థితులు మారుతున్నాయి ఆదే మాదిరిగా మనం సంక్షేమ కార్యక్రమాలకే పరిమితం అయితే రేపు రాబోయే రోజుల్లో రాష్ట్రాభివృద్ధి జరిగే పరిస్థితి లేదు నేను అనేక సందర్భాల్లో చెప్పాను- సంక్షేమ కార్యక్రమాల్ని, అభివృద్ధి కార్యక్రమాల్ని బ్యాలన్స్ చేసుకొంటూ పోవలసిన అవసరం వుండని ఆ విధంగా ముందుకు పోదాం అని కూడా చాలా సందర్భాల్లో చెప్పానని కూడా మీకు నేను తెలియజేసుకుంటున్నాను

ఈరోజు ఈ డిసిషన్ తీసుకోవడంలోని ముఖ్యమైన ఉద్దేశం ప్రజలందరికీ సష్టం కలుగకుండా అరక్‌ను, చీప్ లిక్కర్‌ను బ్యాన్ చేస్తూ, చీప్ లిక్కర్‌ను ఎక్కడా ఎంకరేజ్ చేయకుండా, దానిని ఎ రూపంలో కూడా రానివ్వమని మీకు స్పష్టంగా తెలియచేసుకొంటున్నాను అదే మాదిరిగా, ఎదయితే బహిరంగ ప్రదేశాలున్నాయో, అక్కడ త్రాగుడు కాని, బార్లకు గాని లైసెన్స్‌లు ఎక్కడ కూడా ఇవ్వడంలేదని మీకు తెలియచేసుకొంటున్నాను అంతే కాకుండా ఈరోజు నిషేధం తీసేసింది డబ్బులు కోసం కాదు. ఫెయిల్ అయ్యాం కాబట్టి స్మగ్లింగ్, ఇల్లీసిట్ లిక్కర్‌ను అరికట్టడం కోసమే పెడుతున్నాం బ్యాన్ పెట్టడంవల్ల వచ్చిన పరిణామాల్ని ఒక ప్రక్కన మనం చూస్తూనే వున్నాం అదేవిధంగా మనం ఏ సిద్ధాంతాలను అయితే అనుకొంటున్నామో, వాటిని ట్రూ స్పిరిట్‌లో ఇంప్లిమెంట్ చేసె విధంగా ఈరోజు ఈ బిల్ పెడుతున్నాం. సేల్స్ పాప్స్ కూడా లిమిటెడ్‌గా పెడుతున్నాం విపరీతంగా పెట్టాలనే ఉద్దేశ్యం లేదని మీకు తెలియజెసుకొంటున్నాను. కల్తీ కల్లు మీద కూడా నిషా పెట్టాలని అనుకొంటున్నాం ఆ విధంగా ఆలోచించి, ఎట్టి పరిస్థితులలోనూ రాష్ట్రంలో పేదవర్గాల వారు దెబ్బతినకుండా, వ్యసనానికి గురికాకుండా అన్ని చర్యలు తీసుకొంటున్నాం. నాగేశ్వరరావుగారు ఒక మాట అన్నారు. ఇప్పుడే మాట్లాడితే కొన్ని సజేషన్స్ ఇస్తామన్నారు నేను మనఃస్ఫూర్తిగా కోరుతున్నాను మీరు అందరూ ఆలోచించి మీ సజేషన్స్ ఇవ్వండి ఎక్కడయినా ఒక తప్పు జరిగింది అనుకొంటే, హోల్‌సేల్ డీలర్‌షిప్ ఇవ్వడంలో కానీ, రిటేలయిర్స్‌కు లైసెన్సు ఇవ్వడంలో కాని, ప్రాసీజర్‌లోగాని మీరు సజేషన్స్ ఇవ్వండి. ఏది ఇచ్చినా, దానిని పకడ్బందీగా చేయాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందని మీకు తెలియచేసుకొంటున్నాను. ఎక్కడా కూడా రికమెండేషన్స్‌కు స్కోప్ లేకుండా, ఎక్కడయితే జెన్యూన్ కేసెస్ ఉన్నాయో, అక్కడ వారికి న్యాయం జరిగేలా, వారికి వచ్చేవిధంగా అది కూడా ఒక పద్ధతి ప్రకారంగా ఇవ్వాలనే ప్రభుత్వం ఆలోచిస్తున్నది కాబట్టి విషయాన్ని మీరు అలోచించాలి. నేను ఒక హిపోక్రటీగా మూడు సంవత్సరాలు ఏదో కాలం గడిపి పోవాలనే ఉద్దేశ్యం లేదు. ఈరోజు ఈ రాష్ట్రంలో కొన్ని సమస్యలున్నాయి ఈ సమస్యల వల్ల ఏ విధమైన తీవ్ర పరిణామాలు వస్తున్నాయో తెలుసు. దాని వల్ల పేదవారు బాగుపడటం లేదు కాబట్టి వారిని కాపాడటానికి అరక్‌ను బ్యాన్ చేస్తున్నాం. ఆ విధంగా చిత్తశుద్ధితో ఇంప్లిమెంట్ చేయాలనే ఉద్దేశ్యంతోనె ఈరోజు ఈ పాలసీ ప్రపోజల్ మీ ముందు పెట్టడం జరిగిందని మీకు తెలియచేసుకొంటున్నాను నేను ఈ రాష్ట్ర ప్రజలందరినీ మీ ద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను. ఆయా పార్టీల సిద్ధాంతాల గురించి నేను కామెంట్ చేయదలచుకోలేదు. ఎట్ ది సేమ్ టైమ్, ఈరోజు మీరు ఇంతకుముందు చెప్పినట్లుగా, నా వెంట 200 మంది ఎం.ఎల్.ఏ లున్నారు. నేను ఈ

బిల్‌ను పాస్ చేసుకోవచ్చు అయితే [illegible] పబ్లిక్ ఒపీనియన్ ఉంటుంది. పబ్లిక్ వాచ్ చేస్తున్నారు ఈ సంస్కరణల వల్ల ఎవరికి లాభం వస్తుంది ప్రజలకు ఎంత నష్టం వస్తుంది అని ప్రజలు ప్రతిరోజూ ఆలోచిస్తున్నారు

కాబట్టి మీ అందరినీ కోరేది ఒక్కటే. ఈ రోజు రాష్ట్రంలో తీవ్ర పరిణామాలు వచ్చాయి. వాటన్నింటిని మీ అందరి సహకారంతో కొలిక్కు చేద్దాం. డబ్బులే ప్రధానం కాదు. అయితే వచ్చిన డబ్బుల్లో ప్రతి రూపాయిని మంచి అభివృద్ధి కార్యక్రమాలకే ఖర్చు పెడదాం. కాబట్టి అందులో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదు. నేను మీ అందర్నీ కోరేది ఒక్కటి ఇది ఒక సామాజిక సమస్య దానిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ రాష్ట్రాన్ని బాగు చేయడానికి మీ వంతు కర్తవ్యం నిర్వర్తించవలసిందిగా, మీ అందరూ సూచనలు చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రొహిబిషన్ బిల్‌ను ప్రజలు హర్షిస్తారు అని కాకుండా, రియలిస్టిక్ పాలసీ పెట్టడం కోసం, ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా ఉండే విధంగా కంట్రోల్ చేద్దామనే ఉద్దేశ్యంతోనే ఈ బిల్‌ను పెట్టడం జరిగింది. దానికి మీరుదరూ సహకరించవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా రాష్ట్ర ప్రజలందరూ కూడా సహకరించాలని, దీనిని చిత్తశుద్ధితోనే చేస్తున్నాం తప్ప, వేరే దురుద్దేశ్యాలు ఏవీ లేవని చెపుతున్నాను. బాధతోనే చేస్తున్నాం, ఆనందంతో చేయడం లేదు. బాధ అయినా తప్పదు కాబట్టి రాష్ట్ర ప్రయోజనాలను, ప్రజల ప్రయోజనాలను భావితరాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొనే ఈ డిసిషన్ తీసుకొన్నాం. కొంతమంది ఈ రోజు క్రిటిసైజ్ చేశారు. అయితే క్రిటిసైజ్ చేసిన వాళ్లు కూడా రియలైజ్ అయ్యే రోజు దగ్గరలొనె ఉంది. తప్పకుండా మీరు కూడా మనసు మార్చుకొనే పరిస్థితి వస్తుంది. కాబట్టి మీరందరు సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుకొంటూ, మీ అందరి నుండి సెలవు తీసుకొంటున్నాను. అందరికీ నమస్కారం

శ్రీ ఎం.ఆంజనేయులు:- అధ్యక్షా, మీ ద్వారా, ఒకటి, రెండు క్లారిఫికేషన్స్ ముఖ్యమంత్రిగారిని అడగదలచుకొన్నాను ఒకటి, వారి స్టేట్‌మెంట్‌లోనే ఉంది-నిషేధం విఫలమైందని చెప్పారు. అలా విఫలం కావడానికి వారు అనుకొంటున్నది ప్రభుత్వం యొక్క యంత్రాంగం యొక్క వైఫల్యం కారణం అనుకొంటున్నారా? లేకపోతే రాజకీయ స్థాయిలోనే తగిన చిత్తశుద్ధి లేదనుకొంటున్నారా? ఏది మేయిన్ ఫ్యాక్టర్? అది వారు వివరిస్తే బాగుంటుంది. రెండవది, ఈవేళ ఐ.ఎం.ఎఫ్.ఎల్. అలా చేస్తామంటున్నారు. ఇప్పుడు మీరు చెప్పిన రీజన్నే రేపు అరక్ తీసేందుకు కూడా వర్తింపచేస్తారా? కాబట్టి ఇదేమైనా ట్రాన్సిషన్ ఫీరియడ్‌కు ముందు జరుగుతున్నదా? అది కాకపోతే, దానిని ఖచ్చితంగా అమలు చేయడానికి మీరు ఏమి పద్ధతులు అవలంభిస్తారు? మూడవది, ప్రజల సహకారం లేదంటున్నారు అసలు మీరు ప్రజల్ని, ప్రజా ప్రతినిధుల్ని ఇన్‌వాల్వ్ చేయడానికి తీసుకోవలసిన స్టెప్స్ తీసుకొన్నారా? గ్రాస్ రూట్ లెవెల్ వరకు, విలేజ్ లెవెల్ వరకు ప్రజల్ని ఇన్‌వాల్వ్ చేయడానికి మీరు ఏదైనా ఆర్గనైజేషన్‌లో సెటప్ తయారు చేశారా అని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- మా పార్టీ తరపున ఆంజనేయులుగారు వేసిన ప్రశ్నలకు ముఖ్యమంత్రిగారు సమాధానం ఇవ్వవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- స్పీకర్ సార్, ఉదయం నుండి జరుగుతున్నటువంటి చర్చలు చూసిన తరువాత అయినా ముఖ్యమంత్రిగారు ఈ బిల్‌ను ఉపసంహరించుకొంటారనుకొన్నాను. 8.50 రా॥ అధ్యక్షా, రాష్ట్ర ప్రయోజనాలకోసం ఇది తప్పనిసరి అని చెబుతున్నారు. రాష్ట్ర ప్రయోజనాలకోసం, కుటుంబ ప్రయోజనాలకోసం అంటే ఏ భార్య భర్తని త్రాగాలని కోరదు. అదే విధంగా ఏ కొడుకూ తాగాలని ఏ తండ్రీ కోరడు. ఏ తమ్ముడూ తాగాలని ఏ అన్నా కోరుకోడు. ఈ శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టినట్లు తెలియగానే, చాలా పకడ్బందీగా పోలీసులను, సెక్యూరిటీని పెట్టారు. ఎలాంటి సమయమూ ఇవ్వకుండా, ఆదరవబాదరాగా బిల్లును పెట్టడం సరైనది కాదు. ఎలాంటి క్లారిఫికేషన్లు లేవు. వాకౌట్ల విషయాలు మాత్రమే వున్నాయి. ఐ.ఎం.ఎఫ్.ఎల్.లో డిస్‌క్లైబ్ చేసినట్లు సారా కూడా మళ్లీ ప్రారంభమవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో మద్యపాన నిషేధం ఫెయిల్ కావడానికి ప్రతిపక్షాలే కారణం అన్నట్లు ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. మీరేవిధంగా సహకరించారు, నైతికంగా ఏ విధంగా మాట్లాడుతున్నారూ అని వారు చెప్పడం జరిగింది. వ్యక్తిగతంగా నాతో లిఫ్ట్ చేయమని చెబుతారు, శాసనసభలో వ్యతిరేకిస్తారు అని ముఖ్యమంత్రిగారు స్వీపింగ్ రిమార్క్స్ చేశారు. శాసనసభలో మైకు ముందు రికార్డులలోకి చెప్పేది పార్టీ పరంగా చెప్పేది. ముఖ్యమంత్రిగారి ఛాంబరులో చెప్పిందనడం సరైనది కాదు. నామటుకు నాకు ముఖ్యమంత్రిగారు ఈ విధంగా రిమార్క్సు చేయడం హుందాతనంగా వుండదు. ఏ ప్రతిపక్ష పార్టీ కూడా లిఫ్ట్ చేయమని చెప్పిన సందర్భాలున్నాయని నేననుకోను. సి.పి.ఐ.తో కలుపుకుని, ముఖ్యమంత్రిగారితో గుట్కాకోసం పోరాడేము దానిని నిషేధించాలని, కాఫీ, టీలను నిషేధించాలని, ముఖ్యంగా అశోకగజపతిరాజు గారు సిగరెట్ తాగితే వద్దని, హానికరమని, ఆరోగ్యం పాడైపోతుందని చెప్పాం. కాని ముఖ్యమంత్రి గారు ఇలా ప్రస్తావించడం సమంజసంగా లేదు. ముఖ్యమంత్రి గారన్నది ఒకటి ఒప్పుకుంటాము, ఇది జాతీయ విధానం కావాలని. అన్ని రాజకీయ పార్టీలు తమ తమ రాష్ట్రాలలో అమలు చేయాలని చెప్పారు. కాని ఈ క్రెడిట్ మన ముఖ్యమంత్రిగారే తీసుకోవచ్చు. దేశవ్యాప్తంగా చెప్పాలి, మన ఆంధ్రప్రదేశ్‌లో సమర్థవంతంగా మద్య నిషేధాన్ని అమలు చేశామని, మిగతా రాష్ట్రాలలో చేయాలని. ఇది జాతీయ విధానంగా రూపొందించడానికి ఆలోచించాలి. ఈ రాష్ట్రంలో మహిళా ఉద్యమం మాత్రం మిగతా రాష్ట్రాలకు ఆదర్శప్రాయం అయింది. ఏది ఏమయినప్పటికీ ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అధిగమించడానికి కాకుండా మద్యపాన నిషేధంపై సవరణ పెట్టినా, క్రమంగా సారా కూడా సాచెట్లలో వస్తుందనే అభిప్రాయం కలుగుతోంది. కాబట్టి దీనికి వ్యతిరేకంగా మా బి.జె.పి. వాకౌట్ చేస్తోంది.

(బి.జె.పి.కి చెందిన సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ వై.కిష్టారెడ్డి:- అధ్యక్షా, నేను గౌరవనీయ ముఖ్యమంత్రిగారికి మనవి చేసేది, గత 10 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో పనిచేసిన నేను, చాలా హుందాగా చెప్పిన అన్ని మాటలూ చేస్తారని భావించాను. మాటల సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కొరకు అందరూ సహకరించాలని చెబుతున్నారు గాని ఈనాడు వాళ్లే రాజకీయంగా

చేస్తూ పాలకపక్ష సభ్యులను ఒక రకంగా చూస్తూ, ఇతర ప్రతిపక్ష సభ్యులను మరొకరకంగా చూస్తూ, నిధుల విషయంలో గాని, ఇతర విషయాలలో గాని కార్యక్రమాలు చేస్తున్నారు

మిస్టర్ స్పీకర్:- బిల్లు గురించి చెప్పండి. When you are opposing the Bill where is the question of clarification?

శ్రీ వై.కిష్టారెడ్డి:- మా ద్వారా గౌరవనీయ ముఖ్యమంత్రిగారికి మనవి చేసేది, అభివృద్ధి కార్యక్రమాలకు మేము హృదయపూర్వకంగా సహకరించడానికి చిత్తశుద్ధితో ఉన్నాము. మీరు కూడా దయచేసి, హుందాతనంగా శాసనసభ్యులందరినీ ఒక తీరుగా చూస్తూ, రాష్ట్రంలో అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి పరిచేలా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్.విరలోరెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వాస్తవ విషయాలు ఇప్పుడు చెబుతున్నారు. మీరు రాజకీయ లబ్ధి పొందడానికి ఈ మద్యపాన నిషేధం ప్రకటించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో ఈనాడు శక్తివంతమైన మాఫియా గ్యాంగులు ఆవిర్భవించడానికి ఇదే కారణం. సంపూర్ణంగా ఇది విఫలం అయింది కాబట్టి మళ్లీ దీనికి సవరణ తీసుకురావడానికి హడావుడిగా మమ్ములను ఒప్పించజాలరని చెబుతూ మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. పక్షానికి చెందిన గౌరవ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

شری اسد الدین اویسی :۔ چیف منسٹر صاحب یہ کہتے ہیں کہ یہاں پر ایک مافیا گینگ بنا ہوا ہے۔ جو بہت ہی طاقتور ہوتا جارہا ہے۔ اسپیکر صاحب سوال یہاں پر مافیا گینگ طاقتور ہوتا جارہا ہے یا نہیں؟ آپ کے پاس طاقت ہے۔ آپ کے پاس پولیس ہے۔ انٹیلیجنس ہے وہ کیا کام کررہی ہے۔ آپ کی حکومت نشہ بندی پر سختی سے عمل کرنے میں ناکام ہوچکی ہے۔ اس بل سے نئی نسل کو نقصان پہنچ رہا ہے۔ محض الیکشن میں اپنی مفاد پرستی اور موقع پرستی کیلئے نشہ بندی پر سختی سے عمل کیا جائیگا۔ وعدہ کیا گیا تھا لیکن آپ نے کچھ بھی عمل نہیں کیا۔ اس بل کی وجہ سے نئی نسل کو کافی ذہنی اور معاشی نقصان ہوگا۔ میں اس بل کے خلاف واک آوٹ کرتا ہوں۔

(Mr. Asaduddin Owaisi, MIM staged walk out)

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ :- చీఫ్ మినిస్టర్ సాహెబ్ నే కహా కి వో ఖులే దిల్ సే యే బిల్ పాస్ నహీం కర్ రహే హైం ఔర్ న హీ కోయీ ఖుషీ హో రహీ హై. చీఫ్ మినిస్టర్ కే ఖయాలాత్ తో అచ్ఛే హైం వో అచ్ఛీ నీయత్ సే నషా బందీ కా బిల్ లాకర్ పాస్ కరనే థే లేకిన్ ఆజ్ ఇస్ నషా బందీ కో ఖత్మ్ కరనే కేలిఏ ఫిర్ యే బిల్ లాయే హైం. ఇస్ తరఫ్ కీ రియాసతోం మేం బల్కి సారే హిందుస్తాన్ మేం నషా బందీ నహీం హోనేకీ వజహ్ సే మాఫియా గ్యాంగ్ కీ వజహ్ సే నషా బందీ పర్ సఖ్తీ సే అమల్ నహీం కియా జా రహా హై. హమారే షరీయత్ ఐతబార్ సే షరాబ్ పీనా తో హరామ్ హై. నషా బందీ సిర్ఫ్ ఆంధ్రా ప్రదేశ్ బల్కి సారే హిందుస్తాన్ మేం సఖ్తీ కే సాథ్ నాఫిజ్ కరనా చాహియే థా. ఇస్ బిల్ కో పహలే సిలక్ట్ కమిటీ మేం గౌర్ కరనేకే బాద్ పాస్ కరనేకీ జరూరత్ హై. నషా బందీ కేలిఏ ఛోటే ఛోటే గాఁవోం కే లోగోం కే ఇల్మ్ మేం యే బాత్ లానా చాహియే కి షరాబ్ పీనే సే కియా కియా నుక్సానాత్ హోతే హైం. ఇస్కీ పబ్లిసిటీ దీ డీ ఓ కే ద్వారా, టీ వీ కే ద్వారా కరనా చాహియే థా. ఆప్ కో ఏక్ మిలా కమిటీ బనానే కీ జరూరత్ థీ. ఇస్ బిల్ కో ఆజ్ హీ లాకర్ పాస్ కరనేకీ జరూరత్ నహీం థీ. మైం ఇస్ బిల్ కీ మఖాలిఫత్ కరతే హుయే బైఠ్ జాతా హూం.

శ్రీ పి.పురుషోత్తమరావు:- అధ్యక్షా, ప్రొహిబిషన్ ఎమెండుమెంటు బిల్లుకు తీవ్రంగా నిరసన తెలుపుతూ ఇంతమంది చెప్పినప్పటికీ ప్రభుత్వ వైఖరిలో మార్పు రానందుకు తీవ్ర నిరసన తెలుపుతూ కిష్టారెడ్డి గారు, దామోదర్‌రెడ్డిగారు, నేను వాకౌట్ చేస్తున్నాము.

(శ్రీ పి.పురుషోత్తమరావు, శ్రీ వై.కిష్టారెడ్డి, శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇప్పుడు, నిరే, అందరూ వాకౌట్ చేయాలనే ఉద్దేశంతో కొన్ని పాయింట్లు చెప్పారు. అదేమాదిరిగా కొన్ని డౌట్లు కూడా ఎక్స్‌ప్రెస్ చేశారు. ఆంజనేయులు గారు పెయిల్యూర్‌కు రీజన్లు గురించి అడిగేరు. వాస్తవంగా ఆలోచిస్తే అధికార యంత్రాంగం కాని, అదేమాదిరిగా బోర్డర్సులోగాని, ప్రపంచంలో ఎక్కడా కూడా 9.00 టోటల్ ప్రొహిబిషన్ సక్సెస్ కాలేదు. మన ఆంధ్ర రాష్ట్రం చూసినట్లయితే అన్ని బార్డర్స్ రాష్ట్రాలు ఉన్నాయి. పాండిచ్చేరిలో యానాం ఉంది. పాండిచ్చేరి నుండి యానాంకి పంపిస్తే అక్కడ నుండి మన రాష్ట్రం అంతా స్మగ్లింగ్ చేస్తున్నారు. అటువంటి సమస్యలు ఎన్నో ఉన్నాయి. ఇది పెయిల్ అయ్యిందని ఈ రోజు ఏ ఒక్కరిని బ్లేమ్ చేయడం లేదు. మొత్తం వ్యవస్థ వల్ల జరిగిన లోపాలు. మనకున్న నైతిక స్వరూపంవల్ల ఈ పాలసీ పెయిల్ అయ్యింది. అన్నిటివల్లా ఈ పాలసీ పెయిల్ అయ్యింది. వారు మాట్లాడుతూ, మీరు ఐ.ఎం.ఎఫ్.ఎల్. ద్వారా అరక్ కూడా

తెస్తారని చెప్పడం జరిగింది. నేను చాలా స్పష్టంగా చెప్పాను ఎట్టి పరిస్థితిలో కూడా అరక్‌ని తెచ్చే పనిలేదు. చీప్ లిక్కర్ తెచ్చే పరిస్థితి లేదని స్పష్టంగా చెబుతున్నాను. కొంతమంది సభ్యులు మాట్లాడుతూ, ఇది ఫెయిల్ అయ్యింది. అందుకే తెస్తున్నారని మాట్లాడుతున్నారు. నేను ఒక్కటే హామీ ఇస్తున్నాను. ఎక్సట్రీమ్ స్టెప్ ఏది తీసుకున్నా, ప్రమోషన్ తీసుకున్నా లేకపోతే ప్రాహిబిషన్ తీసుకున్నా మనం సక్సెస్ కాలేదు. రియలిస్టిక్‌గా తీసుకుని షాప్స్ ఎక్కువగా పెట్టడం లేదు. ప్రమోషన్ చేయడం లేదు. రెస్ట్రిక్టెడ్ షాప్స్ పెట్టి, రెస్ట్రిక్టెడ్ టైమ్ పెట్టి పబ్లిక్ ప్లేసెస్‌లో బ్యాన్ చేసి చాలావరకు స్మగ్లింగ్‌గాని, ఇల్లిసిట్ లిక్కర్‌గాని, బూట్ లెగర్స్‌గాని అన్నింటిని కంట్రోల్ చేసేవరకూ ఇది పెరుతున్నాము. అమానుల్లాఖాన్‌గారు సెలెక్ట్ కమిటీకి రెఫర్ చేయమని అన్నారు. అనలు ఇది ఏ విధంగా ఇంప్లిమెంట్ చేయాలో అందుకుగాను సజెషన్స్ ఇవ్వమనండి వారి సూచనలు తీసుకుంటానని తెలియజేస్తున్నాను. విద్యాసాగరరావుగారు మాట్లాడుతూ, అపొజిషన్ పార్టీని బ్లేమ్ చేయడంలేదు. ప్రాహిబిషన్ పెట్టినప్పుడు ఉన్న ఉత్సాహం తరువాత రాలేదు. అప్పుడు ఉన్న సహకారం తరువాల రాలేదు. అధికార యంత్రాంగం అనుకొన్న విధంగా స్పందించలేదు. అన్నింటికన్నా మించి ఈ సిద్ధాంతం అంటే ప్రాహిబిషన్ పాల్సీ ప్రపంచంలో ఎక్కడ కూడా సక్సెస్ కాలేదు. ఆ వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ రోజు పార్షియల్‌గా సడలించడం జరిగింది. రాష్ట్రంలో ఉండే ప్రజానీకం అంతటికీ విజ్ఞప్తి చేస్తున్నాను. అపొజిషన్ పార్టీస్ వాకౌట్ చేసినా, ఒక విషయం స్పష్టం చేయదలచాను. ఈ ప్రభుత్వానికి ప్రమోట్ చేయాలనే ఉద్దేశ్యం లేదు. ఎట్టి పరిస్థితిలోనూ విచ్చలవిడిగా మద్యం అమ్మే పరిస్థితి లేదు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని పరిమితిగా పోవాలని అనుకుంటున్నాము. వారంతా ఒకసారి వాకౌట్ చేసినానరే వారిని కోరుతున్నాను. ఈ పాలసీని ఇంప్లిమెంట్ చేయడంకోసం ఇంకా సూచనలు ఇవ్వగలిగితే వాటిని స్వీకరిస్తాము. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. డిటర్‌మినేషన్‌తో ఉన్నాము. ఈ ప్రాహిబిషన్ పాలసీకి సంబంధించి చిత్తశుద్ధితో పని చేసి వీలయినంతవరకూ చెడు పరిణామాలు లేకుండా ప్రజలను కాపాడతామని తెలియజేస్తున్నాను. ప్రతిఒక్కరూ సహకరించవలసిందిగా, రాష్ట్రంలో ఉండే ప్రజానీకానికందరికీ రిక్వెస్ట్ చేస్తున్నాను. అందరూ సహకరిస్తారని ఆశిస్తున్నాను. అదే విధంగా ఇక్కడ ఉండే సభ్యులు సహకరించాలని కోరుతూ తమ దగ్గర నుండి సెలవు తీసుకుంటున్నాను.

Mr.Speaker: Now the question is:

"That the Andhra Pradesh Prohibition (Amendment) Bill, 1997 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

Mr. Speaker:- There are no amendments to clauses 2 to 12, clause 1, Enacting Formula and Long Title. Now the question is:

"That clauses 2 to 12, clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 to 12, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri N.Raghuram:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Pronibition (Amendment) Bill, 1997 be passed."

Mr. Speaker:- Motion moved. Now the question is:

"That tne Andhra Pradesh Prohibition (Amendment) Bill, 1997 be passed."

The Minister for Finance and Legislative Affairs Sri P.Ashok Gajapathi Raju pressed for division and the House divided thus.

Ayes	:	212
Noes	:	1
Neutrals	:	None

The motion was adopted and the Bill was passed.

ప్రభుత్వ ప్రతిపాదన

రూల్ - 130(3)ని సమావేశ కాలమునకు సస్పెండ్ చేయుట గురించి

Sri P. Ashok Gajapathi Raju:- Sir, under Rule 317 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I beg to move:

"That Sub-Rule (3) of Rule 130 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly may be suspended for the meeting."

Mr. Speaker: Motion moved. Now the Question is:

"That Sub-Rule (3) of Rule 130 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly may be suspended for the meeting."

(Pause)

The motion was adopted and Sub-Rule (3) of Rule 130 was suspended for the meeting.

1997-98 సంవత్సరమునకు బడ్జెట్ (ఆదాయ, వ్యయ పట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

Sri Basheeruddin Babukhan: Sir, I beg to move:

"That the Government be granted a sum not exeeding Rs.89,67,72,000/- under Demand No.XLI - Industries."

Dr. A.Chandrasekhar:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exeeding Rs.4,54,60,000/- under Demand No.XLII - Mines and Minerals."

Sri T.Srinivas Yadav:- Sir, I beg to move:

"That the Government be granted s sum not exeeding Rs.29,35,82,000/- under Demand No.XXIII - Labour and Employment."

Sri N.Kistappa:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exeeding Rs.103,83,23,000/- under Demand No.XL- Village and Small Industries."

Sri P.Ashok Gajapathi Raju:- Sir, on behalf of the Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exeeding Rs.5,16,48,000/- under Demand No.II - Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exeeding Rs. 3,29,87,000/- under Demand No.IV - Elections."

"That the Government be granted a sum not exeeding Rs.83,91,36,000/- under Demand No.XI- Secretariat and other Miscellaneous Administrative Services."

Sri P.Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That the Government be granted s sum not exeeding Rs.13,06,02,000/- under Demand No.I - State Legislature."

Sri Sitaram:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exeeding Rs.26,63,12,000/- under Demand No.XXII - Information and Publicity."

"That the Government be granted a sum not exeeding Rs.3,21,53,000/- under Demand No.XLVII - Tourism."

Mr..Speaker:- Demands moved. now the question is :

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

For not allocation of sufficient funds for Jurala Project.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

For not allocating sufficient funds for Nettempadu Lift Irrigation on Scheme in Mahboobnagar District.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

తూర్పు గోదావరి జల్లా వై.ఐ.ఎస్. డివిజన్ నెం.2 సామర్లకోట కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి 9.7.1998 తారీఖున పంపుతున్న విజ్ఞప్తికి యింతవరకు ఏ చర్యలు గైకొననందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

వాగార్జునసాగర్ ఎడమ కాలువ బేకులపల్లి డివిజన్ కల్వూర్తు నర్కిల్ నిర్వహణ పనుల్లో జరిగిన అవకతవకలపై చీఫ్ ఇంజనీర్ ద్వారా జరిగిన అనమగ్ర విచారణపై సి.బి.సి.ఐ.డి. విచారణ జరిపించమని డిమాండ్ చేయుటకుగాను.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

ప్రకాశం జిల్లా అఖిలపక్ష రైతు కార్యాచరణ సమితివారు 9.9.1996న రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి పంపిన బహిరంగ లేఖలోని అంశాలపై స్పందించి తగు చర్యలను చేపట్టని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

ఎ.పి. (పి.డబ్ల్యు.డి.) ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ వారు 4.6.96న విజయవాడ యిరిగేషన్ సర్కిలు వారి పర్యవేక్షక ఇంజనీరు వారికి సమర్పించుకొన్న అపరిష్కృత సమస్యలను యింతవరకు పరిష్కరించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

పశ్చిమగోదావరి జిల్లా ఏటిగట్టు కోడేరు నుండి నర్సాపురం వరకు ఉన్న కన్సర్వన్సీ అధికారి కె.ఆర్. కె. రాజు చేయుచున్న వివిధ అక్రమాలపై ఎంక్వయిరీ చేసి వెంటనే ఇతనిని బదిలీ చేయాలని కోరినను ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

నెల్లూరు జిల్లా అల్లూరు నియోజకవర్గంలో చెంగలవాగు, అల్లూరు షాంపులకు మీడియం డ్రైవ్లను త్రవ్వించకుండా వాయిదావేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

రాష్ట్రంలో 1996 నవంబరులో తుఫాను భారీ వర్షముల వల్ల తెగిపోయిన పంట కాలువలు, ప్రాజెక్టు కాలువలు, చెరువుల రిపేర్లు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

నెల్లూరు జిల్లా నంగం అనకట్ట నిర్మాణం జరిగి వందేళ్లు గడిచినా ఆనాటి సాంకేతిక సూచనల ప్రకారం పునర్నిర్మాణం చేయక జాప్యం చేస్తున్న వైఖరిని ప్రభుత్వ దృష్టికి తెచ్చి పరిష్కరింపచేయుటకును, మరియు, కావలి కాలువల క్రింద ఆయకట్టు భూముల ఫీడర్ కాలువల నిర్మాణంలోని జాప్యమునకు నిరసన తెలుపుటకు.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

రాష్ట్ర ప్రభుత్వ భారీ నీటిపారుదల ప్రాజెక్టుల విభాగంలో 1990 సంవత్సరంలో రిట్రైరైన గెజిటెడ్ ఉద్యోగులు తాలూకు పెన్షను, గ్రాట్యూటీ వగైరాలు చెల్లించక జాప్యం చేయడమే గాక, వారిలో మరణించిన వారి భార్య, పిల్లలకు యింతవరకు చెల్లించక జాప్యం చేస్తున్న ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో పారుదల అభివృద్ధి పథకాల క్రింద రెండవ తరగతి చెరువుల మరమ్మత్తులను చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

నెల్లూరు జిల్లా, అల్లూరు నియోజకవర్గంలో 1996 నవంబరులో భారీ వర్షాలకు తెగి, గండ్లుపడిన చెరువుల మరమ్మత్తులను సకాలంలో చేయనందుకు మరియు, పెదపుత్తేడు, చెరువు, రామన్న చెరువు, మర్రిపాడు చెరువు, చెన్నూరు చెరువుల రిపేర్లు చేయనందుకు అలాగే, వెలుగొండ రిజర్వాయరులో భాగంగా సీతారామపురం రిజర్వాయరును చేపట్టనందకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

నల్లగొండ జిల్లా పరిధిలోగల నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద ఉన్న కాలువలు రిపేర్ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు కావలసిన రిపేర్స్ చేయుటకు నిధులు కేటాయించి రిపేర్స్ చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

వరంగల్ జిల్లాలోని మెట్టప్రాంతమైన జనగామకు ఉపయోగపడే వరద కాలువకు బడ్జెట్‌లో నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

విజయవాడ ప్రకాశం బ్యారేజ్ మరమ్మత్తులకు అధిక నిదులు కేటాయించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు 2వ దశ పనులు ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

1996 సంవత్సరం నవంబరు మాసంలో తుఫాన్లు మరియు భారీ వర్షాల మూలంగా తెగిపోయిన పంట కాలవలు, చెరువుల రిపేర్లు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

కృష్ణాజిల్లా గుడివాడ డ్రైయినేజీ డివిజన్‌లోని మురుగు కాల్వల్లో 1993-94లో తూడుకాడ, గుర్రపు డెక్క (వీడ్) తొలగించి రైతు కమిటీలకు, చిన్న చిన్న కంట్రాక్టర్లకు నేటికి బిల్లులు చెల్లించకుండా 1994-95లో చేసిన వారికి 1996లోనే చెల్లించి వివక్షత, పక్షపాతం చూపించినందుకు అసమ్మతిగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

కృష్ణా జిల్లా నిడుమోలు నియోజకవర్గంలోని ఇరిగేషన్ కాలువలను అభివృద్ధిపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

కృష్ణా జిల్లా నిడుమోలు నియోజకవర్గంలోని అయినంపూడి డ్రైన్ మీద రామన్నపేట వద్ద అసంపూర్తిగా వున్న వంతెన నిర్మాణమును పూర్తిచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

కృష్ణాజిల్లా, నిడుమోలు నియోజకవర్గ పరిధిలోని అప్పాయికొడు అను మీడియం డ్రైన్‌ను అభివృద్ధిపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

కృష్ణాజిల్లా కె.సి. డివిజన్‌లోని మేనేజర్ కోడ్ అను ఇరిగేషన్ భాగం కనీసం 5వ మైలు (సీతమ్మ డాబా) నుండి కాల్వ చివరి భాగము వరకు యింకను అభివృద్ధి పరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

కృష్ణాజిల్లా కె.సి. డివిజన్ పరిధిలోని 11 నెంబరు ఇరిగేషన్ ఛానల్సును అభివృద్ధి పరచనందుకు నరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

కృష్ణా జిల్లా నిడుమోలు నియోజకవర్గంలో మీడియటం డ్రైన్ బల్లల వాగు మరియు మైనర్ డ్రైన్లను అభివృద్ధిపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

నల్లగొండ ..... నియోజకవర్గంలో జి. మెడవల్లి ఊరి దక్షిణ చెరువు పేడర్ ఛానల్ రిపేరు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

శ్రీరాంసాగర్ 2వ దశకు శంకుస్థాపన చేసినా నేటికి పనులు ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్.ఎల్.బి.సి) వరద కాల్వ పనులు నేటికి మొదలు పెట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

ఎస్.ఎల్.బి.సి. లిఫ్ట్ పనులు గ్లోబల్ టెండర్ పద్ధతి ఉపసంహరింపచేసి బి.హెచ్.ఇ.ఎల్. వారికి ఆర్డర్ ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

వెనుకబడిన నల్లగొండ జిల్లాకు ఎస్.ఎల్.బి.సి. ప్రాజెక్టును పూర్తి చేయుటకు బడ్జెట్టులో 400 కోట్లు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

నల్లగొండ జిల్లాలోని అసిఫ్‌నహార్ కాల్వ మరమ్మత్తులకు ముఖ్యమంత్రి నిధులు కేటాయిస్తానని వాగ్దానం చేసి నేటికి అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

శ్రీరామసాగర్ వరద కాల్వను 1993 జూన్ 30వ తేదీనాడు గౌ॥ ఆనాటి ప్రధానమంత్రిగారి చేత శంఖుస్థాపన గావించబడి 147 కోట్లు రాష్ట్ర ప్రభుత్వంచే కేటాయించబడి నేటికి పని ప్రారంభించబడక పోగా ఈ బడ్జెట్‌లో కూడా ఎలాంటి డబ్బు కేటాయించనందుకు విరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

ఇచ్చింపల్లి లేదా దాని క్రింది భాగంలో ఎత్తిపోతల పథకాలు చేపట్టక పోగా మొత్తం రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నందుకు 2000 ల సంగల నాటికి బచావత్ కమిటీ నిర్ణయం మేరకు నీరును మన రాష్ట్రం వాడుకోగల అవకాశాలు కల్పించబడనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.100/-

శనిగరం ప్రాజెక్టులోనికి వచ్చే ప్రాపర్ ఛానల్‌ను లోతూ వెడల్పు పెంచి త్వరగా నిండటానికి అవకాశం కల్గించుటకు చేయబడిన ఎస్టిమెటు మంజూరీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1825,53,82,000/- for Irrigation by Rs.1/-

గుంటూరు జిల్లాలో పులిచింతల ప్రాజెక్టు సకాలంలో పని ప్రారంభించనందులకు నిరసనగా.

DEMAND - XXXVIII, MINOR IRRIGATION, Rs. 150,68,18,000/-

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

For not maintaining Minor Irrigation Tanks, resulting in depletion of ayacut.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

For not taking up Lakshmi Saraswthi Lift Irrigation Soheme in Balkonda Constituency in Nizamabad District.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

పశ్చిమగోదావరి జిల్లా బ్యాంక్ కెనాల్ సీల్డు వేసి ఇసుక మేటలు వేసి నీరు క్రింద పొలాలకు పోనందున వెంటనే త్రవ్వాలని అనేక పర్యాయములు కోరినను యింతవరకు ఏ చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

పశ్చిమగోదావరి జిల్లాలో మైనర్ డ్రైన్లు త్రవ్వమని వివిధ పర్యాయములు కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

పశ్చిమగోదావరి జిల్లాలోని యిరిగేషన్ కాల్వలు తక్షణమే త్రవ్వాలని వివిధ పర్యాయములు విన్నవించినను యింతవరకు ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలము కావరం గ్రామపంచాయతి బగ్గేశ్వరం డ్రైనుపై బ్రిడ్జి నిర్మించాలనే అనేకసార్లు కోరుతున్నాను యింతవరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలో అలగడప మూసికాలువ పూర్తిగా పూడిపోయినందున అట్టికాలువ పూడిక తీసి నీళ్ళు అందించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

నల్లగొండ జిల్లా మరంపల్లి మండలం యాతవాకిళ్ల వేములూరు ప్రాజెక్ట్ కుడి ఎడమ కాలువలను వెడల్పు చేసి మరమ్మత్తులు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

రాష్ట్రంలో 1996 నవంబరులో సంభవించిన తుఫాను భారీ వర్షాల కారణంగా పాడైన అన్ని మైనరు యిరిగేషన్ చెరువుల రిపేర్లు వెంటనే చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

విజయవాడ నగర పరిధిలోగల కాలువల పూడికను నిధులు కేటాయించనందుకు.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

1996 నం॥లో సంభవించిన తుఫానుల వలన తెగిపోయిన చెఱువులు, కుంటలు వెంటనే రిపేరు చేయనందుకు.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

నర్సింగ్‌బట్ల గ్రామ చెరువు పేడర్ ఛానల్ రిపేరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.1/-

గంగనపాలెం చెరువు కట్ట ఎత్తు పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, కొంగరకలాన్ గ్రామంలో పెద్దబంధము చెరువు నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఊట చెరువులు వరద కట్టలు నిర్మాణము చేసి రైతులను చైతన్యపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలము, తిమ్మాపూరి గ్రామం చెరువు కట్టను వెడల్పు చేసి ఊట చెరువు నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గంలోని కుసుమంచి మండలం నర్సింహగూడెం సుమారు I మరియు II లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు నిధులు విడుదల చేస్తామని చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

1995 నవంబరు 30న రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో జరిగిన జిల్లా అభివృద్ధి మండలి మీటింగ్‌లో నా నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలం మరియు I నుంచి V ముఠాపురం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలకు నిధులు విడుదల చేస్తామని ప్రకటించినను ఇంతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.150;68,18,000/- for Minor Irrigation by Rs.100/-

గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని సత్తెనపల్లి మండలం నందు గల3L గోరుట్ల మేజరు క్రింది 'U' మైనర్ కాలువల మరమ్మత్తులకు 50% శ్రమదానపు విలువను చెల్లించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

గుంటూరు జిల్లా క్రోసూరు మండలంలోని గుడిపాడు మైనర్ కాలువకు సకాలంలో మరమ్మత్తులు చేయనందుకు వలన పూడిక తూటికాడలతో కాలువ నిండిపోయి నీటి ప్రవాహంనకు ఆటంకం ఏర్పడి పంటలకు తీవ్రనష్టం కలుగుచున్నప్పటికి సదరు పూడికను తూటికాడను తొలగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.150,68,18,000/- for Minor Irrigation by Rs.100/-

ఇందుర్తి నియోజవర్గంలోని సంగోజ్‌పేట చెరువు, ఇందుర్తి పూట చెరువు ..... చింతల్ తొర్రి ప్రాపర్ ఛానల్, ఎక్క చెరువు, కల్లెపల్లి, పబెల్ చెర్వు, వత్మూరు తడిచర చెరువుల రిపేర్ల నిర్మాణం చేపట్టబడుట లేనందుకు నిరసనగా.

DEMAND - XXXIX, POWER DEVELOPMENT Rs. 771.38,25,000/-

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

For not taking up power generation project in Shankarampet, Rangareddy Dist.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

For not providing adequate number of Agriculture Power connections.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

విజయవాడ కార్పొరేషన్‌లో విద్యుచ్ఛక్తి వినియోగదారుల నుండి ఎ.పి.యస్.ఇ.బి. వారు వసూలు చేస్తున్న పెద్ద మొత్తం డిపాజిట్‌లను తగ్గించవలసిందిగా కోరుటకుగాను.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

అనంతపురం జిల్లా ఎ.పి.యస్.ఇ.బి. నందు పేరుకుపోయిన అవినీతి గురించి సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోనందుకు నిరసన తెలియచేస్తున్నాము.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

పోడూరు మండలము పండిత వెల్లూరు గ్రామపంచాయితి అసిస్టెంటు లైనుమెన్ అవినీతి అక్రమాలకు పాల్పడి, విధులు సక్రమంగా చేయుటలేదని శాసనసభ్యులు ఫిర్యాదు చేసినప్పటికి యింతవరకు ఎటువంటి చర్య తీసికొనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/--

పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలము జిన్నూరు గ్రామపంచాయతి పెదహరిజన పేట వాస్తవ్యులు శ్రీ సాకా నరసింహమూర్తి యింటికి విద్యుత్ కనక్షన్‌ను యివ్వమని పంచాయతీ అంగీకరించినప్పటికి మండల ఎలక్ట్రికల్ ఎ.ఇ. నిరాకరించి భాద్యతారహితంగా ప్రవర్తించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

యలమంచిలి మండలము పెదలంక గ్రామము హరిజనులకు మూడవలైను, బి.సి.ల. ఏరియాకు ఎలిక్ట్రిఫికేషన్ చేయమని కోరిననూ యింతవరకు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

యలమంచిలి మండలము కనకాయలంక గ్రామములో ఎలక్ట్రిఫికేషన్ చేయమని అనేక సార్లు కోరినను ఎస్టిమేటు చేసినారు తప్ప యింతవరకు చేయడానికి చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

వాడకందార్లపై విపరీతంగా విద్యుత్ ధరలను పెంచినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

రాష్ట్రములో విద్యుత్ రంగములో ఉత్పత్తి పెరుగుదలకు ప్రభుత్వము చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

రాష్ట్రంలో వ్యవసాయదారులకు విద్యుచ్ఛక్తి సరఫరాలో అంతరాయం కల్గిస్తున్న చెడిపోయిన ట్రాన్సుఫార్మర్ల స్థానే వెంటనే నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడంలో జరుగుతున్న ఆలస్యాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చి చర్యలు గైకొమ్మని కోరుటకు.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

నెల్లూరు జిల్లా ఆల్లూరు నియోజకవర్గపు కమిటీ తీర్మానాలను అనుసరించి విద్యుద్దీకరణ పథకాలకు శాసనసభ్యుని నిధులను విడుదల చేసి అమలు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

రాష్ట్రములోని అన్ని పట్టణ ప్రాంతాలలోని విద్యుచ్ఛక్తి గృహ వినియోగదారులకు ప్రతి రెండు మాసాలకు ఓ మారు ఇచ్చే బిల్లులను నిర్ణీత చెల్లింపు గడువు మించిన తర్వాత ప్రయివేటు కంప్యూటరీ బిల్లులు యాజమానుల ద్వారా బట్వాడా చేయిస్తూ పెనాల్టీలు రీకనక్షన్ ఛార్జీల పేర బిల్లుకు 50 రూ॥లు అదనపు ఛార్జీల వసూలుకు నిరసనగా

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

వరంగల్ జిల్లా జనగామ నియోజకవర్గములో కొలుకొండ వడ్డిచర్లలలో మంజూరి అయినా 33/11 కె.వి. సబ్‌స్టేషన్స్ నిర్మాణ పనిని చేపట్టనందుకు నిరసనగా కరెంటు జారి చర్యకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

జనగామ నియోజకవర్గములో జిల్లా వ్యాపితంగా సుమారు 800మంది పేదలకు ఎస్.సి. కార్పొరేషన్ వారు కరెంటు డిపార్టుమెంటువారికి డబ్బులు కట్టిన పేద ఎస్.సి రైతులకు 3 సంవత్సరాల నుండి కరెంటు మంజూరి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 771,38,25.000/- for Power Development by Rs.100/-

విజయవాడ నగరంలో అదనంగా విద్యుత్ వసూళ్ళ కేంద్రాలను నెలకొల్పుటకు అదనపు ట్రాన్స్‌ఫారమ్‌ల ఏర్పాటుకు చర్యలు చేపట్టనందుకు.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో హుజూరనగర్ నేరేడుచర్ల మండలాలలో సబ్‌స్టేషన్‌ల కెపాసిటి పెంచటానికి అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో లోవోల్టేజి సమస్య తీర్చటానికి నాలుగు సబ్ స్టేషనులు 1 అమరారం 2. కేతవారి గూడెం. 3 పాలకీడు 4 వేములపల్లి కేంద్రాలలో సబ్‌స్టేషనులు ఏర్పాటు చెయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

కరెంటు సరఫరా సరిగా చేయబడుట లేనందుకు వచ్చే కరెంటుసు ఉపయోగించుకొనటానికి చిగురుమామిడి సబ్‌స్టేషనులో 5 ఎం.వి.ఎ హుస్నాబాద్‌లో 315 ఎం.వి.ఎ. మరియు 100 ట్రాన్స్‌ఫార్మరులు 100 కి మీల వైరు తదితర మెటీరియల్స్ కావాలని కోరిన ఇంతవరకు సప్లయ్ చేయబడుటలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

రాష్ట్రంలో ప్రధానంగా కరీంనగర్ జిల్లా నీటికొరత కారణంగా లోతు నుండి నీరు తీయుటకు 3 హెచ్.పి. కనక్షన్ ఉన్న చోట రైతులు 5 హెచ్.పి పంపులు వాడుకొంటున్నారు. అటువంటి అదనపు 2 హెచ్.పి ఛార్జెస్ చెల్లించుటకు మార్చి వరకు టైమ్ పొడిగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బుద్దారం గ్రామంలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థలసేకరణ జరిగి నిధులు విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

ఖమ్మం జిల్లా నాయకన్ గూడెం గ్రామంలో స్థలసేకరణ జరిగి సబ్‌స్టేషన్ నిర్మాణము మంజూరు అయినను నిధులు విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం నియోజకవర్గంలో రైతులకు ట్రాన్స్‌ఫార్మర్‌ల కనక్షన్ కొరకు స్థంభాలు మంజూరీ ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం నియోజకవర్గంలోని రైతులు కరెంటు సరఫరా

నిమిత్తము క్రమబద్ధీకరణ గావించుట కొరకు డబ్బు చెల్లించిన కరెంటు పరికరాలు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం నియోజకవర్గంలో ఖరీదు చేసిన ఓ.వై.టి. ట్రాన్స్‌ఫార్మార్లకు కేబులు వైరు, కండెక్టరు వైరు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలములోని నెధూనూరు గ్రామపంచాయతి గాలిచాన్ తాండా గిరిజనులకు కరెంటు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని కొత్తపల్లి తాండా గిరిజనులకు 50 సంవత్సరాల స్వతంత్ర్యం తర్వాత కూడా కరెంటు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో ఎ.పి.ఎస్.ఇ.బి. అసిస్టెంటు ఇంజనీరు లేక రైతులు ఇబ్బందులకు పడుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం నియోజకవర్గంలో రైతలు ఖరీదు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లకు కావలసిన పరికరాలు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

వల్గొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని చెర్లపల్లి, కేశరాజుపల్లి, చెందనపల్లి, నరసింగ్ బండ్ల తెలకంటిగూడెం, పి. దోమలపల్లి, నారకట్‌పల్లి, ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో సబ్‌స్టేషనులు ఏర్పాటు చేసి లోవోల్టేజి సమస్య పరిష్కరించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

నల్లగొండ పట్టణంలో మాస్టర్‌ప్లాన్ సబ్‌స్టేషన్ పవర్ కార్పొరేషన్ ద్వారా మంజూరి అయినదని శాసనసభలో ప్రకటించి నేటికి పనులు మొదలుచేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

నల్లగొండ, నాగార్జునసాగర్ 132 కె.వి. లైను చిన్నదిగా వుండి పురాతనమై తరుచు తెగి విద్యుత్ సరఫరాకు ఆటంకం కల్గుచున్న దానిపై తగు చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

నార్కెట్‌పల్లిలో 220 కె.వి. సబ్‌స్టేషన్ నిర్మాణమునకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసి సంవత్సరం దాటిన నేటికి పనులు ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

నల్లగొండ జిల్లా మామడాల 33/11 కె.వి. సబ్‌స్టేషన్ మంజూరి అయి 2 సం॥లు అయినా నేటికి పనులు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

గత సంవత్సరము మరియు ఈ సంవత్సరము వ్యవసాయానికి కొత్త విద్యుత్ కనెక్షన్‌లు బడ్జెటులో ప్రతిపాదించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

గుంటూరు జిల్లా సత్తెనవల్లి నియోజకవర్గంలోని రామచంద్రాపురం గ్రామంనకు హామ్‌లైట్ క్రింది విద్యుద్దీకరణ చేయమని ప్రభుత్వం వారికి ఎన్నిసార్లు విన్నవించినా ప్రభుత్వం తగిన చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

గుంటూరు జిల్లా సత్తెనవల్లి నియోజవర్గంలోని గోరంట్ల యస్.సి. కాలనీకి కరెంటు లేక చాలమంది పాముకాటువలన మరణిస్తున్నారని వెంటనే అక్కడ విద్యుదీకరణ చేయమని ప్రభుత్వంను కోరిన ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలని సిరంగిపాలెం ఎస్.సి. కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని మేడికొండూరు మండలంలో దోపర్రు గ్రామమునకు చెందిన అంబేద్కర్ కాలనీలో విద్యుత్‌శాఖ సిబ్బంది ఎలాంటి ఉత్తర్వులు లేకుండా విద్యుత్ కనక్షన్లను తొలగించి దళితవాడను చీకటిమయం చేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

రాష్ట్రంలోని ..... అనేక గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ ప్రకటనలకు విరుద్ధంగా విద్యుత్‌కోత గంటలకొలది నిర్విరామంగా విధిస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగచేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని నందిగామ గ్రామంనకు చెందిన హరిజనవాడకు గత 15 సంవత్సరాలుగా విద్యుత్ సరఫరా చేయుటలో ప్రభుత్వం విఫలమైనందుకు.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని ఫడిదెం గ్రామంలో 15 లక్షల రూ. ఖర్చుతో మంచినీటి పథకాన్ని పూర్తిచేసి ఎంతోకాలంగా విద్యుత్‌చ్ఛక్తి సరఫరా చేయమని విజ్ఞప్తి చేసినప్పటికి ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

గుంటూరు జిల్లా నాదెండ్ల గ్రామానికి చెందిన రజకుల కాలనీలో గత అనేక సంవత్సరాలుగా వీధి దీపాలు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 771,38,25,000/- for Power Development by Rs.100/-

గుంటూరు జిల్లా పెదకూరపాడు మండలం కన్నెగంట్ల గ్రామమునకు చెందిన ఎస్.సి., బి.సి. కాలనీకి చెందిన విద్యుత్ సరఫరాకొరకు ఆ కాలనీ వాసులు అనేకసార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికి గత పది సంవత్సరాల నుండి ఇప్పటివరకు విద్యుత్ సరఫరా చేయనందుకు నిరసనగా.

DEMAND NO. XLV, SCIENCE, TECHNOLOGY AND ENVIRONMENT

RS. 7,06,98,000/-

To reduce the allotment of Rs. 7,06,98,000/- for Science, Technology and Environment by Rs.100/-

విజయవాడ నగరంలో పర్యావరణ సంరక్షణ కాలుష్య నివారణ కేంద్రములను నెలకొల్పుటకు చర్యలు చేపట్టనందులకు.

To reduce the allotment of Rs. 7,06,98,000/- for Science, Technology and Environment by Rs.100/-

నల్లగొండ జిల్లా కృష్ణానది ఒడ్డున ఉన్న సిమెంటు పరిశ్రమల కాలుష్యం వలన ఆ ప్రాంతం తీవ్ర పర్యావరణ కాలుష్యం ఉన్నందున..... జరుగుతున్న ప్రభుత్వం చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 7,06,98,000/- for Science, Technology and Environment by Rs.100/-

రంగారెడ్డి జిల్లా కాటేదాన్ పరిశ్రమల కంపెనీలు వాతావరణ, వాయు, నీటి కాలుష్యాల నిబంధనలు పాటించక ప్రజలకు ఇబ్బందులు కలుగుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 7,06,98,000/- for Science, Technology and Environment by Rs.100/-

నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని భట్టిమూర్తి గ్రామము వద్ద యున్న కె.ఎం.పి.ఎల్. ఫ్యాక్టరీ తీవ్ర కాలుష్యాన్ని వదులుచున్న దానిపై ఏమి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXIV, SOCIAL WELFARE RS. 873,80,20,000/-

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

For not developing the Lands of the Scheduled Caste people.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

For not acquiring House-Sites to all the Scheduled Caste people.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలోని వికలాంగులకు కావలసిన సదుపాయములు సమకూర్చని ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

For not developing the Lands of the Scheduled Caste people.

రాష్ట్రములోని వివిధ ఎస్.సి., ఎస్.టి., బి.సి. బాల బాలికల హాస్టల్సునందు సరియైన నాణ్యమైన ఆహారము సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

For not developing the Lands of the Scheduled Caste people.

Most of the Officers in the Government Services enjoying as Class I Officers in Government Departments and produced themselves as S.C., S.T.s it is necessary to chek for their original Caste.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

తూర్పు గోదావరి జిల్లా వెంకటాపురంలో నలుగురు దళిత యువకులకు అగ్రవర్ణాల వారు శిరోముండనుల గురించి నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by .Rs.100/-

రాష్ట్రంలో హరిజన, గిరిజనుల వెనుకబడి తరగతుల వారిపై దాడులు జరుగుతున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

అనంతపురం జిల్లా గుత్తిమండలం, బనినేపల్లి గ్రామం ప్రజలకు ఇండ్ల స్థలముల కోసం సేకరించ తలపెట్టిన భూసేకరణ కార్యక్రమంలో అనేక అక్రమాలు జరుగుతున్నట్లు తెలియుచున్నందున ఆ విషయం సమగ్ర దర్యాప్తు జరిపించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

కరీంనగర్ జిల్లా ఇబ్రహీం పట్నం మండలములోనే యామాపూర్ గ్రామంలో

అర్హులైన దళితులకు వారు 30 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న భూమి సర్వే నెంబరు 326 భూమిని అర్హులైన వారికి పట్టా మంజూరు చేయమని కోరినను పట్టాలు మంజూరు చేయనందుకు నిరసన తెలుపుతున్నాము.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాజమండ్రి హుక్కుంపేట లోని డగ్లస్ మెమోరియల్ రెసిడెన్షియల్ స్కూలుని ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది సమస్యల పరిష్కారానికై ఎన్నిమార్లు అర్జీలు ఇచ్చినను చర్యలు తీసుకోనందున నిరసన తెలియచేస్తున్నాము.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

గుంటూరు జిల్లా, రెంటచింతల మండలం మరియు గ్రామం, హరిజనుల కాలనీలో నాపరాయి క్వారీ యజమానులు దౌర్జన్యముగా కాలనీ మధ్యలో నుండి లారీలు నడుపుటను నిరోధించమని కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసన తెలుపుతున్నాము.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలము వాలమర్రు హరిజన పేటలో కమ్యునిటి హాలు నిర్మాణం చేయమని వివిధ పర్యాయములు కోరినను యింతవరకు ఎటువంటి చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పాడూరు మండలము మినిమించిలి పాడు గ్రామ పంచాయతి హరిజనపేటలో కమ్యునిటి హాలు నిర్మాణం చేయమని కోరినను యింతవరకు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పాడూరు మండలము జగన్నాధపురం గ్రామ పంచాయతిలో ఇండ్ల స్థలాలకు కేటాయించి పట్టాలు, ఇచ్చిన స్థలము పల్లపు ప్రాంతములో ఉన్నందున మట్టితో పూడికకు చర్యలు చేపట్టాలని కోరినను యింతవరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పోడూరు మండలము తూర్పుపాలెం గ్రామ పంచాయతి ఆనందపేట హరిజన పేటలో కమ్యునిటీ హాలు నిర్మాణం చేయమని కోరినను యింతవరకు ఏ చర్యా తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలము వేడంగి గ్రామపంచాయతి పెదహరిజన పేటలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయమని కోరినను ఎటువంటి చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పెనుగొండ మండలం చినమల్లం గ్రామపంచాయతి హరిజన పేటలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయమని కోరినను యింతవరకు నిర్మాణ గ్రాంటు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పెనుగొండ మండలము ములపర్రు గ్రామ పంచాయతి పులిలి వారి హరిజన పేటలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయమని కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పెనుగొండ మండలము ములపర్రు గ్రామ పంచాయతి రాజమ్మ చెర్వు హరిజన పేటలో మంచినీటి చెర్వు నిమిత్తం స్థలము వున్నప్పటికి యింతవరకు తవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

యలమంచిలి మండలము పెనుమర్రు గ్రామములో హరిజన బడుగువర్గాల ఇండ్ల స్థలాల నిమిత్తము లాండ్ ఎక్విజిషన్ చేయమని కోరినను యింతవరకు ఏ చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలము గుమ్ములూరు గ్రామ పంచాయతీ పేద హరిజన పేటలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయమని కోరినను యింతవరకు చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పెనుగొండ మండలము దేవగ్రామ పంచాయతీ పెదహరిజన పేటలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయమని కోరినను యింతవరకు ఏ చర్యా తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

ఆచంట మండలము పెనుమల్లం పంచాయతి లంక హరిజన పేటలో కమ్యూనిటీ హాలు నిర్మాణము చేయమని అనేక సార్లు కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

ఆచంట మండలము పెనుమంచిలి గ్రామ పంచాయతీ ఎర్రనపుగర్వు హరిజన పేటలో కమ్యూనిటీ హాలు నిర్మానం చేయమని అనేకసార్లు కోరినను యింతవరకు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని ఉన్నతపాఠశాలలున్న గ్రామాల్లోని విద్యార్థులకు సాంఘికసంక్షేమ శాఖ వసతి గృహాలను బాల,బాలికలకు వేర్వేరుగా ఏర్పరచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలో వెనుకబడిన వారి ఆర్థిక సంస్థ ద్వారా పేదలకు తగు సహాయ సహకార రుణాలను అందజేయడంలో విఫలమైన ప్రభుత్వ విధానాన్ని నిరసించుటకు.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలో యింజనీరింగు, మరియు వైద్య విద్యలభ్యసించు, ఎస్.సి, ఎస్.టి. మరియు వెనుకబడ్డ కులాలకు చెందిన విద్యార్థులకు మంజూరు చేయుచున్న ఉపకార వేతనాలతో నిమిత్తం లేకుండా విద్యాభివృద్ధికి యితర రుణాలను దీర్ఘకాల ప్రాతిపదికపై చెల్లించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థిని, విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు, దుస్తులు యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని సాంఘీక సంక్షేమశాఖ వసతి గృహాలను అయా ప్రాంత ఉన్నత పాఠశాలలకు అనుబంధించి, రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్పు చేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

జనగామ నియోజకవర్గములో బి.సి. కార్పొరేషన్ వారు బావులు మంజూరి చేయనందుకు నిధులు విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

విజయవాడ సింగ్‌నగర్‌లో అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించనందులకు, దళితులకు భూసేకరణ నిమిత్తం చర్యలు చేపట్టనందుకు.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా మంచాల మండలము ఆరుట్ల గ్రామంలో ఎస్.సి. బాలుర వసతి గృహము ప్రభుత్వము నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs 100/-

రంగారెడ్డి జిల్లా యాచారం మండలము నక్కెరమేడిపల్లి గ్రామంలో, ఎస్.సి. బాలుర వసతి గృహం ప్రభుత్వం చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం నియోజకవర్గములో ఎస్.సి. కమ్యూనిటి భవనముల నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్, నియోజకవర్గంలో వెనుకబడిన తరగతుల కమ్యూనిటీ భవనముల నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్ మండలములో నడుచుచున్న రెసిడెన్షియల్ స్కూల్ భవనము నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో గల హాస్టల్ బిల్డింగ్స్ ప్రైవేటు అద్దె భవనాలలో ఉండటమువలన ఎలాంటి సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుచున్నా ప్రభుత్వం బిల్డింగ్‌లు నిర్మాణం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలము అముతీపురంలో గల చెవిటి, మూగ బాల, బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుకొనుచున్న విద్యార్థులకు వినికిడి యంత్రాలు, కనీస సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

నల్లగొండ అసెంబ్లి నియోజకవర్గంలో సాంఘీక సంక్షేమ హాస్టల్స్‌కు శాశ్వత భవనములు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

నల్లగొండ పట్టణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

నల్లగొండ అసెంబ్లి నియోజకవర్గంలోని తిప్పర్తి, ఎజ్జారు, ఎల్లారెడ్డిగూడెం, అనంతారం గ్రామంలోని ఎసైన్‌మెంటు భూములలో బోరుబావులు, మోటార్లు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

నల్లగొండ జిల్లాలోని వికలాంగులకు నిర్మించిన చర్లపల్లి ప్రొడక్షన్ సెంటర్‌ను నేటికి ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

వికలాంగుల సంక్షేమ కార్పొరేషన్ సిబ్బందికి వేతనములు ఇవ్వకుండా పస్తులతో వున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.1/-

గుంటూరు జిల్లా సత్తెనవల్లి నియోజకవర్గమునకు చెందిన ఫిరంగిపురం మండలములోని 113 తాళ్లూరు గ్రామానికి చెందిన మైనారిటి వర్గానికి శ్మశాన వాటికగా ఉపయోగించుటకు చెరువు పోరంబోకును కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.1/-

సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన పలుదేవర్లపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అత్యాచారానికి గురికాబడిన విద్యార్థినులకు ఎక్స్‌గ్రేషియాను ప్రకటించి దానిని చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.1/-

రాష్ట్రంలో వికలాంగులకు గృహనదుపాయం, రుణనదుపాయం, పెన్షన్లు, 3 చక్రాలు గల బండ్లు, రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.1/-

గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన ఎన్.సి., ఎన్.టి., బి.సి. బాలుర బాలికల, హాస్టళ్లలో మధ్యాహ్నం ఇస్తున్న అల్పాహారం నిలుపు చేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.1/-

రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల, జాతుల, తెగల హాస్టళ్లలోని విద్యార్థులకు ఇస్తున్న కాస్మొటిక్స్ వస్తువులు ప్రతి నెల క్రమం తప్పకుండా సరఫరా చేయలేకపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.1/-

రాష్ట్రంలోని అన్ని సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహాలను ఆయా ప్రాంత ఉన్నత పాఠశాలలకు అనుబందించి రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్పు చేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.1/-

రాష్ట్రంలోని అన్ని సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థిని, విద్యార్థులకు. సకాలలో పాఠ్యపుస్తకాలు, దుస్తులు యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్, నియోజకవర్గంలోని హాస్టల్స్‌లో చదువుకొనుచున్న విద్యార్థులకు తేలికరకము దుప్పట్లు యిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా బి.సి. సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు నోట్ పుస్తకాల విషయంలో వివక్షత చూపిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రములో వార్డెన్ల కొరత తీర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మేట్రిన్ల పోస్టులను భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలో దళితవాడలు, తదితర బలహీనవర్గాల నివాస ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలను మెరక చేసుకొనుటకు, ఇంటర్నల్ రోడ్లు వేసుకొనుటకు నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలో దళిత వాడల్లో కమ్యూనిటి హాళ్ల నిర్మాణానికి తగినంత నిధులను మంజూరు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

ఎస్.సి. బి.సి.ల పేర్లతో తప్పుడు సర్టిఫికెట్లను పొంది, విద్యా, ఉద్యోగాలలో ఎస్.సి., బి.సి. లకు జరుగుచున్న మోసాలను అరికట్టబడ లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

ఎస్.సి., ఎస్.టి. ల మాదిరిగా బి.సిలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు లేనందులకు అదేవిధంగా నిరుపేదలైన బి.సి.లకు భూములు కొనిచ్చి వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు ఇవ్వనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

బి.సి.లకు ఆశ్రమ పాఠశాలలు, కాలేజీలు, మంజూరి చేయుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

బి.సి లకు విద్యా విధానంలో మరియు ఉద్యోగాలలో రిజర్వేషన్‌లు సరిగా అమలు చేయబడుట లేనందుకు మరియు అసెంబ్లీ, పార్లమెంట్‌లో రిజర్వేషన్ పాటించబడుట లేనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

ముదిగొండ మండలములోని గంధశిరి గ్రామంలో ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా నిర్మాణం పూర్తి అయినప్పటికి ఆ లిఫ్టుకు కరెంట్ కనెక్షన్ ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

ఖానాపూర్ హవేలిలో నిర్మాణంలో ఉన్న అంబేద్కర్ ఆడిటోరియంలో నిధులు విడుదల చేయాల్సినప్పటికి ఇంతవరకు చేయనందుకు నిరసనగా.

DEMAND NO. XXV - TRIBAL WELFARE Rs. 233,34,10,000/-

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

గిరిజన విద్యార్థుల బాగు కొరకు అన్ని గిరిజన ప్రాంతాలలో ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

రాష్ట్రంలోని వివిధ గిరిజన ప్రాంతాల్లో సేకరించే వివిధ వస్తువులు, కుంకుడు, చింతపండు, తేనె మొదలగు వాటికి సరసమైన ధరలు కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

For not providing sufficient number of C.I. Wells

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

For not electrifying all the Tribal Villages.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేయు ఉపాధ్యాయులకు గల ఏజెన్సీ అలవెన్సులు, ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు మరికొన్ని సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కరించక, హామీలు మాత్రం సమావేశాల్లోయిచ్చినా అమలుకు నోచుకోని విషయం పరిష్కరించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233.34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

ఖమ్మం జిల్లా వెంకటాపురం మండలం ఎదిర పంచాయతీ ఒంటి కొత్తగూడెం గ్రామంలో గిరిజన విద్యార్థులకు ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

ముముకొండ గిరిజన కుటుంబాలకు పక్కా యిళ్ల నిర్మాణమునకు చర్యలు గైకొనని వైఖరిని నిరసించుటకు.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ఎస్.టి. రెసిడెన్షియల్ స్కూల్ లేనందున నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

నల్లగొండ జిల్లా మరంపల్లి మండలము గుఱంబోడులో ఉన్న ఎస్ టి హాస్టల్‌లో కరెంటు, మంచినీరు, కాంపౌండు వాల్ మొదలగు కనీస సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

రాష్ట్రంలో విముక్తి మరియు సంచారజాతుల విద్యార్థినీ, విద్యార్థులకు తగిన ప్రోత్సాహకాలిచ్చి వారిని ఆ జాతుల నుండి భిక్షాటన నుండి విముక్తి కలుగజేయని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు గాను.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో గిరిజనాభ్యుదయ శాఖచే ఆశ్రమ పాఠశాలలను, అన్ని ప్రదేశాల్లో ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

పశ్చిమగోదావరి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతములో భూస్వాముల, పెద్దరైతులు గిరిజనేతరుల భూములను సర్వే చేయించాలని అనేకసార్లు కోరినను యింతవరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

విజయవాడ నగరంలో షెడ్యూలు తెగలప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ హాలు నిర్మాణం నిధులు కేటాయించనందులకు.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్ నియోజకవర్గ ములోని గిరిజన తండాలలో గిరిజన కమ్యూనిటి భవనముల నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

రాష్ట్రంలో గిరిజనులకు, గిరిజనేతరులకు జరుగుతున్న భూవివాదాల్లో ప్రభుత్వం జోక్యం కలగించుకొని గిరిజనుల హక్కులను కాపాడలేని అసమర్థ వైఖరిని నిరసించుటకు గాను.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

రాష్ట్రంలో గిరిజనేతర ప్రాంతాల నుండి భద్రాచలం ఏజెన్సీ గిరిజనప్రాంతాలకు 1969, 1970 సంవత్సరాల్లో ప్రభుత్వ సర్వేలో సర్వేయర్లుగా పనిచేయుచు అక్కడే మరణించిన వారి భార్య, పిల్లల్లో కనీసం ఒక్కొక్కరికైనా, మానవతా దృష్టితో ఒక్కొక్క ఉద్యోగం మంజూరు చేయమని కోరుటకుగాను.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్ నియోజకవర్గములోని 70 తండాల గిరిజనులకు హాస్టలు వసతి కలిగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్ నియోజకవర్గములోని 70 తండాల గిరిజనులకు, హరిజన స్కీమ్ వర్తించుటకు నిబంధనలను సవరించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

నల్లగొండ జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టలు దుస్తులు కుట్టిన ఛార్జీలు 1995 నుండి నేటివరకు చెల్లించకుండా వున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

నల్లగొండలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌కు శాశ్వత భవనము నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

నల్లగొండ జిల్లాలో మాదాలలోజరిగిన అవినీతి విషయంలో నేటికి ఎలాంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

రాష్ట్రంలో తునికాకు (బీడీ ఆకు) సేకరణ రేటు వంద ఆకులకట్టకు రూ. 1.50 (నూట యాభై) పైసలు నిర్ణయించి అమలు జరపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

రాష్ట్రంలో అటవీప్రాంతాల్లో గిరిజనులు సేకరించే అటవీ ఉప ఉత్పత్తులకు బి.సి.సి. గిట్టుబాటు ధరలు యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

కుసుమంచిలో గిరిజన విద్యార్థులకు ఆశ్రమ పాఠశాల నిర్మాణమునకు తగు ప్రతిపాదన ఉన్నప్పటికి నిర్మాణంకు తగు చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

ఇందుర్తి నియోజకవర్గంలోని హుస్నాబాదు కోహెడ మండలాల్లో గల లంబాడీలు వారి తండాలు వేలాది మంది ఉన్నను రోడ్లు, యిండ్లు, పాఠశాలలు విద్యుత్ మరియు ఆరోగ్య కేంద్రాలు వగైరా వసతులు కల్పించుటలో విఫలమైనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.100/-

నల్లగొండ జిల్లాలో గిరిజనులు గణనీయమైన సంఖ్యలో వున్నప్పటికి మిర్యాలగూడములో ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల (గిరిజన) స్థాపించుటకు అవకాశాలు వుండి అభ్యర్థించినా, ఇంతవరకు నిర్ణయం చేయకుండా ఆలస్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-- for Tribal Welfare by Rs.1/-

గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన వెనుకబడిన జాతులకు వివేశన స్థలమునకు గత అనేక సంవత్సరాలుగా పట్టాలు మంజూరు చేయనందుకు నిరసనగా.

DEMAND NO. XXVI - TRIBAL SUB-PLAN Rs. 191,92,81,000/-

To reduce the allotment of Rs. 191,92,81,000/- for Tribal Sub-plan by Rs.100/-

రాష్ట్రంలోని గిరిజనులు సేకరించు అటవీ ఫలసాయాలకు తగిన ధరలిచ్చి గిరిజన సహకార కార్పొరేషన్ సేకరించు, సక్రమమైన విక్రయకేంద్రాలను నిర్వహించి గిరిజనుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడని ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసించుటకు.

To reduce the allotment of Rs. 191,92,81,000/- for Tribal Sub-plan by Rs.100/-

రాష్ట్రంలో పనిచేసిన గిరిజన ప్రాంతాల్లో పనిచేసిన, పనిచేయు, గిరిజనేతర ప్రాంతాల నుండి వచ్చిన ప్రభుత్వోద్యోగులు అకాలమరణానికి గురైన సందర్భాల్లో వారి సంతతిలో కుటుంబాల్లో కనీసం ఒక్కొక్కరికైనా ప్రభుత్వ ఉద్యోగలుగా మానవతాదృష్టితో నియమించనందుకు నిరసనగాను, అట్టి కుటుంబాల వారికి సహకరించవలసినదిగా కోరుటకు

To reduce the allotment of Rs. 191,92,81,000/- for Tribal Sub-plan by Rs.1/-

రాష్ట్రంలో జన జాతి ప్రణాళిక క్రింద నిధులను వెచ్చించి, ఆహారధాన్యాల నిలువకు గిడ్డంగులను నిర్మించని ప్రభుత్వ ఉదాసీన వైఖరిని నిరసించుటకుగాను.

To reduce the allotment of Rs. 191,92,81,000/- for Tribal Sub-plan by Rs.1/-

రాష్ట్రంలో జనజాతి ఉప ప్రణాళికా నిధుల నుండి పౌష్టికాహార పంపిణీని, భూసారా జల సంరక్షణను గావించలేని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకుగాను.

To reduce the allotment of Rs. 191,92,81,000/- for Tribal Sub-plan by Rs.100/-

విజయవాడ షెడ్యూలు తెగలవార్కి యిండ్ల స్థలాల సేకరణకు నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 191,92,81,000/- for Tribal Sub-plan by Rs.100/-

హుస్నాబాద్ కొహెడ మండలాల్లో గల ట్రైబల్స్‌కు సబ్‌ప్లాన్, అమలు చేయబడలేనందుకులకు నిరసనగా.

DEMAND NO. XXVII - WOMEN AND CHILD WELFARE

Rs. 167,09,41,000/-

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

అన్ని ప్రభుత్వ శాఖలలో మహిళలకు 33 శాతం ఉద్యోగ రిజర్వేషన్‌లు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో ప్రసూతి కేంద్రాలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

జనాభాలో మహిళలు సగము ఉన్నప్పటికీ బడ్జెట్‌లో వారికి సరియైన కేటాయింపులు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘ పట్టణ కేంద్రాల్లో ఆ పట్టణాల్లో పనిచేయు మహిళా ఉద్యోగినుల సౌకర్యార్థం వసతి గృహాలను నిర్మించుటకు గాను.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖల్లోను మహిళలకు 33 శాతం రిజర్వేషన్, ఉద్యోగ సౌకర్యాలను అమలు చేయని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు మరియు అన్ని పురపాలక సంఘకేంద్రాల్లో ప్రసూతి కేంద్రాలను ఏర్పాటు చేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.1/-

రాష్ట్రంలో స్త్రీ,శిశు సంక్షేమ శాఖ నిధుల నుండి, గర్భవతులైన స్త్రీలకు, పౌష్టికాహారమును సరఫరా చేయని ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసించుటకు.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

విజయవాడ నగరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖకు సొంత భవన నిర్మాణానికి చర్యలు చేపట్టనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్, నియోజకవర్గములోని రిజిస్టర్ కాబడిన మహిళా మండలులకు భవన నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.1/-

నల్లగొండ తాలూకాలో ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట్ మంజూరి అయినా నేటికి అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.1/-

జనాభాలో సగభాగమున్న మహిళలకు తక్కువ నిధులు కేటాయించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.1/-

నల్లగొండ జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖలో ఉపాధి కార్యక్రమాలు మండల స్థాయిలో అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.1/-

గుంటూరు జిల్లా పేరేచర్ల గ్రామంలో శిశువులకు ఉయ్యాల కేంద్రాలు లేకుండా ఉన్నట్లు రికార్డులలో చూపినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.1/-

సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలోని దేవర్లపాడు గ్రామంలో బాలవాడి కేంద్రం లేకుండానే అన్ని ఖర్చులకు బిల్లులు సృష్టించిన వారిపై తగు చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

మహిళలకు శాసనసభ, మరియు పార్లమెంటులో రిజర్వేషన్ కల్పించబడుట లేనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

మహిళలకు యింతవరకు చేయబడిన చట్టాలను అనగా, వరకట్నం నిషేధ బాల్య వివాహ పురుషులతో సమానమైన హక్కులను కల్పించడంలో వైఫల్యం చెందుతున్నందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

గ్రామీణ పేదలకు, దారిద్ర్య రేఖ దిగువనున్న వారి ఒక్కరు లేదా యిద్దరు ఆడపిల్లలు ఉన్న వారి సంక్షేమంకు, రూ. 5,000/- ఫిక్సెడ్ డిపాజిట్ చేస్తానన్న స్కీం, సరిగ్గా అమలు పరచుటలేనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లాలో ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టులలో పనిచేయుచున్న కార్యకర్తలను, సహాయకులను స్థానచలనము చేయుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలములో ఐ.సి.డిఎస్. ప్రాజెక్ట్ ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వరము మండలములో ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.1/-

రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘ పట్టణాల్లో మహిళా ఉద్యోగినుల వసతి గృహాలను నిర్మించుటకు గాను.

DEMAND NO. XX - MEDICAL AND HEATH SERVICES

Rs. 819,34,04,000/-

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

For not providing proper buildings to the primary Health Centres in the State.

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

For not settingup of Primary Health Centres as per the population in the State.

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని కార్పొరేట్ హాస్పటల్స్‌లో తెల్లకార్డు కలిగిన పేదలకు ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

ముమ్మడివరంలోని గవర్నమెంట్ హాస్పటల్ అన్ని సౌకర్యాలు ఉన్నా సరియైన డాక్టర్లు, సిబ్బంది లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర మందులు లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమ్యునిటీ హెల్త్ గైడ్స్ అసోసియేషన్ నెల్లూరు వారిచే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖల మంత్రిగారికి 4.9.1996న, 2.12.96న ముఖ్యమంత్రి గారికి సమర్పించుకున్న విజ్ఞప్తులను పరిశీలించి నిర్ణయాలు గైకొనని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు గాను.

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

ఖమ్మం జిల్లా ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రిలోనున్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిసర ప్రాంతాల్లో కాన్సర్ ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రారంభించవలసిందిగా డిమాండ్ చేయుటకు.

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు బదిలీ చేయు వైద్యాధికారుల అంగీకారాన్ని పొంది వారి బదిలీలను ఈతర ప్రాంతాల్లో ఖాళీలు ఏర్పడినపుడు చేయవలసిందిగా ఖమ్మం జిల్లా ప్రభుత్వ డాక్టర్ల సంఘం కోరిన డిమాండ్లను పరిశీలించి వుత్తర్వులు జారీ చేయమని కోరుటకు

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

మెదక్ జిల్లా షబాస్‌పల్లి ఇ.యస్ ఐ డిస్పెన్సరీలోని సివిల్ అసిస్టెంట్ సర్జన్ తన వయసు మీరిన తల్లి హైదరాబాద్ నగరంలో అన్వస్తురాలై వున్నందున ఆమె పరిస్థితులు స్వయంగా చూడవలసిన నైతిక బాధ్యతల దృష్ట్యా హైదరాబాదు చుట్టు ప్రక్కల గల ఇ యస్ ఐ డిస్పెన్సరీలకు ఎక్కడికైనా బదిలీ చేయమని పంపుకున్న విజ్ఞప్తులను పరిశీలించని వైఖరిని ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పారా మెడికల్ యూనియన్ వారు తేది 27.5.96న సమర్పించుకున్న వేతనవ్యత్యాసాల సవరణల విషయంలో చర్యలు గైకొనని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకుగాను

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

నిజాం ప్రభుత్వ కాలంలో తాలూకా కేంద్రంగా వున్న మధిరకు విశాలమైన స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించబడినది ఒకటి అర, బిల్డింగ్స్ కట్టినా పాత బిల్డింగ్‌లను మరమ్మత్తులు, పారిశుధ్యం అధ్వాన్నంగా వున్నందుకు దానిని పెరిగిన జనసంఖ్య దృష్ట్యా 30 పడకల ఆస్పత్రిగా మార్చాలని సంవత్సరాల తరబడి కోరుతున్నప్పటికీ వాటి బాగు చేతలకు సరియైన చర్యలు తీసుకోనందుకు, 7 మంది డాక్టర్లు ఉండాల్సిన కేంద్రాల్లో స్థిరంగా ఒక్కరు ఉండనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.1/-

ఖమ్మం జిల్లా సత్రుపాలెం మండల కేంద్రంకు సుమారు 10 కి.మీల దూరంలో వున్న బనిగండ్ల పాడు గ్రామంలో 13 సంవత్సరముల క్రితం 30 పడకల ఆస్పత్రి నిర్మించబడినది అందులో పడకలు లేవు. ఒక డాక్టరు కూడా స్థిరంగా ఉండరు. కొంతమంది సిబ్బంది మాత్రమే ఉన్నారు. రోగులు ఎవరు వెళ్లినా డాక్టర్లు లేరని చెపుతున్నారు. పందులకు, కుక్కలకు నిలయంగా మారింది. సక్రమంగా నడపమని ఎన్నిసార్లు ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోనందు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.1/-

1985 సంవత్సరములో బోనకల్లు మరియు తల్లాడ మండల కేంద్రాలలో ప్రాథమిక

వైద్యశాలలను ప్రభుత్వం మంజూరు చేసినది. ఇప్పటి నుండి డైవేము ఇండ్లలో కిరాయికి నడుస్తున్నాయి. పక్కా బిల్డింగులు కట్టించమని ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా సరైన స్థలం లేదని చెబుతూ వచ్చారు. వా చొరవతో తగినంత స్థలం చూపించినా నిధులు మంజూరు ఆపి బిల్డింగ్ నిర్మాణానికి పూనుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs 100/-

ఖమ్మం జిల్లా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక మందులు లేక రోగులు ఎన్నో బాధలకు గురవుతున్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోనందులకు నిరసన తెలపుతున్నాము

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

పశ్చిమగోదావరి జిల్లా ఆచంట గ్రామంలో ప్రస్తుతమున్న ప్రభుత్వ ఆసుపత్రిలో 50 పడకలు ఏర్పాటు చేయాలని అనేకసార్లు కోరినను యింతవరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో 100 పడకలు ఏర్పాటు చేయాలని కోరినను యింత వరకు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలు, వాటి అనుబంధ ఉపకేంద్రాలకు స్వంత భవనాలు నిర్మించి, సిబ్బంది సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచని ప్రభుత్వ వైఖరిని విమర్శించుటకు

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రాష్ట్రంలో 1959, 60 సంవత్సరాల నుండి కేంద్ర ప్రభత్వ నిధులతో ప్రారంభించిన అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు, అవసరమైన భవనాలు, సిబ్బంది క్వార్టర్లు వున్నప్పటికి అట్టివాటి స్థాయిని పెంచి, ఆ ప్రాంత ప్రజల ఆరోగ్య సౌకర్యాలను చూడని ప్రభుత్వ వైఖరికి నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

నెల్లూరు జిల్లా అల్లూరులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ ఎమ్ వో గారి నివాస క్వార్టర్లు కూలిపోయి నివాసయోగ్యంగా లేదని రిపేర్లు జరిపించాలని కోరిన, శాసనసభ్యుని విజ్ఞప్తిని పరిశీలించి చర్య తీసుకోని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు మరియు బుచ్చిరెడ్డిపాలెంలోని ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రి సిబ్బంది వున్నప్పటికీ ఆసుపత్రిలో (పాయిఖానా) మరియు కాంపౌండు గోడలను ఇతర అవసర చర్యలను చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్యాలయాల్లో, నరైన అత్యవసర మందులు, దూది, అవసరాలకు వినియోగించే మత్తు యింజెక్షన్లు, పిచ్చికుక్కకాటుకు సంబంధించిన వ్యాక్సిన్‌లు అందుబాటులో వుంచని, ప్రభుత్వ వైఖరిని నిరసించుటకుగాను

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాల పరిధిలోని ప్రజారోగ్య శాఖ సిబ్బందిని మాత్రం వుంచి వారికి అవసరమైన మందులు వగైరాలను ఇచ్చి వారి నుండి పనిచేయించలేని ప్రభుత్వవైఖరిని నిరసించుటకు మరియు పట్టణాల్లో దుర్గంధపూరితమైన మురికిని తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని హరించే దోమకాటును నిరోధించమని కోరుటకు

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రాష్ట్రంలో కుటుంబ సంక్షేమ కార్యక్రమాలను తగు ప్రోత్సాహకాలతో అమలు పరచని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోను, మండల రెవిన్యూ కేంద్రాల్లోను పనిచేయు గణాంకశాఖ వుద్యోగులు సరియుగు ప్రభుత్వ గణాంక వివరాలను సేకరించని విషయం ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో గల నకిలీ మందులను, వాయిదా మీరిన మందులు అమ్మకలని మందుల షాపుల్లో తనిఖీ చేయని వైద్యశాఖాధికారుల నిర్లక్ష్య వైఖరిని ప్రభుత్వ దృష్టికి తెచ్చి చర్యలు గైకొమ్మని కోరుటకు

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మందుల సరపరా మరియు సిబ్బంది నియామకం చేయని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ప్రాథమిక ఆసుపత్రి భవన నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం నియోజకవర్గంలోని ఆసుపత్రులను అద్దె భవనాలలో కొనసాగించునందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం నియోజకవర్గంలోని ఆసుపత్రులలోని ఖాళీగావున్న ఎ.ఎన్.ఎమ్. పోస్టులను భర్తీ చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం, నియోజకవర్గంలోని ఆసుపత్రులలో ఖాళీగా నర్సు వున్న పోస్టులను భర్తీ చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం నియోజకవర్గములోని ఆసుపత్రులలో పని చేస్తున్న డాక్టర్స్ తమ విధులను నిర్వహించక రోగులను యిబ్బంది పెట్టుచున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం నియోజకవర్గములో కుటుంబ నియంత్రణ చేయుచున్న ఆసుపత్రిలలో మంచములు, పడకలు లేక మహిళలు బాధపడుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.100/-

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం, యాచారం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఎక్స్ రే ప్లాంట్ ఏర్పరచి పేదలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 819,34,04,000/- for Medical and Health Services by Rs.100/-

విజయనగరంలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించి, ఆసుపత్రిని అభివృద్ధి పరచడానికి తగిన చర్యలు తీసుకోనందుకు

To reduce the allotment of Rs 819,34,04,000/- for Medical and Health Services by Rs.100/-

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో గల పానుగోతు గ్రామము, వెలుగోము గ్రామములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 819,34,04,000/- for Medical and Health Services by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని పట్టణాలలో గల నకిలీ మందుల, వాయిదా మీరిన మందుల అమ్మకాల మందుల షాపుల్లో తనిఖీ చేయని వైద్య శాఖాధికారుల నిర్లక్ష్య వైఖరిని సభవారి దృష్టికి తెచ్చి, తగు చర్యలు గైకొనుమని కోరుటకు

To reduce the allotment of Rs 819,34,04,000/- for Medical and Health Services by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, మందుల సరఫరా మరియు సిబ్బంది నియామకం చేయని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Medical and Health Services by Rs 100/-

రంగారెడ్డి జిల్లా యాచారం మండలములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో ఎక్స్‌రే ప్లాంట్ ఎంపత్సరాల కాలది నిరుపయోగంగా ఉంచి ప్రజలకు నష్టము కలిగిస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Medical and Health Services by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం నియోజకవర్గములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న డాక్టర్లు, సిబ్బంది తమ విధులకు క్రమంగా హాజరు లేక రోగులు ఇబ్బంది పడుచున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.1/-

రాష్ట్రంలోని, అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లోను, మండల రెవెన్యూ కార్యాలయాల్లోను పనిచేయు గణాంక శాఖ ఉద్యోగులు సరియగు సమాచారం పంపకపోవటంలో విఫలమౌతున్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs 1/-

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గములో టినర్తి, నార్కట్‌పల్లి, చిట్యాల మండలములో పి హెచ్ సి.లకు శాశ్వత భవనములు నిర్మించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.1/-

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గములో కనగల్లు, పి.హెచ్ సి లోని డాక్టరు పోస్టింగ్ ఇవ్వక రోగులకు వైద్యసేవలు దొరకకుండా చేస్తున్న దానికి నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.1/-

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ పి హెచ.సిలోని సిబ్బంది క్వార్టర్స్‌లో అవసరమైన రిపేరు చేసి సిబ్బందికి కేటాయించని దానికి నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.1/-

నల్లగొండలోని వైద్యవిధాన పరిషత్ హాస్పటల్‌కు అవసరమైన కుక్కకాటుకు మందు సరఫరా చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.1/-

నల్లగొండ జిల్లాకేంద్రములో డి ఎమ్ హెచ్ వో కార్యాలయంలోని చాలా వాహనములు ఉపయోగించకుండా నిరుపయోగంగా ఉన్నదానికి నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Meidical and Health Services by Rs.1/-

నల్లగొండ జిల్లాలోని హెల్త్ సబ్ సెంటర్స్ భవనములు నిర్మించి నేటికి సగం పైగా భవనములు ప్రారంభించకుండా నిరుపయోగంగా వున్న దానికి నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Medical and Health Services by Rs.1/-

వైద్య ఆరోగ్య ప్రజారోగ్య కార్యకలాపాల అసమర్థమైన నిర్వహణను, నాశనాన్ను, అవసరమైన చర్యలు తీసుకోవడంలో నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Medical and Health Services by Rs.1/-

ఉస్మానియా హాస్పిటల్‌లో జపాన్ సహాయంతో కల్పించవలసిన పరికరాలుపూర్తిగా ఏర్పాటుచేయుటలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Medical and Health Services by Rs.1/-

నల్లగొండ ప్రభుత్వ హాస్పిటల్ విస్తరణ పని భవనముల నిర్మాణములో జాప్యము చేయుటకున్న దానికి నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Medical and Health Services by Rs.100/-

మేడ్చల్ జిల్లా కట్టంగూరు కొలపల్లి సి.హెచ్.సి. భవనాలకు ప్రజలు స్థలం దొని ఇచ్చినా భవనాలు నిర్మాణం ప్రారంభించనిదానికి మరియు నకిరెకల్ సి.హెచ్.సి.ని 30 పడకలకు పెంచుటకుని గొప్ప ముఖ్యమంత్రిగారు ప్రకటించిన అమలుకాని దానికి నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Medical and Health Services by -Rs.100/-

ఉస్మానియా హాస్పిటల్‌లో సిటిస్కాన్ నెలకొల్పనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Medical and Health Services by Rs.100/-

జిల్లా సెంటర్ హాస్పిటల్స్ మరియు మండల సెంటర్ హాస్పిటల్స్‌లలో మందులు మరియు పడకలు, పారిశుధ్యం సరిగా లేనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Medical and Health Services by Rs.100/-

హుస్నాబాద్‌లో 30 పడకల హాస్పిటల్‌కు శవ పోస్టుమార్టంల అధికారం ఇవ్వనందువలన ఆ ప్రాంతంలోని అనేక శవాలను హుజూరాబాద్ మరియు కరీంనగర్‌లకు ట్రాక్టర్‌పై

తీసుకుపోపలసినందువలన శవాలు గొంచు రోజులు కోత్రళ్ళిపోవడం, కొందరికి ఎంబాల్మ్ ... అనేక ఇబ్బందులు కల్గుచున్నందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Medical and Health Services by Re.1/-

చిగురుమామిడి మండలం, బొమ్మనపల్లి గ్రామంలో డిస్పెన్సరీ ... శాసనసభ్యునిగా పది సంవత్సరాల నుండి ప్రాధేయపడినా, ఒకసం చుపితంగా ఇస్తాడ ... గ్రామస్థులు సిద్ధపడినా, డిస్పెన్సరీ మంజూరి చేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Medical and Health Services by Re.1/-

సంటూరు బిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని ఎత్తెనపల్లి పట్టణంలోగల ప్రభుత్వ వైద్యశాలలో తగిన సిబ్బంది కావాలని ప్రసూతి వైద్యులను తెరిపించాలని ప్రజలు విన్నవించినా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Medical and Health Services by Rs.100/-

ఏజెన్సీ ప్రాంతాలలో నివసించు గిరిజనులకు సరైన వైద్య సదుపాయాలు కల్పించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 819,34,04,000/- for Medical and Health Services by Rs.100/-

రాష్ట్రంలో కొన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లలో పోస్టుమార్టం లకు భవనాలు లేక, బహిరంగంగా పోస్టుమార్టం చేస్తున్నందుకు నిరసనగా

The cut motions were lost.

Mr. Speaker : - Now the question is :

"That the Government be granted a sum not exceeding Rs. 771, 38,25,000/- under Demand No. XXXIX - Power Development."

"That the Government be granted a sum not exceeding Rs. 7,06,98,000/- under Demand No.XLV, Science Technology and Environment".

"That the Government be granted a sum not exceeding Rs 1825,53,82,000/- under Demand No.XXXVII - Irrigation".

"That the Government be granted a sum not exceeding Rs. 150,68,18,000/- under Demand No XXXVII - Minor Irrigation"

"That the Government be granted a sum not exceeding Rs. 873,80,20,000/- under Demand No. XXIV - Social Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.167,09,41,000/- under Demand No. XXVII Women and Child Welfare".

"That the Government be granted a sum not exceeding Rs. 233,34,10,000/- under Demand No XXV - Tribal Welfare"

"That the Government be granted a sum not exceeding Rs. 191,92,81,000/- under Demand No. XXVI - Traiban Sub Plan"

"That the Government be granted a sum not exceeding Rs.819,34,04,000/- under Demand No. XX - Medical and Health Services.

"That the Government be granted a sum not exceeding Rs.89,67,72,000/- under Demand No. XLI - Industries".

"That the Government be granted a sum not exceeding Rs. 4,54,60,000/- under Demand No. XLII - Mines and Minerals".

"That the Government be granted a sum not exceeding Rs.29,35,82,000/- under Demand No. XXIII - Labour and Employment".

"That the Government be granted a sum not exceeding Rs. 103,83,23,000/- under Demand No. XL - Village and Small Industries".

"That the Government be granted a sum not exceeding Rs. 5,16,48,000/- under Demand No.II - Governor and Council of Ministers".

"That the Government be granted a sum not exceeding Rs. 3,29,87,000/- under Demand No. IV - Elections".

"That the Government be granted a sum not exceeding Rs. 83 91,36,000/- under Demand No. XI Secretariat and other Miscellaneous Administrative Services".

"That the Government be granted a sum not exceeding Rs. 13,06,02,000/- under Demand No.I - State Legislature".

"That the Government be granted a sum not exceeding Rs. 26,63,12,000/- under Demand No. XXII - Information and Publicity".

"That the Government be granted a sum not exceeding Rs. 3,21,53,000/- under Demand No. XLVII - Tourism".

(Pause)

The motion was adopted and the Demands were granted.

1996-97 సంవత్సరమునకు వ్యయపు అనుబంధ అంచనాలు

Sri P.Ashok Gajapathi Raju :- Sir, I be to move:

"That the Government be granted a sum not exceeding Rs.3414,61,21,000/- for further expenditure in the year 1996-97 as per the Helds of Demands shown in the Notice, dated 19th March, 1997.

Mr.Speaker : Motion moved. Now the question is:

"That the Government be granted a sum not exceeding Rs.3414,61,21,000/- for further expenditure in the year 1996-97 as per the Heds of Demands shown in the Notice, dated 19th March, 1997.

(Pause)

The motion was adopted and the Demands for further expenditure were granted.

Notice: 19th March 1997

Demand Number	Service and Purpose	Sums not Exceeding
(1)	(2)	(3)
		Rs.
I.	State Lagislature	1,39,78.000
II.	Governor and Council of Ministers	7,46,000
III.	Administration of Justice	2,67,04,000
IV.	Elections	7,13,60,000

VI.	Stamps and Registraion	50,30,000
VIII.	Commercial Taxes Administration	4,12,46,000
IX.	Transport Department	83,69,000
X.	Treasury, Accounts and Other Fiscal Services	2,83,48.000
XI.	Secretariat and Other Miscellaneous Administrative Services	8,32,68,000
XII.	Police Administration	37,53,07,000
XIII.	Jails Administration	1,56,39,000
XV.	Public Works	10,71,79,000
XVI.	Fire Services	40,57,000
XVII.	Pensions	67,26,00,000
XVIII.	General Education, Sports, art and Culture	2,000
XIX.	Technical Education	3,54,97,000
XX.	Medical and Health Services	51,62,50,000
XXI.	Urban Development	60,35,25,000
XXII.	Information and Publicity	8,99,09,000
XXIII.	Labour and Employment	2,03,84,000
XXIV.	Social Welfare	23,61,47,000
XXV.	Tribal Welfare	7,59,64,000
XXVI.	Tribal Sub-Plan	6,89,24,000
XXVII.	Women and Child Welfare	11,69,00,000
XXIX.	Relief on Account of Natural Calamities	212,00,53,000
XXX.	Administration of Religious Endowments	1,05,000
XXXI.	Agriculture	71,19,20,000
XXXII.	Animal Husbandry and Dairy Development	3,20,14,000
XXXIII.	Fisheries	2,91,66,000
XXXIV.	Forests	80,71,87,000
XXXV.	Co-operation	10,37,14,000
XXXVI.	Rural Development	248,33,27,000

XXXIX.	Power Development	2253,28,72,000
XL.	Village and Small Industries	22,93,85,000
XLI.	Industries	21,32,51,000
XLII.	Mines and Minerals	99,00,00,000
XLIII.	Minor Port Development	40,00,00,000
XLIV.	Roads and Bridges	24,34,88,000
XLV.	Science, Technology and Environment	24,72,000
XLVI.	Survey and Statistcs	1,00,29,000
XLVIII.	Tourism	4,31,000
XLVIII.	Civil Supplies Administration	1,66,03,000
XLIX	Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions	27,71,000
	Total:	**3414,61,21,000**

(ఆమోదించబడినవి)

ప్రభుత్వ బిల్లు

"1997 ఆంధ్రప్రదేశ్ నీటిపన్ను (సవరణ) బిల్లు"

(చర్చ కొనసాగింపు తేది:21.3.97)

Mr.Speaker :- Now the question is:

"That this House disapproves the Andhra Pradesh Water Tax (Amendment) Ordinance, 1997 (A.P.Ordinance No.1 of 1997) promulgated by the Governor on 2nd January, 1997."

(Pause)

The motion was negatived and the resolution was lost.

Mr.Speaker:- Now the Question ....

Sri M.A.Gafoor:- This is a very important issue.

Sri Ch.Raji Reddy:- It is most undemocratic.

Mr.Speaker:- If you want, you can discuss on the Bill.

Sri. P.Ashok Gajapathi Raju:- If they want, they can discuss. Because there is lot of importance, we are getting it passed. If they want, they can discuss. We are not taking up other Bills.

Mr.Speaker:- You explain to them. It is already under implementation.

9.20 రా॥ శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు ఆర్డినెన్సు ఇష్యూ చేశాము కాబట్టి అది టేకప్ చేస్తున్నాము. దానికి కూడా కారణం ఏమిటంటే, ఎ.పి.-3 పాకేజీకి వరల్డ్ బ్యాంకు ఏడ్ రావాలి. ఇది లేకుంటే శాంక్షన్ చేసే పరిస్థితి లేదు. మిగతా రెండు బిల్లులు రేపు తీసుకుందాము. ఈ ఒక్క బిల్లు మాత్రమే ఇప్పుడు తీసుకుందాము. కొన్ని సమస్యలున్నాయి. వరల్డ్ బ్యాంకు ఏడ్ రావాలి. ఇమ్మీడియేట్‌గా పోవాలి. ఇప్పటికే ఆలస్యం అయింది. అది ఒక్కటి మాత్రమే పాసు చేయాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- అధ్యక్షా .....

మిస్టర్ స్పీకర్:- విరలొరెడ్డిగారు వాటర్ టాక్సుకు సంబంధించి మూడు బిల్లులున్నాయి. ఒక బిల్లు పాసు చేయాలి. లోను గురించి పంపించాలి. మిగతావి రెండు రేపు తీసుకుందాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ప్రజలపై భారం పెంచుతున్నారు. లోన్ ఇస్తున్నదని పాసు చేసుకుంటే ఎట్లా? రేపు పెట్టండి?

(శ్రీ ఎం.ఏ.గఫూర్, శ్రీ సిహెచ్.రాజిరెడ్డి - సి.పి.ఎం. పార్టీ సభ్యులు మరియు శ్రీ బద్దం బాల్‌రెడ్డిగారు రేపు తీసుకోవాలని డిమాండ్ చేస్తారు.)

Mr.Speaker:- If you want, you discuss. Other Bills will be taken up tomorrow. Don't obstruct. Please resume your seats. Let him explain first. Let him brief.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- శ్రీ గఫూర్‌గారికి నేను ఎక్స్‌ప్లేన్ చేస్తాను.

శ్రీ సిహెచ్. విరలొరెడ్డి:- దీని మీద మాట్లాడేది వున్నది.

మిస్టర్ స్పీకర్:- మాట్లాడితే మాట్లాడండి? Since there is lot of importance, the Government wants this Bill to be passed to day. The other Bills will come tomorrow.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- నీటితీరువా 1-7-96 తేది నుంచి అమలులో వుంది. ఆలొరెడి ఆర్డినెన్స్ ఇష్యూ చేశాము. ఆర్డినెన్సును రిప్లేస్ చేస్తూ బిల్లును ఇంటర్‌డ్యూస్ చేశాము. అదేవిధంగా వాటర్‌యూజర్స్ బిల్లు కూడా వున్నది. చాలా స్పష్టంగా చెప్పాను. ఏ విధంగా రైతాంగానికి ఖర్చు చేయాలనేది చాలా స్పష్టంగా చెప్పాను. మరో బిల్లు వుంది, చర్చించుకోవచ్చు.

ఆర్డినెన్సు లాప్స్ అయ్యే పరిస్థితి వున్నది. Already it is over. అది దృష్టిలో పెట్టుకుని చెప్పాను.మాకు ఏమీ ఆతురత లేదు. Already it is in existence. Already it is in existence. We are replacing the Ordinance. It is not more than that.

మిస్టర్ స్పీకర్:- అలొరెడి ఇంప్లిమెంటేషన్‌లో ఉన్నది.

శ్రీ సిహెచ్. విరలొరెడ్డి:- దాని ప్లేసులో బిల్లు పెట్టారు కదా. వాటరొసెస్సుకు సంబంధించి నేను ప్రధానంగా అదనంగా కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. సుమారు 600 కోట్లు వచ్చేది. డ్రైలాండుకు సెస్సువేయలేదు. మీరు దానికి సెస్సు వేయాల్సిన అవసరం వున్నది. పేదవారికి 5 ఎకరాలు డ్రైలాండును విడిచిపెట్టి మిగతా వారికి భూములకు టాక్సు వేస్తే 600 కోట్ల రూపాయలు వచ్చే అవకాశం వున్నది. అది కూడా రెవిన్యూ మినిస్టరుగారు ఆలోచించవలసిన అవసరం వున్నది. ఇప్పుడు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో వున్నది. డ్రైలాండుకు టాక్సు లేదు. 70-80-90 ఎకరాలు వున్నా టాక్సు లేదు. కాబట్టి సూచన చేస్తున్నాను. ఆర్థిక పరిస్థితి బాగుపడడానికి చెపుతున్నాను. ఫలవృక్షాలు వున్నాయి డ్రైలాండులో, వాటికి కూడా పన్ను వేయడం లేదు. సరొఫెస్ బోర్లు వేస్తున్నారు డ్రైలాండులో, దీనికి పన్ను వెయడానికి అదనంగా బిల్లు తీసుకురండి? దానివల్ల 600 కోట్లు వారికి వచ్చే అవకాశం వున్నది. ప్రత్యేకంగా నేను రెవిన్యూమినిస్టరుగారితో కోరుతున్నాను. ఈ బిల్లు తీసుకు రావాలని ముఖ్యమంత్రిగారితో ప్రత్యేకంగా కోరుతున్నాను. ఇది మీరు ఆలోచించవలసిన అవసరం వున్నది. 5 ఎకరాలు మాత్రం పేదవారికి మినహాయింపు ఇవ్వాలి.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- నేను గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దీనికి సంబంధించిన ఎమెండుమెంట్సు ఇచ్చాము. యీ బిల్లులో మంత్రిగారు క్లారిఫై చేయాల్సిన అవసరం వున్నది. యీ బిల్లు రాత్రి తెల్లవారేవరకు పాసు చేయకపోతే ఆగిపోయేది ఏమీ లేదు.

Mr.Speaker:- If you want to speak, you speak. I will proceed with the Bill.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- దీనికి సంబంధించి కొన్ని మార్పులు చేశారు. 5 నెలల వాటర్ వుంటే 4 నెలలు అని చెప్పారు. కొన్ని చోట్ల ఎక్కడెక్కడ వర్తించాలి అనుకున్నప్పుడు

Mr.Speaker: Your amendments are there. If you want, I will read out.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- నెలరోజులు మాత్రమే కాలువల్లో పారే పరిస్థితి వుంది. ఎట్లా చేస్తారు? మూడు నెలలు పంట వేసే పరిస్థితి వున్నది. ఎట్లా పారుతుంది. పంచాయతీలో సమస్యలున్నాయి. దీంట్లో మార్పులకోసం తీసుకొచ్చిపెట్టారు. ఎమెండుమెంట్సు కొన్ని మేము ఇచ్చాము. అందరినీ బయటికి పంపించి, సమస్యలను ఆలోచించుకోవాలంటే ఎట్లా, మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. చాలా క్లారిఫై చేయాలి. సన్నకారు, చిన్నకారు రైతులకు మినహాయింపు ఇవ్వాలి. శ్రీకాకుళం జిల్లాలో ...

Mr.Speaker:- Your amendments are there. If you want to say anything about the Bill, you say.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- మార్పులు సరిచేయడానికి ఎమెండుమెంట్సు ఇచ్చాము ఎక్కడ ఇంప్లిమెంటు చేశారు?

Mr.Speaker:- It is already under implementation. Ordinance has been issued.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- 80 రూపాయలు వుండే. ఎక్కడ వున్నది? 200 రూపాయలు పెట్టారు ఇంప్లిమెంటు అవుతుందా?

Mr.Speaker:- Your amendments are there. If you want, you press.

శ్రీ సిహెచ్ రాజిరెడ్డి:- 200లకు పెంచారు ఇంప్లిమెంటు అవుతుందా? రేపటినుండి ఇంప్లిమెంటు అవుతుంది. నా రిక్వెస్టు ఏమిటంటే, యీ రాత్రి పాసు చేయవలసిన అవసరం లేదు. తెల్లారేవరకు ఏమీ పోదు రేపు తీసుకోవాలి. దయచేసి, వాయిదా వేయండి? కూలంకషంగా చర్చించవచ్చు చిన్న, సన్నకారు రైతులు, మెట్టప్రాంతంలో, డెల్టా ప్రాంతంలో, పరీవాహక ప్రాంతంలోని రైతులు కొన్ని కాలువ క్రింద వుండే రైతులు, బాధపడే పరిస్థితి వున్నది. చిన్న రైతులు దెబ్బతినే పరిస్థితి వున్నది. తొందరపడకుండా, దయచేసి, సలహాలు తీసుకొండి. ఇప్పుడు వాయిదా వేస్తే చాలా ఉపయోగకరం వాయిదా వేయవలసిందిగా ప్రత్యేకంగా మిద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ గద్దె రామ్మోహన్ (గన్నవరం):- స్పీకర్ సార్, మీ ద్వారా నేను అడుగుతున్నాను అక్వాకల్చరు-రొయ్యల చెరువులకు ఎలాంటి ఇరిగేషన్ సౌకర్యం లేదు. వారు డ్రేన్ వాటర్‌ను వాడుకుని మళ్ళీ డ్రేన్‌లోకి వదులుతున్నారు. దానికి కూడా 500 రూపాయలు చొప్పున వేయడం జరిగింది. రొయ్యల పరిశ్రమలున్నాయి. యీ రైతుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని - అదనంగా ఆ పరిశ్రమకు ఎలాంటి సహాయం అందించకపోగా బర్డెన్ వేయడం జరుగుతున్నది. తీవ్ర నష్టానికి గురి అవుతున్నారు కాబట్టి, రొయ్యల చేరువులను ప్రత్యేకంగా మినహాయించి దాని మీద వాటర్ సెస్సు తగ్గించాలని మీ ద్వారా ప్రభుత్వానికి కోరుతున్నాను .

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- వాటర్ సెస్సు విషయం అంటున్నారు. ఎన్.టి.రామారావుగారు, తెలుగుదేశం పార్టీ వచ్చినప్పుడు దేవుడు ఇచ్చిన నీరు పన్ను కట్టాలా అని ప్రశ్నించాడు. ఇవాళ తెలుగుదేశం - ఎన్.టి.ఆర్. ఆశయాలకు వ్యతిరేకంగా ఆర్డినెన్సును పాసు చేసుకుంటున్నారు. తరువాత .. ..

మిస్టర్ స్పీకరు:- ఆల్‌రెడి ఆర్డినెన్సు ఉన్నది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- పాసు చేసుకోవడానికి ముందుకు వస్తున్నది. ఒకరోజు ఆలస్యం అవుతే ఏమి అవుతుంది? వరల్డు బ్యాంకు లోను విషయంలో తొందరపడవలసిన అవసరం ఏమి వున్నది? గతంలో కూడా వెయ్యి కోట్లు వచ్చాయి. ప్రజలకు అన్యాయం చేసే బిల్లు ఇది.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి పై. సీతాదేవి :- ముఖ్యంగా, రెవిన్యూ మినిస్టరుగారు వసూలు మొదలు పెట్టలేదు. అక్వా కల్చరుకు కట్టారా? వసూలు మొదలు పెట్టలేదంటి. దీంట్లో ఒకటి చూడండి? గతంలో సుప్రీంకోర్టు ఆర్డర్ వచ్చింది. దాని పరిస్థితి ఏమీ చెప్పలేదు. 'మోరదాన్ అని' వచ్చింది.

కోర్టులో కేసు ఏమి అయింది. సుప్రీంకోర్టు ఆర్డరు ప్రకారం ఏరకంగా చేశారు? దేనికి వర్తిస్తుంది? తెలియదు. రెండవది-మీరు చెరుకు రైతులకు రు.350 ఇచ్చారు. అదే పరిస్థితుల్లో చేపల చెరువులకు ఎక్కడ అయితే డ్రేన్ వాటర్ తీసుకుని, చేస్తున్నారో వారికి 500 రూపాయలు విధించడం అన్యాయం. దానికి కూడా, ఆన్‌పార్ విత్ చెరుకు చేయాలని కోరుతున్నాను.

9.30 రా॥ శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- కమాండ్ ఏరియా రైతులకు నీరు అందకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. వీరు సొంతంగా బోర్స్ వేసుకొన్నారు. వీరిపై కరెంటు ఛార్జీలు, వాటర్‌సెస్ వేస్తున్నారు 5 హెచ్.పి.కి 1050 రూపాయలౌతోంది. ఒక బోర్‌తో నాలుగు ఎకరాలు తీసుకొంటే 800 రూపాయలౌతోంది రైతులపై ఎనలేని భారం పడుతోంది. వాటర్‌సెస్ కానీ, కరెంటు ఛార్జీ కానీ ఏది తక్కువైతే అది నిర్ణయించేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. వీరభద్రరావు (అనకాపల్లి):- అధ్యక్షా, విశాఖపట్టణం జిల్లాలో ఈ బిల్లులోని ప్రావిజన్స్ సక్రమంగా అమలు చేయడం లేదు. అక్కడ నాలుగు నెలలు వాటర్ సప్లయ్ ఉంటే తప్ప ఇది వసూలు చేయకూడదనే నిబంధన ఉంది. నాలుగు నెలలు కాదు, కనీసం నాలుగు రోజులైనా సప్లయ్ లేని పరిస్థితి వుంది అగ్రికల్చరిస్ట్‌ల నుంచి ఈ సెస్‌ని వసూలు చేస్తున్నారు. మీరు సరైన సూచనలు రెవిన్యూ వారికి ఇచ్చి దీనిని స్ట్రిక్ట్‌గా అమలు చేయడానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, గతంలో హైదరాబాద్ సిటీలో డ్రయినేజి అనేది కార్పొరేషన్ క్రింద ఉండేది. దీనిని హైదరాబాద్ మెట్రో వాటర్‌వర్క్స్ అండ్ సివరేజ్ బోర్డుకి ఇస్తూ వరల్డ్ బ్యాంకు నుంచి సహాయం వస్తుందని చెప్పారు. ఇంతవరకు రాలేదు. మీరు చెట్టుపేరు చెప్పకొని కాయలు అమ్ముతున్నారు. మీరు పన్నులు వేస్తున్నారు. దీనినిరైతులు వ్యతిరేకిస్తున్నారు. మేము ఎంత చెప్పినా మీరు మొండి వైఖరితో ఈ బిల్లుని పాస్ చేసుకోడానికి ప్రయత్నిస్తున్నారు కాబట్టి మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాను.

(సభ్యులు శ్రీ బద్దం బాల్‌రెడ్డి సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఇది హైదరాబాద్ వాటర్ సప్లయ్ స్కీమ్ అని శ్రీ బాల్‌రెడ్డి అనుకొంటున్నారు. ఇది అది కాదు.

అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ అక్వాకల్చర్ మరియు రొయ్యల చెరువుల విషయమై మాట్లాడడం జరిగింది. గతంలో వాటర్ ట్యాక్స్‌ని లోకల్ సెస్ రూపంలోనూ, డ్రయినేజి సెస్ రూపంలోనూ, డ్రయినేజి మెయింటెనెన్స్ రూపంలోనూ, వివిధ రకాలుగా వసూలు చేసేవారం. వీటన్నిటినీ ఈనాడు అబాలిష్ చేసి యూనిఫాంగా ఒక రకమైన పద్ధతి ప్రకారం, సెంటిఫిక్‌గా ఉంటుందని మార్పులు తీసుకురావడం జరిగింది. ఈనాడు వీటితో వచ్చే రెవిన్యూతో కాలువల మెయింటెనెన్స్, డ్రయినేజి సిస్టం ఇంప్రూవ్ చేయడానికి అవకాశం కల్పిస్తున్నాము. ఈ విషయాలను తెలియపరుస్తూ చాలా స్పష్టముగా ఒక బిల్లురేపు రాబోతోంది. తగినన్ని నిధులు లేకపోవడంవల్ల కాలువల మెయింటెనెన్స్ సరిగా రావడం లేదన్న ఉద్దేశ్యంతో ఈనాడు రైతాంగాన్ని, వారి భవిష్యత్‌ని దృష్టిలో పెట్టుకొని, వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని

ఈ కార్యక్రమాలు తీసుకొన్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కొంతమంది ప్రజల నుంచి బలవంతంగా వసూలు చేస్తున్నారని చెప్పారు. వాటికి సంబంధించి, సంబంధిత అధికారులతో చెప్పి ఈ బిల్లులో పొందుపరచిన విధంగా వసూళ్లు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- అధ్యక్షా, మేమడిగిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెప్పలేదు. శ్రీకాకుళం జిల్లాలో ఇవ్వని నీటికి కూడా నీటితీరువా వసూలు చేశారు. దాని గురించి కామెంట్ చేయలేదు. రెండు వందల రూపాయలు వసూలు చేశామని అన్నారు. ఇంతవరకు అది ఇంప్లిమెంట్ కాలేదు. ఈ రోజు బిల్లు ఆమోదం పొందితే తప్ప వసూలు చేయలేరు. కృష్ణా జిల్లాలో 260 రూపాయల మొప్పున వసూలు చేసినట్లు మీకు ఎవిడెన్స్ ఇవ్వడం జరిగింది. క్లారిటీలేని విషయాలపైన చాలా తేడాలున్నాయి. మేము ఇచ్చిన అమెండ్‌మెంట్స్ లేకుండా చేశారు.

మిస్టర్ స్పీకర్:- మీరు ఇచ్చిన అమెండ్‌మెంట్స్ ఉన్నాయి. నేను చదువుతాను.

Now the question is:

"That the Andhra Pradesh Water Tax (Amendment) Bill, 1997 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSE -2

Sri Ch.Raji Reddy: Sir, I beg to move:

"That Add the following as sub-clause (2) of Clause 3 in the Principal Act duly renumbering the existing Clause as 3(1)

'3(2) No Water tax shall be levied and collected from the farmers under rivers with no guaranteed water supply during any year, when the water supply is for less than four months".

Mr.Speaker: Amendment moved. Now the question is:

"That Add the following as sub-clause (2) of Clause 3 in the Principal Act duly renumbering the existing Clause as 3(1)

'3(2) No Water tax shall be levied and collected from the farmers under rivers with no guaranteed water supply during any year, when the water supply is for less than four months".

(Pause)

The motion was negatived and the Amendment was lost.

THE SCHEDULE
(SEE SECTION 3)
RATES OF WATER TAX PER ACRE (INCLUSIVE OF LOCAL CESS BUT EXCLUSIVE OF DRAINAGE CESS) IN RESPECT OF WATER SOURCE UNDER

Sl. No.	Crop/ Category	GROUP (holding size in acres)							
		A		B		C		D	
		Less than 2.5 acres		2.0 to 5.0 acres		5.1 to 10.0 acres		above 10 acres	
		Cate gory-I	Cate gory-II	Cate-gory-I	Cate-gory-II	Cate-gory-I	Cate-gory-II	Cate-gory-I	Cate-gory-II
1.	First or single wet crop water source	80	50	120	75	140	85	160	100
2.	Second and third Wet crop	80	50	120	75	140	85	160	100
3.	First Dry crop	50	30	75	40	85	50	100	60
4.	Second and Third dry crop	50	30	75	40	85	50	100	60
5.	Dufasal Crop in Fasli year	120	80	180	120	250	160	350	200
6.	Aqua Culture	300	-	350	-	400	-	500	-

Mr. Speaker: Amendment moved now the question is:

"That for the schedule under clause 3 substitute the following Schedule"

Mr. Speaker: now the question is:

"That clause 3 do stand part of the Bill."

(pause)

The motion was adopted and clause 3 was added to the Bill.

CLAUSE 4, CLAUSE 1 ETC.

Mr. Speaker: There are no amendments to clause 4, clause 1, Enacting Formula and Long Title. now the question is:

"That clause 4, clause1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion wa adopted and clause 4, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri T. Devender Goud: Sir, I beg to move:

"That the Andhra Pradesh Water Tax (Amendment) Bill, 1997 be passed."

Mr. Speaker :- Motion moved.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన బిల్లు. మీరు ఈ రోజు ఉదయం దీనిని తీసుకొన్నట్లయితే బాగుండేది. మేము అడిగే వాటికి జవాబు చెప్పరు. పేద రైతాంగానికి నష్టం జరిగే విధంగా క్లారిటీ లేకుండా మేము ఇచ్చిన అమెండ్‌మెంట్స్ పైన డిస్కస్ చేయకుండా ఏకపక్షంగా మమ్మల్ని బయటకు పంపించి, ఆదరాబాదాగా ఈ బిల్లుని ఆమోదించే ఈ వైఖరికి నిరసనగా మా పార్టీ తరపున మేము వాకౌట్ చేస్తున్నాము.

(సభ్యులు శ్రీ సిహెచ్. రాజిరెడ్డి, శ్రీ ఎం.ఏ.గఫూర్ వాకౌట్ చేశారు)

Mr. Speaker: Now the question is:

"That the Andhra Pradesh Water Tax Amendment) Bill 1997 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

Mr. Speaker:- Now the House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(The House then adjourned at 9.38 p.m. to meet again at 9.00 A.M. on Thursday, the 27th March, 1997.)

అనుబంధము

నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - ప్రాతపూర్వక సమాధానములు

RESIDENTIAL BUILDINGS FOR JUDGES ETC., AT PARVATHIPURAM

81 -

2909 - Q - **Sarvasri . P. Narayana Swamy Naidu, Smt Y. Sita Devi, Sarvasri A.J.V. B. Maheswara Rao, G. Vijaya Rama Rao, S. Venkateswara Rao, A. Sudarshan and B. Narasimhulu** :- Will the Chief Minister be pleased to state

(a) whether it is a fact that the buildings housing the sub-judge's court, the court of the Munisiff Magistrate, the Additional Munisiff Magistrate the Additional Sessions Judge's Court and the residential building's of the judges and the Munisiff Magstrates at Parvathipuram, Vizianagaram District have become old and need replacement ; and

(b) if so, whether the Government would consider to allocate funds for the construction of new buildings at the earliest ?

A - (a) Yes, Sir, the following court/residential building requrie replacement/repairs at Parvathiputam.

1. Spl. II Class Magistrate Court.

2. Record Room for Spl. II Class Magistrate court.

3. Addl. District Munisiff Magistrate Court.

4. Office of the Additional District Munisiff Magistrate Court.

5. Munisiff Magistrate's Quarter.

(b) In respect of Additional District Magistrate Quarters, Parvathipuram Administrative sanction has been given for Rs. 6.71 lakhs and the work is in progress regarding other buildings, estimates are being called for from Chief Engineer, Roads and Buildings, Hyderabad for according Administration sanction, on receipt of its necessary action will be taken by the Government.

WELFARE MEASURES TO THE POLICE PERSONNEL.

82 -

902 - Q - **Sarvasri G. Vijaya Rama Rao, K. Sada Siva Reddy, D. Vasudeva Rao and E. Peedy Reddy** : - Will the Minister for Home be pleased to state :

What are the Welfare Measures takne by the Government to meet the needs of the police people ?

A - Various welfare activities of the Police personnel are undertaken under the aegies of the Andhra Pradesh Police Welfare Society. The objective is to boost the morale of the Police Personnel and keep them contented and committed to the organisation. The following funds are administered by the Director General and Inspector General of Police.

1. The Andhra Pradesh Police Welfare Fund.

2. The Andhra Pradesh Police Educational Fund.

3. The Andhra Pradesh Police Sports fund and.

4. The Andhra Pradesh Police Widow Fund.

2. The following are some of the major areas of thrust in Welfare and Sports activities.

1. <u>Medical Aid :</u>

(a) Medical grant for prolonged ailments.

(b) Recoverable Medical Loans upto Rs. 50,000/-

(c) Police Hospitals are funtioning in eight Battalion Headquarter Police Trainging Colleges and Police recruits Schools.

2. Educational Aid.

3. Police Orphan Boys Hostel.

4. Project for Vocational Guidance and Training and for supplementing the income of the Policemen's Families.

5. Consumer Co- operative Societies.

6. Recreational Facilities

7. Constructions of Police Dormitories and Police Clubs.

8. Death and Accident Benefits :

A sum of Rs. 10,000 /- is being given from police welfare fund to the families of the Police officers who die while in service. L.I.C. Scheme was introduced to cover this Amount

9. Group Personnel Accident insurance Scheme :

The State Government introduced Group personnel Accident Insurance Scheme Covering all the ranks from Constable to Director General of Police. In the event of unnatural death or permanent disability graded Compensation from Rs.1.00 lakh to Rs. 5.00 lakh is given to the police Officers. The state Government have accepted to sanction Rs.1.50 lakh exgratia in addition to the Insurance coverage.

Government have also accorded sanction for the following financial assistance and other benefits to the familities for Police Personnel who are killed by the extermists/anti-social elements :

1. Last pay drawn by t he deceased official shall be paid

2. Employment shal be provided to the dependent of the deceased official

3. Family of the deceased official shall be paid house rent allowance.

4 Ex gratia amount to be paid to the family of the deceased official

5 Medical facilities shall be provided to the dependent family members of the deceased official

6 Service cert shall be assigned to permanently, to the family of the deceased officials by the District Collector concerned

LOSS OF COCONUT CROP IN KAVITI MANDAL IN 1995 CYCLONE

83 -

2420 - Q - **Sri D Muthuha [illegible]** :- Will the Minister for Agriculture be pleased to state

(a) the total loss of Coconut Crop in Kaviti Mandal, Itchapuram Constituency due to cyclone which occured on 8th and 9th November, 1995 and

(b) whether any Financial Assistance was given to the affected ryots, if so the details thereof ?

A - (a) As reported by the Collector, Srikakulam the total loss of Coconut Crop was assessed at 325 Hect

(b) No financial assistance was made to the affected farmers during November, 1995 Cyclone

S.S.C RESULTS IN A P SOCIAL WELFARE SCHOOLS.

84 -

3450 - Q - **Sarvasri S. Venkateswara Rao, G. vijaya Rama Rao, C. Krishna Yadav, K. Viswanatham P Kanaka Sundara Rao, M. Venkata Subbaiah, D. Sivaram , J. Venkata Reddy, R Gandhi, G. M.N.V. Prasad, M. Anjaneyulu, D. Rajagopal, Chintala Ramachandra Reddy, Chikkala Ramachandra Rao and Emsurajan** :- Will the Minister for Social Welfare be pleased to state

(a) whether the results in S S C from the A P Social Welfare Schools are encouraging or discouraging for the past two years; and

(b) if so the details thereof ?

A - (a) The results in S.S.C public examination in Andhra Pradesh Social Welfare Residential Schools have been most encouraging for the last two years.

(b) The details of thes S.S.C public examination results of the Social Welfare Residential Schools for the last two years are as detailed below :

Year	No. of students appeared	No. of passed students	percentage
1994-95	4848	4039	83.318
1995-96	6493	5261	81.038

CONSTRUCTION OF COMMUNITY HALLS IN S.C. & B.C. LOCALITIES IN MEDAK DISTRICT

85 -

3788 - Q - **Sarvasri G. Vijaya Rama Rao, S. Vishwanatham, S. Venkateswar Rao and B. Satyananda Rao** :- Will the Minister for Social Welfare be pleased to state :

(a) the total number of petitions received for construction of Community Halls In S.C. & B.C. localities in Medak District and in Gajwel in particular,

(b) whethe r already sanctioned Community Hall for B.C. at Mulugu Mandal Head-Quarters was diverted; if so, the reason therefor; and

A- (a) So far 43 proposals have been received from Medak District for construction of Community Halls in S.C. Localities and no proposal is recived from Gajwel in particular during the current financial year. However it is to state that during the year 1991-92 one Community Hall was constructed at Gajwel with a cost of Rs. 1.00 lakh, which is completed.

(b) The Social Welfare Department sanctions community halls only in SC & ST localities and has not sanctioned any community hall for B.Cs., at Mulugu Headqarter. Therefore the question of Diversion does not airse.

(c) During the current financial year 1996-97 an amount of Rs. 150-00 lakhs has been allocated under plan provision for construction of community halls. Due to mounting pressure under this scheme and on receipt of many applications the Government have issued orders to construct one community hall in each Assembly Constituency with a total cost of Rs. 1.00 lakh subject to the condition that 50% of the amount is met from State Funds and remaining 50% to be met from local bodies or local people in the form of 'Sramadan' or contribution from local bodies or local people.

CONVERSION OF MAHABUBABAD MAJOR PANCHAYAT INTO MUNICIPALITY

86 -

3635 - Q - **Sarvasri. B. Pullaiah and K. Subba Raju :-** Will the Minister for Panchayati Raj be pleased to state ;

9a) whether any proposal is under consideration of the Government to convert Mahabubabad a major village Panchayat in Warangal District into Municipality as it is having a population of nearly 50 thousand and an income of Rs. 60 lakhs per annum;

(b) if so, the reasons for the delay ?

A _ (a) No, Sir. The population of Mahabubabad Gram Panchayat as per 1991 Census is 31, 184 and income of Gram Panchayat for the year 1995 - 96 excluding salary grants and JRY grants is Rs. 38, 08, 062/-

(b) Does not arise.

IMPLEMENTATION OF E.A.S. PROGRAMMES IN PANCHAYAT SAMITHIES

87 -

3916 - Q - **Sarvasri G. Vijaya Rama Rao, N. Anjaneyulu, R. Chandra Sekar Reddy and C. Krishna Yadav :-** Will the Minister for

Panchayat Raj and Rural Development be pleased to state :

(a) the total number of old Samithies to be included proposed and sent to Government of India from each District for inclusion in. E.A.S or Similar programmes ; and

(b) the Samithies already included and extent of grants sanctioned;

A - (a) As per the latest decision of the Government of India, 280 erstwhile Panchayat Samithies (Blocks) were included for implementation of EAS Programme. The districtwise list of number of Blocks (Printed as Annexur- I at page 13). The government of India is contemplating to extend the EAS programme to the remaining 50 erstwhile Panchayat Samithies (blocks) also from 1.4.97

(b) The Government of India have categorised blocks into 'A' 'B' and 'C' and f ixed the allocation of funds as follows :-

(a) 1.00 crore (Both Central and State share put together.)

(b) 75.00 lakhs (Both Central & State share put together.)

(c) 50.00 Lakhs (Both Central & State share put together.)

The category whise blocks in each districts is enlcosed (Printed as Annexure - II at page No. 14).

COMPLETION OF P.W.S. SCHEMES IN JAGITIAL AND SURROUNDING MANDALS.

88 -

4016 - Q - **Sarvasri G. Vijaya Rama Rao, S. Viswanatham, S. Venkateswara Rao and B. Satyananda Rao :-** Wil l the Minister for Panchayat Raj and Rural Development be pleased to state :

(a) whether the Comprehensive Rural water Supply for the Jagitial and surrounding Mandals are pending, If so, the reasons therefore; and

(b) if not, the expected time to complete and the anticipated expenditure, details

A - (a) There is no sanctioned acheme as comprehenaive protected

water suppiy scheme at Jagitial and no C.P.W.S Scheme work is going on in Jagitial Mandal. But in Dharmapuri Mandal, Surrounding Jagitial, which is a part of Buggaram Constituency one work " Comprehensive Protected Water Supply Scheme to Dharmapuri and (5) other villages" with an estimated cost of Rs. 158.65 lakhs under sub - Mission "Flurosis" is under progress.

(b) The work Comprehensive Protected Water Supply Scheme to Dharampuri and (5) other villages is targetted to be completed by 30-09 1997 So far an amount of Rs. 131.83 lakhs is spent on this Scheme.

DEPLORABLE CONDITION OF R & B ROAD BETWEEN DOLA POLAKINAUPADA, SRIKAKULAM DISTRICT.

89 -

2634 - Q - **Sarvasri K. Sadasiva Reddy, G. Vijayarama Rao and C. Krishna Yadav :** - Will the Minister for Roads & Buildings be pleased to state :

(a) whether it is a fact that the 38 km. stretch of R & B road between Dola Polakiand Naupada in Polaki Mandal of Srikakulam District, is in a very deplorable condition for the last six years ; and

(b) if so, steps taken to repair the said road ?

A - (a) No, Sir,

(b) Repair works are sanctioned on all the bad stretches. The repairs are completed in some stretches and are in various stages in balance reaches. The road will be in satisfactory condition, after complection of the sanctioned works on this road.

CONSTRUCTION OF VETERINARY DISPENSARY IN NEREDUCHERLA MANDAL, NALGONDA DISTRICT.

90 -

2632 - Q - **Sarvasri A. Sudershan, G . Vijayarama Rao and K. Sadasiva Reddy :** - Will the Minister for Animal Husbandry be pleased to state :

(a) whether it is a fact that the villagers of Darsimcherla in Nereducherla Mandal of Nalgonda District raised through donations Rs. 70,000/- and constructed a building to house Veterinary dispensary, about ten years ago ;

(b) whether the Government have naither taken over the building nor appointed a Veterinary Doctor and Compounder all these ten years; and

(c) whether the villagers are taking their cattle to Nereducherla or Palakedu for treatment and if so, the action taken to apoint Doctor and Compounder thereon ?

A - (a) The villagers of Darsimcherla in Nereduherla Mandal have constructed small building with (3) rooms in 2 1/2 guntas which cannot accomodate the dispensary. The building is without doors, windows and compound wall and it is in possession of ryot. The Sarpanch and Mandal Praja Parishad, President of Darsimcherla have promised to fulfill in all the formalities and handover the building within 3 to 4months (vide their resolution dated 23 -2-1996)

(b) Does not arse.

(c) The Villagers are taking their cattle to Nareducherla for teatment which is 4 Kms. away from Darsimcherla. After resgistration of the said building in favour of the Department the appointment of Veterinary doctor & Compounder will be considered by the Department.

A.P.S.R.T.C. BUS STATION AT VELDURTHY, KURNOOL DISTRICT.

2528 - Q - **Sarvasri E. Pratap Reddy and D. Nagender :-** Will the Minister for Transport be pleased to state :

(a) whether the construction of the A.P. State Road Transport Corporation Bus Stand at Veldurthy in Kurnool District has been completed; and

(b) if not, the time by which it will be completed and opened ?

A - (a) Yes, Sir,

(b) The APSRTC Bus Station at Veldurthy has been commissioned on 3-2-1997. All the Buses are touching this Bus Station.

LOSSES IN R.T.C. DEPOT OF PADERU DIVISION

92 -

3530 - Q - **Sarvasri K. Chitti Naidu and N. Jaya Raju :-** Will the minister for Transport be pleased to State :

(a) whether it is a fact that the R.T.C. Depot of Paderu Division is running on losses ; and

(b) the action taken by the Government to minimise the losses?

A - (a) Yes, Sir, Paderu Depot incurred a loss of Rs. 33.97 lakhs during the financial year 1995-96. The loss upto the end of December 1996 during the year1996 - 97 is Rs. 52.89 lakhs. The other factors for sustaining loss are low traffic movement in rainy and winter seasons, less occupancy ratio etc.

(b) Efforts are being made to improve the productivity by adopting various controls. The schedules are being restructurned and deployed on high density routes and reducing the number of vehicles on loss making routes. The Transport Commissioner has also been requested to intensify the checking for arresting illicit operations.

PROCEDURE FOR OBTAINING BACKWARD CLASS CERTIFICATE

93 -

2901 - Q - **Sri K. Subba Raju :-** Will the minister for marketing and backward Classes Welfare be pleased to state :

(a) whether it is a fact that lot of difficulties is being experienced in obtaining Backward Class Caste Certificate due to the new procedure being followed by the Officials in compliance with the directives given by the High Court; and

(b) If so, whether trhe Government will take steps to simplify the procedure to avoid inconvenience ?

A - (a) the Government have issued order in G. O. Ms. No. 135, Revenue (Ser. III) Department, dated 2-2-1996 (Printed as Annexure - III at page No. 15, regarding the issuance of Caste Certificate to Backward Classes. The draft rules under Andhra Prdesh (SC/ST and Backward Classes) regulation of issue of Community Certificate Act 1993 (Act No. 16 of 1993) are under consideration.

(b) Does not airse, in view of the abvoe position.

VACANCIES RESERVED FOR TRIBALS

94 -

548 - L - Q - **Sarvasri G. Demudu, K. Biksham and D. China Mallaiah :-** Will the Minister for Tribal Welfare be pleased to state :

(a) whether the Posts reserved for Scheduled Tribes are being filled up with such categories :

(b) the Department - wise number of vacancies reserved for Tribals un -filled at Present; and

(c) the reasons for not filing the said posts so far ?

A- (a) Yes Sir.

(b) Statement showing the vacancies reserved for STs but unfilled, Department -wise, is enclosed. (Printed as Annexure - IV at page No . 17)

(c) Due to the non - availability of eligible ST candidates the posts could not be filled up. However Government is taking up steps to fill up these vacancies.

GIRIJAN GURUJKULA PATHASALAS AT SOMASILA IN NELLORE DISTRICT

95 -

2586 - Q - **Smt. Y Sita Devi and Sri A. Sudarshan:-** Will the Minister for Tribal Welfare be pleaed to state :

(a) whether the Girijan Gurukula Pathasalas at Somasila in Nellore District with a strength of 225 students is being run in a Mechanical

shed which could accomodate only 180 students with only 8 teachers as against the required strength of 20 teachers and with many other inconveniences;

(b) whether the school building for which foundation stone was laid in 1991 is yet to be started ; and

(c) When the building for the school will be started ?

A - (a) The Andhra Pradesh Girijan Gurukula Pathasala in Somasila, Nellore District has the strength of 261 students. It is true that the school is being run in the Mechanical shed which was partitioned into two class rooms one office room and staff room and one Principal's room. As the two class rooms can accomodate only 2 classes of one section each, the dormitories which are at a stone throw from the school are being used as class rooms during the School time. Seven more rooms with Asbestos roof are under construction, with this, the total class rooms will be nine which can accommodate 270 students. This will be sufficient for the present strength. At present, there are 5 teachers including the Principal (FAC)

(b) It is true that the foundation stone for the school building was laid in 1991 and it is yet to be started.

(c) The construction of school building will be taken up as soon as the administrative sanction is accorded by the Government

CONSTRUCTION OF BUILDINGS FOR TRIBAL WELFARE SCHOOLS IN VISAKHAPATNAM

96 -

2776 - Q - **Sarvasri G. Demudu and P. Nageswara Rao :-** Will the Minister for Tribal Welfare be pleased to state :

(a) the number of Tribal Welfare Schools without buildings and the time by which the building will be constructed for such schools;

(b) whether the G.V.V.K in 11 Mandals in Agency Area in Visakhapatnam District have no buildings; and

(c) If so, the time by which buildings will be constructed for them.

A - (a) One Ashrama Primary School at Zeenabadu and one S.T. Boys Hostel at Upper Sileru are functioning in other buildings.

(1) Ashram Primary School, Zeenabadu is functioning in the buildings relating to the Education Department (4) Four Additioal Rooms were sanctioned for construction and the construction of building has since been completed.

(2) The S.T. Boys Hostel, Upper Sileru is functioning in the buildings owned by the Electricity Department. No site is available since the Hostel is situated in the Project area of Upper Sileru. Hence, buildings could not be sanctioned for want of site.

(b) There are 225 G.V.V. Ks existing without school builindgs in 11 Agency Mandals of ITDA, Paderu, Out of which 50 school buildings were sanctioned at the rate of 5 buildings in each Mandal. for 10 Mandals except Koyyuru mandal Vide Proceeds. No. 743/A3/94, dated 11-3-1996 of the Project Officer, ITDA, Paderu from IFAD Interest funds.

(c) The sanctioned buildings (i.e.50) will be completed in due course. School buildings to the ramining 175 G.V.V.Ks will be constructed in a phased manner subject to availability of funds.

JUNIOR COLLEGES UNDER ITDA PADERU, VISAKHAPATNAM DISTRICT

97 -

3952 - Q - **Sarvasri G. Demudu, P. Nageswara Rao, K. Subba Raju, V. Abbaiah, K. Biksham and D. China Mallaiah :-** Will the Minister for Tribal Welfare be pleaed to state :

(a) the number of Government Junior Colleges under the ITDA at Paderu in Visakhapatnam District;

(b) whether these Colleges are having own buildings;

(c) If not, the time by which the building will be constructed, and

(d) whether it is a fact that the Government Junior College at Chintapalli is being run in Poultary Schedds even to this day ?

A - (a) There are no Government Junior Colleges functioning under the control of ITDA, Paderu. However, there are (4) Government Junior Colleges in the ITDA areas Viz., Paderu, Araku, Chintapalli and Sileru.

(b) Two Colleges one at Araku and another at paderu are having own buildings.

(c) Chintapalli and Sileru Government Junior Colleges require Government sanctions. Sileru Government Junior College is being run in the APSEB buildings.

(d) Yes, the old poultry sheds belinging to Government livestock Farm, Chintapalli are put to use for running the Government Junior College at Chintapalli due to non availability of buildings and as there is no poultry activity.

STARTING OF RESIDENTIAL SCHOOL FOR S.Ts AT MIRYALAGUDA, NALGONDA DISTRICT

98 -

3969 - Q - **Sarvasri J. Ranga Reddy, N. Raghava reddy, N. Narsima Reddy, K. Bojji, D. Raja Gopal and B. Vankateswara Rao :-** Will the Minister for Tribal Welfare be pleased to state :

(a) whether there is any proposal under consideration to start Residential School for S.Ts at Miryalaguda in Nalgonda District;

(b) if so, the required finance have been allocated in this regard, and

(c) when the said Residential School is likely to start functioning?

A - (a) Yes, Sir. There is a proposal for starting of Residential School at Miryalaguda of Nalgonda District by converting the existing three S.T. Boys centres at Miryalaguda of Nalgonda District.

(b) Yes Sir. An amont of Rs. 77.00 lakhs is p.a. required for starting of Residential School Rs. 25.00 lakhs can be utilised by diverting (3) Hostels budget. Additionally, nearly R.50.00 lakhs are requried. Some amount can be met from Triabl Welfare Plan budget of 1997 - 98 which is Rs. 75.00 lakhs under this scheme for new Residential Schools.

(c) The school shall start functioning in due course in the year 1997 - 98

PAYMENT OF SALARIES TO THE STAFF OF A.P. VIKALANGULA COOPERATIVE CORPORATION

99 -

4133 -Q - **Sarvasri P. Janardhan Reddy and E. Pratap Reddy :-** Will the minister for Tribal Welfare, Handicapped Welfare be pleased to State :

(a) whether it is a fact that salaries are not being paid to the staff of the Andhra Pradesh Physically Handicaped persons Organisation since February 1996

(b) if, so the reasons therefor and the time by which the salaries will be paid, and

(c) whether there is any proposal with the Government to affiliate the said Organisation to the Handicapped Corporation to be set up at the National level?

A - (a) No, Sir Salaries have been paid to the Staff of the A P. Vikalangula Cooprative Corporation upto September, 1996

(b) Does not arise

(c) Yes sir, The Government of India have been informed that the A P. Vikalangula Co-oprative Corporation would be the agency in this State for receving the funds from the National Handicapped Develcpoment finance Cororation to implement the schemes for the Handicapped.

CLOSURE OF ANDHRA CEMENT FACTORY

100 -

550 - (P) - Q - **Sri K. Subba Raju :-** Will the Minister for Labour and Employment be pleased to state,

(a) whether it is a fact that the Andhra Cement Factory has been closed for the last so many years, and

(b) If so, the steps taken so far to get the said factory opened ?

A - (a) Yes, Sir

(b) On the representation submitted by Andhra Cement Ltd., the matter was discussed in the meeting before the Joint Commissioner of Labour on 15 - 6- 95 to resolve the issue with the operating unions, subsequntly the matter relating to the demands raised by the unions was admitted in conciliation on 5-7-1995 and Conciliation meetings were held thereafter in the subsequent Months. With the active intervention of tne State Conciliation officer on 22-12-95 settlement is arrived on all issues in the interest of the rehabilitation of Andhra Cements Ltd., with a vies to maintain harmonious industrial relations. Dachepalli and Visakhapatnam units were opened and are funtioning.

The Vijayawada unit is not yet opened, because the Vijayawada Plant will be made operational after adequate clinker is vailable and other pending issues relating to the rehabilitation schemes are resolved. In Vijayawada factory there are no employees as the factory operatios were closed some years ago and all the workers had taken voluntary retirement. At present there are only Security/Commerical employes working

ANNEXURE - I

(Vide answer to claseu (b) of LAQ No. 3916 Printed at Sl. No. 87)

YEAR - WISE COVERAGE OF BLOCKS IN EACH DISTRICT FOR INCLUDED OF EAS

Sl. No.	Name of the District	Total No.of	During 1993-94	During 1994-95	During 1995- 96	During 1996-97
1	2	3	4	5	6	7
1.	Srikakulam	16	6	8	8	16
2.	Vizianagaram	14	5	5	5	14
3.	Visakhapatnam	19	8	8	8	19
4.	East Godavari	20	5	5	20	20
5.	West Godavari	16	1	1	1	6
6.	Krishna	18	-	-	-	8

1	2	3	4	5	6	7
7.	Guntur	21	-	-	-	6
8.	Prakasam	17	9	14	17	17
9.	Nellore	15	-	-	-	10
10.	Chittor	20	8	8	8	20
11.	Cuddapah	12	6	7	7	12
12.	Anantapur	16	16	16	16	16
13.	Kurnool	13	13	13	13	13
14.	Mahaboobnagar	16	12	16	16	16
15.	Ranga Reddy	10	3	7	7	8
16.	Medak	11	-	5	5	10
17.	Nizamabad	9	-	-	-	5
18.	Adilabad	11	10	11	11	11
19.	Karimnagar	14	-	1	1	14
20.	Warangal	14	6	8	14	14
21.	Khammam	13	10	11	13	13
22	Nalgonda	15	2	11	15	15
	Total	330	120	155	185	280

ANNEXURE - II

(Vide answer to clause (c) of LAQ No. 3916 Printed at Sl. No. 87)

CATEGORY WISE OF E.A.S BLOCKS

Sl. No.	Name of the District	A	B	C	Total
(1)	(2)	(3)	(4)	(5)	(6)
1.	Srikakulam	2	5	9	16
2.	Vizianagaram		3	11	14
3.	Visakhapatnam	-	3	16	19

(1)	(2)	(3)	(4)	(5)	(6)
4	East Godavari	3	8	6	17
5	West Godavari	-	1	5	6
6	Krishna	-		5	5
7	Guntur	-	-	6	6
8	Prakasam		17	-	17
9	Nellore	-		10	10
10	Chittoor	-	8	12	1
11.	Cuddapah	1	6	5	1
12	Anantapur	3	11	-	10
13	Kurnool	-	10	-	11
14	Mahaboobnagar	-	1		10
15	Rangareddy	1	6	1	-
16	Medak	1	4	-	10
17.	Nizamabad			5	5
18	Adilabad	1	8	1	11
19	Karimnagar	-	1	13	14
20.	Warangal	3	11		14
21	Khammam	3	8	2	3
22	Nalgonda	3	12		15
	Total	31	147	109	280

ANNEXURE - III

(Referred to in Para 33(a) of O.A. No. 2001 Filed at Sl. No. 33)

Copy of)

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Revenue Department - Dilution of Competent Authority to issue Income and Caste Certificates to Backward Class Candidates - Orders Issued

---

Revenue (Ser III) Department

G.O.Ms. No. 135 Dated 02.02.1994

Read the following

(1) G.O.Ms. No. 75, Social Welfare (M) Department, Dated 30.5.1963

(2) G.O.Ms. No. 951, Revenue (A) Department, Dated 28.8.1980

(3) Representation of the President, Andhra Pradesh Backward Classes Welfare Association, dated Nil

(4) Representation of Sri R. Krishnaiah, President Andhra Pradesh Backward Classes Welfare Association dated Nil

ORDER :

In the reference 1st read above, among other things, orders were issued in supersession of the orders issued earlier that Income Certificates shall be obtained only from the Tahsildar of the area where the parent or guardian normally resides, for proper utilisation of Government funds in the case of Backward Class students in respect of sanction of scholarships.

In the G.O. 2nd read above, orders were issued authorising people's elected Representatives such as M.Ps, M.L.As, Chairman Zilla Praja Parishads, Presidents Mandal Praja Parishads and Gazetted

Officers to issue Income and Nativity Certificates on their own responsibility

In the reference 3rd read above, the President, A.P. Backward Classes Welfare Association represented to the Government that non-Backward Class candidates are producing a number of bogus Backward Classes Certificates in order to secure admissions in Educational Institutions and to secure scholarships and to get jobs under reservation quota denying the Government assistance and reservations to the real and genuine Backward Classes candidates. Therefore he was requested that the Mandal Revenue Officers should be made as exclusive authority to issue Caste Certificates to Backward Classes instead of any gazetted Officer and Elected Peoples representatives.

Government have examined that matter in detail and after careful consideration hereby rescind the orders issued in G.O. Ms. No. 554, Revenue (A) Department, Dated 2.8.1988 authorising the people's representatives and Gazetted Officers to issue income and Nativity Certificates with immediate effect.

In supersession of the earlier orders in force Government hereby order that the Mandal Revenue Officer concerned shall be the authority competent to issue Caste Certificate in respect of the candidates belonging to Backward Classes and the Mandal Revenue Officer concerned or any Gazetted Officer of the State Government shall be competent authority to issue income and nativity certificate in respect of Backward Classes candidates.

(By Order and in the Name of the Governor of Andhra Pradesh)

M. Madanamohan Reddy,
Secretary to Government (SS)

To All Collectors.

All the Departments of Secretariat

The Commissioner of Land Revenue, Hyderabad.

All the Heads of Departments

The Social Welfare Department

The Backward Classes Welfare Department

All P Ss to Ministers.

The Commissioner, Information and Public Relations Hyderabad with a request to give wide publicity to this order

The Registrar, High Court of Andhra Pradesh, Hyderabad

The P S to Chief Secretary

SF /SC

ANNEXURE - IV

(Vide answer to Clause (b) of LAQ No 548-L, Printed at Sl No.94)

List of Backlog Vacancies UPTo 1 - 7- 1996

Sl No.	Name of the Department	S T
1.	Agriculture & Co - Operation Department	173
2.	Animal Husbandary Fisheries Department	81
3.	Backward Class Welfare Department	1
4	Education Department	2039
5.	Energy Department	546
6	Environment, Forests, Science and Technology Department	40
7	Food & Civil Supplies Department	15
8	Finance and Planning (F W) Department	122
9.	Finance and Planning (P W.) Department	48
10.	Finance and Planning (Projects) Departments	12
11.	General Administration Department	76

13	Housing Department	1[illegible]0
14	Home Department	2[illegible]
15	Industries and Commerce Department	147
16	Irrigation and C A D. Department	68
17	Law Department	2
18	Labour Employment, Training and Factories Department	24
19	Legislature	[illegible]
20	Municipal Administration and Urban Development Department	268
21	Minorities Welfare Department	—
22	Panchayat Raj, Rural Development and Relief Department	
23.	Revenue Deparment	457
24	Social Welfare Department	176
25	Transport, Roads and Buildings Department	200
26	Tourism & Cultural Affairs	11
27	Women Development and Child. Welfare Department	87
	Total	5843

8. సభా కార్యక్రమం 77

9. అర్జీల సమర్పణ 79

10 రూల్ 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయములు : 80

1. "నిత్యావసర వస్తువుల ధరలను అదుపుచేయుట గురించి"
2. "బోగస్ స్వాతంత్ర్య సమరయోధులకు పెన్షన్ గురించి"

11. ప్రభుత్వ బిల్లులు : 97

1. 1997, ఆంధ్రప్రదేశ్ వేతనముల, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు (ఆమోదించబడినది)

2. 1997, ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధం (సవరణ) బిల్లు (ఆమోదించబడినది)

12. ప్రభుత్వ ప్రతిపాదన 202

రూల్ - 130(3) ని సమావేశ కాలమునకు సస్పెండ్ చేయుట గురించి.

13. 1997-98 సంవత్సరమునకు బడ్జెట్ (ఆదాయ, వ్యయ పట్టిక) 203
గ్రాంట్ల కొరకు అభ్యర్థన :

1.	అభ్యర్థన నెం.	XLI	పరిశ్రమలు
2.	అభ్యర్థన నెం.	XLII	గనులు, ఖనిజాలు
3.	అభ్యర్థన నెం.	XXIII	కార్మిక, ఉపాధి కల్పన
4.	అభ్యర్థన నెం.	XL	గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమలు
5.	అభ్యర్థన నెం.	II	గవర్నరు, మంత్రిమండలి
6.	అభ్యర్థన నెం.	IV	ఎన్నికలు
7.	అభ్యర్థన నెం.	XI	సచివాలయము, ఇతర వివిధ పరిపాలక సర్వీసులు
8.	అభ్యర్థన నెం.	I	రాష్ట్ర శాసన మండలి
9.	అభ్యర్థన నెం.	XXII	సమాచారము, ప్రచారము
10.	అభ్యర్థన నెం.	XLVII	పర్యాటక శాఖ (ప్రతిపాదించబడినవి)

(తరువాయి నాలుగవ కవరులో)

14. 1997-98 సంవత్సరమునకు బడ్జెట్ (ఆదాయ, వ్యయ పట్టిక) 245
గ్రాంట్ల కొరకు అభ్యర్థన :

1.	అభ్యర్థన నెం.	XXXIX	విద్యుచ్ఛక్తి. అభివృద్ధి
2.	అభ్యర్థన నెం.	XLV	శాస్త్రము, సాంకేతిక విజ్ఞానము మరియు పరిసరాలు
3.	అభ్యర్థన నెం.	XXXVII	నీటిపారుదల
4.	అభ్యర్థన నెం.	XXXVIII	చిన్నతరహా సాగునీరు
5.	అభ్యర్థన నెం.	XXIV	సాంఘిక సంక్షేమం
6.	అభ్యర్థన నెం.	XXVII	మహిళా, శిశు సంక్షేమం
7.	అభ్యర్థన నెం.	XXV	గిరిజన సంక్షేమం
8.	అభ్యర్థన నెం.	XXVI	గిరిజన ఉప ప్రణాళిక
9.	అభ్యర్థన నెం.	XX	వైద్య, ఆరోగ్య సేవలు
10.	అభ్యర్థన నెం.	XLI	పరిశ్రమలు
11.	అభ్యర్థన నెం.	XLII	గనులు, ఖనిజాలు
12.	అభ్యర్థన నెం.	XXIII	కార్మిక ఉపాధి కల్పన
13.	అభ్యర్థన నెం.	XL	గ్రామీణ, చిన్న తరహా పరిశ్రమలు
14.	అభ్యర్థన నెం.	II	గవర్నరు, మంత్రిమండలి
15.	అభ్యర్థన నెం.	IV	ఎన్నికలు
16.	అభ్యర్థన నెం.	XI	సచివాలయము, ఇతర వివిధ పరిపాలక సర్వీసులు
17.	అభ్యర్థన నెం.	I	రాష్ట్ర శాసన మండలి
18.	అభ్యర్థన నెం.	XXII	సమాచారము, ప్రచారము
19.	అభ్యర్థన నెం.	XLVII	పర్యాటక శాఖ

(ఆమోదించబడినవి)

15. 1996-97 సంవత్సరమునకు వ్యయపు అనుబంధ అంచనాలు 246

(ఆమోదించబడినవి)

16. ప్రభుత్వ బిల్లు : 249
1997, ఆంధ్రప్రదేశ్ నీటిపన్ను (సవరణ) బిల్లు

(ఆమోదించబడినది)

17. వక్తవ్యపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము) 257

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."